సుఖసంసారము

★

ఆచార్య పుచ్చా వేంకటరామయ్య

❁

పరికృతి ప్రకాశన్
బేగంపేట - హైదరాబాదు-500 016
1975

Cat-485
155.34
C.7032

ప్రకృతి ప్రకాశన్
ప్రకృతి చికిత్సాలయం
బేగంపేట, హైదరాబాదు-500 016
ఫోను : 33786

49120
ఆరు రూపాయలు

ముద్రణ :
దక్షిణ భారత ప్రెస్
ఖైరతాబాదు - హైదరాబాదు - 500 004
ఫోను : 34417



అంకితము

ఈ పరమ పవిత్రమైన గ్రంథాన్ని
మా పవిత్ర దాంపత్యానికి
ఆదర్శమూర్తులైన
శ్రీ సీతారాముల కంకితము చేయుచున్నాను.

గ్రంథకర్త

ఉ. జాతియుఁ గాలముం గళయు సత్త్వము దేశము భావ చేష్టలన్
ధాతువు బ్రాయముం గుణము దద్దశయున్ హృదయంబుఁ జూడ్కిఁ ద
ద్రీతి విశేషముం దెలిసి పెక్కు విధంబుల దొయ్యలిన్ మనో
జాతసుఖంబులం దనిపె, శౌరి-వధూహృదయాపహారియై

—భాగవతము, దశమస్కంధము సు.

ఉపోద్ఘాతము

సుఖసంసార గ్రంథమాలలో నిది మొదటి పుస్తకము. దీని తరువాత వరుసగా (1) ప్రణయలీల, (2) సుఖరోగములు. (3) సత్సంతానము, (4) శిశుసేవ, (5) సరస్వతీపూజ, అను పుస్తకములను వెంట వెంటనే ప్రచురింప దలచినాము. 'ప్రణయలీల' లో దాంపత్యములో వచ్చే ఆటంకములు వానిని పోగొట్టు కొనుటకు కావలసిన మానసిక ప్రవృత్తి స్పష్టముగా వివరింపబడినది. మూడవ భాగములో అందరిచేతను ఏహ్యముగా భావింపబడుచు జాతి ధ్వంసహేతు భూతములైనట్టి రంకు రోగములను వేరుల లింగవ్యాధులను, వాని నివారణోపాయములు, తీరా వచ్చిన రోగములకు నెవరికి వారు చేసికోదగిన సహజమైన సౌమ్యమైన చికిత్సా క్రమములు వివరింపబడును.

దేహసారభూతమైన వీర్యమును నాశనము చేసుకొని కూడా యేదో దిక్కుమాలిన సంతానమును కనకుండా సత్సంతానముకనేందుకు తగిన ఉపాయములు "సత్సంతానము" నందు వివరింపబడినవి. ఇంతే కాకుండా గర్భవతులుగా నున్న కాలములోను, ప్రసవ కాలములోను, ప్రసవానంతరములోను, శిశు సంక్షేమమునకై తలిదండ్రులు అవలంబింపవలసిన విధులు కూడా యిందులో వివరింపబడినవి.

'శిశుసేవ'లో శిశువుకు తర్జన. తాడనాదులచే కాకుండా; యే సౌమ్య పద్ధతులవలన పోషించిన యెడల ఆ శిశువు జాతికి అలంకారముగా ఉంటాడో ఆయా విధులు వివరింపబడినవి. ఇంతేకాకుండా పాల పాపాయిగా ఉన్నప్పటినుండి అక్షరాభ్యాసము వరకు శిశువు విషయములో

శ్రద్ధ తీసికొనవలెనో యింద శ్రద్ధగా వివరింపబడినది. శిశువులకు తరుచుగావచే అసంఖ్యాకమైన వ్యాధులు; వాని నెట్లు నివారించుకోవలెనో వివరింపబడినది. ఎవరికి వారు సులభముగా చేసుకోతగిన చికిత్సా ప్రక్రియలును వివరింపబడినవి.

'సరస్వతీపూజ' అనే పుస్తకములో ఒక చమత్కారమైన విషయము బోధింపబడినది. అదేమంటే గురువు శిష్యునకు బోధింపట కాకుండా శిష్యునియందు గర్భితముగా ఉండి బహిర్గతమగుటకు ప్రయత్నము చేయుచున్న ఉపజ్ఞ అణగారిపోకుండా గురువెట్లు కాపాడాలో ఈ గ్రంథమున శ్రద్ధగా వివరింపబడినది. ఈ గ్రంథము చదివినవారెవరును పిల్లలకు చదువు రాలేదని ఒక్కదెబ్బకూడా కొట్టరని ప్రతిజ్ఞ చేసి చెప్పుచున్నాను.

ప్రకృతమగు 'సుఖసంసార' గ్రంథమును గూర్చి కొంచెము చెప్పవలసి ఉన్నది. ఎంత వ్రాసినా తరుగని విషయ మిది. ఎంత చెప్పినా తీరని విషయమిది. కాగితపు కరువువలన నీ గ్రంథమెంతో సంగ్రహింపబడినది, ఎన్నో సంవత్సరాలుగా అనేక సంసారాలలో స్త్రీలు, పురుషులు పడుచుండు బాధలు స్వయముగా చూచి, వాని నివారణకు ఎక్కువగా తోడ్పడియున్నాను. కామశాస్త్రాన్ని గురించిన జ్ఞానము అన్ని కుటుంబాలలోను లోటుగా నుండుటయే ఆ సంసారములయందలి కష్టములకు కారణముగా నేను కనిపెట్టినాను. ఎమ్.ఎ. దాకా చదువుకొన్న పట్టభద్రునికైనా యీ గ్రంథములోని విషయములు క్రొత్తవిగానే ఉండును. నాలుగు వేదాలు చదువుకొన్న పండితునికైనా, ఆరు శాస్త్రాలు అధ్యయనము చేసిన శాస్త్రులు గారికైనా యిందులోని విషయాలు క్రొత్తవే. అందువలన పండితుని కుటుంబ మెంత అధ్వాన్నముగా ఉన్నదో పామరుని కుటుంబమూ అంతే అధ్వాన్నముగా ఉంటున్నది.

ఈ విషయాలు ప్రజలకు తెలియకపోగా, యెవరైనా చెప్పేవారు వినేవారు నీతి బాహ్యులుగా భావింపబడే, యీ పాడు రోజులలో ఈ గ్రంథముల ప్రచురణ సాహసమే అనిపించుకొనును. అందువలననే మొదటిలో నా పేరు చెప్పక 'అంగీరసుడు' అను పేరుతో ఈ వ్యాసముల ప్రచురించి నాకు ప్రజలలో ఈ వ్యాసములయందు కలిగిన ప్రబోధము, సౌమనస్యము స్వయముగా గ్రహించి మారుపేరు తీసి స్వంత పేరే యీ గ్రంథమునకు ఉంచాను. ఎంతోమందికి ఈ గ్రంథములో అనేక సంశయాలు కలుగవచ్చును. జీవితములో సమర్థుని తోడ్పాటు వారు కోరవచ్చును. అప్పుడు వారికి ప్రత్యక్షములో నేను లభించకపోతే చాలా యిబ్బంది పడతారు. అందువల్లకూడా నా పేరు ఇచ్చాను. అంతేగాని కామశాస్త్రమునకు సంబంధించిన యిట్టి ఉద్గ్రంథమునకు నిజముగా నేను కర్తను గాదు. బ్రహ్మ మొదలు నేటివరకు పరంపరగా వ్యాప్తిలో ఉన్న సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లాది ఉద్గ్రంథ సారభూతమైన దీ గ్రంథము. బ్రహ్మ మొదలు నేటి వరకు సంతతమును వృద్ధిపరచిన అనేక పండితుల అనుభవముల యొక్క సార మీ గ్రంథము. నేను నిమిత్త మాత్రముగా సంగ్రహించినవాడను. నేటి యువతీయువకులకు అనుకూలమైన ధోరణిలో చెప్పిన గౌరవము మాత్రమే నాకు రాదగినది.

గ్రంథాన్ని బూతులు కాకుండా ఉండేటంత సంస్కృతముగా వ్రాశాను. అందరకు తెలియుటకు అవసరమైన శ్రద్ధ అంతా తీసుకొన్నాను. అక్షరాస్యులైన ప్రతి యువతీ యువకులును ఈ నా గ్రంథమును చదివి అర్థము చేసుకోగలరని గట్టిగా నమ్ముచున్నాను. కఠిన పదముల సాధ్యమైనంతవరకూ గ్రంథములో ఆయా చోట్లనే వివరించుకొనుచూ వచ్చాను.

ఇందులో ఉండే శారీరక శాస్త్రము కూడా మోతాదుగానే ఉంచాను. ఇంతకంటె నెక్కువ వ్రాస్తే సామాన్య జనానికి అర్థముకాదు. డాక్టర్లకు

ఎంత వ్రాసిన చాలదు. అందుచేత డాక్టరులుగా ఉండేవారు తమ చదువు లకు ఇందులో ఉండే విషయాన్ని అవసరమైనంత వరకే గ్రహింప వలెను. ఎంతోమంది డాక్టర్లకు నా పుస్తకములోని విషయాలు క్రొత్త విగానే ఉంటవి. ఎందుకంటే ఎన్నియేళ్ళ కాలేజీలలో చదివినా యీ చిన్న విషయములను వారు తెలుసుకోకుండానే డాక్టర్లు అయిపోతారు. వారు గూడా యీ గ్రంథాన్ని చదువుకోక తప్పదు.

ఈ గ్రంథములో ఎన్నో విషయాలు నేను నిష్కర్షచేసి చెప్పాను. కాని అందులో ఎన్నో కొన్ని చోట్ల జరుగవు. మానవ ప్రకృతి అనంత మైనది. యువతీ యువకులకు ఒక రూఢియైన త్రోవచెప్పి ఉండే కొద్ది వైలక్ష్యములను వారే సరిదిద్దుకోగలరనే ధైర్యముతో వ్రాశాను. ప్రతి స్వల్ప విషయములను నేను సంశయిస్తూ, అనుమానిస్తూ, వ్రాయవలసి వస్తే అది పాఠకుడికి ఉపయోగించక పోగా గ్రంథము Havelok Ellis గారి Psychology of Sex అంత పెరిగిపోతుంది. అందువల్ల నీ పద్ధతి అవలంబించాను.

కామశాస్త్రము లక్షణాలు చెప్పింది. కావ్యము, దానినే లక్ష్యముగా వ్రాసింది. ఈశ్లోకము చూడండి.

శ్లో॥ "ఆశ్లేషణం ప్రథమం కుర్యాద్ద్వితీయం చుంబనం తథా
తృతీయం నఖదానంచ దంష్ట్రాఘాతం చతుర్థకమ్
పంచమం క్షేపణం ప్రోక్తం షష్ఠం ప్రహరణం తథా
సప్తమ కంఠశబ్దశ్చ బంధాఖ్యం చాష్టమం స్మృతమ్

దీని కనుగుణ్యముగా మన కావ్యములలో వ్రాసిన పద్యాలను కూడా యెత్తి వ్రాస్తున్నాను. శ్రీనాధుని శృంగార నైషధము ఆశ్వాసము 7.

సీ. పరిపాటి పల్లవచ్యుత నీవిబంధన
వ్యగ్ర బాలాహస్త వనరుహంబు
ధవకృతాధర బింబ దశనక్షతివ్యథా
భుగ్న లీలావతీ భ్రూలతంబు
ధరణినాయక భుజా పరిరంభ మండలీ
గాఢపీడిత వధూ ఘనకుచంబు
వరనఖాంకుర మృదువ్యాపార పులకిత
నీరజాక్షీ నితంబోరుయుగళి

ఆ. వె. అస్తి వాక్య ధార మస్తి కౌతూహలం
బస్తి ఘర్మ సలిల మస్తికంప
మస్తిభీతి యస్తి హర్ష మస్తి వ్యథం
బస్తివాంఛ మయ్యె నపుడు రతము. 177

జక్కన విక్రమార్క చరిత్రనుండి

సీ. తొంగలి ఱెప్పల తుదకు గ్రేవాలినఁ
గొసరు చూపులయందు మిసిమిదోఁపఁ
దారహారముల నర్తనకళానించిన
కుచకుంభముల మీదఁ గొంత నిక్కఁ
గుంతలంబుల త్రుప్పుగింతలు సడలినఁ
గెమ్మోవి చుంబనక్రీడ తెలియ
మణికాంచివలయంబు మౌనంబు గైకొన్న
నురుసితంబము కేళి నుత్సహింప

తే. జెమట చిత్తడిమైపూత దెమలి చనిన
నెమ్మనంబునఁ దమకంబు నివ్వటిల్ల

నున్న జలజాక్షి యొప్పు నృపోత్తమునకు
మదన పునరుద్భవనకారి మంత్ర మయ్యె.

—పెద్దన మనుచరిత్ర తృతీయాశ్వాసము

సీ. సహసా నఖంపచ స్తన దత్తపరిరంభ
మాముల పరిచుంబితాధరోష్ఠ
మతిశయప్రేమ కల్పిత దంతసంబాధ
మగణితగ్లాని శయ్యానిపాత
మతివేల మణిత యార్ద్రార్ద్రగల్ల చపేట
మతిదీన వాక్యాచితాత్మ విరహ
మంకురత్పులక జాలావిద్ధ సర్వాంగ
మానంద కృతహార వాసనాద్రి

గీ. మాక్రమక్షీణ మతిపర్ణ మానిమీలి
తాక్ష మాస్విన్నగండ మాయత్తచేష్ట
మాస్తిమిత భూషణారవ మావధూటి
ప్రథమ సురతంబు గంధర్వపతికిఁ గరంచె. 116

ఇట్టి పద్యములు ప్రతి కావ్యములోనూ ఉన్నవి. ఇంతే కాకుండా యింకా యెన్నో కామశాస్త్ర విషయాలు మన ప్రబంధాలలో కుప్ప తిప్పలుగా కనబడుతాయి.

జయదేవుని గీతగోవిందము కామశాస్త్రానికి మొదటి లక్ష్య గ్రంథము.

గోపీనాథం వెంకటకవి వ్రాసిన బ్రహ్మానంద శతకము, ముద్దుపళని రాధికాసాంత్వనము, విజయవిలాసము, మల్హణ చరిత్ర మొదలైన గ్రంథాలు కామశాస్త్రానికి లక్ష్య గ్రంథాలుగా చెప్పవచ్చు. గోపీనాథ

వెంకటకవి వ్రాసిన బ్రహ్మానంద శతకము కామశాస్త్రానికి ప్రత్యక్ష లక్ష్య గ్రంథముగా ఉన్నది. అందులోని ప్రతి పద్యము కామ శాస్త్రానుగుణ్య ముగనే ఉన్నది. పరమభక్తాగ్రేసరులైన పోతనగారుకూడా దశమ స్కంధములో శృంగారమును ఉప్పతిప్పలుగా వర్ణించాడు.

తిరువానంద శయనము (త్రివేంద్రము)లోని పద్మనాభస్వామి దర్శనానికి పోతే యెన్నో దిగంబర విగ్రహాలు కనబడతాయి. దర్శన స్థానములో నుండి ఎదురుగా స్వామివారు కనబడుతుండే పక్కకు తిరిగే టప్పటికి నగ్న స్త్రీ విగ్రహము కనుబడుతుంది. మధురలో, రామేశ్వర ములో, తంజావూరు బృహదీశ్వరాలయములో కుంభకోణములోని కుంభే శ్వరాలయములో కూడా యిలాంటి దృశ్యాలున్నాయి. సింహాచలము పోయినా, మంగళగిరిపోయినా, తిరుపతిపోయినా యీ దిగంబర విగ్ర హాలు ప్రత్యక్ష మవుతాయి, వీని అన్నిటియొక్క పరమార్థము మీరే ఊహించుకోవచ్చును.

నేనుగాని మీరుగాని మూడు దేహముల కలయికగా ఉన్నాము. స్థూల, సూక్ష్మ, కారణ దేహములు ఇందులో స్థూల దేహము జంతు సం బంధమైనది. సూక్ష్మదేహము మనస్సుతో కూడినది. కారణదేహము దేవు నితో సంబంధించినది. ఇందులో జంతు సంబంధమైన స్థూలదేహము ఎంత కాలము అన్నము తింటూఉంటుందో అంతకాలము మైథునమును కోరు తునే ఉంటుంది. మానసిక శక్తుల వలన, ఆహారమును మానగలిగిన వాడు, మిథున కర్మను కూడా మానుట సాధ్యమవుతుందేమో కాని, అంత వరకు మిథునకాంక్ష తప్పదు. ఎంతవరకు మిథునకాంక్ష తప్పదో, అంత వరకును కామ శాస్త్రాధ్యయనము తప్పదు. ఆ సంగతే ఈ గ్రంథములో శ్రద్ధగా నిరూపించాను.

రసికులైనవారు నా గ్రంథములోని నియమములను ఉల్లంఘించి కూడా రతి సౌఖ్యమును అనుభవించుటకు వీలున్నది. అయితే వారు కూడా యిందులోని విషయాలను చదివిన తరువాతనే యేవి సుఖముగా మార్చవచ్చునో సులభముగా తెలుసుకొనగలరు.

ఈ గ్రంథ రచనయందు నాకు తోడ్పడిన ఉద్గ్రంథముల జాబితా వేరొకచోట యిచ్చి యున్నాను. వాని తోడ్పాటు లేకున్న నేనీ ఉద్గ్రంథమును వ్రాయలేక పోయెడివాడను. ఆయా ఉద్గ్రంథములు రచియించిన మహామహులందరును ఈ గ్రంథానికి పరోక్షముగా విషయదాతలై ఉన్నారు. వారండఱకును నా ధన్యవాదముల నర్పించుచున్నాను. ఈ గ్రంథమువలన మేలు పొందే యువతీ యువకు లందరును జాత్యభ్యుదయమునకు ప్రత్యక్షముగా తోడ్పడిన వారుగానే నమ్ముచున్నాను.

ఆచార్య పుచ్చా వెంకట్రామయ్య

గ్రంథకర్త.

విషయ సూచిక

1. తృతీయ పురుషార్థము

పురుషార్థములు నాలుగు; ధర్మము, అర్థము కామము, మోక్షము-మోక్షమును పొందుటకు నీ మూడు మార్గములే ఈ మూడు అన్యోన్యాశ్రయములు. ఈ మూటికిని గల అన్యోన్యానుబంధము ప్రేమ వృక్షము యొక్క క్రమఫలములు, ఒగరు, పులుపు, తీపి క్రమముగా నుండుట. పరమభక్తాగ్రేసరులు కూడా దాంపత్య ధర్మమును చవిచూడక తప్పదనుట. జగద్గురువులైన శంకరాచార్యుల వారును, అమరుక దేహములో నుండి దాంపత్య ధర్మమును చవిచూచిన వారనుట. బ్రహ్మచర్యమును అవలంబించుటకు వివేకానందస్వామి పడిన పాట్లు కామోద్రేకాన్ని అణుచుకొనుటకు చేసిన ప్రయత్నములు, భంగపాటు-ప్రయత్నముల వలన కలిగిన బాధ-ఆహారనియమముతో మనస్సును సాధింప ప్రయత్నించక పోవుట-స్నానపానాదులతోను యోగముతోను సాధింపజూచుట-భంగపడుట.

నైష్ఠిక బ్రహ్మచర్యము అసాధ్యముకాదు-కష్టసాధ్యము. ఎంతో మనోనిగ్రహము-దేహబాధ-ఆహార, నిద్రా, మైథునములు, మూడును ప్రతి జీవికిని సామాన్యధర్మములే.

'ఆహారరసధర్మణోహి కామః' అన్న వాత్స్యాయనుని వాక్యముప్రమాణమనుట-ఆహార పానీయములెట్లు యుక్త కాలములో చేయవలెనో అట్లనే సంప్రయోగము కూడా యుక్తకాలముననే చేయవలె ననుట-అష్టాంగవ్యూద

యము లోని సూత్రస్థానములోని సప్తమాధ్యాయములోని వాగ్భటుని వాక్యము ప్రమాణము. విధి నతిక్రమించి నెఱపిన సంప్రయోగము వలన కలుగు దుష్ఫలితములకును వాగ్భటుని వాక్యమే ప్రమాణము-సామాన్య జనులలో కామశాస్త్రమునందు కలిగిన యేహ్యభావమునకు కారణము అజీర్ణ దోషము కలిగిన భోజనమును నెట్లు మానుదుమో, అట్లనే నిషేధకాలము లలో సంప్రయోగము నెఱపరాదనుట - కామశాస్త్రమునకు వ్యాఖ్యానము వ్రాసిన యశోధరుని వాక్యము ఇందుకు ప్రమాణము.

మరొక వాదము-"కామసుఖము దుఃఖమిశ్రిత" మనుట-ఇదియును అర్థ రహితము-వాత్స్యాయనుని వాక్యము ప్రమాణము.

వీరందరును "రెంటికిని చెడ్డ రేవడు" లనుట-కామమును ఎంతగా అనుభవించవలెను - వాత్స్యాయనుని వాక్యమే ప్రమాణము-సంపూర్ణ సౌఖ్యము అనుభవించవలెనంటే ధర్మ, అర్థ, కామములను యథాశక్తిగా గౌరవించవలసినదే-ఒకదానితోనే సాధింపబూనుట కష్టసాధ్యము.

దాంపత్యమునకును సన్యాసమునకును సంబంధమే లేదనుట - వీటి వైరుధ్యము అనాదిసిద్ధము-శుకునివాదము వీటి వైరుధ్యము చాలకాలము నుండియు అమలులోనున్నదనుట-దేవీ భాగవతములోని శుకుని, వ్యాసుని వాదముల పరామర్శ-శుకుడు పీవరిని వివాహమాడుట-దాంపత్య ధర్మము విధిగా ఆచరింపవలసినదనుట-విధిలేక సన్యాసమును స్వీకరించినవారు పదుపాట్లు-సన్యాసము ఉత్తమధర్మమని ప్రచారము చేయుట-అందువలన అనేక సంసారములు దుఃఖముల పాలగుట.

స్త్రీ పురుషులు ఒకే పూర్ణముయొక్క రెండు భాగములు-సత్సంతానమును బడయుట మన విధ్యుక్తధర్మము.

2· యౌవనోదయము

సత్సంతానము కలుగవలెనంటే భార్యా భర్తలు ఆరోగ్యవంతులుగా నుండవలెననుట-ధనవంతులు రోగులుగానుండి పడుబాధలు-పేదవారై నప్పటికినీ సుఖముగా నుండుట-ఆరోగ్యమును క్రమముగా వృద్ధిపొందించు కోవలసినదే-మందులతోను, మాత్రలతోను కలిగేది కాదనుట.

స్త్రీల ఆరోగ్యమునకు ఋతుదర్శనము నిదర్శనము - హిందూదేశ వాతావరణముబట్టి సామాన్య ఆరోగ్యవతులు 15, 16 సంవత్సరముల దాకా రజస్వలలు కాకుండా ఉండవలెను.

ఈ వయస్సు రాకమునుపు రజస్వలలగు స్త్రీలకు అవయవముల సర్వాంగ సౌష్టవము ఉండదనుట.

పెందలకడ పూయు కొలిమేర త్వరలోనే యెండిపోవుట - 7, 8 సంవత్సరముల దాకా కాయని కొబ్బరిచెట్టు నూటయేబది సంవత్సరముల దాకా కాయుచుండుట.

10, 12 సంవత్సరములోనే రజస్వలలైన వారు పెందలకడనే ముసలి వారగుదురనుట—నాగరికత యొక్క దుష్ఫలితములు—పర్యవసానముగా అకాలమరణములు- శిశుమరణములు-వృద్ధియగుట.

స్త్రీల మాదిరిగానే పురుషులకు శుక్లనష్టము, ముష్టిమైధునములతో బాధపడుచుండుట-అకాలమరణములు.

ఒరదిగెంల సాదృశ్యము—అసహజమగు వేడిమివలన పండినవి త్వరలో కుళ్ళిపోవుట—నాగరికతయే అందుకు తోడ్పడుట—అందుకుగాను ఏమి చేయవలెను.

కూరను, పండ్లను ఎక్కువగా తినవలెననుట-మసాలాలను మానవలెననుట - కూర, పండ్లు, వలన కలుగు ఉపయోగములు - ఆవనూనె, కారములు పనికిరావనుట. ఆవను చర్మముమీద కట్టిన కలుగుబాధ-ఆవ, నూనెలలో వేడిమి దేహములలోని, జలధాతువును ఇగిరించి వేయుననుట-మితిమీరిన వేడివలన అకాల యౌవనోదయమగుట-వేపుడు కూరలవలన కలుగు నష్టము వేడినిలిచిపోవుట-మరబియ్యము, దాయపప్పులు ఆరుటకు తోడ్పడును. వీటివలన శ్వేతకుసుమ, శుక్లనష్టము, [illegible]తో బాధపడుట-దంపుడు బియ్యపు కడుగుతో మలబద్ధకము పోవుట-రోగములు అంతరించుట-సుగంధద్రవ్యములును అకాల యౌవనోదయమునకు తోడుపడుట-కాఫీ, టీ, కోకోలును అందుకే తోడగుచున్నవని ఆర్. డి. ట్రాల్ గారి అభిప్రాయము-వ్యాయామము చేసినయెడల అకాల యౌవనోదయము కలుగదు-మట్టిపాత్ర సాదృశ్యము.

3. ప్రణయరాజ్యము

ప్రణయరాజ్యము చాల గొప్పది. భార్యాభర్తల ప్రతికుదిరిన యెడల ప్రణయము ఆనందదాయకము-లేనియెడల దుఃఖభూయిష్ఠమగుట-భార్యాభర్తలు ఎవరిహద్దులను వారు దాటరాదనుట-ఒకరి బాధ్యతను మరొకరు అతిక్రమించినపుడే దుఃఖములు మొదలు-నేటి సంఘము స్త్రీని సరిదిద్దగలదుగాని-పురుషుని సరిదిద్దలేదనుట.

వెనుకటి మాతృ సంస్థలు – వైనతేయులు, కాద్రవేయులు, శౌనకులు, దైత్యులు, ఆదిత్యులు–మలబారులోని మాతృ సంస్థలు, దానిశేషమే-ఇప్పుడు పితృసంస్థలు–ఇక్ష్వాకువంశము, భరతవంశము, యదువంశము మొదలైనవన్నీ-'ఆత్మావై పుత్రనామాసి' అన్న ఆర్యోక్తి–పుత్రుడు బలవంతుడైనంతవరకు బాధలేకపోయినది.

దుర్బలుడై పోయినప్పటినుండి అనుమానము పెరుగుట: గుర్తులు కావలసి వచ్చినవి. మగవారి గొప్పతనం - ఆడుదాని కొద్దితనం - దాసీతనము, స్త్రీ కేవలము పనిముట్టు-అంతకన్నా హీనము-ఇవి మానసిక ప్రవృత్తి-సంప్రయోగము నిరాకరిస్తే రాక్షసము-మగవారి దృష్టిలో ఆడుది దాసి-ఆడవారి దృష్టిలో మగవాడు మోట మొద్దు - వీరిద్దరి సంతానము కొంటెకాయ అందుకనే 'పండిత పుత్రః శుంఠః'.

భార్యాభర్తల యిద్దరి సందున ఒద్దిక అవసరమనుట పరస్పరమూ ప్రేమించమనుట—న్యూనాధిక్యతలు ఉండరాదనుట.

దాంపత్యములో సంపూర్ణ సౌఖ్యమునకు స్త్రీకి సంపూర్ణ స్వాతంత్ర్యము ఉండాలనుట-గృహ్యసూత్ర వాక్యము ప్రమాణము-'ఉత్తరోవరః' మిథునకర్మకు స్త్రీ యజమానురాలు-పాపపుణ్యములకు ఇద్దరును సమాన భాగస్వాములనుట.

4. కన్యావరణము

విత్తనములోని గుణమునకును వంశముయొక్క వృద్ధికిని గల సంబంధము—క్షేత్ర, బీజముల రెంటి ప్రాధాన్యమూ—ఆరోగ్యము యొక్క ఆవశ్యకత — రోగములతో బాధపడువాడు. సంతానము కలుగకుండా జర్మనీ ప్రభుత్వమువారు అవలంబించిన స్టెరలైజేషన్ పద్ధతి - నిరపాయకరముకాదు. సంగమక్రియకు పై పద్ధతివలన నేమైనా అభ్యంతరము కలుగుతుందా? కలుగదు.

కాన్యాలక్షణములు—వాత్స్యాయమని వాక్యము ప్రమాణము—శాఖాంతర వివాహములు పనికిరావనుట-వర్ణాంతర వివాహము అసలే పనికి రాదనుట-భార్యాభర్తల వయస్సు తేడా-కన్య, కన్ను, ముక్కు, చెవులు, దంతములు బాగుగా ఉండవలెననుట-వాటికి సంబంధించిన దోషములు

ఉండరాదనుట-స్తనములు ఎండిపోయి ఉండరాదనుట-భాగవత వాక్యము ప్రమాణము.

విశేషమునకు భార్యాభర్తల వయస్సు-ఆవశ్యకత ఆరోగ్యమును క్రమముగా సాధించుకోవలసినదేగాని డబ్బుతో వచ్చేది కాదనుట.

6. ప్రణయ ప్రతిబంధకములు

ప్రణయ నిర్వచనము-ప్రేమ నిర్వచనము-ప్రణయ ప్రేమలకు గల భేదా-మోహనిర్వచనము-మోహము-బాధ-ప్రణయ ప్రతిబంధక కారణములు. ప్రణయస్వరూపము-ప్రణయ విచ్ఛిన్నమునకు గల కారణములు-తన్నివారణో పాయములు-అహంభావము-కృష్ణదేవరాయల సాదృశ్యము అతిశ్యత సంశయరోగము-న్యూనత్వము-అసూయ-అర్థార్జనవలన ప్రణయ ప్రతిబంధకము ఎట్లు యేర్పడుతుంది? మోహ కామ ప్రణయములకు గల భేదా-మోక్షసాధనకు ప్రణయము ప్రతిబంధకము కాదు. బుద్ధభగవానుడు బౌద్ధమతము-సన్యాసము-అతిపరిచయము-అమితత్వము-నగలు చీరెలు-భార్యాభర్తలు ఇద్దరూ సమానులేను-ధర్మ, అర్థ, కామములు మూడును ఒక దానికి మరొకటి ప్రతి బంధకము కాకూడదు-అన్యోన్యానుభావము ఉండవలెననుట.

6 సిగ్గు

సిగ్గు స్వరూపనిర్వచనము-జీవకోటి మీద సిగ్గు ప్రభావము-స్వాభావికవైహిక క్రియ సిగ్గు పుట్టుకకు కారణము-స్త్రీకి సిగ్గు అలంకారము-కవులవర్ణన-సిగ్గు ఒక ఉపకరణ-జుగుప్సకలుగకుండా ఉండేటందుకు-దుర్గంధ భూయిష్ఠమైన అవయవాలను చూచి అసహ్యించుకోకుండా, శారీరక ధర్మం-మనఃప్రవృత్తి-శృంగారము కొరకు కూడాను. స్వాభావికము-సిగ్గుకు వయస్సునకుగల సంబంధము-సిగ్గు ప్రణయమునకు అవసరము-సిగ్గు నాగరికతకు గుర్తు.

సంఘంలోని లోపములు-పూర్వకాలములో సిగ్గుకుగల స్థానము-ఇప్పుడు సిగ్గుకుగల స్థానము-వెనక అలంకారప్రాయము-ఇప్పుడు బాధాకరము. నిజమైన కామ సౌఖ్యము తగ్గుట, కావ్యముల ఉత్పత్తి-కావ్యముల ఎంచి ఆస్వాదన మెక్కువగుట.

7 ప్రణయకాలము

ప్రణయము అనుల్లంఘనీయము-ప్రణయముయొక్క ఆవశ్యకతను గూర్చిన రెండువాదములు-మొదటివాదము-మలమూత్ర కఫాదులవలె వీర్యముయొక్క విడుదల. ఈ వాదాలలోని లోపము-మల, మూత్ర, కఫాదులు దేహమునకు భారభూతములు-కాన విడుదల అవసరము-వీర్య లక్షణము-మలమూత్ర కఫాదులకును వీర్యమునకును గల తేడా-మరొక వాదము. సంతానప్రాప్తి కొరకే ప్రణయము-ప్రణయమునకును సంతానమునకును గల సంబంధము-ప్రణయము యొక్క ఫలము సంతానము-ప్రణయకారణ నిర్వచనము-వాత్స్యాయన వాక్యప్రమాణము-రక్తమునందును, నాడులయందును, గ్రంధులయందును, అధికముగా చేరిన శక్తి విడుదలయే ప్రణయ కారణము-ఆ కాలమున కలుగు దైహిక మానసిక ఆనందమే ప్రణయ ప్రయోజనము-సంతానభయము ప్రణయమునకు ప్రతిబంధకము-అధికశక్తి విడుదల.

రాగోదయము-రాగోద్ధతి-రాగప్రాప్తి, అష్టాంగ హృదయ వాక్యప్రమాణము మిధునక్రియయొక్క రెండు పక్షములు-మిధునక్రియలో ఆంతరంగికముగా జరుగు మార్పులు-దేహములోని గ్రంధులలో కలుగు మార్పులు-వయోగ్రంధి-పీనియల్ గ్రంధి-థైమస్ గ్రంధి-రేనాల్ గ్రంధి ఎడ్రినాలిన్ అనే ధాతువు. ఇంతేకాక ఇంకా యితర గ్రంధుల ఆరోగ్యావశ్యకత.

మిథునక్రియలో జననేంద్రియములలో కలిగేమార్పులు-భౌతిక మార్పులు-యోని వివరము బిగుసెక్కుట-స్త్రీ పురుషావయవముల సంకోచ వ్యాకోచములు-శుక్లవిస్రుతి-శోణిత విస్రుష్టి భౌతికముగా కలుగు వరపు-ఉచ్ఛ్వాస నిశ్వాసములు-వాయువుల విడుదల-చెమటపోయుట-స్త్రీలకు మూత్రించవలెనని కోరిక-పురుషులు ప్రయత్నాపూర్వకముగా మూత్రించవలెనను కోరిక-సంగము-పర్యవసానముగా ఉభయత్రా కలుగు సౌఖ్యము.

మిథునక్రియలో శ్వాసయొక్కయు. రక్త ప్రసరణము యొక్కయు. కండరములయొక్కయు తోడ్పాటు.

8 ప్రణయానుకూల కాలములు

సూర్యచంద్రులు ప్రణయ ప్రేరేపకులు-సూర్యచంద్రుల గమనమునకును దేహములోని అభిసరణములకు గల సంబంధము-హృదయస్పందనలకును సూర్యగతికిని గల సంబంధము-కామవాంఛకును సూర్యచంద్రుల గమనమునకును గల సంబంధము-ప్రణయమునకు అనుకూలమగు మాసములు, కన్యామాసము, మకరమాసము-సింహ, కన్య, తులామాసములలోని మొదటి భాగము. మకర, కుంభ,మీన మాసములలోని రెండవభాగము-పెద్దమనుష్యులలోని బిగుసుతనము విడుదల కాని శుక్ర, జననేంద్రియములలోని సీరియస్‌నెస్‌ను తగ్గిస్తాయి-నరాల్లో చల్లదనము కలుగుతుందనుట-పూర్వకవుల అభిప్రాయము శ్రవణానందములోని పద్యములు.

9 ప్రణయజనకములు

ప్రణయోద్దీపకమాసములు సూర్యచంద్రు లిద్దరును ప్రణయోద్దీపకులు-సూర్యచంద్రులకు గల స్థానము ప్రత్యక్ష ప్రణయజనకములు

రక్తముయొక్క పాటవము-నాడులలోని చల్లదనము-పై రెంటికిని ప్రణయమునకు గల సంబంధము-రక్త పాటవముయొక్క ప్రాధాన్యత-శశియొక్క ప్రాధాన్యము-సోమయాగము-కామజనకములలో చంద్రగతి ప్రాధాన్యము-చంద్రుడే కాక మిగిలిన గ్రహములున్నూ ప్రణయజనకము లేను. అమావాశ్యలందు సంగమ నిషేధము-"నిరింద్రియ స్పాౘర్" —

10 ప్రణయము ఆరోగ్యవర్ధకము

ప్రణయము ఆయురారోగ్యవర్ధక మని నిరూపణము-ఆహార, నిద్రా మైథునములు మూడును అవసరమేను-సంగమేచ్ఛను అణచి పెట్టినందు వలన కలుగు నాడీవ్యాధులు-చికాకు-ముక్కోపము-నాడీవ్యాధులతో బాధ పడువారివలన గలుగుచున్న చెఱుపులు-అసూయ-ఈర్ష్య ప్రణయమునకు పూర్వకాలములో గల ఆదరణ-ఇప్పుడున్న నికృష్టభావములు-బౌద్ధమత ప్రాబల్యము-ప్రణయమునకు అధోగతి సంభవించుట-వృద్ధియగుట-సరియైన కామసౌఖ్యము లోపించుట-ఉత్తమసంతానము లుప్తమగుట- పరదేశాక్రమణ-భారతదేశము స్వాతంత్ర్యమును కోలుపోవుట.

ప్రణయముయొక్క పూజ్యభావము లోపించుట దేశ స్వాతంత్ర్యమునకును, కామమునకును గల సంబంధము.

ప్రణయమువలన గ్రంథులలో కలుగుమార్పు ఫ్రెంచి డాక్టరు అభిప్రాయమును గూర్చి ప్రణయమునుగూర్చి యింగ్లీషు డాక్టరు అభిప్రాయము. ప్రణయము వలన గలుగు భౌతిక మార్పులు ప్రణయమునకును ఆత్మహత్యకును గల సంబంధము- ప్రణయము కోలుపోయిన వారిలోనే ఆత్మహత్యలు ఎక్కువగుట ప్రణయమువలన నాడులలో కలుగు ఉజ్జీవనము జీర్ణక్రియలో కలుగు ఉద్దీపనము.

11 కన్యావిస్రంభము

కామశాస్త్రమును వ్యాప్తి చేయవలసిన ఆవశ్యకత-లేనిచో కలుగు బాధలు-భార్యాభర్తలు ప్రథమసంగమమునకు పూర్వము మాటాలాడుకొని నందువలన కలుగు ఉపయోగములు భార్యాభర్తల పరిచయము అవసరమనుట రసోదయముకానపుడు నెఱపిన సంగమ క్రియవలన కలుగు ఫలితములు–తంద్ర, శోష, అపస్మారము రసోదయము స్త్రీ పురుషులిద్దరకును ఒకే కాలములో కావలెననుట–ఏకత్రా కలిగినందువలన గలుగు ఫలితములు-కన్యావిత్తమును స్వాధీనపరచుకొనుటకే కన్యావిస్రంభణమని నామకరణము.

వాత్స్యాయన వాక్యప్రమాణము - కన్నెరికము - భార్యాభర్తల పరిచయము. అవసరము-ఉద్వేగముతో నెఱపిన సంప్రయోగమువలన కలుగు ఫలితములు-సంగమ వైముఖ్యము. శాశ్వత విత్రాసము.

రసోదయము కానిది సంగమక్రియకు దొరకొనరాదనుట

12. శ్రవణేంద్రియము

ప్రణయతంత్రములో శ్రవణేంద్రియమునకుగల స్థానము—పంచేంద్రియములలో శ్రవణేంద్రియమునకుగల స్థానము-శ్రవణేంద్రియములలో వాగింద్రియముకూడా కలిసియే ఉన్నదనుట - భార్యాభర్తల యందు న్యూనాధిక్యతలు లోపించాలి–ప్రణయ రాజ్యములో ఇద్దరు సమాన భాగస్వాములని గ్రహించాలి-ఒద్దిక కుదరాలి.

భర్తయందు న్యూనభావము కలుగుట వలన కలుగుబాధలు.

13. త్వగింద్రియము

త్వగింద్రియస్వరూపము-ప్రణయపూర్వరూపము - ప్రణయంలో త్వగింద్రియమునకుగల స్థానము-త్వగింద్రియ నైర్మల్య ఆభ్యంగనం

యొక్క ఆవశ్యకత స్నానముయొక్క ఆవశ్యకత దేహశుద్ధి అవసరం-నిగ్గుయొక్క ప్రభావం సూర్యయొక్క ప్రభావం ఉత్తరరామ చరితంలోని నిదర్శనము అభ్యంగనమును గూర్చి వాత్స్యాయన వాక్యము - అభ్యంగనం ఆచారముగా మారుట పండుగ రోజులలో మాత్రమే అభ్యంగనం చేయుట నాగరికతా ప్రభావము వలన అభ్యంగనం మీద నేవగింపు అభ్యంగనము వలన కలుగు భౌతిక మార్పులు రక్త ప్రసరణలో కలుగు తేడాలు.

బహిష్కారావయవములు - చర్మమునకుగల స్థానము - భార్యాభర్తల రంగులు-ఘోషాపద్ధతివలన కలుగునష్టములు-చర్మ సౌందర్యం పోవుట త్వగింద్రియ నైర్మల్యమునకు వ్యాయామము అవసరము - జాతి ఔన్నత్యమునకు కామశాస్త్ర ప్రబోధమునకుగల సంబంధం.

త్వగింద్రియ నైర్మల్యమునకు ఆహారమునకుగల సంబంధము-మాంసాహారుల చర్మముయొక్క కంపు-చుట్ట, బీడీ, సిగరెట్లవలన కలుగు అపకారములు.

14. నయనేంద్రియము

నయనేంద్రియ స్వరూపము—నయనేంద్రియము ప్రాధాన్యము - వాత్స్యాయన వాక్య ప్రమాణము రామాయణంలోని శ్రీరామవర్ణన-ఆరోగ్య స్వరూపం సౌందర్య లక్షణములు-జాత్యభివృద్ధికి ఆరోగ్యమునకు గల సంబంధం-వ్యాయామావశ్యకత. ఆహార పదార్థములకును దేహ సౌందర్యమునకును గల సంబంధం.

స్త్రీ పురుషులలో కలుగు సీరియస్ నెస్-నరములలోని బిరుసుతనం-పాటలు, పద్యాలు అన్నీ.

15. రసనేంద్రియము

రసనేంద్రియ స్వరూపము జిహ్వ, గుహ్యములకుగల సంబంధం–ఇంద్రియశోషణం పనికిరాదనుట–ఆహారమునకును ప్రణయమునకునుగల సంబంధం–జిహ్వేంద్రియ నైర్మలం బ్రహ్మచర్యములోని రకములు–సంప్రయోగ కాలములు–ధర్మశాస్త్ర వాక్య ప్రమాణం. యుక్త కాలములో సంప్రయోగమును నెఱవేసందువలన కలుగు ఉపయోగములు.

16. ఘ్రాణేంద్రియము

ఘ్రాణేంద్రియ స్వరూపం–ప్రణయ తంత్రములో ఘ్రాణేంద్రియమునకుగల స్థానం–ఘ్రాణేంద్రియ సున్నితత్వము–స్త్రీ, పురుషుల ఘ్రాణశక్తి–పూవులు వాత్స్యాయన వాక్య ప్రమాణం–స్త్రీ, పురుషులిద్దరును పూవుల ధరించుట–రామకృష్ణుల సాదృశ్యం బౌద్ధమతము యొక్క ప్రభావం–మల మద్ధకంవలన దేహసౌందర్యంపోవుట ఘ్రాణేంద్రియ నైర్మల్యం అవసరమనుట ప్రణయ తంత్రములో ఘ్రాణేంద్రియం ముఖ్యం.

17. రంజనము

రంజన నిర్వచనం. సంప్రయోగకాలం. అకాల సంప్రయోగం వలన కలుగు బాధలు. ప్రణయ ప్రధానాంగములు. రసోదయం రసోద్ధతిః రసప్రాప్తి. స్త్రీ పురుషులయందు కలుగవలసిన తరుణం–తరుణం భిన్నమైనపుడు స్త్రీ, పురుషులలో కలుగు బాధలు–రాగోదయకాలం రాగోదయమైనప్పుడు దేహంలో కలుగు మార్పులు–స్త్రీ లక్షణం వాత్స్యాయనవాక్య ప్రమాణం కళలను–ప్రేరేపించుట కళా స్థానములు–రసప్రాప్తి.

18. వైముఖ్యము 187-195

ప్రథమ సంగమం–తొలి మూడు దినాలు–మలిదినాలు–ఉత్సాహం లోపించుట–సంపూర్ణ సౌఖ్యం కలుగుట - రంజన విధానములు అవలం

బించుట-కొన్ని తరుణములలో ఆ రంజన విధానమున్ను ఉపయోగపడకుండుట-పై ముఖ్యకారణమును వెతుకుట ఆసలు సూత్రమును తెలుసుకొనలేకపోవుట-వివేకహీనురాలని దూషించుట-అనుమానించుట-సంశయ రోగ ప్రవేశం-భార్య భర్తను శంకించుట-అకాల సంప్రయోగమునకు యుక్తమైనదినములు-కళాస్థానములు-ప్రణయపు ఆటు, పోటు, స్త్రీవశం తప్పే వైముఖ్యం సంభవిస్తుందనుట.

19. ఋతుకాలము

గడియారంలోని స్ప్రింగు మాదిరిగా స్త్రీలలో ఋతుకాలం-గడియారంలోని స్ప్రింగు బిగువిని కాపాడు టెంత అవసరమో స్త్రీ లలో ఋతుకాలమును కనుగొని సంప్రయోగ కాలమును కనుగొని సంప్రయోగమును నెరపుటయు అంతే అవసరం. పద్మినీజాతి స్త్రీకి అనువగు దినములు, హస్తినీజాతి స్త్రీకి అనువగు దినములు శంఖినీజాతి స్త్రీకి అనువగు దినములు, చిత్రిణీజాతి స్త్రీకి అనువగు దినములు-ప్రమాదరహిత దినములు మూడు 15, 16, 27 సంప్రయోగ నిత్యకర్మగా చేసినందువలన కలుగు దుష్ఫలితములు సంపూర్ణ సౌఖ్యమును పొందవలసిన పద్ధతి.

20. విధులు; నిషేధములు

ధర్మశాస్త్ర సాంప్రదాయం-దర్శనములు పూర్ణ మావస్యలు ఋతు దినములైనను నిషేధంలు మధ్యాష్టమి పనికిరాదనుట-అవాంతరాలు-నపుంసకత్వం ప్రాప్తించుట-అమితి సంగమేచ్ఛకు కారణం - తిండిపోతుతనం సోమరితనం-ఋతుకాలమైనను కలియరాని సంఘటనలు.

21. స్త్రీ దౌష్ట్యము

మొదటి రోజులలో భర్తచే అణచివేయబడిన స్త్రీయొక్క మానసిక ప్రవృత్తి-సంపూర్ణ కామవాంఛ కలిగేవరకు వేచి ఉండాలనుట - దౌష్ట్యం

స్త్రీ పురుష లిద్దరిలోనూ సమానమైన - సంఘం స్త్రీ దౌర్బల్యమును చెప్పుతుంది.

22. కళలు

రాగోదయము, రాగోద్ధతి, రాగప్రాప్తి, స్త్రీ పురుష లిద్దరిలోను ఒకే తరుణంలో కావలెననుట-అట్లయిన కలుగు ప్రయోజనాలు-కానిచో కలుగునష్టములు-రసోదయం కానిదే సంప్రయోగ మారంభిపరాదనుట-కళా స్థానములు-హరిహరభట్ట వాక్య ప్రమాణం - కళాసాంప్రదాయం-శుక్లపక్ష, కృష్ణపక్ష ప్రశంస-జాతుల పరామర్శ-కళాస్థానాలు-స్త్రీ సుముఖత-విముఖత కళాస్థానముల స్పృశించి రాగోదయమును కలిగింప—జూచుట ప్రణయ తంత్రమునకు ఉపాంగం మాత్రమే ననుట.

23. కళలను గణించుట

దశ సంస్కారములు-పంచతంత్రములు-తాడనస్థానములు-పీడన స్థానములు–దంతక్షతస్థానములు-నఖక్షతస్థానములు-చుంబనస్థానములు – చాలనస్థానములు-వషట్కారస్థానములు పీడనస్థానములు-అక్రమ సంప్రయోగం–నష్టములు-వాత్స్యాయన వాక్యం–భావప్రాప్తి-సందుష్యభావావస్థ-విత్రాసము-చికాకు-కార్శిత-నిస్సత్తువ, శ్వేతకుసుమాది వ్యాధులు.

24. రతిభేదములు

మూడు విధములైన రతిభేదములు. మొదటి వర్గీకరణం స్త్రీ పురుష జననేంద్రియ పరిమాణం, పురుషులలోని జాతులు, 1 శశజాతి 2. వృషజాతి, 3. అశ్వజాతి, వాత్స్యాయన వాక్యం-స్త్రీలలోకి జాతులు, 1. మృగి, 2. బడబా, 3. హస్తినీ, పురుషులలోకి 1, 2, 3 జాతులకు క్రమముగా స్త్రీలలోని 1, 2, 3 జాతులకు జత కుదిరినపుడు సమరత మును-పురుషులలోని 1, 2, 3 జాతులకు స్త్రీలలోని 2, 3, 1 జాతులకు

జంట కుదిరినపుడు ఉన్నత రతములు-పురుషులలోని 1, 2 స్త్రీలలోని 2, 3 జాతులకు జంట కుదిరినపుడు నీచ రతములు-ఉన్నత రతములు ప్రాజాపాయరరములు. రెండవ వర్గీకరణ-సంప్రయోగ కాలమున పొందు ప్రీతినిబట్టి మందవేగులు, మధ్యమవేగులు చండవేగులు, స్త్రీ పురుషులు సమానవేగం గలవారైనపుడు సమరతమగును. ఉన్నతరతములు, నీచ రతములు-నీచతర రతములు.

25. యంత్ర సామరస్యము

యంత్ర సంబంధమైన ఒడ్డిక - వేగసంబంధమైన ఒడ్డిక - సకాల సంబంధమైన ఒడ్డిక-స్త్రీ పురుషావయవముల పరిమాణం - బంధనములు - బాభ్రవీయులమతము-ఉత్ఫుల్లకం-విజృంభితకం-ఇంద్రాణికం-సంపుటం - పీడితకం-వేష్టితకం-బాడబకము.

సువర్ణనాభునిమతం-భుగ్నకం-జృంభితకం-ఉత్పీడితకం - అర్ధపీడితకం-వేణుదారితకం-శూలాచితకం-కార్కటకం-పీడితకం-పద్మాసనం.

26. వేగసామరస్యము

పురుషునకు రసోదయం-స్త్రీకి రసోదయం-దశ సంస్కారములు-పంచతంత్రములు-ఆలింగనములు - నూతన ఆలింగనములు - పరిచయాలింగనములు-గాఢాలింగనములు-రాగోదయం-రాగోద్గతి-రాగప్రాప్తి ఉభయత్ర ఒకే తరుణమున కావలెననుట - లేనియెడల పంఢత్వ భావావస్థ కలుగుననుట-హిస్టీరియా మొదలగు వాత వ్యాధులకు గురియగుననుట-అక్రమ సంప్రయోగంవలన నీరసము కలుగుననుట.

27. కాల సామరస్యము

కాల నిర్వచనం-శీఘ్రకాల, మధ్యమకాలం, చిరకాల, స్త్రీ పురుషులు-ఉన్నతరతము-నీ చరతము, నీచతరరతం-కాలసామరస్య శబ్దనిర్వచనం-

వాజీకరణపద్ధతి, బ్రహ్మచర్యం - అమనస్సంప్రయోగం - ఆవేగసంప్రయోగం–అచలసంప్రయోగం-అవిసృష్టి సంప్రయోగం-శీతం - క్షారం-హవనం నిగ్రహం-సకమ, ఋతుకాల సంప్రయోగము వలన లాభములు.

28. కొన్ని సామాన్య విషయములు

యంత్రములమార్పు వీలులేదనుట-వేగకాలసామరస్యములు-సులభసాధ్యములు-యుక్తి, గీతము; శాస్త్రము అవసరం - విరుద్ధ యంత్రములు తటస్థపడినపుడు రంజనము దుర్లభము, మేదోవృద్ధికన్న కండర పటుత్వము ప్రణయమునకు అనుకూలం-మరిగుజ్జులు పనికిరారు. ఇంకా యితర చమత్కార బంధనములు - ఉత్తానకరణంబులు-స్థితకరణంబులు-తిర్యక్కరణంబులు - ఉద్ధితకరణంబులు - వ్యాకరణంబులు – భావప్రాప్తి అయిన కొంతకాలమువరకు స్త్రీ అవయవములో పురుషావయవమును ఉంచవలెననుట-కలుగు ప్రయోజనములు-అవయవక్షాళనం-ప్రయోజనం ముఖప్రక్షాళనములు గండూషణము-బిజినెస్-గా ముగించరాదు.

మరొక సంప్రయోగమునకు నాందిగా నుంచవలెననుట శ్రీనాథ వాక్యము-ఏకాకిగా నుండుట భరింపరానిది. వ్రణ, క్షయాదులకంటె తీవ్రతరమైనది.

29. శౌచము

స్త్రీ అవయవ శౌచము విధానం-అవయవములో ఊరినరసం-వాసన-పటములు-స్త్రీ జననేంద్రియము యందలి వెలుపలి భాగము-లోపలి భాగము-సంప్రయోగము కాలమునందు ఊరు జీవద్రవములు-మలకోశము జననేంద్రియముల శౌచము-ఒక దానికిని మరొక దానికిని గల సంబంధము-శౌచహీనత భరింపరానిది–పురుషావయవ శౌచము-శౌచహీనతవలన కల్గు వ్యాధులు.

**

సంప్రదించిన గ్రంథములు

ఈ గ్రంథ రచనకు ఈ దిగువ పేర్కొనిన గ్రంథములను సంప్రదించితిని.

1. వాత్స్యాయన కామసూత్రములు, యశోధరుని జయమంగళ వ్యాఖ్యానము, బ్రహ్మశ్రీ పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారి తెలుగు వివరణమును గల ప్రతి వెల రు. 20-0-0.

గ్రంథమునందు కేవలము శాస్త్రీయముగా వివాహమైన దంపతులే గాకుండా, పరస్త్రీలతోను, పరపురుషులతోను, వితంతువులతోను, విటులతోను గూడ సుఖించి యేదో విధముగా కామపురుషార్థము చరితార్థమగుటకు మార్గములు పేర్కొనబడినవి. వేశ్యాగమనమును గురించియే ప్రత్యేకాధికరణ మున్నది. నపుంసకులు, షండులు సుఖించుటకును అందు పాపరిష్కాది మార్గములు చూపబడినవి. ఇంత వ్యాప్తిగల గ్రంథములోనుండి ధార్మిక వివాహమున బద్ధులైన యువతీయువకుల కొఱకు అవసరమైన గ్రంథ భాగములను వినియోగించుకొంటిని.

2.	రతి రహస్యము	రు. 8-00
3.	యల్లయ కొక్కోకము	రు.1-00
4.	Studies in the Psychology of Sex by Havelock Ellis T.D. (Too extensive) 7 books in 4 Vols	50-00
5.	Psychology of Sex by Do	10-00
6.	Marriage and Morals by Bertrand Russel	6-00
7.	Married Love by Marie Stopes	3-00
8.	Enduring Passion by Do	3-00
9.	Sex Problems in India by N.S. Phadke	6-00

10.	The Problem of Purity by Violet M. Firth	2-00
11,	The Sexual Life by C.W. Malachow M.D.	15 00
12.	The Art of Love and Sane Sex Living by A P. Pillay	15-00
13.	Sex knowledge for boys by Do	1 50
14.	Sex knowledge for girls by Do	1-50
15.	Riddle of Sex Taun Baum	4-50
16.	Ideal Marriage by Van De Velde	25-00
17.	Sex Hostility in Marriage By Do Books i6, 17 were thoroughly taken aid of	17 00
18.	జయదేవ మహాకవి రచిత గీతగోవింద కావ్యము	1-50
19.	శ్రీనాధుని శృంగార నైషధము-వేదము వేంకటరాయ శాస్త్రి గారి సంజీవని వ్యాఖ్యతో గలది	6-00
20.	గోపీనాధము వేంకటకవి రచిత బ్రహ్మానందము	1-00
21.	పెద్దనకవి రచిత స్వారోచిష మనుసంభవము	1-50
22.	సంకుసాల నృసింహకవి రచిత కవికర్ణ రసాయనము	2-00
23.	ముద్దుపళని రచిత రాధికాసాంత్వనము	1-00
24.	చేమకూర వేంకటకవి రచిత విజయ విలాసము	0-50
25.	శ్రీమద్రామాయణము సుందరకాండము	1-50
26.	శ్రీమద్భాగవతము దశమస్కంధము	2-50
27.	కూచిమంచి తిమ్మకవి రచిత రసికజన మనోభిరామము	0-100
23.	దేవీభాగవతము ప్రథమస్కంధము	4.00
28.	అష్టాంగ హృదయము సూత్రస్థానము	6-00

సుఖ సంసారము

శ్లో॥ పద్మాపయోధర తటీ పరిరంభ లగ్న
కాశ్మీర ముద్రిత మురో మధుసూదనస్య
వ్యక్తానురాగ మివ ఖేల దనంగ ఖేద
స్వేదాంబుపూర మనుపూర యతు ప్రియంవః॥

జయదేవ కవి

పురుషార్థములు నాలుగు—ధర్మము, అర్థము, కామము మోక్షము నని. అందు మోక్షమునకు కామము, కామమునకు ధర్మార్థములు సాధన ములై ఉన్నవి. ఇదే ఉద్దేశ్యము 'కామిగాని మోక్షగామిగాడు' అనే వాక్య ములో నిమిడియున్నది. పరమ భక్తాగ్రేసరులైన త్యాగరాజుగారు కూడా 'రాగ రహితులకు మోక్షము గలదా' అని గానము చేసినారు.

నిజమేమనగా మోహము, కామము, ప్రణయము, ప్రేమ, భక్తి ఇవన్నికూడా ఒకే ప్రేమవృక్షముయొక్క ఉత్తరోత్తర ఫలములై యున్నవి. ప్రేమ అనునది తియ్యమామిడి చెట్టు. అందులోని కారుపిందె మోహము. ఒగరుకాయకామము. పులుపు, తీపి కలిసిన కాయ ప్రణయము. ప్రేమ, భక్తి ఈరెండీ అవినాభావ సంబంధము కలిగిన, సుపరిపక్వమైన మధుర ఫలము ప్రేమ. అనగా ప్రేమలో నుండే కారూ, ఒగరూ, పులుపూ, తీపిగా పరిణామము పొందినవి. తియ్యదనము రావలెనంటే పులుపు రాకుండా తప్పదు. అందుకనే పరమ భక్తులుగా నుండువారికి దాంపత్య ములో కూడా రక్తి ఉంటుంది. మనము అనుకొంటాముగదా "ఇంత

భక్తుడే, ఈయనకు కూడా సంసార జంజాటము వదలలేదేమి?'' అని. ఇట్టి వాదును భరించలేకయే కొంత మంది సంసారాన్ని కాలదన్ని భక్తివశము గాక రెంటికి చెడ్డ రేవడలగుచున్నారు. 'మనమింత త్యాగము చేశామే, మనకు భక్తి కుదురుటలేదే'మని వారు పరితపించుచుందురు.

ఈ సంగతి తెలియుటవలననే జ్ఞానగురువులగు నారాయణుడు, బ్రహ్మదేవుడు, వశిష్ఠుడు, శక్తి, పరాశరుడు, వ్యాసుడు, శుకుడు, గౌడపాదుడు మొదలైన వేద గురువు లందరును దాంపత్యము స్వీకరించినవారే. జగద్గురువులైన శంకరాచార్య స్వామియును, అమరుక దేహములో నుండి దాంపత్యమును చవిచూడక తప్పలేదు. భర్తృహరి కూడ యిలా అన్నాడు.

శ్లో॥ విశ్వామిత్ర పరాశర ప్రభృతయో వాతాంబు పర్ణాశనాః
తేపి స్త్రీముఖ పంకజం సులలితం దృష్ట్వైవ మోహంగదితాః.
శాల్యన్నమ్ సమృతం పయోదధియుతం
భుంజంతియే యన్నరా
స్తేషా మింద్రియ నిగ్రహోయది భవేద్వింధ్యః ప్లవేత్ సాగరే.

మనమెరిగినవారిలో బ్రహ్మచర్యాన్ని అనుష్ఠించటానికి ప్రయత్నముచేసి తాము పడిన పాట్లను గ్రంథస్థము చేసినవారిలో స్వామి వివేకానందులు ఒకరు. ఆయన తనకు కలిగిన కామోద్రేకాన్ని స్నానపానాదులతోగాని, యోగముతోగాని ఆపుకోలేకపోయిరి. కాలే కుంపమీద ఆసనమువుంచి కాల్చుకొని ఆ పుండుతో బాధపడ్డారు ముల్లుబాధపడలేక కొఱ్ఱుదిగొన్నట్లు.

నైష్ఠిక బ్రహ్మచర్యము అసాధ్యమని మేమనము. కాని అది యెన్నో జన్మల సంస్కారంవల్ల ఒకానొకరికి సాధ్యమవుతుంది.

అప్పుడుకూడ ఎంతో మనోనిగ్రహము కావలెను. ఎంతో దేహబాధయును పడవలెను. ఎవరైనా ఒకరోజు జాగరణ చేయుట అంటే కష్టపడి చేయవచ్చును. అదే వరుసగా కొన్నిరోజులు చేయాలంటే హానికరమే కాకుండా అసాధ్యమూను. ఆహార, నిద్రా, మైథునములు ఏ మాత్రము చైతన్యము కలిగిన జీవికైనను సామాన్య ధర్మములు. ఎంతటి బ్రహ్మజ్ఞులుకూడా వీనిని నిరాకరించి సుఖపడజాలరు.

వాత్స్యాయనుడు కూడా 'ఆహార సధర్మాణోహి కామః' అనుచున్నాడు. అనగా దేహధారులైనవారలకు ఆహారము భుజించుట యెట్లు అవసరమో, సంప్రయోగము కూడా అట్లె అవసరమని దీని యర్థము. దేహపోషణకు అవసరమైన ఆహార పానీయములు భుజించియును, పరిశుద్ధమైన వాయువును పీల్చియును సూర్యకాంతి తగులని యెడల మన ఆరోగ్యమెట్లు సంపూర్ణ వికాసము నొందదో, నిద్ర, విశ్రాంతి లేనియెడల ఎట్లు దేహారోగ్యము చెడిపోవునో యట్లే పరిపూర్ణారోగ్యమును కోరు మానవుడు విధి ననుసరించే యుక్తమైన పరిమితిలో సంప్రయోగము కూడా చేయక తప్పదు. విధ్యనుసారముగా సంప్రయోగము చేసినవారికి కలిగే ఫలాలను గురించి అష్టాంగ హృదయము, సూత్రస్థానములో సప్తమాధ్యాయమునందు వాగ్భటుడు ఇట్లు చెప్పియున్నాడు.

శ్లో॥ స్మృతిర్మేధాయురారోగ్యం పుష్టేంద్రియ యశోబలైః
అధికామందజరసో భవంతి స్త్రీషు సంయుతాః.

అనగా విధ్యనుసారముగా స్త్రీసంయోగము చేసినవారు అధికముగా స్మృతి, బుద్ధి, ఆయుస్సు, ఆరోగ్యము, శరీరపుష్టి, ఇంద్రియ పట్టుత్వము గలవారయ్యెదరు. వారికి యశస్సు, బలమును ఉండును. ముసలితనము వారికి స్వల్పముగానే ఉండును.

అయితే కామాగ్ని గురించి ప్రజలలో వ్యాపించిన యేహ్య భావము నకు కారణమేమి అని అడుగవచ్చును. విధివిరుద్ధమైన పద్ధతిని, సంప్ర యోగము నెరపినవారికి కలిగే పెట్టపు గురించి కూడా వాగ్భటుడు అదే ప్రకరణములో ఇలా చెప్పియున్నాడు.

శ్లో॥ భ్రమ క్లమోరుదౌర్బల్యం బలధాత్వింద్రియక్షయః
అపర్వ మరణం చస్యాత్ అన్యథా గచ్ఛతః స్త్రియమ్॥

విధి నతిక్రమించి సంప్రయోగము నెఱపినవారికి భ్రమ, బడలిక, తొడలయందు దౌర్బల్యము, బలము, ధాతువు, ఇంద్రియములు క్షీణిం చుట, అకాలమరణమును కలుగుట సంభవించును. అందువల్లనే యుక్తము కాని విధముగా సంప్రయోగమును చేసి భ్రష్టులైన పండితులే ఈ ప్రవాద మును ప్రచారములోనికి తెచ్చినట్లు తోచుచున్నది. వాత్స్యాయనుడు కూడా కామశాస్త్రమును గూర్చి చెప్పిన ప్రకారమునకు ఈ విధముగా జవాబు చెప్పుచున్నాడు.

సూ॥ బోద్ధం వ్యంతు దోషేష్విప

నహి భిక్షుకా స్సంతీతి స్థాల్యోనాధి శ్రియంతే ।
నహిమృగా స్సంతీతి యవా నోప్యంతే ।

అనగా అజీర్ణాది దోషములయందు వలెనే సంప్రయోగ విషయ ములోకూడా ప్రతివిధానము అవలంబింపవలెను. అనగా అజీర్ణకర పదార్థ ముల మాని ఆయురారోగ్య బలవర్ధకములైన ఆహార పదార్థముల నెట్లు సేవించున్నామో అట్లే సంప్రయోగ విషయముకూడ విధిని తెలిసి నిషేధ ములను వర్జించి బలాయురారోగ్యైశ్వర్యములను పొందవలెనియున్నది. బిచ్చగాండ్రు బాధపెట్టుదురని మనము అన్నము వండుకొనుట మాను చున్నామా ? పశువులు, మృగములు బాధించునని పంటచేను వేసుకొనుట

మానుదుమా ? అని దీని అర్థము. కామశాస్త్రమునకు వ్యాఖ్యానము వ్రాసిన యశోధరుడు కూడా ఈ క్రింది శ్లోకమును ఉదహరించుచున్నాడు.

శ్లో తృణానా మివహి వ్యర్థమ్ వృణామ్ జన్మసుఖద్విషామ్
దోషాస్తు పరిహర్తవ్యా ఇత్యాచార్యైస్త్రిరి వృతమ్.

సుఖమును శత్రువువలె భావించువారి జన్మ గడ్డిపోచవలె వ్యర్థమ యినది. ఆచార్యులు ఇట్లు నిర్ధేశించిరి. దోషములను వదలి సుఖమును అనుభవింపవలెను.

ఇంకొక శ్లోకమును కూడా ఉదహరించెదను :

శ్లో త్యాజ్యమ్ సుఖమ్ విషయ సంగమ జన్మ పుంసామ్
దుఃఖోప సృష్టమితి మూర్ఖ విచారణైషా
వ్రీహీమ్ జహసతి సితోత్తమ తండు లాఢ్యామ్
కోనామ భోస్తుష కణోపహితాన్ హితార్థీ

అనగా విషయం సంగజనితమగు-సుఖము, అనగా కామసుఖము దుఃఖ మిశ్రితమైయుండును. కాబట్టి పనికిరాదు. అనెడి వాదము మూర్ఖ వాదము. పైని పొట్టు ఉంటుందనే భయముతో తెల్లని మంచి బియ్యము వాడుకోకుండా యెంత మూర్ఖుడయినా ఉంటాడా అని అర్థము. అనగా ప్రణయాన్ని కూడా విధి విహితముగా ఆచరించుటయే మంచిదని ఈ శ్లోకముచేత కూడా నిరూపించినారు. ఈ అభిప్రాయమును వాత్స్యాయ నుడు ఇంకొక శ్లోకముతో కూడా నిరూపించుచున్నారు.

శ్లో॥ ఏవమర్థంచ కామంచ ధర్మం చోపాచరన్నరః
ఇహాముత్రచ నిశ్శల్య మత్యంతసుఖ మశ్నుతే.

ధర్మార్థ కామములను ఈ విధముగా ఆచరించువారు శంకాకళంక రహితమును, పరమమును, అగు సుఖమును ఇహ, పరలోకము లందు పొందుదురు.

అయితే కామాగ్ని గురించి ప్రజలలో వ్యాపించిన యేహ్య భావమునకు కారణమేమి అని అడుగవచ్చును. విధివిరుద్ధమైన పద్ధతిని, సంప్రయోగము నెరపినవారికి కలిగే చాట్లను గురించి కూడా వాగ్భటుడు అదే ప్రకరణములో ఇలా చెప్పియున్నాడు.

శ్లో॥ భ్రమ క్లమోరుదౌర్బల్యం బలధాత్వింద్రియక్షయః
అపర్వ మరణం చస్యాత్ అన్యథా గచ్ఛతః స్త్రియమ్॥

విధి నతిక్రమించి సంప్రయోగము నెఱపినవారికి భ్రమ, బడలిక, తొడలయందు దౌర్బల్యము, బలము, ధాతువు, ఇంద్రియములు క్షీణించుట, అకాలమరణమును కలుగుట సంభవించును. అందువల్లనే యుక్తముకాని విధముగా సంప్రయోగమును చేసి భ్రష్టులైన పండితులే ఈ ప్రవాదమును ప్రచారములోనికి తెచ్చినట్లు తోచుచున్నది. వాత్స్యాయనుడు కూడా కామశాస్త్రమును గూర్చి చెప్పిన ప్రకారమునకు ఈ విధముగా జవాబు చెప్పుచున్నాడు.

సూ॥ బోద్ధం వ్యంతు దోషేష్వివ

నహి భిక్షుకా స్సంతీతి స్థాల్యోనాధి శ్రీయంతే।
నహిమృగా స్సంతీతి యవా నోప్యంతే।

అనగా అజీర్ణాది దోషములయందు వలెనే సంప్రయోగ విషయములోకూడా ప్రతివిధానము అవలంబింపవలెను. అనగా అజీర్ణకర పదార్థముల మాని ఆయురారోగ్య బలవర్ధకములైన ఆహార పదార్థముల నెట్లు సేవించున్నామో అట్లే సంప్రయోగ విషయముకూడ విధిని తెలిసి నిషేధములను వర్జించి బలాయురారోగ్యైశ్వర్యములను పొందవలెనియున్నది. బిచ్చగాండ్రు బాధపెట్టుదురని మనము అన్నము వండుకొనుట మానుచున్నామా? పక్షులు, మృగములు బాధించునని పంటచేను వేసుకొనుట

మానుదుమా ? అని దీని అర్థము. కామశాస్త్రమునకు వ్యాఖ్యానము వ్రాసిన యశోధరుడు కూడా ఈ క్రింది శ్లోకమును ఉదహరించుచున్నాడు.

శ్లో తృణానా మివహి వ్యర్థమ్ వృథామ్ జన్మసుఖద్విషామ్
దోషాస్తు పరిహర్తవ్యా ఇత్యాచార్యైస్త్సిరీ వృతమ్.

సుఖమును శత్రువువలె భావించువారి జన్మ గడ్డిపోచవలె వ్యర్థమయినది. ఆచార్యులు ఇట్లు నిర్ధీకరించిరి. దోషములను వదలి సుఖమును అనుభవింపవలెను.

ఇంకొక శ్లోకమును కూడా ఉదహరించెదను :

శ్లో త్యాజ్యమ్ సుఖమ్ విషయ సంగమ జన్మ పుంసామ్
దుఃఖోప స్పృష్టమితి మూర్ఖ విచారణైషా
గ్రీహిమ్ జహసతి సితో త్తమ తండు లాఢ్యామ్
కోనామ భోస్తుష కణోవహితాన్ హితార్థీ

అనగా విషయం సంగజనితమగు-సుఖము, అనగా కామసుఖము దుఃఖ మిశ్రితమైయుండును. కాబట్టి పనికిరాదు. అనెడి వాదము మూర్ఖ వాదము. పైని పొట్టు ఉంటుందనే భయముతో తెల్లని మంచి బియ్యము వాడుకోకుండా యెంత మూర్ఖుడయినా ఉంటాడా అని అర్థము. అనగా ప్రణయాన్ని కూడా విధి విహితముగా ఆచరించుటయే మంచిదని ఈ శ్లోకముచేత కూడా నిరూపించినారు. ఈ అభిప్రాయమును వాత్స్యాయనుడు ఇంకొక శ్లోకముతో కూడా నిరూపించుచున్నారు.

శ్లో॥ ఏవమర్థంచ కామంచ ధర్మం చోపాచరన్నరః
ఇహా ముత్రచ నిశ్శల్య మత్యంతసుఖ మశ్నుతే.

ధర్మార్థ కామములను ఈ విధముగా ఆచరించువారు శంకాకళంక రహితమును, పరమమును, అగు సుఖమును ఇహ, పరలోకము లందు పొందుదురు.

అయితే కామాగ్ని గురించి ప్రజలలో వ్యాపించిన యేహ్య భావము నకు కారణమేమి అని అడుగవచ్చును. విధివిరుద్ధమైన పద్ధతిని, సంప్ర యోగము నెరవినవారికి కలిగే పాట్లపు గురించి కూడా వాగ్భటుడు అదే ప్రకరణములో ఇలా చెప్పియున్నాడు.

శ్లో॥ భ్రమ క్లమోరుదౌర్బల్యాం బలధాత్వింద్రియక్షయః
అపర్వ మరణం చస్యాత్ అన్యథా గచ్ఛతః స్త్రియమ్॥

విధి నతిక్రమించి సంప్రయోగము నెఱవినవారికి భ్రమ, బడలిక, తొడలయందు దౌర్బల్యము, బలము, ధాతువు, ఇంద్రియములు క్షీణించుట, అకాలమరణమును కలుగుట సంభవించును. అందువల్లనే యుక్తము కాని విధముగా సంప్రయోగమును చేసి భ్రష్టులైన పండితులే ఈ ప్రవాద మును ప్రచారములోనికి తెచ్చినట్లు తోచుచున్నది. వాత్స్యాయనుడు కూడా కామశాస్త్రమును గూర్చి చెప్పిన ప్రకారమునకు ఈ విధముగా జవాబు చెప్పుచున్నాడు.

సూ॥ భోద్ధం వ్యంతు దోషేష్వివ

నహి భిక్షుకా స్సంతీతి స్థాల్యోనాధి శ్రీయంతే।
నహిమృగా స్సంతీతి యవా నోప్యంతే॥

అనగా అజీర్ణాది దోషములయందు వలెనే సంప్రయోగ విషయ ములోకూడా ప్రతివిధానము అవలంబింపవలెను. అనగా అజీర్ణకర పదార్థ ముల మాని ఆయురారోగ్య బలవర్ధకములైన ఆహార పదార్థముల నెట్లు సేవించున్నామో అట్లే సంప్రయోగ విషయముకూడ విధిని తెలిసి నిషేధ ములను వర్జించి బలాయురారోగ్యైశ్వర్యములను పొ దవలెనియున్నది. బిచ్చగాండ్రు బాధపెట్టుదురని మనము అన్నము వండుకొనుట మాను చున్నామా? పక్షులు, మృగములు బాధించునని పంటచేను వేసుకొనుట

మానుడుమా ? అని దీని అర్థము. కామశాస్త్రమునకు వ్యాఖ్యానము వ్రాసిన యశోధరుడు కూడా ఈ క్రింది శ్లోకమును ఉదహరించుచున్నాడు.

శ్లో॥ తృణానా మివహి వ్యర్థమ్ వృథామ్ జన్మసుఖద్విషామ్
దోషాస్తు పరిహర్తవ్యా ఇత్యాచార్యైస్సునిశ్చితమ్.

సుఖమును శత్రువువలె భావించువారి జన్మ గడ్డిపోచవలె వ్యర్థమ యినది. ఆచార్యులు ఇట్లు నిర్ధరించిరి. దోషములను వదలి సుఖమును అనుభవింపవలెను.

ఇంకొక శ్లోకమును కూడా ఉదహరించెదను :

శ్లో॥ త్యాజ్యమ్ సుఖమ్ విషయ సంగమ జన్మ పుంసామ్
దుఃఖోప సృష్టమితి మూర్ఖ విచారణైషా
వ్రీహీమ్ జహసతి సితోత్తమ తండు లాఢ్యామ్
కోనామ భోస్తుష కణోపహితాన్ హితార్థీ

అనగా విషయం సంగజనితమగు-సుఖము, అనగా కామసుఖము దుఃఖ మిశ్రితమైయుండును. కాబట్టి పనికిరాదు. అనెడి వాదము మూర్ఖ వాదము. పైని పొట్టు ఉంటుందనే భయముతో తెల్లని మంచి బియ్యము వాడుకోకుండా యెంత మూర్ఖుడయినా ఉంటాడా అని అర్థము. అనగా ప్రణయాన్ని కూడా విధి విహితముగా ఆచరించుటయే మంచిదని ఈ శ్లోకముచేత కూడా నిరూపించినారు. ఈ అభిప్రాయమును వాత్స్యాయ నుడు ఇంకొక శ్లోకముతో కూడా నిరూపించుచున్నారు.

శ్లో॥ ఏవమర్థంచ కామంచ ధర్మంచోపాచరన్నరః
ఇహాముత్రచ నిశ్శల్య మత్యంతసుఖ మశ్నుతే.

ధర్మార్థ కామములను ఈ విధముగా ఆచరించువారు శంకాకళంక రహితమును, పరమమును, అగు సుఖమును ఇహ, పరలోకము లందు పొందుదురు.

ఇహలోకమునందు ఎవరు సుఖమును పొందలేరో వారు ఇహము నందు సుఖమును పొందకపోతిమిగదా అనే శంకతోను, ఇంత బాధపడి తాము సాధించిన దేమీ లేకపోయెనే అనే దుఃఖముతోను మరణించి పరాన్ని కూడా పోగొట్టుకొంటున్నారు. అయితే కామమును ఎంతగా అనుభవింపవలెను. అనేదానికి వాత్స్యాయనుడే సమాధానము వ్రాయుచున్నాడు.

శ్లో॥ త్రివర్గసాధకమ్ యత్స్యాత్ ద్వయో రేకశ్చబాపునః
కార్యం తదపి కుర్వీత నత్వేకార్థమ్ ద్విబాధకమ్.

అనగా ధర్మ, అర్థ, కామములు అన్యోన్యానుబద్ధముగా అనుభవింపదగినవి. అందులో ఒక్క పురుషార్ధమును కూడా వదలిపెట్టకుండా అనుభవించుట ఉత్తమపక్షము. ధర్మ, అర్థములలో ఏదో ఒక దానిని వదలి రెండవదానిని తోడుచేసుకొని కామము ననుభవించుట అధమ పక్షము అని యర్థము.

కామమును వదలి సంపాదింపబడు ధర్మ, అర్థములు ఎప్పటికీ ఫలానికి రాని పుష్పవృక్షముల వంటివి. అనగా నిష్ప్రయోజనమయినవి. ధర్మ, అర్థ, కామములను పరిహరించి మోక్షమును సంపాదింప ప్రయత్నించుట శశవిషాణమును సంపాదించు చేయగును. 'ఆహార సధర్మో హి కామః' అన్నప్పుడు ఆహారమువలెనే సంప్రయోగమువలన కూడా బలారోగ్యముల నిచ్చే ద్రవ్యము స్త్రీ పురుషులకు లభించునా యని యడుగ వచ్చును. స్త్రీ దేహమునుండి పురుషునకు, పురుషుని దేహమునుండి స్త్రీకిని సంప్రయోగకాలమున కొన్ని జీవ ద్రవ్యములు అన్యోన్యముగ సంక్రమించును. ఆ జీవ ద్రవ్యములు ఆహారమువలన ఎవరి దేహములలో వారికి జనింపవు. స్త్రీ దేహములో జనించినవి పురుష దేహమునకును, పురుషదేహములో జనించినవి స్త్రీ కిని లభించి అది వారి వారి దేహముల

యందుండే జీవరస గ్రంధుల (Endocrine-glands) యందు చైతన్యమును, నైర్మల్యమును వృద్ధిచేయును. ఈ జీవరస గ్రంధులను గురించి ముందు వ్రాయబడినది. కాన నిచ్చట విస్తరించలేదు. ఈ గ్రంధుల ఆరోగ్యము మీద కూడా దేహారోగ్యము ఆధారపడి యున్నది. ఇందువలన కూడా స్త్రీ పురుషులకు సంప్రయోగము అవసరమైయున్నది.

ఇంత దూరమేల వ్రాసితి ననగా, దేశములో దాంపత్యము గురించి స్త్రీ పురుష సంబంధమును గురించి మిక్కిలి యేహ్యభావములు వ్యాప్తిలో నున్నవి. దాంపత్యరాహిత్యమును గురించి, సన్యాసమును గురించియు మిక్కిలి పూజ్యభావములు వ్యాపింపజేయబడినవి. శుకునినాటి నుండియు ఈ భావములకు అన్యోన్యముగా యుద్ధము సాగుచునేయున్నట్లు భాగవతము నందలి యీ క్రింది పద్యములవలన మనము గ్రహింపవచ్చును. శ్రీ తిరుపతి వేంకటేశ్వర కృతంబయిన దేవీభాగవతము' ప్రథమస్కంధము నందలి 392 మొదలు 409 పద్యమువరకు శుకునివాదము. తరువాత 478 మొదలు 481 వరకు, 484 మొదలు 500 వరకు ఈ విధముగా వాదోపవాదములు జరిగినవి. 585 వ వచనములో ఇట్లు వ్రాయబడి యున్నది. "అట్లు సమ్మతించిన వ్యాసుండు సంతుష్టాంతరంగుండై పీవరి యను నొక కన్యనుదెచ్చి శుకునకు వివాహ మొనరించె. ఈ ఘట్టములోని వాద ప్రకారము తెలియుటకై కొన్ని పద్యములు నిచట ఉదాహరించుచున్నాను.

సీ॥ ఈ జగత్త్రియమేలు నింద్రునికైన స
        న్యాసి కున్నంత సౌఖ్యమ్ము లేదు
    సాక్షాన్మహాలక్ష్మి పక్షమందున్నవి
        ష్ణునకైన యతికున్న సుఖము లేదు

స్త్రీజఘనమ్ముటంచి యౌనజునికైనను విర
క్తుంకు నున్నంత నిశ్చింత లేదు
అణిమాదియుక్తుడౌ హరునికయినను గోచి
పాతరాయనికున్న ధాతి లేదు

తపములకు విఘ్నము లొనర్ప తలచుటయును
దైత్యుల హరింపవలచి భేదంబు గొనుట
యును గదా వీర లొనరించు పనులు నే నె
టింగియును సంగమునబడి క్రుంగనేల

ధనవంతున కే సౌఖ్యం
బనిశ్చిత ప్రాయమన్న యప్పుడు ధనహీ
నునకు సుఖమెట్లు చేకురు?
జనకా! సంసారమందు సౌఖ్యము గలదే?

నన్నయోని జన్మనయ మొకింతయు లేక
ఘోర దార రూపకూపమునకు
బడ్డ ద్రోయనగునె? భవమేద? సుఖమేద?
రక్తి యేద? బంధముక్తి యేద?

ఆశాపాశముచేత జిక్కుపడి ప్రాణాదారమున్ బూనియా
ఖ్యాశంకన్ విదనాడి బుద్ధిబల వైశద్యంబు వోనాడి వి
త్తేశద్వార నివాస ఖిన్నమతిమై యేతెంచు సంసారికిన్
లేశంబైనను సౌఖ్యమున్న యదియో లేదో విచారింపుమా:

జలగ శరీరమున్ బొదివి చయ్యన నెత్తురు గ్రోలు భంగి గాం
తలు తమ వీర్యమున్ తమ ధనంబు హరింతురంచు మూ
ర్ఖు లెరుగ రక్కటా! మిగుల రోతల పాతరలైన యావెలం
దులసుఖమీగ జాలుదురె? దుఃఖముతక్క; మునీంద్రయేరికిన్?

ఇది శుకుని వాదము. దీనికి బదులు విదేహ రాజగు జనకుని వాద మిట్లున్నది.

ఇంద్రియమ్ము లజేయమ్ము లెంత పెద్ద
పండితునకైన గాని లోబడకయుండు
నాటి తేజనివారల నడుగవలెనె ?
ప్రతి పదమ్మును మది వికారమ్ము గ్రమ్ము.

భోజనాసక్తి శయనేచ్ఛ భోగరక్తి
పుత్త్రి సంసక్తియున్ మది బొడమెనేని
యతియయిన మీద దనకెటు లనుభవింప
వచ్చు ? గోరికలనగ నవారితములు

కాన గ్రమమున సర్వభోగములు ననుభ
వించి త్యజియించి గ్రహించి మించవలయు
గాని యువ్వెత్తుగా వీనగాదరంబె
యూర్ధ్వసుప్తంపు పతనంబు నొందుకున్నె ?

వడివడిగ బోవు పక్షుల వడుపు చనక
మందగతి నొంది యరుగు చీమల వడుపున
గ్రమముగా నుత్తమ పదంబు గాంచవచ్చు
గాని తత్తరపాటు సుఖప్రదంబె ?

మనమ జేయంబు దాని గ్రమక్రమమున
యుక్త మార్గమ్ములకు జొప్పియుడుపవలయు
ననను భూతేంద్రియ సుఖాత్ములయినవారి
కింద్రియమ్ములు శత్రులై యెదురుకొనవె ?

నను గనుగొమ్ము భోగము లనంతముగా గొనుచున్ జనానురం
జనమగురీతి రాజ్యమును సల్పుచు నిచ్చ ఖరించుచుండియున్
మన మతి నిర్మలమ్ముగ నొనర్చి చలంగుటచే విదేహము
క్తిని గొనువాడ నీ వనుమతింపగరాదె ? సుఖమ్ము లిమ్మెయిన్.

ఆత్మవస్తు వెవ్వరికైన నక్షిగోచ
రంబుగాదనుమేయ మరంజనంబు
నిర్వికారంబు దానికి నెగడుబెట్లు ?
బంధనం బింత తెలియంగబడదె ? మౌని !

భూతములు భూతములయందు బొరలెనేని
గుణములు గుణమ్ములను గూడుకొనియెనేని
యింద్రియము లింద్రియార్థమ్ము లెసగెనేని
యాత్మకరయగ దోషమింతైన గలదె ?

నిత్యమును బొట్టకై చింత నీకు దప్ప
దట్టులే రాజ్య చింత నా కభిమతమ్ము
సందియము జెంది యీవు విచార మొందె
దేను నిస్సంశయుడనయి యెసగువాడ.

అనుమానం బొకయింతలేక సుఖినై యాహారమున్ గొందు ని
ద్రను గైకొందు సుఖమ్ములన్ బడయుదున్ రాజ్యమ్ము శాసింతుగా
ని నిబద్ధుండ నటంచు భీతినిగొన న్నీ వన్నియున్ వీడి ని
త్య నిబద్ధుండ నటంచు ఘోషిలెదు నీకా ముక్తి సిద్ధించుటల్ ?

అని జనకుం డుపదేశం
బొనరించిన శుకుడు మోదమొంది తనంతన్
జనె నాశ్రమమ్మునకు సుతు
గని వ్యాసుండును ప్రమోదకలితుం డగుచున్.

తనయా । జనకునివలనన్
మనమున గల సందియంబు మానె కదా నీ
కనుడు శుకు డిట్టులనె న
జ్జనకునివలె నునికి నాకు సమ్మత మనఘా !

అట్లు సమ్మతించిన వ్యాసుండు సంతుష్టాంతరంగుడై పీవరి యనునొక కన్నియం దెచ్చి వివాహం బొనరించె.

ఈ విధముగా గ్రంథము నడచినది. వాదోపవాదముల కుపయోగించే అనేక రసవంతములైన పద్యములు స్థల సంకోచముచే విడిచివేయబడినవి. శ్రద్ధగలవారు యీ భాగమునే కాక దేవి భాగవతము నంతను గూడ చదువ వలెనని మా కోరిక.

శుకునంతటి విరాగికే సంసారబంధము తప్పనప్పుడు మిగిలిన వారికి దాంపత్యము యొక్క అవశ్యకత ఇంకా ఎంతయున్నదో మేము విస్తరింప నవసరములేదు.

పర్యవసానముగా మేము చెప్పేదేమంటే సంసారమును విసర్జించిన ఆ పాత విరాగులను చూచి వారిని బ్రహ్మణ్యులుగా నెవ్వరును భావింపవద్దు. ఇట్లు భావించుటవలన మనకు సంసారములమీద నేవగింపు కలుగును. ఒకవైపున మానసికమగు ఏవగింపు, మరొకవైపు ఇంద్రియములు పెట్టు వత్తిడి ఈ రెంటిమధ్య పడి నలిగిపోదుము. గృహస్థాశ్రమములో ఉండేవారు యతులకు ఆశ్రమధర్మముగా భిక్షపెట్టవలెనేగాని వారిని నెలలాది, యేండ్లాది నెత్తినెక్కించుకోకూడదు. ఒకతూరి వివేకానందు డన్నాడు-గృహస్థుల వాసనకూడా సన్యాసులకు పనికిరాదని'. మేమనేదేమందే సుఖవంతముగా నుండే సంసారములోనికి భిక్షకు తప్ప సన్యాసులను ప్రవేశపెట్టవద్దని. దీనివలన కలిగే నష్టములు అనంతములు.

అయితే యీ ప్రపంచములో ఎంతో మంది నపుంసకులున్నారు. తృతీయ ప్రకృతి గల స్త్రీలున్నూ ఉన్నారు. వారికి స్త్రీ పురుషులతో పని లేదు. వారు యోగులు గాను, యోగినులుగాను, నైష్ఠిక బ్రహ్మచారులు గాను చెప్పుకొనుచు వివేకహీనులైన ప్రజల మన్ననలను పొందుచున్నారు. వారివలె సుందరదలచి మనలో కూడ కొందరు ప్రయత్నించి భ్రష్టులగుట మన మనుదినము చూచుచునేవున్నాము. ఇంతేకాక దబ్బులేక, చదువు రాక, కురూపిగా నుండి వివాహము కానివారు బ్రహ్మచర్యమే మంచిదని బోధించుచుందురు. భార్యమీద కోపముచేతను, భార్య రోగిష్టిగా ఉండేను. తమరు సన్యాసము పుచ్చుకొని అదే పరమార్థమని బోధించి తాము మాత్రము చేసిన బుద్ధిమాలిన పనికి విచారపడే సన్యాసులను కూడా మనము తరుచుగా చూచుచునే ఉంటాము. లోకమిట్టి సన్యాసులకుచేసే గౌరవానికి లోభించి దాంపత్యధర్మాలు ఆచరిస్తూ ఉండేవారు తాము కూడా నైష్ఠిక బ్రహ్మచారులమని ప్రచారము చేసికొనుటకద్దు. ఒకని భార్య వంధ్య, పది, పన్నెండు సంవత్సరములు చూచి తానిప్పుడు నైష్ఠిక బ్రహ్మచర్య దీక్ష స్వీకరించినానని ప్రచారము చేసుకొనుచున్నాడు. ఇట్టి వారిని చూచి లోకము వారిని బ్రహ్మజ్ఞులని, పరిపూర్ణులని ప్రచారము చేస్తుంది, పూజిస్తుంది. ఇందువల్ల సుఖముగానుండే అనేక సంసారములు కష్టాలపాలగుచున్నవి.

నిజమేమంటే స్త్రీ, పురుషుడు ఒక పరిపూర్ణముయొక్క రెండు భాగములు. పెద్దలన్నారు కదా–.

శ్లో॥ లోకోవేదేచ శాస్త్రేచ ధర్మశాస్త్రేషు చైవహి
శరీరార్థమ్ స్మృతా జాయా పుణ్యాఽపుణ్యఫలే సమే॥

అనగా తానే స్త్రీగాను, పురుషుడుగాను భూమియం దుద్భవించుటచే ఆమె అతనికి జాయఅయినది. బైబిలులో సహితము ఆదాము

యొక్క ప్రక్కటెముకతో హవ్వను దేవుడు పుట్టించెనని చెప్పబడి యున్నది. పార్వతి పరమేశ్వరులు ఒకే దేహముయొక్క రెండుభాగము లని, విష్ణుమూర్తి వక్షస్థలమునుండి లక్ష్మిని డించవని, బ్రహ్మ వాక్కునందే సరస్వతి నటించుచుండునని చెప్పే పురాణ వాక్యాల కన్ని టికినీ ఇదే అర్థము. ప్రకృతి నంతను పరిశీలించండి. చిన్నగడ్డిపూవు, తనకు తానై ద్విధావిడిపోయే అమోబా, నీటిలోని పురుష వీర్యమును ఓర్పలుగా పెంచే ఆడుచేప, ఒక చెట్టులోనే ఉండి చల్లని గాలికి తలలా డించి పుప్పొడిని కింజల్కముల మీదరాల్చే పంటచేనిలోని పురుష ప్రకృతి వీనిని చూచినప్పుడు మిధునకర్మ కేవలము స్వాభావికమగు ఒక భగవ దిచ్ఛ యని మనము సులభముగానే గ్రహింపవచ్చును. ప్రజలను కామ పరతంత్రులనుగా చేయుటకు కాదీ కంఠశోష. అనుల్లంఘనీయమైన పర మేశ్వరేచ్ఛ యెలాగూ జరిగి తీరుతుంది. ఆమహాప్రవాహానికి ఎదురీద దలచిన ఆలనులందులో ఎలాగూ కొట్టుకొనే పోతారు. జ్ఞానము, విల్లిని చూచి భయపడే ప్రతి చవట వాజమ్మ సంపాదించేది కాదని, అందుకు ప్రయత్నము చేసేవారు ఎంతో వీర్యవంతులుగా ఉండవలెనని అత్యంత క్లిష్ట పరిస్థితులలో కూడ ఎంతో అవసరమైతే తప్ప సామాన్యముగా సంసారమును త్యజింపకుండుటయే మంచిదని మా నమ్మిక. దాంపత్య ధర్మము నవలంబించుటలో తప్పులేదని, అది అనుల్లంఘనీయమైన శాసన మని తెలిసి, సంపూర్ణ కామసుఖమును పొంది సత్సంతానమును బడ యుట మనకు విధియైయున్నది.

గాలికి పంటచేను చెడిపోకుండా నుండుటకును, కొద్ది నేలమీద ఎక్కువ పంట పండించుటకును, ఆ పంట ఎంతో బరువుగాను, బలము గాను, గింజ యెంతో పెద్దదిగాను ఉండటానికి అవసరమైన వివరాలన్ని సేకరించి పంటను వృద్ధిచేయుటకు ప్రయత్నిస్తున్నాము. పరిశోధకులు

సామాన్యపు మామిడి చెట్లమీదనే జహాంగీరు, అల్ఫాంజోలవంటి ఉత్తమ జాతి ఫలములను పండించుటకు ప్రయత్నిస్తున్నారు. నానాటికి మానవుల బలాయురారోగ్యములు దిగనాసిల్లుచున్నవి. తాత జీవించినన్ని సంవత్స రములు తండ్రి జీవించుట లేదు, తండ్రికున్నంత బలము కొడుకునకు లేదు, కుమారునికన్న ఔన్నత్యము మనుమనికిలేదు. పూర్వము "పుత్రా దిచ్ఛేత్ పరాజయమ్'' అనేవారు, అనగా తాను లోకములోనివారి నంద రను జయిస్తే తనను మాత్రము తన కుమారుడే జయింపవలెనని ఉండేది. ఇప్పటి వరుస చూస్తే తండ్రిని కొడుకుజయించేమాట కలలోని వార్త అయింది. తండ్రికంటే దిగనాసిల్లి పోయినవాడు-తండ్రి నెలా జయిస్తాడు

ఎక్కడెక్కడి యుద్ధరంగములలోనో ఏయేదినము ఎంతెంత అభి వృద్ధి జరుగుతున్నదో అంగుళాలతో సహా చెప్పగలవారున్నారు. గాని తమ ఇంట్లో తనకన్న బలమైన సంతానము కలగవలెనంటే ఏ యే నియ మాలు పాటించాలో ఎంతమందికి తెలుసు ?

కొందరు ప్రశ్నించవచ్చును. "సృష్టియందలి జీవరాసులన్నియు ఏ నియమాలు పాటించాలో ? ఎవరి నడిగి తెలుసుకొంటున్నవి ? దీనికొక శాస్త్రమూ, శాస్త్రాధ్యయనము యొక్క ప్రసక్తి ఉన్నదా ?" అని.

సృష్టిలో ఏ జంతువునకు ఏ ఋతువులో సంతానము కలుగుతే తల్లికి, పిల్లకు సరిఅయిన ఆహారం దొరుకుంనో ఆ ఋతువులోనే సంతా నము కలుగుతుంది. గర్భధారణము కూడా తదనుగుణమైన కాలములోనే జరుగుతుంది.

ఏ జంతువు ఏ ఋతువులో 'ఎద' కావాలో ఆ ఋతువులోనే 'ఎద' అవుతుంది. తక్కిన కాలాల్లో కాదు. గృహ జంతువులకు ఈ నియ మము వర్తింపకున్నా తంటాలేదు.

అయితే మానవ ప్రజ్ఞ, జంతు ప్రజ్ఞకన్న చాలా గొప్పది. అతడు వేసవిలో వర్షాకాలపు చల్లదనము సృష్టించగలడు-శీతాకాలమున వేసవి కాలపు వేడిని కల్పించుకొనగలడు. ఏ పదార్థములు పండని దినములలో అతడన్ని వస్తువులను సృష్టించి అమర్చగలడు. కనుక మానవ శిశువు ఒకే కాలమున జనించి తీరవలసిన అగత్యములేదు. యుక్తకాలములో పుట్టని బిడ్డ శీతోష్ణములవల్లను, ఆహారములయొక్క లేమి వలనను మరణింప వలసిన అగత్యములేదు, అందువలన ఒక ఋతువులో మానవ కాంతలందరు గర్భవతులు కానవసరము లేకుండపోయినది.

మానవ స్త్రీ పురుషులు జంతు దంపతులకన్న ఎక్కువ నిగ్రహము గలవా రగుటవలన తమ కోరిక యెదుటివారి కొరకై నిగ్రహించుకొని యుండగలరు. అందువలన గూడా సహజ జ్ఞానము (Instinct) నకు అతీతులై పోయినారు.

అందువలన స్త్రీ పురుషులలో రసోదయము, రసోద్ధతి, రస నిష్పత్తి, ఎవరికెప్పుడు కలుగునో కనిపెట్టుటకు అవసరమయిన విజ్ఞానము చిరకాలముగా ఒకరినుండి ఒకరికి బోధింపబడుచున్నది.

సృష్టి అనంతరము బ్రహ్మదేవుడు లోకశ్రేయస్సు కొఱకు లక్ష ప్రకరణములు గల త్రివర్గ శాస్త్రమును రచించెను. అందు ధర్మశాస్త్రమును మనువును, అర్ధశాస్త్రమును బృహస్పతియును విడదీసిరి. మహాత్ముడు నంది కామశాస్త్రమును గ్రహించెను. చిరకాలమునకు అది ఉత్పన్నప్రాయము కాగా వాత్స్యాయనుడు దానికి సూత్రములు వ్రాసెను. వేల సంవత్సరములు గడచినను అందలి విషయములు నేటికి అనుసరింపదగినవిగానే అతడు దానిని రచించెను. ఇతర భాషలలో నితర దేశీయులు ఎన్నో కామశాస్త్ర గ్రంథములు రచించిరి. అందు హావలెక్ యెల్లిస్, మేరీ స్టోప్సు, వాక్ డెవల్ డే, మాలోక్, టాన్‌బాక్ మొదలయిన వారెందరో

ఉన్నారు భారతీయులలో కూడా ఎ. సి. పిళ్లై, ఫాడ్కే మొదలయిన వారున్నారు. వానియందు భారతీయులకు పనికిమాలిన విషయాలు ఎన్నో ఉన్నాయి. ఒక్కొక్క వాత్స్యాయన కామమాత్రమును వారు ప్రస్తరించి యెక్కువగా వ్రాస్తూ వచ్చారు. అందువల్ల నెంతో ధనమును గడిస్తూ ఉన్నారు. ఏది ఎలావున్నా ఆ దేశాలలో కామశాస్త్రము బాగా ప్రచారములో నున్నది. అందువలననే ఆదేశములు అభ్యుదయము పొందినవి. కనుకనే మన దేశములో కూడ కామశాస్త్రము బాగా ప్రచారము కావలెనని కోరుచున్నాను. ధర్మ పరిపాలనకు ధర్మశాస్త్రము అవసరమైనపుడు, అర్థము గడించుటకు అర్థశాస్త్రము అవసరమైనపుడు, ఒక దాంపత్యములో సౌఖ్యము కావలెనంటే కామశాస్త్రము చదువుకోనక్కరలేదా? తప్పకుండా అవసరమున్నది.

నా చిన్నతనములో ఈ విషయమై ఇంత మాత్రము తెలివిఉంటే నేను నా దాంపత్య సౌఖ్యాన్ని ఇంకా ఎంత బాగా అనుభవించేవాడనో కదా అనుకుంటూ వుంటాను. యువతి యువకులకు ఈ విషయమై చెప్పే దిక్కులేదు. ఇది యే గ్రంథాలలోను వ్రాసికూడా లేదు. వాత్స్యాయన సూత్రాలలో అనేక ఉపయోగములయిన భాగములున్నవి

ఆ గ్రంథమును ఎవరికీ చదవనీయకుండా లభించనీయరు తల్లిదండ్రులు. పిల్లలకు దాంపత్య నియమాలు తల్లిదండ్రులు నేర్పడం మంచిదో. లేక బజారులో తిరిగే ఏ కుక్కలనో, పశువులనో చూచి వారే నేర్చుకోవడం మంచిదో ఆలోచించుకొనండి. తల్లిదండ్రులే తమ పిల్లలకి విషయాలు బోధించవచ్చునని మీరు నమ్మితే "సుఖసంసారము"ను చదివిస్తూ ఉండండి.

— —

2. యౌవనోదయము

యౌవనారంభమును పోతన యిట్లు వర్ణించెను.

సీ॥ దేవకీసుతు కోర్కె తీగెలు పిరంగ
వెలడికి మైదీఁగ పీదఁదొడఁగె
గమలనాభుని చిత్త కమలంబు వికసింపఁ
గాంతి నింతికి ముఖకమలమొప్పె
మధువిరోధికి లోన మదనాగ్ని పొడసూపఁ
బొలతికిఁ జనుదోయి పొడువుసూపె
శౌరికి ధైర్యంబు సన్నమై దయ్యెంగ
జలజాక్షి మధ్యంబు సన్నమయ్యె

ఆ॥ హరికిఁ బ్రేమ బంధ మధికంబుగాఁ గేశ
బంధ మమితమగుచు బాల కమరెఁ
బద్మనయనువలన, బ్రమదంబు నిండార
నెలత యౌవన బు నిండి యు దె.

స కుసాల నృసింహకవి నవయౌవనంబును యిట్లు వర్ణించెను.

ఉ॥ కన్నులఁ జంచలత్వమును; గ్రౌర్య మపాంగ విలోకనంబులన్
జన్నులఁ గర్కశత్వముఁ; గృశత్వము గౌనున; మంద భావ ము
న్నెన్నడ; వక్రతం గురుల; నెక్కొనఁజేసిను నెట్టి చిత్రమో?
కన్నియ జవ్వనంబు త్రిజగన్నుతమయ్యెను గాదె యెయ్యెడన్.

ఒక సంసారమందు సౌఖ్యముండవలెనంటే దంపతులు సౌఖ్యవంతులై ఉండాలి. సుఖులైన దంపతుల వలన కలిగిన సంతానమునూ సుఖవంతులుగానుంటారు. సుఖము ఆరోగ్యమువల్లనే కలుగుతుంది. ఎంత ధనమున్నా ఆరోగ్యములేక పోవుటవలన దుఃఖపడుచున్న వారిని మనము అనేక మందిని చూస్తూ వుంటాము. ధనము లేక బాధపడేవారినీ మనముతరచు చూస్తూఉంటాము. దంపతులు సుఖవంతులై ఉండవలెనంటే వారికి ఆరోగ్యము ఉండవలెనుగదా? ఈ ఆరోగ్యము జన్మదారభ్యావృద్ధి పొందించుకోవలసినదే గాని ఎప్పుడో పెద్దవాండ్రు అయినతరువాత సంపాదింప ప్రయత్నించేదిగా ఉండగూడదు. పెద్దవారైన తరువాతగూడా ప్రయత్నిస్తే ఆరోగ్యము కలుగుతుంది. కాని చిన్నతనమునుండి ప్రయత్నిస్తే—ఇంకా మంచి ఆరోగ్యం కలుగుతుంది.

ఆరోగ్యముయొక్క పరిమితిని ఋతుదర్శనము నిర్ణయిస్తుంది. ఏ బిడ్డలకు 10, 12 సంవత్సరములలోనే ఋతుదర్శనము కలుగుతుందో ఆ బిడ్డలు ఆరోగ్యవంతులు కారు. ఏ బిడ్డలకు ఋతుకాలము 15, 16 సంవత్సరములదాకా కాకుండా ఉంటుందో వారు ఆరోగ్యవంతులు. ఇది సార్వదేశిక సత్యముకాదు. శీతల దేశాలలో యీ ఋతుదర్శనమనేది చాల ఆలస్యముగా కలుగుతుంది. మన తెలుగు దేశమునందు 15, 16 సంవత్సరములకు ఋతుదర్శనము కలగటం అనేది సామాన్య ఆరోగ్యమితిగా చెప్పవచ్చును.

ఏ బిడ్డలు మిక్కిలి చిన్నతనములోనే రజస్వల లగుచున్నారో వారి దేహమువందలి అవయవము లన్నియు సర్వాంగ సౌష్ఠవమును పొందవు. అందువలన వారికి కలిగిన సంతానముగూడ దుర్బల దేహులుగానే ఉంటున్నారు. ఎవరు మిక్కిలి చిన్న వయస్సునందే రజస్వల లగుచున్నారో వారి ఆయుర్దాయము గూడ తగ్గియుంటుంది.

నెలరోజులకు పూస్తుంది కొతిమేర (ధనియము)రెండు నెలలకే పంటపండి యెండిపోతుంది. కొబ్బరిచెట్టు 7, 8 సంవత్సరాలదాకా పూత మొదలుపెట్టదు. అది 150 సంవత్సరాలదాకా కాస్తూనే వుంటుంది. మామిడి చెట్టు టెంకవేసి మొలిపించిన చెట్టు అయితే 100 సంవత్సరాలదాకా కాస్తూ వుంటుంది, అంటుకట్టిన చెట్టు అయితే 2 వ యేటనుండే కాయలు కాయాలని తొందరపడుతుంది. ఆ చెట్టు 20, 25 సంవత్సరాలు కాని తరువాత పుల్లలు విరగటం మొదలుపెట్టుతుంది. బీర ఆరునెలలకే కాపు ఉడిగిపోతుంది. 10 నెలలదాకా నిలవ వుంటున్నై చిక్కుడు, చమ్మా, గుమ్మడి మొదలైనవి. మొత్తముమీద ఏ చెట్టు తొందరగా పూత పూస్తుందో ఆ చెటు తొందరగానే ఉడిగిపోతున్నది.

కుందేలు, పంది పుట్టిన ఆరు నెలలకే పెద్దవై పిల్లలను కననారంభిస్తవి. అవి 5, 6 ఏండ్లకన్న ఎక్కువ బ్రతుకవు. మేక యేడాదికి చూలు పోసుకొంటుంది. స్వాభావికమగు మృతి వచ్చేదాకా ఆవినాగూడా 10, 12 ఏండ్లకన్న జీవించదు. ఆవు 2 ఏండ్లువెళ్ళిన తరువాత చూలు పోసుకొంటుంది. 15 సంవత్సరాలకన్నా జీవించిన ఆవునూ, ఆబోతునూ నేను చూడలేదు. విచ్చలు తీసివేసిన ఎడ్లలో మాత్రం 20 సంవత్సరాలు జీవించినవికలవు. అది ఒక విధముగా దేహపరిశ్రమవలన కలిగిన లాభము కావచ్చును.

ఏ బిడ్డలకు 10,13 సంవత్సరాలకే స్త్రీ పురుష భావములు రేకెత్తుచున్నవో ఆ బిడ్డలు ఆరోగ్యవంతులు కారనియు ఆరోగ్యవంతులై దార్ఢ్యవంతులైన జానపదులయందు మిధునభావములు చాల ఆలస్యముగా వచ్చుననియు నా నమ్మకము.

అందువలన స్వాభావిక విధుల ననుసరించి పెంచిన బిడ్డలయందు యీ మిథునభావములు చాల ఆలస్యముగా తోచును. కృత్రిమ విధులను

శీవించు నాగరికుల యిండ్లలో మాత్రమే ఆడుబిడ్డలు 10, 12 యేండ్లకే రజస్వల లగుచున్నారు. కష్టపడి జీవించుఉప్పర, వడ్డి మొదలగు కులములయందు పిల్లలకు 16 యేండ్లు వెళ్లువరకును, రజోదర్శనమే అగుటలేదు. నాగరికుల యిండ్లలోని బిడ్డలకు 12, 13 యేండ్లకే చన్నులు స్ఫుటముగా కనిపిస్తున్నవి. 16 యేండ్లు గల వడ్డి, ఉప్పర స్త్రీలయందివి స్ఫుటముగా కానబడక కొంచెము ఉబ్బి మాత్రమే కానుపించుచున్నవి.

నాగరికుల యిండ్లయందు పెరిగే ఆడుబిడ్డలకు 10, 12 యేండ్లకే పురుషులను చూచిన సిగ్గు కలుగుచున్నది. జానపములయందు 15, 16 యేండ్ల వయస్సు వచ్చినను స్త్రీ పురుషులు సిగ్గులేక కలిసి తిరుగుచుందురు. నాగరికులయందు చిన్నతనముననే ఆడుబిడ్డలకు కంటియందు చాంచల్యమును, కాలియందు లాఘవమును కలుగుచున్నవి. ఇవన్నీ బిడ్డ హృదయములో మిధునభావములు రేకుత్తుచున్నవని చెప్పుటకు తోడుపడును.

ఆ కాలములో మిధున భావములు కలిగిన తరువాతనే ఆడుబిడ్డ రజస్వల యగుచున్నది. ఇటులనే మగపిల్లలకు చిరుతప్రాయముననే శుక్లోదయమగుచున్నది. అనేకులకు 15, 16 యేండ్లకే శుక్లనష్టము, ముష్టిమైధునము, అసహజమగు అకాల సంగమేచ్ఛయును గలుగు చున్నివి. మగబిడ్డకు 20 యేండ్లవరకు సంగమేచ్ఛ కలుగనియెడల, చిరుప్రాయముననే శుక్లనష్టము, ముష్టిమైధునాదులవలన ప్రాణదాయకమగు వీర్యము నష్టపడిపోని యెడలను, మగవాండ్రు ఆరోగ్యవంతులై సుఖవంతులగుదురు. 20 యేండ్లు దాటిన మగవాడును, 16 యేండ్లు దాటిన ఆడుబిడ్డయును కూడబలుకుకొని సంసార శకటమును లాగ నారంభించిన యెడల అదియెంతో సుఖవంతముగా నడువగలదు.

అయితే యీ స్త్రీ పురుషులకు మిధునభావములు చిరుత ప్రాయముననే కలుగకుండుటకు మనమేమి చేయవలసియున్నది? ఇందు కొక ఉదాహరణ మిచ్చెదను.

పండవారిన నాలుగు అరటి గెలలను తెచ్చి (1) ఒకటి చల్లని చోట నుంచవలెను. (2) ఇంకొకటి వేడిగా నుండుచోట కట్టవలెను. (3) వేరొక దానికి ఎండిన అరటియాకులు చుట్టి వ్రేలాడదీయవలెను.(4) మఱొక దానికి ఒకటి పొరుగు చుట్టి గోనెసంచి కట్టి యుంచవలెను.

ఇందులో నాలుగవది అన్నిటికన్న ముందుగా పండిపోవును. తరువాత వరుసగా 3,2,1, సంఖ్యలు గల గెలలు పండును. అయితే 1 వ సంఖ్య గల గెల అన్నిటికన్న నెక్కువ రుచిగా నుండుటయేగాక, ఆ పండ్లు వెంటనే క్రుళ్ళిపోక యెక్కువ కాలము చెడిపోక నిలిచియుండును.

అసహజమగు వేడిమి దేహములో కలుగుటవలననే అకాలములో మిధునభావములు ప్రబలి, వయస్సు పక్వమగుచున్నది. దానికి మిధున సంబంధములగు సినిమాలు నాటకములు, కావ్యములు, పటములు పాటలు తోడైనయెడల కామాగ్ని రగుల్కొనును. యువతీ యువకులు ఆకామాగ్నికి లోబడి శలభములవలె నశించిపోవుదురు.

కనుక దేహములయందు అసహజమగు వేడి కలుగకుండుటకు చిన్న బిడ్డలను చిన్నప్పటినుండియే శ్రద్ధగా పెంచవలసియున్నది. ఆ పెంచుటలో అవలంబింపవలసిన విధులను సకారణముగా మనవి చేసెదను.

1. కూర. పండ్లు

దేహమునందు అమితమగు వేడిమి కలుగకుండ కాపాడు వాటిలో కూరలు, పండ్లు పేర్కొనదగియున్నవి. కూరలయందును పండ్లయందును నూటికి 80, 90 భాగములు నీరు ఉండుటయేగాక అందులోచేరి, రక్తమునకు పాటవమును; ఎముకలకును, కండరములకును పుష్టిని గలిగింపగల సేంద్రియములగు లోహ లవణములు చేరి యున్నవి. అందువలన సాధ్యమైన యెడల ప్రతి బిడ్డకును చిన్నప్పటినుండియు ప్రతిదినమును కొన్ని

49120

పండ్లను తిననిచ్చుచుండవలెను. పేదలయినవారు పండ్లను కొనలేరు. అయినను పండ్లకాలములో కొన్ని పండ్లు చౌకగా లభింపగలవు. అప్పు డైనను కొన్ని పండ్లను బిడ్డలకు పెట్టుట మంచిది.

పండ్లు సంపాదింపగలవారును, సంపాదింపలేనివారునుగూడ ప్రతి ఆహారముతోను బిడ్డలకు కొన్ని కూరగాయలను విధిగా తినపించవలెను. ఆ కూర, అన్నమునకు 2,3 రెట్లుగానుండవలెను. ఇట్లు కూరగాయలు తిన నేర్చిన బిడ్డలు 15, 16 ఏండ్లు వచ్చినగాని రజస్వలలు కారు. మగ వాండ్లు 20 ఏండ్లు వెళ్లవరకు శుక్లనష్టము, ముష్టిమైథునాదులతో వీర్య పాతమును కలిగింపకోరు

2. ఆవనూనె కారము

ఆవపిండి చర్మముమీద వేసి కట్టుకట్టిన యెడల పుండుపడునని అందరకు తెలియును. ఆ ఆవపిండిని మామిడికాయలోనూ, పనస కాయ లోనూ చేర్చుకొని తిన్నప్పుడా గుణమే మగును ? అది దేహములోని సహజమగు జలధాతువును తగ్గించి, పుండు చేయకుండ వెడలిపోవును. ఇట్లే మిరియము, మిరియపుకాయవాడి నప్పుడు జరుగును. నువ్వులనూనె దేహమునందలి చల్లరసాన్ని తగ్గించి, శ్లేష్మమును ఇగిరించివేయును, అందువలన అవయవ చలనమునందు వేడిపుట్టును. ఇందువలనగూడ మితిమీరిన వేడిమి దేహమునందు నిలిచిపోవును. ఇదియును అకాల యౌవనమునకే తోడ్పడును.

3. వేపుడు కూరలు

వండిన కూరలను తినినప్పుడందలి జలధాతువు దేహమునకు చేరి, దేహమునందు సహజమగు చల్లదనమును నిలిపియుంచును. కూర వండి వార్చివేసినప్పుడల్ల అందలి సేంద్రియ లవణములు వార్చిన నీటితో కొట్టు కొని పోవుటయేగాక అందలి జలధాతువు వేపుడు వలన హరించిపోయి

నందు వలన ఆ కూరలను దేహమునందలి జలధాతువును జీర్ణక్రియలో తమ వెంట గొనిపోవును. అందువలనను దేహమునందు అసహజమగు వేడిమి గలుగుచున్నది, కనుక లేత కాయగూరలను, కొద్ది నీటితో సన్నని సెగమీద తగుమాత్రముగా ఉడికించి, నీరువంచి పారబోయక, కూరతోనే చేర్చుకొని తినినప్పుడు అందలి సేంద్రియ లోహ లవణములును, జలధాతువును, దేహమునందే నిలిచియుండి అసహజమగు వేడిమిని రాకుండా కాపాడును. అట్టివారు యుక్త యౌవనము పొందుచున్నారు.

4. మర బియ్యము, చాయపప్పు

బియ్యముమీదను, పప్పుమీదను ఉండు తవుడు దేహమునకు ఎంతయేని ఆవశ్యకమైయున్నది. బియ్యపు కడుగునందు వేడిమివలన కలిగిన వ్యాధులను నివారించు శక్తి యున్నది. విరేచన బద్ధకముతో బాధపడు వారికిని, శ్వేతకుసుమ శుక్లనష్టము, కాళ్లతీత, బిడ్డలకు పాలు లేకుండుట, ఉబ్బు. ఉబ్బసము మొదలగు అనేక వ్యాధులు యందు కేవలము బియ్యపు కడుగే మందుగా, రోగ నివారణము చేసియున్నాను. అట్టి ఆరోగ్యదాయకమగు బియ్యపు కడుగు ఎందుకు నీటితో కడిగి పారబోయుచున్నారోనే నూహింపలేకుండా ఉన్నాను. అదిన్ని గాక బియ్యముమీది తవుడు కేవలము బియ్యపు తెల్లదనమున కాశపడి తీసివేయుచున్నారు. అట్లు తెలుపు చేసిన బియ్యపు అన్నము తినుటవలన బిడ్డల దేహములో తవుడు వలన కలుగవలసిన చల్లదనము కలుగకను, మలబద్ధకము వలన దేహమునందు మాలిన్యము చేరి, అమితమగు వేడిమి నిలిచిపోయి కూడా యౌవనోదయము చిన్న ప్రాయముననే కలుగుచున్నది. బియ్యము ముడిగానుండి, అందుండి నీటిని వంచి పారబోయక, వండిన తరువాత గంజి వార బోయకను, వండిన అన్నము తినుటవలన గూడా బిడ్డలకు ఎముకలును, కండరములును బలుపు జెందును. యౌవనోదయమును ఆలస్యముగనే

గలుగును. ఇట్లే పెసరపప్పు వాడినప్పుడు తప్పక ముడిపప్పుగానే వాడు కొనవలెనేగాని, పొట్టు తీసిన దాయపప్పుగా చేయకూడదు.

5 సుగంధ ద్రవ్యములు

బిడ్డలకు యుక్తవయస్సు వచ్చువరకును ఘాటైన సుగంధ ద్రవ్యములను అంగరాగముల (Toilet) నందు అమర్చరాదు. ఆటో దిల్ బహార్, 777, లవంతరు మొదలయిన సెంట్లు, ఘాటైన నూనెలు. వీని వాసనవలన బిడ్డల దేహమునందు ఉద్రేకముకలుగును. మనస్సునందు ఉల్లాసము గలుగును. ఈ ఉల్లాసమువలన కూడా అకాలములో యౌవనోదయమగుచున్నది. అందువలన యుక్తవయస్సు వచ్చువరకును బిడ్డలకు సెంట్లు, తలనూనెలు, ముఖము మెరుగులు, స్నోలు వాడరాదు. సబ్బులకు బదులుగా సీకాయ, సున్నిపిండి వాడవలెను. తలకు కొబ్బరి నూనెగాని, నువ్వులనూనె గాని మంచిది. తలలో పువ్వులు వాడవచ్చును. ఒక్కమల్లెపూవు తప్పితే తక్కిన పువ్వులన్నియు మృదువగు వాసన కలిగియుండి, ఉద్రేకమును కలిగింపవు. మల్లెపూవులు కూడా ఘాటైన తలనూనెతో పోల్చినప్పుడు మృదువుగానే యుంటవి. కనుక మల్లె, మొగలి పూవులను కూడా బిడ్డలు తలలో ధరింపవచ్చును.

6. కాఫీ. టీ. కోకో

మిధున సంబంధమగు ఆరోగ్యశాస్త్రము (The Sexual Hygiene) వ్రాసిన ఆర్.డి. ట్రాల్ యం.డి. గారు, కాఫీ మొదలగు పాన ద్రవ్యములను గురించి వ్రాయుచు, అవి బిడ్డలకు అకాలములో మిధునభావములు కలిగించుచున్నవనియు, కాఫీ మొదలగు పానీయములు వాడు బిడ్డలు ముష్టిమైధునము, అక్రమ సంగమము, అకాలమగు సంగమేచ్ఛ, బాల్యమున యౌవనోదయము మొదలగువానికి గురి అగుచున్నా

రనియు వ్రాసియున్నారు. కనుక తమ బిడ్డలు ఆయురారోగ్యవంతులై సుఖసంసారము చేయనర్హులై యుండగోరినయెడల వారిని కాఫీ మొదలగు పానద్రవ్యములను త్రాగనీయరాదు.

7. బాలక్రీడలు

ఒక వేసంగి దినమందు ఒక మట్టి కడవనిండుగా చన్నీటిని నింపుము. ఒక ఇత్తడిపాత్ర నిండుగా చన్నీటిని నింపుము. 4, 5 గంటలైన తరువాత రెండు పాత్రలలోనున్న నీటియొక్క చల్లదనముం తారతమ్యమును పరిశీలింపుము.

ఇత్తడి మొదలగు లోహ పాత్రలలోని నీరు మట్టిపాత్ర యందలి నీటికన్నా వేడిగానుండుటయు, మట్టిపాత్రలో నీరు పోసినప్పటికన్నా చల్లబడియుండుటయు మీరు గుర్తింపగలరు. ఇది ఎందువలన జరిగినది?

ఇత్తడి పాత్ర నిరంధ్రము. మట్టిపాత్ర సరంధ్రము. సూక్ష్మములగు రంధ్రములుండుటవలన మట్టి పాత్రలోని నీరు కుండ వెలుపలికి 'వెలియును' అనగా సన్నని కణములుగా వెలికివచ్చును. ఆ వచ్చిన జల కణములు ఆవిరిగా మారి గాలిలో కలియును. కనుక మనకా కణములు కాన్పింపవు. కుండ వెలికి వచ్చిన జలకణములు ఆవిరి రూపమును పొందునప్పుడు కుండలోని నీటినుండి కొంతవేడిమిని తమవెంట వెలికితెచ్చును. అందువలన కుండలోని నీరుపోసినప్పటికన్న చల్లబడును. ఈ ఉదాహరణకు శరీరముతోగల సాపత్యము చూడుడు.

స్నానము వలనను, వ్యాయామమువలనను బిడ్డల దేహమునందలి రోమకూపములైన స్వేదరంధ్రము లన్నియు విప్పుకొనియుండి దేహమునందలి మాలిన్యములు ఎప్పుడు చెమటగా వెడలిపోవు చుండును.

కుండలోనుండి నీరు వెడలినప్పుడు కుండలోని నీరు చల్లబడినట్లే వ్యాయామము చేయువారి దేహమునుండి చెమట వెలికివచ్చినప్పుడు వారి దేహములు చల్లబడును.

ఎవరి దేహములు వ్యాయామము నెరుగవో వారి దేహములు వెలుపలను, లోపలను, వేడిమిచే కాలిపోవుచుండును. అందువలన బిడ్డలు పసితనము నుండియు తప్పక ఆటల నాడుచుండవలెను. సాంప్రదాయకముగా వచ్చుచున్న బాలక్రీడలు ఇందుకు ఎంతగానో సహకరింప గలవు.

ఇంకను వివరముగా కావలసినవారు వాత్స్యాయన "కామ సూత్రములు" చదివినయెడల అందనేక ఆటలు వివరింపబడియున్నవి. ఇట్లు చిన్నతనము నుండియు బిడ్డలు ఆడుచుండిన యెడల గూడా, ఆలస్యముగా యౌవను లగుచుండి, చిరకాలము జీవించుచున్నారు. కొందరనుకొనుచున్నట్లు వారికి అన్నము లేకపోవుటగాదు, వారికి యౌవనోదయము ఆలస్యముగా కలుగుచుండుటకు కారణము.

——

3. ప్రణయ రాజ్యము

ఈ మహా గహనాంతర సీమలోన
నీవు శ్రీ గిరి భ్రమరాంబ। నేను మల్లి
కార్జునుఁడ, యాత్రికుల్ ప్రమథాదులను
సరసమాడు కొనుచుఁ బైకిఁజనుద మబల !

— బసవరాజు అప్పారావు

ప్రణయ రాజ్యము అన్ని రాజ్యములకన్నా గొప్పది. ఏలనన అన్ని రాజ్యములూ ప్రణయమునకే గదా। ప్రణయము లేకుంటే రాజ్యము లేల? ధనంబులేల? అందువలన ప్రణయ రాజ్యము సమగ్రముగా అనుభవింపని జీవుల దౌర్భాగ్యము నేమనవలెను? అయితే ప్రణయరాజ్యమునకు రాజు రాణీ, దంపతులే. రాజ్యానుభవములో చేయవలసిన వారూ దంపతులే. ఎన్ని ఆటంకములు వచ్చినా వారిద్దరకు శ్రుతి కుదిరిన యెడల ప్రణయ గానమును వారు మధురము చేసుకోగలరు. లేదా వారు దానినే అపశ్రుతితో, అవలయతో పాడుచేసుకోనూ గలరు.

రాజు రాజ్య వ్యవహారములను సరిదిద్దవలెను. రాణి అంతఃపురమును నిపుణతతో నిర్వహింపవలెను. అటువలెనే పురుషుడు సంసార పాలనము చేయవలెను. ఆమె సంసార పోషణము చేయవలెను. ఎంత కాలము వారు తమ బాధ్యతలను నిర్వహింతురో అంతవరకు వారి సౌఖ్యమునకు మేరలేదు. ఎప్పుడైతే తమ బాధ్యతలను మీరి యెదుటివారి బాధ్యతలను తాము నిర్వహింప నారంభిస్తారో; అప్పుడే సంసారములో

చీకట్లు క్రమ్మ నారంభిస్తవి. ఒకరు తప్పు త్రోవను నడుస్తుంటే మాత్రము రెండవవారు సరిదిద్ది త్రోవకు తెచ్చుకొనవచ్చును. అయితే మన దేశములో నున్న సంఘము అందుకు అనుమతించట లేదు.

స్త్రీ త్రోవ తప్పితే పురుషుడామెను సరిదిద్దడానికి హక్కున్నది. బాధిస్తాడు. హింసిస్తాడు. కానీ పురుషుడు తప్పు నడుస్తుంటే అతనిని మందలించేటందుకు స్త్రీకి హక్కులే దీ దేశములో. మితవ్యయము గల స్త్రీ, తన భర్త అత్యాచారాలవల్ల డబ్బు పాడుచేస్తూంటే వద్ద నేందుకు స్వతంత్రిస్తే కూడా తప్పే. సంఘమంతా ఆ స్త్రీకి వ్యతిరేకము.

దీని కంతకూ కారణము లేకపోలేదు. మొదటిలో మాతృసంస్థ లుండేవి. అంటే ఒక స్త్రీ, ఆమె బిడ్డలూనూ ఒక తల్లి ననుసరించి ఒక కుటుంబము. కశ్యప సంతతి ఇలాంటిది. వైనతేయులు, కాద్రవేయులు, శౌనకులు, ఆదిత్యులు ఇలా ఉండేవారు. దానియొక్క శేషమే మలబారులోని మాతృ సంస్థ, తండ్రి ప్రేమించవలసినది. మేన మామ ఆస్తి ఇవ్వాలిసిందీని. మేనమామకు మేనల్లునిపై పెత్తనం కూడా ఉండేది. మగవాని బాధ్యత బిడ్డలను కనేంతవరకే. ఆ సంతానం మీద అతనికి పెత్తనం ఉండేదికాదు.

దాని తరువాత పితృ సంస్థలు వచ్చినవై, దానితో తండ్రి బిడ్డలను కనడం, ప్రేమించడం, పోషించడం, అదుపు చెయ్యడం ఆస్తి ఇవ్వడం వచ్చింది. సంసారం కూడా మాతృ సంస్థకన్నా పితృ సంస్థలోనే యెక్కువ సుఖవంతంగా ఉండనారంభించింది.

ఇలా ఏర్పడినవే ఇక్ష్వాకు వంశం, భరత వంశం, యదువంశం మొదలైనవి.

పురుషుడు తాను, తన సంతాన రూపంగా భూమిమీద శాశ్వతంగా నిలుస్తానను కొన్నాడు. "ఆత్మావైపుత్ర నామాసి" "అంగాదంగాత్ సంభవసి" ఇత్యాది వాక్యాలన్ని ఆ అభిప్రాయాన్ని చెప్పేవే. తాను మరణించినా తన వంశం తనకు ప్రతినిధిగా ఈ భూమిమీద నిలచియుంటుందనే నమ్మకతో మరణిస్తున్నాడు.

సహజంగానే పురుషుడు తన ఆస్తి తన బీజానికే చేరాలని కోరుతాడు. అందువల్ల తన భార్య తన్నే ప్రేమించాలి. తనతోనే రమించాలి తనకే. సంతానాన్ని కనాలి. తనను మోసగించి తనకంటే భిన్నమైనవానికి సంతానం కంటే తాను మోసపోయి ఆ బిడ్డలను ప్రేమించి.తన ఆస్తిఆబిడ్డలకు కట్టిపెట్టడం ఎలా ఇష్టం ఉంటుంది? అందువలన తన భార్యయొక్క పవిత్రతమీద అతనికి శ్రద్ధ కలిగినది.

తను పురుషుడై, విద్యావంతుడై ఉన్నంతవరకూ అతనికి తన భార్య ప్రేమింపదనే అనుమానము కలుగలేదు. సీతారాముల ప్రేమ, నలదమయంతుల ప్రేమ, రురుప్రమద్వరల ప్రేమ, ఇలాంటి సంశయాలకు ఆస్పదమైనది కాదు.

ఏ రోజున మగవాడు విద్యాహీనుడై, దుర్బలుడై పోనారంభించాడో ఆ రోజుననే తన స్త్రీ తనను వదలి వేరొకనిని వరింస్తుందేమో, తన సంతానం పరాయి సంతానం అవుతుందేమోనని అనుమానింప నారంభించాడు.

దానితో స్త్రీని తనకన్న విద్యాహీనురాలుగాను, బలహీనురాలుగాను ఉంచుకోవలని వచ్చింది. అప్పటినుండి తాను తోడులేకపోతే ఆమెను ఎక్కడికీ పోనీయరాదు. ఇతర మగవానితో మాట్లాడగూడదు. చివరకు కన్నెత్తి చూడరాదు అని కోరినాడు. ఈ అనుమాన రోగంతో తన భార్య తనకు

చీకట్లు క్రమ్మ నారంభిస్తవి. ఒకరు తప్పు త్రోవను నడుస్తుంటే మాత్రము రెండవవారు సరిదిద్ది త్రోవకు తెచ్చుకొనవచ్చును. అయితే మన దేశములో నున్న సంఘము అందుకు అనుమతించట లేదు.

స్త్రీ త్రోవ తప్పితే పురుషుడామెను సరిదిద్దడానికి హక్కున్నది. బాధిస్తాడు. హింసిస్తాడు. కానీ పురుషుడు తప్పు నడుస్తుంటే అతనిని మందలించేటందుకు స్త్రీకి హక్కులేదీ దేశములో. మితవ్యయము గల స్త్రీ, తన భర్త అత్యాచారాలవల్ల డబ్బు పాడుచేస్తూంటే వద్ద నేందుకు స్వతంత్రిస్తే కూడా తప్పే. సంఘమంతా ఆ స్త్రీకి వ్యతిరేకము.

దీని కంతకూ కారణము లేకపోలేదు. మొదటిలో మాతృసంస్థ లుండేవి. అంటే ఒక స్త్రీ, ఆమె బిడ్డలూనూ ఒక తల్లి ననుసరించి ఒక కుటుంబము. కశ్యప సంతతి ఇలాంటిది. వైనతేయులు, కాద్రవేయులు, శౌనకులు, ఆదిత్యులు ఇలా ఉండేవారు. దానియొక్క శేషమే మల బారులోని మాతృ సంస్థ, తండ్రి ప్రేమించవలసినది. మేన మామ ఆస్తి ఇవ్వాలిసిందిని. మేనమామకు మేనల్లునిపై పెత్తనం కూడా ఉండేది. మగవాని బాధ్యత బిడ్డలను కనేంతవరకే. ఆ సంతానం మీద అతనికి పెత్తనం ఉండేదికాదు.

దాని తరువాత పితృ సంస్థలు వచ్చినై, దానితో తండ్రి బిడ్డలను కనడం, ప్రేమించడం, పోషించడం, అదుపు చెయ్యడం ఆస్తి ఇవ్వడం వచ్చింది. సంసారం కూడా మాతృ సంస్థకన్నా పితృ సంస్థలోనే యెక్కువ సుఖవంతంగా ఉండనారంభించింది.

ఇలా ఏర్పడినవే ఇక్ష్వాకు వంశం, భరత వంశం, యదువంశం మొదలైనవి.

పురుషుడు తాను, తన సంతాన రూపంగా భూమిమీద శాశ్వతంగా నిలుస్తానను కొన్నాడు. "ఆత్మావై పుత్ర నామాసి" "అంగాదంగాత్ సంభవసి" ఇత్యాది వాక్యాలన్ని ఆ అభిప్రాయాన్ని చెప్పేవే. తాను మరణించినా తన వంశం తనకు ప్రతినిధిగా ఈ భూమిమీద నిలచియుంటుందనే నమ్మకతో మరణిస్తున్నాడు.

సహజంగానే పురుషుడు తన ఆస్తి తన బీజానికే చేరాలని కోరుతాడు. అందువల్ల తన భార్య తన్నే ప్రేమించాలి. తనతోనే రమించాలి తనకే. సంతానాన్ని కనాలి. తనను మోసగించి తనకంటే భిన్నమైనవానికి సంతానం కంటే తాను మోసపోయి ఆ బిడ్డలను ప్రేమించి.తన ఆస్తిఆబిడ్డలకు కట్టిపెట్టడం ఎలా ఇష్టం ఉంటుంది? అందువలన తన భార్యయొక్క పవిత్రతమీద అతనికి శ్రద్ధ కలిగినది.

తను పురుషుడై, విద్యావంతుడై ఉన్నంతవరకూ అతనికి తన భార్య ప్రేమింపదనే అనుమానము కలుగలేదు. సీతారాముల ప్రేమ, నలదమయంతుల ప్రేమ, రురుప్రమద్వరల ప్రేమ, ఇలాంటి సంశయాలకు ఆస్పదమైనది కాదు.

ఏ రోజున మగవాడు విద్యాహీనుడై, దుర్బలుడై పోనారంభించాడో ఆ రోజుననే తన స్త్రీ తనను వదలి వేరొకనిని వరిస్తుందేమో, తన సంతానం పరాయి సంతానం అవుతుందేమోనని అనుమానింప నారభించాడు.

దానితో స్త్రీని తనకన్న విద్యాహీనురాలుగాను, బలహీనురాలుగాను ఉంచుకోవలని వచ్చింది. అప్పటినుండి తాను తోడులేకపోతే ఆమెను ఎక్కడికీ పోనీయరాదు· ఇతర మగవానితో మాట్లాడగూడదు. చివరకు కన్నెత్తి చూడరాదు అని కోరినాడు. ఈ అనుమాన రోగంతో తన భార్య తనకు

అనుకూలవతిగా ఉన్నట్లు అతనికి క్షణక్షణము గుర్తులు కావలసివచ్చినై. తన యెంగిలి విస్తర్లో తినాలె. తను పడుకునే ముందు భార్య కాళ్ళు పిస కాలె. కాళ్ళనొప్పులు లేకపోయినా సరే! తన మాటకు ఎదురు చెప్పరాదు. తాను మాట్లాడేది తప్పైనా సరే! తను మాట్లాడిన మాటే భార్య ఔననాలె, ఇలా అతను కోర నారంభించాడు.

ఇందుకు అనుగుణంగా పురాణాలు, కథలు పుట్టినై. పతివ్రతం చరిత్రంలో అనేకం యిలాంటివే.

పూర్వం ప్రేమగల సీతారాముల దాంపత్యములా ఈ పై సంగతు లన్నీ జరిగినాయ్యా అంటే అది ప్రేమవలన. ఇప్పుడు "సబ్బుపెట్టి, తుండుగుడ్డా పెళ్ళాం అందియాలి" అంటే అది మగవాని గొప్పతనం, ఆడుదాని కొద్దితనంవల్ల. మగవాడు ఇంద్రదేవత, ఆడుది దాసీది. దాసీ దానికైతే, నీ అన్నానికి ఆశపడకపోతే నీతో సంబంధం లేదు.

ఇలా యేర్పడేటప్పటికి యేం యిబ్బంది వచ్చింది?

భార్య భర్తకు ఒక దాసి, దాసిగాదు, దాసీదానిచేత నీ యిష్టమైన పని చేయించరాదు. భార్య ఒక పనిముట్టు. నా డైపుర్రై టరు ఎలాంటిదో నా భార్య అలాంటిది. ఆయిలింగు క్లీనింగుచేసి, పైన మైనపుగుడ్డ వేసి, పైన రేకుడొక్కు వేసి, తాళము వేసి అట్టే పెట్టుకొంటాను. నాయి ష్టము వచ్చినప్పుడు A.S.D. అనే అక్షరాలు నా యిష్టము వచ్చినట్లు అచ్చు పడతై.

భార్య అంతేగా. నాకు యిష్టమైతే సొమ్ములు చేయిస్తాను. చీర లిస్తాను. పూలు కొనిపెట్టుతాను. నాకు కామవాంఛ కలిగిందంటే మైథునాకి సిద్ధపడతాను. ఆమెకు ఇష్టమున్నాసరే, లేకున్నా సరే, వద్దనేందుకు వీలు గాదు. అది ఆమె విధి. నా కోర్కె తీర్చకపోతే యీ చాకిరీ అంతా నేను ఆమెకు ఎందుకు చేసినట్లు?

ఇలాంటి మానసిక ప్రకృతి మగవానిలో ఏర్పడిన తరువాత స్త్రీకి అతనిమీద ప్రేమ పోయింది. ప్రేమ స్థానంలో భయ మేర్పడింది. తనకు అన్నోదకాలు ఇచ్చేదాత భర్త. తానతని కోర్కె తీర్చవలసిన భోగ్య "వస్తువు." ఇలాంటి మానసిక ప్రవృత్తి ఆమెలో వృద్ధిపొంద నారంభించింది.

మా యింటిప్రక్కనే ఒక మనిషి ఉండేవాడు. రాత్రి 1 గంటకు దెబ్బలమోత వినపడేది. అక్కడికి పోయి విచారిస్తే "మీకెందుకు అన్నగారు మీరు పొండి" అనేవాడతను. భార్య సంప్రయోగము నిరాకరించితే విద్యావవంతులైన పురుషులు చేసేపని యిదే

మగవాని దృష్టిలో ఆడుది దాసి. ఆమెకు పుట్టే సంతానం దాసీ సంతానం అయిందంటె విపరీతం ఏమున్నది? ఆడుదాని దృష్టిలో మగవాడు రసజ్ఞులా, యిగింతమూ లేని మోటమొద్దు. అతనివల్ల కలిగేసంతానము శుద్ధ మొద్దుసరుకు. ఇలా తయారైంది. అందుకనే 'పండిత పుత్రః శుంఠః' అన్నారు. విక్రమోర్వశీయములోని ఊర్వశినో, మేఘసందేశము లోని యక్షభార్యనో, కుమార సంభవములోని పార్వతినో, మనస్సులో పెట్టుకొని తన భార్యను మొద్దు అనుకొంటాడు. రసజ్ఞానములేని దుంగ అనుకొంటుంది అతని భార్య అతనిని. వారిద్దరి సంతానం ఒక సొంఠికాయ.

ఇంతదూరం ఎందుకు వ్రాశానంటే స్త్రీ పురుషులు సమానులు. ఒద్దిక కావలెనంటే భార్యమాట భర్తా వినవచ్చు. భర్తమాట భార్యా వినవచ్చు ఒకరుగొప్ప, ఒకరుకొద్ది అనటంవల్లా, ఒకరు బొత్తిగా పనిముట్లక్రిందనే చెలామణీ అవటంవల్లా మంచి సంతానం కలగదు.

అన్యోన్యం ప్రేమ పెంచుకొని, అన్యోన్యం గౌరవించుకొని భార్యను రాణిగానూ, నిర్వాహకురాలిగానూ భర్త గౌరవించినప్పుడూ.

భర్తను రాజుగానూ. వీరుడుగానూ భార్య ఉపాసించినప్పుడూ వారికి కలిగే సంతానం లోకోత్తరంగా ఉంటుంది.

అదీ గాక—

దాంపత్యములో గూడ సంగమ సౌఖ్యమువల్ల పరిపూర్ణ సౌఖ్యము కలగాలంటే స్త్రీకి సంపూర్ణ స్వాతంత్ర్యం ఇవ్వాలి అందుకనే గదా అది వరకల్లా పీటలమీద కుడివైపుగా నున్న భర్తను, గర్భాధాన కాలమున ఎడమవైపునకు పంపి భార్యను కుడివైపునకు తెస్తాడు పురోహితుడు. గృహ్యసూత్రం గూడ "ఉత్తరోవరః" అంటుంది.

అంటే—

ఏ కర్మకన్నా మగవాడు యజమానిగా ఉండవచ్చును గాని గర్భాదానమునకు మాత్రము స్త్రీ యజమానురాలు. ఆమె యిష్టం వస్తేనే పురుషుడు ఆమెతో సంప్రయోగము నెరపాలె. లేకుంటే పురుషుడామెను సంతోషపెట్టి ఆమె యొక్క అనుగ్రహాన్ని సంపాదించాలి. అంతేగాని మోటమొద్దువలె అమె మీద కలియబడరాదు. అయితే మగవాడు ఇంత చనువు ఆడుదానికిస్తే ఆమె అతనికి ఇతర విషయాలలో అణకువగా ఉండదేమో నన్న భయమున్నది. అందు వల్లనే అతను తన సౌఖ్యాన్ని పాడుచేసుకొని అయినా ఆమెకు బానిసత్వాన్నే ప్రపాదిస్తున్నాడు

నిజానికి పురుషుడే ప్రభువు. స్త్రీ బానిస. అని యే ధర్మ శాస్త్రమూ చెప్పలేదు. "వధ్వాసహ...కర్మకరిష్యే" నాటినుంచి యజ్ఞ యాగాదులలో చెప్పే "ధర్మపత్నీ సమేతో...కరిష్యే" వరకు స్త్రీ పురుషునకు అనపాయినిగానే ఉంటోంది.

శ్లో॥ లోకే వేదేచశాస్త్రేచ ధర్మశాస్త్రేషు చైవహి
శరీరార్థం స్మృతా జాయా పుణ్యాఽపుణ్యఫలే సమే.

లోకమునందు, వేదము, శాస్త్రము, ధర్మ శాస్త్రము, శరీరార్ధమే జాయ యని స్మరించుచున్నవి. పుణ్యపాపములకు వారిద్దరు సమాన భాగస్వాములు అని యర్థము.

క. పరుషము నాథా! యన, నా
దరము ప్రియా! యనగ; నింక దాసా! యనగా
వరమగు కాదే! పశు వా
పురుషుం డా నారి పలుపుఁబోల్పంగ దగున్.

కాళిదాస కృతి. బసవరాజు అప్పారావు తర్జుమా.

నేనీ మాటలన్నీ సుఖంగా ఉన్న సంసారములలో చిచ్చు పెట్టటానికి వ్రాయటంలేదు కటిక చీకటిలోపడి దరిగానక యితి కర్తవ్యతా మూఢులై తన్నుకునే పురుషులను ఉద్దేశించి వ్రాస్తున్నాను.

స్త్రీ భర్తను బాగుగా ప్రేమించి పరమప్రీతితో దేహమును సమర్పించిననాటి సంగమసౌఖ్యమును రుచి చూచిన మగవా డెవడూకూడా- స్త్రీని నిర్బంధములోనుంచి చిక్కుపెట్టలేదు. సబ్బు పెట్టె, తుండుగుడ్డా అందివ్వలేదని యేడిచేవాళ్లు ఏడుస్తునే ఉంటారు. వారి భార్యలు నిర్బంధములో ఉన్నట్లే ఉంటారు. వారివల్ల పురుషుడును సుఖము పొందవలసినంత పొందకపోగా తాను కోరిన దాసీతనమైనా ఆ స్త్రీవల్ల పొందలేదు. ఎట్లన:- మొదట్లో యిట్లు, చుట్టుప్రక్కల వారు బాగా పరిచయం అయ్యేదాకా జడిసి ఆమెదాసీతనం చేసినా, రాను రాను ముదిరి మగనిచేతనే బండీ ఊడిగమంతా చేయిస్తుం దా యువతి. ఈసంగతి తెలియక భార్యను నానా యిబ్బందులూ పెట్టి తాను పొందవలసిన కామసౌఖ్యాన్ని పొందక, తనభార్య తనను రసజ్ఞానహీనుడని దుఃఖించి సంతానాన్ని కంటే వాడు ఒక మొద్దుక్రింద తయారౌతాడు. భార్యమీద తాను చూపిన క్రౌర్యమంతా ఆ కుమారుడు తనమీద చూపితే యేడ్చే బదులు భార్యను కొంచెము మనిషివలె చూస్తే. తుల్యురాలుగా చూస్తే, యింగితజ్ఞురాలుగా చూస్తే ఎంతటికిమేలు!

——

4. కన్యావరణము

ఒక ఆబోతును వెయ్యాలంటే దాని గిట్ట మందము, కాలి తెరవి, మూపురము అందము, మెడ వైశాల్యము, తోక, రోమపు రంగు, చర్మము యొక్క పలుచదనము, కొమ్ముయొక్క అందము చూచి, ఎంత ఖరీదైనా పెట్టికొనిమరీ అచ్చువేస్తారు. ఒక చేలో నారు పొయ్యాలంటే కేళీ లేకుండా బాగా పండిన మడిలో ఏపుగా పెరిగిన విత్తనాన్ని, వెద పెడతారు. కాలులేకుండా మామిడి టెంకలను ఏరుకోవడంలో గూడా ఏపుగా యెదిగిన పండు, రుచిగా నున్న పండు, సంపూర్ణంగా పక్వమైన పండు ఎరి కోరి నాటుతారు. మరీ, ఒక వంశము నా నాటికి అభివృద్ధి పొందాలంటే. అలాంటి పురుషుణ్ణి ఏరుకోవాలి భూమి బాగా పండాలంటే ఆ భూమిలో చవుడు పోయేటట్లు మంచి యెరువు వెయ్యాలి. అసలు భూమే పండే స్వభావము కలదిగానుంటే ఎరువులవలన ఇంకా ఎక్కువలాభము కలుగుతుంది. ఆలాగే ఒక దాంపత్యము ఉత్తమ సంతానము కలుగవలెనంటే దంపతులు తప్పకుండా ఆరోగ్యవంతులై వుండాలి.

జర్మనీదేశములో పిచ్చివాండ్రు, కుష్ఠువాళ్లు, క్షయ రోగులు, సవాయి రోగులు పచ్చసెగ మొదలైన వ్యాధులతో బాధపడేవారు సంతానం కనకుండా ఉండేటందుకు స్టెరిలైజేషన్ చేస్తారు. అంటే విద్యుచ్ఛక్తితో గాని, శస్త్రచికిత్స చేసిగాని, మందులువేసిగాని సంతానము పుట్టకుండా చేస్తారు. అయితే అవి నిర్దుష్టంగా నిరపాయమైనవి కావు. ఐనప్పటికీ ఈ క్రియలవలన సంగమక్రియకు ఆటంకము జరుగదు. కనుక నయానో, భయానో, చాలమంది యీకర్మకు లోబడుతునే ఉన్నారు ఆ స్టెరిలైజేషనే మనము కూడా అవలంభించవలెనని నేనిక్కడ వ్రాయదలచుకొనలేదు.

వివాహవిషయము వచ్చినప్పుడు-

క. శ్రీయును, కులమును, రూపును,
ప్రాయము, శుభలక్షణంబు, బాంధవ విద్యా
శ్రేయము గల నరవరుఁగ
న్యాయురుగా చేయవలయు నధికప్రీతిన్.

అనే పద్యము మన వారు చదువుతారు. కన్యావరణము విషయములో వాత్స్యాయను డిలా అన్నాడు:—

"సవర్ణాయాం అనన్యపూర్వాయాం శాస్త్రతోఽధిగతాయాం ధర్మోఽర్థః పుత్రాః సంబంధ అనుపస్కృతా రతిశ్చ."

పురుషుడు వివాహమాడదలచినచో సవర్ణాయాం" అందే తనవర్ణములోనున్న స్త్రీనే పెళ్లిచేసికొనవలెను. ఎందుకంటె ఒకే బ్రాహ్మణకులము నుండి వైదికులు, నియోగులు అను రెండు కులములు వచ్చినవి అందు హింస అందే అసహ్యపడే వైదికులును తెల్లవారి లేస్తే యుద్ధములలో వ్యూహాలు పన్ని శత్రువ్యూహాలను భేదించ గల్గిన పరాక్రమవంతులగు నియోగులును విడిపోయిరి. ఆ రోజులలో నియోగుల పిల్లలను వైదికులు గాని వైదికుల పిల్లలను, నియోగులుగాని చేసుకునేవారు కారు. వైదికపిల్లను నియోగి వివాహమాడినచో హింసను అసహించుకునే యువతికి యుద్ధములలో భటుల తలకాయలను పువ్వులవలె గిల్లివేసే కుమారుడు కలుగుతాడా? ఒక వైదికి నియోగి పిల్లను వివాహ మాడినచో ఆమెకు వినయాది గుణములుగల కుమారు డెట్లు కలుగుతాడు?

అందు వలన ఏ శాఖవారు ఆ శాఖవారితో సంబంధ బాంధవ్యాలు చేసుకుంటూ వుండేవారు. అలాగే మాంసభక్షణచేసే కులాలవారికిన్నీ గుణ, శీలములలో భేదము లుంటాయి. సంప్రయోగ కౌశలమునందు

గూడా వారికి భేదములు వుంటవి. ఈ మాటనే వాత్స్యాయనుడు "అనుపస్కృతా రతిశ్చ" అనుదానిలో తెలియజేశాడు. కనుకనే సవర్ణులలో చేసిన వివాహములే సుఖప్రదంగా వుంటాయని నమ్మటానికి అవకాశం వుంది. అనేకు లనుకొనుచున్నట్లు వర్ణాంతర వివాహములు సుఖానికి బదులు దుఃఖాన్నిస్తే ఎవరూ ఆశ్చర్య పడనక్కర లేదు. వర్ణాంతర వివాములను గురించే యిట్లా అనుకొనుచున్నప్పుడు, దేశాంతరులతో వివాహము చేసుకొనగూడదని వేరే చెప్పనక్కరలేదు.

ఇంగ్లండు దేశము నుంచి వచ్చిన ఆవుకు హిందూదేశపు ఎద్దు వలన గల్గిన పెయ్యకు ఎక్కువగా పాలిచ్చే ఆవు గుణమూ పోతుంది. గంభీరంగా బంకెవేసే తండ్రిగుణమూ పోతుంది. ఆపెయ్య ఇంగ్లండులో వుండే చలినీ భరించలేదు. ఇండియాలో వుండే వేడినీ భరించలేదు. ఆ వంగడము ఐదు, ఆరు, తరములలోనే అంతరిస్తుంది. "అనన్యపూర్వాయాం" అందే కన్యక కాయిక వాచికముల చేత ఇతరులకు దత్తము కాకుండా వుండాలి చివరకు తన భార్య పూర్వ క్షతయినా కాకుండా వుండాలని భర్త కోరుటలో . విపరీతమేమీ లేదు. ఇలాగే స్త్రీకూడాను. 'ఎంగిలి చేయని అన్నమును మనమెలా కోరుతామో ఇదిగూడా అలాంటిదే. ఈ మాటను వాత్స్యాయనుడు "తథావిధ ఏవ శ్రుతవాన్ శీలయేత్" అను మాటలో చెప్పివేసినాడు. అనగా తన భార్య ఎట్టి శీలవతిగా వుండవలెనని భర్త కోరుకొంటాడో తాను గూడా అట్టి శీలాదులు కలిగివుండి కోరవలె నని అర్థము.

ఇందువలన ధర్మము, అర్థము సంతానము, సంబంధికులు, బలగము వృద్ధిపొందుటయేగాక భార్యాభర్తలయందు సమరతి గలుగుతుంది. తరువాత సూత్రంలో "తస్మాత్కన్యాం .1. అభిజనోపేతాం,

2. మాతాపితృ మతీం, 3 త్రివర్షాత్ ప్రకృతి న్యూనవయస్కాం, 4. శ్లాఘ్యాచారే, 5. ధనవతి, 6. పక్షవతి, 7. కులేసంబంధి, 8. ప్రియే సంబంధిభి రాకులే ప్రసూతాం, 9, ప్రభూతమాతాపితృపక్షాం 10. రూప, 11. శీల, 12 లక్షణ సంపన్నాం, 13 అనూనాధికాం, 14. అవినష్ట నఖ, 15. దంత, 16 కర్ణ, 17 కేశ, 18 అక్షి. 19. స్తనీం, 20. అరోగి ప్రకృతి శరీరాం, తథావిధ ఏవ శ్రుతవాన్ శీలయేత్.
ఇందు 1,2 సంఖ్యలలో చెప్పినదానిని బట్టి పిల్ల గడగ్గాయిగా పెరిగింది కాకుండా తల్లి దండ్రుల అదుపులో ప్రపంచకములో వుండే మంచి నడత తల్లి దండ్రుల నుండి నేర్చుకొనదగినదిగా నుండవలెననియు, ఆప్తులయొక్క సదభిప్రాయమును పొందినదిగాను వుండవలెనని యీ సూత్రము వలన తెలియుచున్నది. 3 వ సంఖ్య వరహీనం చేయగూడదని తెల్పుచున్నది 3 సం॥లనటంలో భార్యాభర్తలకు మధ్య 3 సం॥లన్నా తేడా వుండాలని చెప్పుచున్నది గాని అంతకంటె ఎక్కువ ఉండగూడదని నిషేధము లేదు. ఈ మాట "ప్రకృతి" అను దానిలో తెలియుచున్నది.

అనగా కన్యావరుల మధ్య 3 సంవత్సరములకు తక్కువ లేకుండా వయస్సులో తేడా ఉండవలయునని భర్తకన్న భార్య 3 సంవత్సరములు అయినా చిన్నదిగా నుండవలెననియు నిర్దేశించి యున్నది.

4వ అంకెలో "శ్లాఘ్యాచారే" అనగా మంచి శిక్షణలో (Discipline)లో పెరిగిన పిల్ల యోగ్యత కోరబడినది.

5 నుంచి 9 వరకు గల సంఖ్యలన్నీ గూడా వివాహమువలన తృతీయపురుషార్థము సాధించడమే గాకుండా ధనాన్ని బలగాన్ని వృద్ధి చేసుకొనవలెనని చెప్పుచున్నది. 10,11,12 సంఖ్యలో 10వ సంఖ్య యగు రూపం ఒకసారి చూచితే తెలిసేది 11వ దగు శీలము ఎక్కువ పరిచయముచే తెలి

నేవి. 12వ దగు "లక్షణం" కన్యకకు అంతరంగికులైన ఆప్తులద్వారా తెలుసుకోనేది. రూపమంటే రంగూ, కనుముక్కుతీరు, దేహమునందలి అవయవముల అనురూప్యత(Symmetry)మొదలైనవి. శీలమంటే హింస చేసే స్వభావము కలదా? ప్రతిహింస చేయదలచునా? తగవులమారియా? దొంగస్వభావమున్నదా? అబద్ధము లాడునా? అనవసరముగా నవ్వుచూ వెకిలిగా నుండునా? యిత్యాదులు.

లక్షణము అంటే దేహముపైద వస్త్రములోపల ఉండే మంచి చెడ్డలను సూచించే పుట్టుమచ్చలు, కనుబొమ్మలవద్ద, పిర్ర మీదను, చన్నుల మీదను రోమములుండుట, లేకుండుట మొదలగు లక్షణములు. ఈ విలక్షణములు ప్రతినాయకుడు కోరరాదు. దీనివలనగూడా బాంధవ్యము ఎరిగి వున్న వారిలోనే చేసుకోవలెనని తెలుపుచున్నది. 14,15,16,17,18,19 సంఖ్యలు గలవి గోళ్ళు దంతములు, చెవులు, వెంట్రుకలు, కన్నులు, చన్నులు ఇవి అన్యూనాధికముగాను, అవిస్పష్ట గాను ఉండాలి అని చెపుతు. అంటే గోళ్ళు ముక్కలి పొరవుగా గాకుండా, చిప్పగోళ్ళు మొదలైనవి లేకుండా వుండాలి. గోళ్ళు సొంతముగ ఊడిపోయి గూడా వుండగూడదు. గోళ్ళను గురించి చెప్పినపుడు ఊపిరితిత్తులు జంటగాను. హృదయం దృఢంగాను వుండవలెనని సూచింపబడుచున్నది. అవి బలంగా వుండేటే చివరంటా రక్తము ఎగుడు దిగుడు లేకుండా ఆభిసరిస్తుంది. అందులో వుండే న్యూనాధిక్యత వలననే గోళ్ళలోగూడా రోగాలు వస్తవి. అలాగే జీర్ణకోశముయొక్క యోగ్యతను దంతములు చెప్తవి, ఎప్పుడూ పాచి పట్టిగాని, పండ్లమీద తెల్లని ఎనామెల్ రాలిపోయిగాని బద్దలు వూడిపోయి గాని గొగ్గిలేలిగాని, జారిగాని, పొడుగుగా గాని వుంటే అవన్ని జీర్ణకోశములోని దోషముంటే జరుగురాయని తెలుసుకోవలెనికది. దంతముల కుదుళ్ళు కదలివుండటం, చిగురువాపు, పండిలేపు, పలుదుచుప్పు ఇవన్నీ

కూడా జీర్ణకోశంయొక్క లోపాలను తెలుపుతాయి. అట్టి పిల్లను చేసుకోగూడదని వాత్స్యాయనుడు చెప్పుచున్నాడు.

'శబ్దగుణక మాకాశం' కనుక దేహం రోగపదార్థముచే పూరింపబడి యుండనిమెడల చెవులు బాగా వినబడతవి. ఎంతో పెద్దగా చెవితేనే గాని వినరానితనముండరాదు. ఏ మాత్రము చెవుడున్నా దేహములో ఆమాం ఉన్నదనే గ్రహించాలి. వెంట్రుకలు పూడిపోవుట, చుండు, పేనుకొరుకుట. వెంట్రుకలు జిగటబారుట, ఎర్రబడుట ఇవన్నీగూడ వెంట్రుకలకు సంబంధించిన రోగాలు. ఈరోగా లన్నిండిలోను శౌచహీనత కన్పడు తుంది.

అక్షముంచేవి కన్నులు. కన్ను మెదడును తెలుపుతుంది. మెదడు తెలివి గాఢంగా ఉండే అంత తెల్లగా ఉంటుంది కన్ను. వెలుతురు చూడ రానితనం ఉండరాదు. ఒక వస్తువు రెండు వస్తువులుగా కన్పడరాదు. గ్రుడ్డి తనముండరాదు. మెదడులో ఎంత బలముండే తెల్లగుడ్లు అంత ఎఱ్ఱగా ఉంటాయి, కన్నులయొక్క వైరాగ్యము మెదడు యొక్క వైరాగ్యమును చెప్పుచున్నది. ఈలక్షణములన్ని చూచేపిల్లను పెండ్లాడవలెనని వాత్స్యాయనుడు చెప్పుచున్నాడు.

కన్యకయొక్క రొమ్ము ఎండిపోయి యుండగూడదు. ఆకారము లోనే పిసరించి యుండగూడదు. ఊపిరితిత్తులో అత్యంతమైన వేడి యుండేగూడ రొమ్ము ఎండిపోతుంది.

19 వఱకు సూక్ష్మముగా జెప్పి క్షయ, కుష్ఠు, బొల్లి, సవాయి మొదలైన పెద్దపెద్ద వ్యాధులూ, అజీర్ణము' మూలవ్యాధి మొదలైన చిన్న వ్యాధులూ, లేకుండా ఉండేటట్టు చూడవలెనని 'ఆరోగి ప్రవృత్తి శరీరమ్' 'అని వ్రాసియున్నారు. కనుక ఏవిధమైన రోగాలు లేనివారు మాత్రమే వివాహములు చేసుకోవలెనని వాత్స్యాయనుని అభిప్రాయమై యున్నది.

రుక్మిణీ కల్యాణములో—

క. అలలన రూపు బుద్ధియు
శీలము లక్షణము గుణము చింతించి తగన్
బాలారత్నము తన కి
ల్లాలుగఁ జేకొందు ననుచు హరియుం దలచెన్.

క. తన తండ్రి గేహమునకుం
జనుదెంచుచున్న యతిథిజనుల వలన గృ
ష్ణుని రూప బలగుణాదులు
విని కృష్ణుడు దనకు దగిన విభుదని తలచెన్.

ఇదే సాంప్రదాయకమైన కన్యావరణ విధానముగా నుంటున్నది. ఎవరికైనా యేదైన వ్యాధి యుండే యుక్తాహార విహారముల వలన, స్వాభావిక చికిత్స వలన నయము చేసుకొని మరీ వివాహము చేసికోదం మంచిదని మా సలహా.

కన్యకు 15 సం॥లును వరునకు20 సం॥లకు తక్కువ లేకుండాను నున్నప్పుడే నిషేకము చేయుట మంచిది. ఏ కన్యక యైన 15 సం॥ల లోపలనే రజస్వల అయ్యే యెడల 15 సం॥లు వెళ్ళువఱకు ఆగి మరీ నిషేకము చేయుట మంచిది. స్త్రీపురుషులకు క్రమముగా 18, 18 సం॥లకే రజస్సు, వీర్యము ఉత్పత్తియైన చిహ్నములు కనపడినప్పుడికి, వారి అవ యవములు సంపూర్ణముగా వికసించి గర్భాదానార్హత గల్గుటకు 1౨, 19 సం॥ వఱకు వేచియుండవలెను. యువతీయువకు లిద్దరును మంచి దార్ఢ్యము గలవారై యుండుటకు వారు చిన్నప్పుడినుండియు బాలక్రీడలయందును, పని పాటలందును శ్రద్ధ తీసుకోనుచుండవలెను. ఎంతోమంది బాల బాలి కలు చిన్నతనమంతయు చదువుసంధ్యలయందు మితముమాలిన శ్రద్ధ తీసు కొంటూ పెద్దపరీక్షలు ప్యాసై, ఆ విద్యాఫలము అనుభవించకుడానే శుక్ల

నష్టముచే అగ్నిమాంద్యము, పాండువు. క్షయ మొదలైన వ్యాధులతో మరణించుట మనము దిన దినము చూచుచునేయున్నాము. అథవా, వారు మరణించకున్నను, వారిచేత అవలంబింపబడిన దాంపత్యధర్మము వారికి సుఖాన్ని ఇవ్వక దుఃఖాన్ని కల్గించును. కనుక ప్రతి బిడ్డయు చిన్నప్పటి నుండే ఆరోగ్యము, బలము క్రమక్రమముగా వృద్ధిపొందించుకొనుచు దాంపత్య ధర్మము అవలంభించడానికి అర్హతను సంపాదించుకొనవలెను.

స్త్రీ పురుషుల మధ్యనుండే దాంపత్య ప్రేమకు ప్రణయమంటారు. ప్రేమ అనేది యెవరి మీదనైనా ఉండవచ్చును. అది అవ్యాజమైనది గూడా అయి ఉండవచ్చును. స్త్రీ పురుషులమధ్య కేవలము పశు వాంఛను తృప్తి పరచుకునేందుకు చూపే ప్రేమకు కామమని పేరు. ఇందులో తన దేహబాధ తీర్చేవారి క్షేమముకూడా రెండోవారు గణింపరు. మోహ మనేది తమోగుణ ప్రధానమైనది. తాను నాశన మయేటట్లు ఉంచినా గూడా తాను ప్రేమింపరాని వారినైన ప్రేమించుటకును, ఆ ప్రేమ ఫలించ ప్పుడు క్రుంగిపోవుటకును మోహమని పేరు

— —

5. ప్రణయ ప్రతిబంధకములు

ఈ ప్రకరణములో ప్రణయముయొక్క స్వభావమును ప్రణయ మార్గమున నుండి బాధించే కంటకాలను వివరిస్తాను. ప్రణయముగల స్త్రీ తన పురుషుని యిచ్ఛానుగుణముగా నడచుకొనును. అట్లే ప్రణయము గల పురుషుడును తనకుగల అభిప్రాయములను తన భార్య కొఱకై త్యాగము చేయును. తనకు ఆమె దగ్గర దాచవలసిన రహస్యమేదియు లేకుండునట్లు ఏ కాంతమును గలిగియుండును. కష్టసుఖములందు తుల్యముగా భాగము పంచుకొనును. తాను ఎక్కువభాగము కష్టమును బంచుకొనుటకును తనతోడి ఆమెకే సుఖాన్ని అంతటినీ కట్టిపెట్టుటకును ఇష్టపడును. అనుక్షణమును రెండవవారికి ప్రీతిని కలిగించుటకు నిష్టపడుచు, వారికి హితమును కోరుచుండును. రెండవవారి కొఱకై తన కామాన్ని కట్టిపెట్టును ఈ నియమములు ధర్మములు స్త్రీ పురుషులకు సమానమే. ఒకరు ఎక్కువాలేదు. రెండవవారు తక్కువా లేరు. ఇట్టి దాంపత్యము కుదిరిన వారి సౌఖ్యానికి మేరలేదు. అయితే ప్రపంచమునందలి దాంపత్యాలలో ఈ మాధుర్యము ఎందుకు అనుభవింపబడుటలేదు? ఎందుకు అనేక దాంపత్యాలు దుఃఖప్రదంగా ఉంటున్నవి? ఏమిచేస్తే దుఃఖప్రదములైన సంసారాలు సుఖప్రదాలు అవుతవి? ఇవి సహజంగా కలిగే ప్రశ్నలు.

వెనుక వివరించిన ప్రణయ ధర్మములను జరుపుటలో కొన్ని ప్రతిబంధకాలున్నవి. ఆ ప్రతిబంధకాలను తొలగిస్తేనేగాని దాంపత్యమునందు సౌఖ్యము వర్ధిల్లదు.

శ్రీకృష్ణదేవరాయలు, దేవేరియు నేకశయ్యాగతులై యుండగాఁ యే నిద్రలోనో, దేవేరి కాలు శ్రీకృష్ణదేవరాయలు దేహానికి తగిలినదట. దానితో కృష్ణదేవరాయలు భార్యను వదలి, మాట్లాడటం మానివేసినాడు.

తాను చక్రవర్తియై యుండగా తన భార్య తనను తన్ననేల అని అతనికి అహంభావము కలిగినది.

తరువాత తిమ్మకవిగారు సత్యాకృష్ణుల ప్రణయ కలహాన్ని ప్రబంధంగా వ్రాసి చదివి వినిపించి శ్రీకృష్ణదేవరాయలను మరలించినట్లు ప్రసిద్ధి. ఇందులో మహాపండితుడును రసికుఁడునైన శ్రీకృష్ణదేవరాయలంత వానికే తానుచక్రవర్తిననే అహంభావము, ప్రణయానికి (ఈ అహంభావాన్నే ఇంగ్లీషువారు సుపీరియారటీ కాంప్లెక్సు Superiority Complex అంటారు) అడ్డువచ్చింది.

తాను పండితుడననియో, అధికారిననియో, ఐశ్వర్యవంతుడననియో, ధనికుడననియో కులీనుడననియో పురుషుడును; తాను అందగత్తెననియో, స్త్రీయును, అహంభావమును చెందియున్నయెడల ఆ దాంపత్యములో వేరే హాలాహలము ప్రవేశపెట్ట నక్కరలేదు.

తుల్యరూప, వయో, శీల, సౌందర్యవంతులుగా నుండినా గూడ "తన భార్య తనను అనాదరణ చేస్తున్నది" అనే సంశయ రోగము పుట్టిన మగవానికి ఆమె చూపు ప్రణయ మంతా గూడా విపర్యయముగానే కనుపడుటలో నాశ్చర్యము లేదు. ఇట్లే తనపురుషుడు తనను తిన్నగా మన్నించుటలేదని స్త్రీకి కలిగినాగూడ, ఆమె అతనిని అడుగడుగునకును సంశయించి పీడించుచుండును. కనుక సంశయ రోగముగూడా ప్రణయానికి ఒక విధమైన ప్రతిబంధకమేను.

మూడవది తాను తక్కువ వాడననే భయము, దీనినే(Inferiority Complex) న్యూనభావము అంటారు. న్యూనభావము మనస్సులో నుంచుకొన్న పురుషుడు స్త్రీని; స్త్రీ, పురుషుని తిన్నగా అనుభవించలేరు. వారిని ఆలింగనము, చుంబనాదులు చేయుటకే తాను పనికిరాని వానినిగా భావించుచుండును. వారు తనకెంత సుముఖులుగాఉంటే తాను వారికంతగా విముఖుడుగా ఉంటాడు. ఇవిగూడా ప్రణయానికి ప్రతిబంధకములే.

నాలుగవది అసూయ. దీనిని ఇంగ్లీషులో జెలసీ (Jealousy) అంటారు. తన భార్య యెవరితోనో చనువుగా మాట్లాడుచున్నది గనుక వారికామెతో తప్పకుండా రహస్య సంబంధ ముంటుందనుకొంటాడు. ఇదే స్త్రీకి గూడా ఉండవచ్చును. తనభర్త యెవరితోనో నవ్వుతూ మాట్లాడుతున్నాడుగనుక అతడామె సొత్తయిపోయినాడు అని స్త్రీ తలచినాగూడా అది ప్రణయానికి ప్రతిబంధకమే. ఐదవ ప్రతిబంధకమిది. మూడవ పురుషార్థమగు కామమునకు ధర్మార్థ మోక్షములు అడ్డుకొనుట ధర్మము పేరుతో స్త్రీని పరమ అపవిత్ర వస్తువుగా వర్ణించి యౌవనం అంతాగూడా మీనమేషాలు లెక్కపెడుతూ, స్త్రీతో నవ్వుతూ మాట్లాడటమన్నా చేయకుండా, ఆమెకు కామము కలిగిన కాలమునన్నా గుర్తింపకుండా, లాలన చుంబనాదులనన్నా చేయక, సూటిగ మైథునానికి సిద్ధమగుట వలన గూడా స్త్రీకి ప్రణయమునందు వైముఖ్యము కలుగుతుంది.ఆ స్త్రీతోడి మిథున క్రియవలన భార్యాభర్తలిద్దరికిని బలహీనత, తంద్ర, శోష, మొదలగునవి. కలుగుతవి ఇద్దరియౌవనమున్నూ తొందరలో ముదిమిగా మారిపోతుంది.

ఉద్యోగముచేతనో, వర్తకముచేతనో, లా పుస్తకాలు చదువుతూనో, కాంపోజిషన్ పుస్తకాలు దిద్దుతూనో, చాలా ప్రొద్దుపోయేవఱకు భార్యతో మాట్లాడుటకన్నా అనేకమందికి తీరిక ఉండదు. ప్రణయవృక్షముగూడా,

ఆలనాపాలనాలేకపోతే త్వరలోనే శోషించిపోతుందని అనేకులకు తెలియదు. అంత ప్రొద్దుపోయిన తరువాత భార్యతో కలిసి హృదయమిచ్చి మాట్లాడు కొనుటకుగాని, లాలన, చుంబనాదులు చేయుటకుగాని ఓపికా ఉండదు. వ్యవధి ఉండదు. ఈ విధముగా ఆర్జనగూడా హద్దుదాటితే ప్రణయానికి ప్రతిబంధకమే అవుతుంది.

మోక్ష ప్రయత్నములలో మొదటిది కామదహనముగా, మనవారు పేర్కొనుచున్నారు. మోహముగాని కామముగాని ప్రణయముకన్న చాలా తక్కువ అనే సంగతి యిదివరకే వక్కాణింపబడినది. అవి రెండునూ అన్ని పురుషార్థములకూ అడ్డుగానే వుంటవి. కాని ప్రణయము మోక్షానికి అడ్డురాదు. పురాణములలో పేర్కొనబడిన వశిష్ఠాదులగు మహర్షులందరును దాంపత్యధర్మ మవలంబించిన వారే. వారి మోక్షసాధనకు దాంపత్య ధర్మము అడ్డురాలేదు.

మోక్షానికి దాంపత్యము అడ్డు తగులుతుందని ఆపోహబడినవారిలో బుద్ధభగవానుడు మొదటివాడు. బౌద్ధభిక్షువులు వారి ననుసరించి వ్యాప్తి లోనికి వచ్చిరి. మహాప్రకృతికి ఎదురునడిచి కూడా అందులో నెంతో మంది నిర్వాణము పొందిరి. అందు కొందరు పతితులై రనినను ఆశ్చర్యము పొంద నగత్యములేదు. రాను రాను పరమ పవిత్రమైన బౌద్ధారామములు ప్రకృతికి వశులైన బౌద్ధ భిక్షువులచే నిండియుండినవి ఆయినప్పటికిని తరువాత సన్యాసము అర్థమై పోయినది

తరువాత సన్యాసానికి సంసారానికి చుక్కయెదురైనది. సన్యాసము అవలంభించినా, అవలంభింపకున్నా సన్యాసము ప్రాప్యమని నమ్మేవారు. సంసారాన్ని యెలాగో ఏవగింపుతోనే చూస్తారు. ఇట్టి ప్రవృత్తి గూడా ప్రణయానికి ప్రతిబంధకమే.

ఆరవ ప్రతిబంధకము అతిపరిచయము. అరవై గడియలూ భార్యా భర్తలు కలిసియుండినాగూడా వారికి అన్యోన్యముగా ఉండే ఆకర్షణ తగ్గిపోతుంది. ఇంకా కొంతకాలము అలాగే జరిగిపోతే ఒకరి మీద ఒకరికి అసహ్యము పుట్టుతుంది, అందు మీద ఒకరిమాట ఒకరికి పడదు. తగవులు ప్రారంభము అవుతవి, వెంటనే యిద్దరూ విడిపోయి కొంతకాలము విడిగా జీవించినయెడల ఇద్దరికీ అన్యోన్యానురాగము వృద్ధిపొందుతుంది. అందువలననే భార్యా భర్తలు రాత్రులయందు ఏకశయ్యాగతులై యుండరాదు. ఎల్లప్పుడూ కలిసి ఒకచోట సమీపముగా కూర్చుండనూ రాదు.

ఏడవ ప్రతిబంధకము అమితత్వము. కరకర ఆకలి అయినప్పుడే అన్నము తినువారికి అన్నము ఏంతో రుచికరముగా ఉంటుంది. తనకు ఉన్నదిగదా అని, ఆకలి ఆయినా కాకున్నా చిరుతిండ్లను తినువారి జిహ్వకు పదార్థముల రుచి తెలియకుండా పోవుటయేగాక కొద్దికాలములోనే అగ్నిమాంద్యము ఏర్పడి అన్నమే అక్కరలేకుండా పోతుంది. కనుక ఆకలి బాగా కలిగేదాకా ఆగి, మరీ భోజనము చేస్తాము.

అటువలెనే సంగమక్రియగూడా బాగా భరించజాలనప్పుడు చేయవలసిందే గాని, భార్యా భర్తలున్నారు గదా అని ప్రతిదినము నిత్యవిధిగా చేయవలసిన కర్మ కాదనిన్నీ అది ప్రణయ వృక్షానికి వేరుపురుగుగా పరిణమిస్తుందనిన్నీ తెలుసుకొన గోరెదను.

ఎనిమిదవ ప్రతిబంధకము స్త్రీ, పురుషుని శక్తికి మిగిలిన నగలను, చీరెలను కోరుచుండుట. తొమ్మిదవ ప్రతిబంధకము స్త్రీని చీరెలకును రవికలకును దైన్యపరచుచు, తాను ధనమును జాగ్రత్తగా కాపాడుకొను పురుషుడు గూడ స్త్రీ వలన సంపూర్ణ ఫలమును పొందలేడు.

కనుక ప్రణయము వల్ల సంపూర్ణ ఫలమును పొంది దైహిక, మానసిక, నైతిక వికాసము పొందదలచిన వారెంతటి ధనవంతులైనను, విద్యావంతులైనను, అధికారము గలవారైనను సౌందర్యవంతులైనను,

కుల గౌరవము, ఐశ్వర్యముగలవారైనను ఆ యహంభావమును వదలివేసి తనకు ఎవరితో దాంపత్యము కుదిరినను వారిని తనతో సమానులుగ భావింప నేర్చుకొనవలెను. రెండవవారు తనకు లోబడి యుండవలెననే భావము వృద్ధిపొందిన కొలదిని వారికి ప్రణయఫలము చేకూరక తదాభాస మాత్రమే లభిస్తుంది.

సంశయ రోగమువలన గూడా ప్రణయము శోషించిపోతుంది. గాని యీ సంశయ రోగము పుట్టిన వారిని ఎవరునూ సరిదిద్దజాలరు.

న్యూనభావమును పోగొట్టుకొని తాను తన భార్యతోనో, భర్తతోనో సమానముగా భావింప గలిగే వఱకు సంపూర్ణ దాంపత్య సౌఖ్యము అనుభవింపలేరు.

నిత్యము మనము ఎంతోమందితో కలుస్తూ మాట్లాడుతూ నవ్వుతూ ఉంటాము. ప్రతిక్రియాకూ ఒక బూతును అంటగట్టటం చాలాపొరపాటు. ఇది యెంత వేగముగా మానివేస్తే అంత వేగముగా సంసారము సుఖ ఫలాలను ఇవ్వ నారంభిస్తుంది.

ధర్మార్థ కామములు ఒక దానిని ఒకటి బాధింపరాదు. ఒక దానికి ఇంకొకటి విరుద్ధముగానూ ఉండరాదు. ధర్మహానితో సంపాదించే ధనము ఎలా దుఃఖప్రదము అవుతుందో. కామ హానిలో సంపాదింపబడే ధర్మార్థములు అలాగే అసంతృప్తికరములే అవుతవి.

ఒక చెట్టు, నీరులేకుండే యెలా యెండిపోతుందో నీరు ఎక్కువైనా గూడా అలాగే కుళ్ళిపోతుంది. ప్రణయము గూడా ఔదాసీన్యముచేత ఎలా శోషించి పోతుందో, అమితత్వము చేత అలాగే అకాలములో నశించి పోతుంది. కనుక మితమెఱిగి, దేశకాలముల రీతులెఱింగి, యింగితజ్ఞులై, రసికులై, ప్రణయమును దోహద విశేషములచేత వృద్ధి పొందించుకొని చిరకాలము దాంపత్య సౌఖ్యమును అనుభవింపవలెను.

దేహధారణవలన పొందవలసిన సంపూర్ణఫలమప్పుడు అనుభవింప బడినదవుతుంది. అటు కానినాడు జీవితము వ్యర్థమైపోయినదని చెప్పుకొనుటకెవ్వరును సంకోచపడనక్కరలేదు.

6. సిగ్గు

సిగ్గు అనేది స్త్రీ జనసహజంగా చెప్పబడుతోంది. అది అలంకారంగాకూడ కవులు కావ్యాల్లో వ్రాశారు. సిగ్గులేని స్త్రీ ఎందుకూ పనికిమాలిన వస్తువుగా పేర్కొనబడినది. అయితే సిగ్గు పురుషులకు లేదా? అంటే తప్పకుండా ఉంది. ఒక విధంగా చెప్పవలెనంటే, స్త్రీ కంటే పురుషుడికే సిగ్గు ఎక్కువగావుంది. ఒక స్త్రీ నగ్నంగా పురుషుడి ఎదుట నుంచోదుగాని మరియొక స్త్రీ ఎదుట నుంచోటానికి సిగ్గుపడదు పురుషుడు అట్లాగాదు. ఏ పురుషుడుకూడా మరో పురుషుని ఎదుట దిగంబరముగా నుంచోలేడు. చివరకు గోచీఅయినా ఉండి తీరాలి. సిగ్గు మానవ సహజమే కాకుండా జంతువులలో కూడా సహజంగా ఉన్నట్లే కనపడుతుంది. చింపాంజీ, ఉరాంగు టాంగు, గోరిల్లా మొదలగునవికూడా ఈ సిగ్గును అవలంబిస్తున్నట్లు జంతు శాస్త్రజ్ఞులవల్ల మనకు తెలుస్తున్నది. మన దొడ్లో ఉండే ఆవు, మన వాకిట్లో ఉండేపక్షి, మొదలైన జంతువులుకూడా ఎద అయినప్పుడు తప్ప పురుష జంతువు సమీపిస్తే ముడుచుకొని పోతవి అందువల్ల సిగ్గు ఒక స్వాభావికమైన దైహిక క్రియ అని మనకు సులభంగానే బోధపడుతుంది.

ఈ సిగ్గు ఎందుకు పుట్టింది?

స్త్రీ జంతువు తనకు కామము లేనప్పుడు పురుష జంతువునకు అసంగతి తెలియచేయటానికి ఆ సిగ్గు ఉపయోగపడుతుంది. కామము ఉద్ధతినొందినప్పుడు సిగ్గు నోరు మూసుకుంటుంది. సిగ్గులేని స్త్రీలు ఎక్కు-

రైనా ఉన్నారంటే వాళ్ళు కామముయొక్క రాకపోకలు ఎరుకలేని శుద్ధ మొద్దులన్నమాట, అందుకనే సిగ్గుగం స్త్రీ ప్రణయానికి చాలా అనుకూలంగా ఉంటుంది. సిగ్గులేని స్త్రీవల్ల ప్రణయసౌఖ్యం పూర్తిగా కుదరదు. అందువల్లనే రసికుడు తన స్త్రీ సిగ్గు కలదిగా ఉండటానికే కోరుతాడు.

పురుషునివల్ల భయం

తనను సంపూర్ణముగా కామించని పురుషుడు తన మోసంచేసి అనుభవించకుండా ఉండేటందుకు స్త్రీ సిగ్గును వాడుకుంటుంది. ఆ పురుషుడు సంపూర్ణంగా తనను కామించాడని తాను నమ్మేవఱకు సిగ్గును అడ్డంపెట్టి పురుషుణ్ణిదూరంగా ఉంచుతుంది. శృంగారకావ్యాలు చదివిన వారందరూ ఈ సంగతి కావ్యాల్లో చూస్తూ ఉంటారు.

శ్లో. కిం శీతలైః క్లమవినోదిభి రార్ద్రవాతాన్
సంచాలయామి నలినీదళ తాలవృంతైః
అంకే నిధాయ కరభోరు! యథా సుఖం తే
సంవాహయామి చరణౌ తవ పద్మతామ్రౌ.

ఉ॥ చల్లనివై శ్రమం బుడుపఁజాలిన తామరపాకు పీవనల్
మెల్లగ గొంచు వీచుదునొ? మిక్కిలి శీతలమైన వాయువుల్
సల్లలితారుణాబ్జసదృశంబగు నీచరణద్వయంబు నో
పల్లవపాణి! నాతొడలపై నిడి హాయిగాఁ బట్టువాడనో ?

అని దుష్యంతుని చేత మహాకవి కాళిదాసు, అనిపిస్తాడు. తనకు పురుషుని యొక్క హృదయము సంపూర్ణంగా కైవసమైనదని నమ్మితే తప్ప ఆతని తోడి తగులాటమును నిరాకరించడానికి స్త్రీ యీ సిగ్గును అడ్డు పెట్టుతుంది.

జుగుప్స కలుగకుండా ఉండేందుకు

మలమూత్ర విసర్జన చేసే అవయవాలు కనుక పురుషుడు చూస్తే స్త్రీకిని, స్త్రీ చూస్తే పురుషునకును సిగ్గుకలుగుతుంది. ఎందు వల్లనంటే ఆ అవయవాలు చాల దుర్గంధ భూయిష్ఠంగా ఉంటవి. ఈ సంగతి అన్యోన్యంగా చూచినప్పుడు అసహ్యం కలిగితే అన్యోన్యంగా సమీపించడానికి అయిష్టం కలుగుతుందేమోనని భయంచేత గూడా, ఆ ప్రదేశాలను గుడ్డతో కప్పి సిగ్గును కాపాడుకోవటం తటస్థిస్తున్నది. అందువల్ల మనము మల మూత్రాలు చేయవలసివచ్చినప్పుడు చాటుగానే చెయ్యటం సంభవిస్తున్నది.

శారీరక ధర్మం

సిగ్గు కలిగినప్పుడు ముఖం కందటం, గొంతులోతడి ఆరిపోవటం చన్ను మొనలు నిక్కపొడవటం, గుండెలు దడదడా కొట్టుకోవటం నాభి దగ్గర వణుకు. దేహమందు చిరుచెమట, చేతులలో కంపం, మొదలగునవి కలుగుతవి. ఇవి అన్నీ స్త్రీ పురుషులకు తెలియకుండానే కలుగుతవి. అందువల్ల సిగ్గు అనేది కృతకం కాదని, కేవల శారీరక ధర్మమే అని మనకు సులభంగానే బోధపడుతుంది.

మనః ప్రవృత్తి

సిగ్గు కేవలం దేహక్రియే కాకుండా స్వాభావికమైన మానసిక క్రియ అనికూడ మనకు తెలుస్తుంది.అందువల్లనే సిగ్గు కలిగినప్పుడు అవ్యక్తమైన ఆనందం మనస్సులో తాండవిస్తుంది. ఆసిగ్గు చరితార్థం కానప్పుడు ఒక విధమైన బాధ మనస్సులో కలుగుతుంది. నాడులన్నీ కూడ ఉత్తేజం పొందుతవి. రక్తవాహికలనిండా రక్తంనిండుగాను వడిగాను ప్రవహిస్తుంది. అందువల్లనే ముఖం కందటం, గుండెలు గబగబా కొట్టుకొనుట మొదలగు లక్షణాలేర్పడుతవి. అవ్యక్త మధురమైన తన్మయత్వము కూడా ఆసిగ్గులో కలుగుతుంది.

శృంగారం కొరకు

వాత్స్యాయనుడు భార్యాధికారికాధికరణంలో "ప్రచ్ఛన విముక్త భూషణం విజనే సందర్శనే త్విషేత్" అన్నాడు. ఆభరణాద్యలంకారములు, వస్త్రాదులచే కప్పబడిన దేహభాగములు తరచుగా చూడని వగుట వలన ఆకర్షణ వృద్ధిచేయును. అందువల్ల వస్త్రములందాటున నుండిన దేహ భాగములు పురుషునకు రాగరంజకములవుతవి కనుకనే స్త్రీలు చిత్ర విచిత్రములగు వస్త్రములచేతను, సుగంధ భరితములగు కుసుమములచేతను, ధనము గలవారు రజిత సువర్ణమయ భూషణములచేతను అలంకరించుకొని పురుషుని రంజింపజేతురు.

కలపములు, అంగరాగములు, మకరికాపత్రలేఖనము మొదలగునవి అన్నియు రాగాన్ని వృద్ధిచేయటానికే తోడుపడతాయి, సిగ్గునకు నిమిత్త మాత్రం దాయలుగా కనబడుతవి. కనుకనే సిగ్గును కాపాడేందుకు శృంగారం ప్రవేశించి రాగాన్ని వృద్ధి చేసేందుకే సిగ్గు తోడ్పడుతుంది.

స్వాభావికము

"చిన్న పిల్లలకు చీరె దొరికినా, ముసలివానికి పెళ్ళాం దొరికినా వదలిపెట్టరు" అను సామెత ఉంది. సిగ్గు అనేది తెలియకపోయినా చిన్న పిల్లలు కొత్తగుడ్డలు కట్టుకునేందుకు ఇష్టపడతారు కనుక ఈ సిగ్గు, సింగారం రెండూ కూడా ఒక విధమైన స్వాభావిక క్రియలుగానే కనబడుతవి.

వయస్సు

యౌవనోదయము అయ్యేందాకా పురుషునికి సిగ్గుంటుంది. యౌవనోదయము అయినప్పటినుంచి సిగ్గు ఎక్కువ అవుతుంది స్త్రీకి. స్త్రీపురుషులలో మనస్సు కలిసినప్పుడు, సిగ్గు నోరు మూసుకుంటుంది. దేవతలకైనా

49120

చూడరాని ప్రదేశాలు, వారికి అన్యోన్యంగా సులభ గోచరా లౌతవి. వారికి దాపరికం ఏమీ లేకుండా పోతుంది. అతి పరిచయమువలన అవజ్ఞకలుగ కుండా సిగ్గు తెరలు తెరలుగా అడ్డం వస్తూనే ఉంటుంది. కనుక సిగ్గు ఒక విధంగా ప్రణయస్థితికి అవసరమైనది. ప్రణయము యొక్క గతికి కూడా ఇదే ఆధారంగా ఉంటుంది ఈ విధంగా సిగ్గు ఆమరణాంతం ఉంటుంది.

నా గ రి క త

సిగ్గు నాగరికతకు కూడా గుర్తు. నాగరికత వృద్ధిపొందిన కొద్దీ సిగ్గు వృద్ధిపొందుతుంది. నాగరికులైన స్త్రీ పురుషులలో సిగ్గు అడుగడుగునకు మామూలు వ్యవహారాల్లో కూడా అడ్డంవస్తుంది. చివరకు ఎంత దూరం వచ్చిందంటే పదిమంది కలిసి భోజనం చేసేచోట కూడా, స్త్రీలు భోజనం చేసేచోటు వేరు, పురుషులు చేసేచోటు వేరు, స్త్రీలు ఒక చోట కూర్చుంటే పురుషులు మరో యింట్లో కూర్చోవలె. ఇట్లా సిగ్గు పెరిగి పోయేసరికి ఒక యింటి పురుషుడు ఇంకోయింటి స్త్రీతో మాట్లాడేటప్పుడు అది వ్యభిచారం దృష్టితోనే జరుగుతుందని అనుకునే స్థితికి వచ్చింది.

పురుషుని ఆస్తి

స్త్రీ, పురుషుని ఆస్తి అని ఎప్పుడు భావింపబడినదో అప్పటినుంచి పురుషుడు (తండ్రి, భర్త, కుమారుడు మొదలైనవారు) సిగ్గును స్త్రీకి విధించారు. సహజమైన సిగ్గు సుఖాన్నిస్తే యీ నిర్బంధమైన సిగ్గు బాధా కరంగాను పీడాకరంగాను సిద్ధమయింది. దానియొక్క ఆత్యంతిక దశయే పరదా, బురఖా అనేటటువంటి ఘోషా. ఈ ఘోషా వుండే ఇండ్లల్లో వారి ఘోషకుమితంలేదు. సూర్యచంద్రులు కూడా వారి ముఖములు చూచుటకు వీలులేదు. వాయుదేవుడు కూడా వారి అవయవములను

స్పృశించేందుకు వీలులేదు. అందువల్ల వారి అంగరాగము ఇగిరిపోతుంది. అవయవసౌష్ఠం ఎగిరిపోతుంది. ఆభాస మాత్రమేగాని వారివల్ల పొందవలసిన కామసౌఖ్యం కూడా పూర్ణానుసారము అవుతుంది. అందువల్లనే నాగరికత పెరిగినకొద్దీ వ్యభిచారం కూడా పెరిగిపోయింది. శీలము, పురాణాలు చదివి, ధర్మశాస్త్రాలు చెప్పి, యమలోకం చూపించి, భయపెట్టి నిలుపుకోవలసివచ్చింది.

కావ్యములు

మానవుల్లో నిజమైన కామసౌఖ్యం తగ్గినకొద్దీ, కావ్యాలు వృద్ధి పొందినవి. అందులో అనేక సాంకేతిక పదాలు అసలును చెప్పకుండా ప్రవేశించినవి. ప్రణయరసం నోటికెప్పుడూ తగలని వారు ఆ కావ్యాలను చూచి సంతోషించే రోజులు వచ్చినవి. ప్రణయం ఎందుకు లోపిస్తుందో, ఏంచేస్తే వృద్ధి పొందుతుందో, చేమకూర వెంకటకవి. ముద్దుపళని, తిమ్మనార్యుడు, సంకుసాల నృసింహకవి, మొదలైనవారు మాత్రం ప్రణయాన్ని సంపూర్ణంగా అనుభవించే కావ్యాలు వ్రాశారు. కాని అందులో ఉండే మాటలు కూడా సాంకేతికంగానే యున్నవి. ఇది అంతాకూడా నాగరికత వల్ల వచ్చిన సిగ్గువల్లనే వచ్చింది.

---

7. ప్రణయ కారణము

ఉల్లంఘించడానికి వీలుగానుండే యెడల దాంపత్య బంధమెవ్వరును తగిలించుకోరు. యుగ యుగాలుగా ఈ బంధము అనుల్లంఘనీయమగుటవలననే పవిత్రవంతంగా భరింపబడుచున్నది. వేదమాత గూడా "ప్రజాతంతుం మావ్యవచ్ఛేత్సీః" అని నిర్దేశించినవి. జంతుజాలములు, క్రిమికీటకములు, తరులతాగుల్మాదులు ఈ దాంపత్య ధర్మములను నిర్వర్తిస్తున్నవి. ఐతే అనుల్లంఘనీయమైన యేసృష్టి వైచిత్ర్యము ఈ బంధమునకు కారణమైయున్నది?

వివేచనాపరులు కొందరన్నారుగదా; మల మూత్ర కఫాదుల యొక్క విసృష్టి యెలా అవసరమో, అలాగే వీర్యము యొక్క విసృష్టి గూడా అవసరమనిన్ని, మలము కఫాదుల నాపుకొన్నప్పుడు ఎట్టి బాధ కల్గునో వీర్య మాపుకొన్నప్పుడు గూడా అలాంటి బాధయే కల్గుతుంది; ఆబాధనివారణ కొఱకే మిథునక్రియ అని. ఐతే యిందులో ఒక అపవాద మున్నది. ఏమంటే మలమూత్ర కఫాదులవలె వీర్యము దేహమునకు పనికిమాలిన వస్తువుగాదు. అది దేహమునకు పుష్టిని, బలమును, ఉల్లాసమును, ఉత్సాహమను ఇచ్చే వస్తువుగానున్నది. అదిగాక అనేకమంది వీర్యమును ఎప్పుడో తప్ప వ్యయము చేయకపోయినా సుఖముగానే ఉండగలుగుచున్నారు. కనుక వీర్య 'విసృష్టి' యే మైథునక్రియకు పరమ కారణము కాదని తేలుచున్నది. ఇంకా కొంతమంది మర్యాదస్థులన్నారు గదా; సంతానము కొఱకే ప్రణయము కల్గుచున్నది అని. ఐతే సంతానము మీద కోర్కె లేకపోయినాగూడా, సంతానమువద్దు మొఱ్ఱోయని ఏడుస్తున్న

దంపతులలో గూడా ఈ ప్రణయము కల్గుచునే యున్నదిగదా! యువతీ యువకులతో సంప్రదించినను పడుచుతనమును జ్ఞాపకము చేసుకొన్నను గూడా ప్రణయమునకు సంతానవాంఛ ప్రాతిపదిక కాదనిన్నీ, సంతానం కేవలము ప్రణయమునకు ఫలస్వరూపముగా ఉన్నదనిన్ని, మనము గ్రహింపగలము అందువలన, గూడా ప్రణయము యొక్క కారణము సంతానము కాదని తేలుచున్నది.

అయితే మరి యీ ప్రణయమునకు కారణమేమి?

స్త్రీ పురుషుల మధ్య పంచేంద్రియములలోను కల్గినట్టి ఒక విధమైన వాంఛయొక్క తృప్తియే, ప్రణయముయొక్క కారణమై యున్నది.

వాత్స్యాయనుడు ఇలా అన్నాడు. "శ్రోత్రత్వ చక్షుర్జిహ్వా ఘ్రాణేంద్రియాణాం స్వేస్వేషు విషయేష్వానుకూల్య ప్రవృత్తిః కామః" అని.అనగా చెవి, చర్మము, కన్ను, జిహ్వ, నాసికలద్వారా వాని విషయ మగు శబ్ద, స్పర్శ,రూప,రస, గంధములను అనుకూలముగా అనుభవించు టయే కామము అని యర్థము.

మఱియును రక్తమునందు, నాడులయందు, గ్రథులయందును అదనముగా చేరియుండిన శక్తి విడుదల అగుటయే ప్రణయమునకు కార ణముగా నుంటూ యున్నది. మఱియును ఆ శక్తి విడుదలయగు కాలము నందు కల్గినట్టి దైహిక మానసిక ఆనందమే ప్రణయము యొక్క ప్రయో జనమై యున్నది. కోరినా, కోరకపోయినా కలిగే ఫలమే సంతానము. ప్రణయమునకు కారణంగా సంతానవాంఛ ఉండటం, మంచిదేగాని, నిజము నకు సంతానవాంఛకు, ప్రణయమునకు సంబంధము ఉండుటలేదు. ఒక విధముగా చెప్పవలెనందే సంతానభయము ప్రణయమునకు ప్రతిబంధక ముగా గూడా ఉంటున్నది. దేహములో వాంఛ హెచ్చుగా నుండినా గూడా అనేక మంది సంతానము కలిగెదరను భయమువలన సంప్రయోగమును

మానివేసిన వారున్నారు. అట్టివారు అట్లు మానుటవలన మానసిక వ్యాధుల వలనను, నాడీ వ్యాధులవలనను బాధపడుచుండుటయు నెరుంగుదుము. కనుక నీ విధంగా సంతాన భయమును ప్రణయానికి ప్రతిబంధకముగా నున్నదంటిని. ఐతే శక్తి విడుదల యేలా జరుగుతుంది? దీనికి మూడు దశలు గలవు.

1. రాగోదయము

స్త్రీ పురుషుల దేహములలో అన్యోన్యముగా ఒకరి దేహములు ఒకరి దేహమునకు సమీపముగా జేర్చుకొనవలెనని, దగ్గరగా కలియవలెనని ఒకరి నొకరు గట్టిగా కౌగలించుకొనవలెనను కోరికతో నిది ప్రారంభమగును. సుందరమైన దేహభాగములను చూడవలెనని, స్పృశింపవలెనని, ఆఘ్రాణించవలెనని, రుచి చూడవలెనని, కోరిక కల్గును. ఇవి ఒక్కొక్కటే నెరవేర్చుకుంటూ రాగా, కోరిక ఉద్ధతిని పొందుతుంది.

2. రాగోద్ధతి

ఈ దశలో సర్వశక్తులు తమభాగాల్ని జననేంద్రియముల వంకకు పంపుతవి. అట్లు ప్రోగుపడిన శక్తియొక్క భాగము లన్నియు ఒకచోట హవిర్భాగములవలె జననేంద్రియములలో చేరుకుంటవి. అప్పుడు దేహము శక్తి పూరితముగా కనబడును. ప్రతి అవయవమునకు శక్తి తాండవ మాడుతుంది. స్త్రీ పురుషులయందు సౌందర్యము ముఖముమీద దర్శనీయముగా కపిపిస్తుంది. స్త్రీ పురుషులు ఒకరి రూపమును ఒకరు విరివిగా తెరచిన కనులనుండి తమ హృదయములలోకి స్వీకరించుటకు ప్రయత్నిస్తారు. అవ్యక్తమైనటువంటి మధుర ధ్వనితో ఒకరి ప్రేమను ఒకరు. తెలుసుకొంటారు. నోటివెంట లాలాజలం మూరుతుంది.

8. రాగప్రాప్తి

ఈ దశలో జననేంద్రియములందు ప్రోగు పెట్టబడిన దేహశక్తుల యొక్క భాగములు ఒక్క వెలుగు వెలుగుతవి. ఆ దివ్యజ్యోతిద్వారా స్త్రీ పురుషులకు విక్రియముగా సంక్రమించిన జీవశక్తులు కలుగబొయ్యే శిశువునకు సంక్రమిస్తవి. దీనితో స్త్రీ పురుషుల హృదయాభీష్టము నెరవేరుతుంది. విరివిగా తెరువబడిన కన్నులు మూతబడును. అవయవములందు తాండవించిన శక్తులు విశ్రమించును. ఈ క్రియవలన దేహమునందలి శక్తులు నశించిపోవు. కాగా ఇంకను ప్రతిభావంతము లగుతవి. అష్టాంగ హృదయము ఇలా మనకు చెప్పుచున్నది.

శ్లో. స్మృతి మేధాయు రారోగ్య, పుష్టేంద్రియ యశో బలై॥
అధికా మందజరసో, భవంతి స్త్రీషుసంయుతా॥

అనగా (విధ్యనుసారముగా) స్త్రీ సంయోగము చేసినవారు స్మృతి, బుద్ధి. ఆరోగ్యము, శరీరపుష్టి, ఇంద్రియబలము గలవారయ్యెదరు. యశము, బలము గలుగును. ముసలితనము తక్కువగును,

"మగువ నేడి కంఠమాధుర్య మేమె"
"నామోహనుండు నింపెనేమొప్రేమముతో"
"కాంత నీ కీదివ్యకాంతి యెక్కడిదే"
"నా దేవదేవుండు నన్ మెచ్చెనేమొ"

బసవరాజు అప్పారావు గీతము.

అయితే యాకర్మకలాపమున కంతకు భాగస్వాము లిద్దరు అని జ్ఞాపకముంచుకోవలెను, రాగముయొక్క మూడు దశలలోను ఇద్దరికి సమానమైన అనుభవమే ఉండాలి.

చ. అవహితభావ భావిత సహస్రకరామృత భానుమండలుం
దవుచు నసమ్మతక్షణ సముద్యదితంబగు భావలాభ లా
ఘవము మందిం జయించి ప్రియకాంతరసాంతర సన్నిరుద్ధమా
ర్దవఁగరగించుచున్ గరఁగెరాజు సమంచిత పారవశ్యఁద్రై

తే. భాగ్యవశమున భావలాభంబులపుడు
రెండు సమమైనఁగుసుమకోదండ నర్మ
కర్మకాండ నమాపన శర్మసార
సంవిభాగంబు సమమయ్యె సరికిఁబరికి.

"శృంగారనైషధము"

అందుకొఱకై రాగోదయము ఒకరికి కలిగి రెండవవారికి కలుగని యెడల రెండవవారిని రజించువఱకును, మిథునక్రియకు దొరకొనరాదు. అందువలన మిధునక్రియకు ముఖ్య మొకటి యైనను దానికి రెండు పక్షము లున్నవని మరచిపోరాదు. ఇంతవఱకు బహిరంగముగా జరుగు విషయ ములు మాత్రమే చెప్పబడినవి. ఇకముందు అంతరంగికముగా జరుగు క్రియలను వర్ణించుచున్నాను.

దేహమునందలి గ్రంధులు

పురుషులలో వృషణములును, స్త్రీలలో గర్భాండములును మిధున క్రియకు వలయు ధాతువులను పూరించు గ్రంథులుగానున్నవి. ఐతే, యీ గ్రంథులతో పూర్తికాలేదు. కొన్నియితర గ్రంథులయొక్క తోడ్పాటు వలన మాత్రమే యీ గ్రంథులు పనిచేయును. అట్టి గ్రంథులలో కంఠ ములో నుండి పనిచేయునట్టి 'థైరాయిడ్'(Thyroid) గ్రంథియొక్కటి. దీనికే యౌవన గ్రంథి యనిగూడా పేరు. ఈ గ్రంథి బాగుగా పనిచేస్తు న్నంతకాలము దేహములో పాటవము, ఉత్సాహము, జిగివి మొదలగు

సుగుణములుండును. ఎప్పుడీ గ్రంథి బలహీనమై పనిచేయుట తగ్గించునో, దేహమునందు దౌర్బల్యము, ఔదాసీన్యము, నిరుత్సాహము, మొదలగు దుర్గుణములు ప్రవేశించుటయేగాక దేహముయొక్క పాటవము, బిగికయు తగ్గి మేథోవృద్ధి గల్గి దేహము వజవజ లాడుచుండును. యౌవన గ్రంథిని అదుపులోనుంచి దానిచేత పనిచేయించునట్టి యింకొక గ్రంథియున్నది. ఇది చిన్న మెదడునకు ముందువైపున. దిగువగా నుండును. దీనికి 'పినియల్ గ్రంథి' యని పేరు.దీనికే. మేధో మూలగ్రంథి' యని గూడ పేరు.

యౌవనగ్రంథియందు ఊరునట్టి ద్రవములు రక్తములో కలిసి పని చేయునప్పుడు ఆ పనియొక్క ఫలమును స్త్రీ పురుషాంగములకు చేర్చునట్టి గ్రంథులు ఇంకను రెండున్నవి. ఇందొకటి ఉరమునందుండునట్టి థైమస్ గ్రంథి ఉరమునందలి శ్లేష్మమును ఎగుడుదిగుడులేకుండా చేస్తూ ఉన్నది. గనుకదీనికి శ్లేష్మగ్రంథి'యనిగూడ పేరు రెండవది మూత్రపిండముల పై భాగమున ఉన్నట్టి'ఏడ్రినాల్'ఐయున్నది. దీనికే,రినాల్గ్రంథి' యనిగూడ పేరు. తెలుగులో 'మూత్రపిండాగ్రగ్రంథి' యని చెప్పుకోవచ్చును, ఇందు 'ఎడ్రినాలిన్' అను ధాతువు రాగోదయ కాలమున ఊరి, రక్తమున గలిసి హృదయమునకు జేరి, అందువేగమును గల్గించును. 'ఎడ్రినాలిన్' అనే జీవధాతువు ప్రణయకాలముననే గాక కోపము వచ్చినప్పుడు గూడా ఊరుతుంది. ఆ జీవద్రవ్యము రక్తములో కలిసి హృదయమునకుచేరినతోడనే హృదయముయొక్క స్పందనము లెక్కువగును. భయకాలమున పారిపోవుటకును, కోపకాలమున పగ తీర్చుకొనుటకును, కావలసిన బలమిందు వలన సమకూరును. ఆ వేగముతోనే దేహములో శక్తి అంతాగూడ జాగరితము అగును. కనుక నీపై గ్రంథులన్నియు మిథునక్రియయందు అన్యోన్యాశ్రయంగా పనిచేస్తూ, రక్తాన్ని, నాడులను రెచ్చగొట్టి పనిచేయించును. మజ్జానాడులు వృద్ధిపొందని జంతువులందు ఈ గ్రంథులే మిథున

కాంతకు తోడ్పడుతవి. దేహమునందున్న 'థైమస్' యకృత్తు, ప్లీహము, మూత్రపిండములు, మొదలైన యితర గ్రంథులన్నియుగూడ ఆరోగ్యంగా ఉంచేనే యీ గ్రంథులుగూడ బాగుగా పనిచేస్తవి. అందువలన మిథున క్రియ వలన పొందవలసిన సంపూర్ణ సౌఖ్యమును బొందదలచినవారు తమ దేహమునందున్నట్టి గ్రంథులన్నిటిని ఆరోగ్యవంతముగాను, శక్తివంతముగాను, ఉంచుకొనుటకై ప్రతి దినమును యుక్తాహార విహారములను సేవించుచు, యుక్తవ్యాయామమును చేయవలెనని తేలుచున్నది.

ఇంతవఱకు మానసికముగాను, నాడులలోను, గ్రంథులయందును కల్గు మార్పులను గుఱించి చెప్పుటయైనది. మిథునక్రియయందు, జనేంద్రియములయందు కలిగే మార్పులనుగూడ చెప్పవలసియున్నది. రాగోదయమైనతోడనే పురుష జననేంద్రియములందు ఉజ్జీవనము గలుగును. పురుషుని ముఖమునందు కాంతియు. ఎఱ్ఱదనమును ప్రవేశించును. అనగా అతని ముఖము రక్తపూరితమగును. అటువలెనే అతని పురుషావయవమునందును రక్తము నిండుకొనును. అందలి సిరలు రక్తముతోనిండి గట్టిపడును.

అందువలన అందలి ఉత్థాపక ధాతువుగూడ బిరుసెక్కి అది గట్టిపడును. ఇటువలెనే స్త్రీ జననేంద్రియపు ఆవరణలయందుగూడ రక్తము నిండుకొనును. అందువలన అచ్చటి సిరలు గట్టిపడును. యోని ముఖమునుండి, గర్భాశయము వఱకును నుండు వివరము బిరుసెక్కును. మరియును యోని ముఖమునకు సమీపమందున్న గ్రంథులనుండి వాసన లేకట్టియు నునుపైనట్టియు స్నేహద్రవమూరును. రాగము వృద్ధియైన కొలదిని స్త్రీ పురుషుల జననేంద్రియములందు కల్గిన యీ బిరుసురనము వృద్ధి పొందును. రారాగోద్ధతి పూర్తియగునప్పటికి స్త్రీ యోనియందును, గర్భాశయమునందును ఆగి ఆగి సంకోచ వ్యాకోచములు గలుగును. పురుషునిచే

చేయుటకు కదలిక వలనను, యోనియందును, గర్భాశయమునందును కల్గు సంకోచ వ్యాకోచముల వలనను వీడిపడి వీర్యవిసృష్టి గల్గును. వీర్యమునందు ఉత్థాపక గ్రంథినుండియు, కౌపర గ్రంథినుండియుగూడ కొన్ని ద్రవములు వచ్చి కలియును. ఈ వీర్యవిసృష్టి వలన స్త్రీ గర్భాశము నందలి నాడీ కూటములు ఉద్దీపన పొందును. దీనితో స్త్రీ దేహము నుండి మిక్కిలి చిక్కనైన, కొంచెము వాసనతో గూడిన, జారుడుగల శ్లేష్మ ధాతువు గర్భ వివరమునందలి గ్రంథులనుండి వెడలివచ్చును. దీనితో స్త్రీ పురుషుల దేహముల యందు రాగము పూర్తియగును. అప్పుడు స్త్రీ పురుషుల దేహములయందు కొంచెము వణుకు గలుగును గొంతు పొడి యాడును. దీర్ఘమగు ఉచ్ఛ్వాస, నిశ్వాసములు గలుగును. దానితో దేహములనుండి వంకిమారిన వాయువులు వెడలిపోవును. దేహమునుండి అమితముగా చెమట వెడలును. స్త్రీలకు మూత్రించవలయునని కోర్కె గల్గుటయే గాక ఒక్కొక్కప్పుడు మూత్రముగూడ రావటము కద్దు. పురుషులయందు లింగము ఉత్థాపన పొందుటతోడనే మూత్రాశయపు కంఠము నొక్కివేయబడును గాన ప్రయత్నము చేస్తేనేగాని మూత్రమురాదు. సక్రమముగా జరిగిన సంగమానంతరమందు స్త్రీ యెంతో సుఖమును పొందుటయేగాక కొన్ని గంటల కాలము మత్తుగానుండును. స్త్రీయందు ఈ మత్తు. కలుగని యెడల సంగమమునందు ఏదో లోపమున్నదని గ్రహింపవలయును. ఈ మిథున కార్యం జరగటానికి శ్వాస, రక్త ప్రసరణము, కండరములు తోడుపడునని వేరే చెప్పనక్కరలేదు. ఐతే అవి ఒకదానొకటే విడివిడిగా పనిచేయక, ఒకదాని కొకటి తోడుగా పనిచేయును. శ్వాస తగ్గిపోవుటవలనను, ఒక్కొక్కప్పుడు ఆగి పోవుటవలనను, దేహమునకు చేరవలసిన ప్రాణవాయువు చేరక పోవుటవలన సిరా రక్తము ఎక్కువగును, అందువలన రక్తచలన నాడీకూటములయందు ఉద్రేకము కల్గును. దానివలన దేహము నందలి శక్తి యంతయు జాగ

రితమగును, రక్తపుపోటు ఎక్కువగును. దీనితో శక్తి యొక్క భాగములు, జననేంద్రియముల వంకకు గెంటి వేయబడును. విసృష్టిలో ఈ శక్తులు వినియోగపడును.

రాగోద్దతియందు స్త్రీ పురుషుల దేహములను ఎక్కువ ప్రయత్నము చేసి ప్రళయముగా కదలించగూడదు. సహజమైనటువంటి వాంఛవలన కలిగే కదలిక మాత్రమే మేలైనది. ఏవంగుణ విశిష్టమైన మిథునకాంద, ప్రణయమునకు మూలమైనది.

8. ప్రణయానుకూల కాలము

సూర్యచంద్రుల శీతోష్ణముల వలననే ప్రణయానికి ప్రేరేపణ కలుగుచున్నది. చంద్రుడు మనః కారకుడు—సూర్యుడు హృదయ కమలాధీశుడు. సూర్యుడు తండ్రి అయితే చంద్రుడు తల్లి. చంద్రుని ఆర గ్రాహంగానే జ్యోతిశ్శాస్త్రంలో గూడ పరిగణిస్తారు. చంద్రుడు ఓషధీశుడు. సూర్యప్రభ చేతనే వర్షాదికాలములు ఏర్పడుచున్నవి. మన దేహంలో జరిగే ప్రతిస్పందనం, ప్రతి అనుసరణం, ప్రతి గమనమూ ఈ గ్రహముల యొక్క గతుల ననుసరించియే జరుగుతున్నదనే సంగతి అనేకులకు తెలియును. హృదయము యొక్క స్పందనం తప్పకుండా సూర్యగతిని అనుసరించియే జరుగుతూ ఉంటుంది. సూర్యకాంతి ప్రసరించని ఓషధులుగాని, జంతువులుగాని, మానవులుగాని, తేజోహీనులవుతారు. హృదయము యొక్క పటుత్వము గూడా తగ్గిపోతుంది. అలాగే చంద్రకాంతి జన్మనా దేహంమీద పడని వారిలో సౌకుమార్యం తగ్గిపోతుంది. సౌకుమార్యం అంటే దుర్బలత్వము కాదు. సుస్నిగ్ధత్వం. కామవాంఛ కూడా సూర్యచంద్రాదుల గమనాన్ననుసరించియే వృద్ధి పొందుతుంది. మండిపోయే వేసంగి అంతా వెళ్ళిపోయి, వరగట్లు పచ్చబడి, సూర్యుడు మృగశిరలో ప్రవేశించడంతోనే మునిలెద్దు రంకెవేస్తుంది. ఎండి వరుదల్లె ఉన్న గోదురుకప్ప ఆరుద్రవాన కురియుట తోడనే లావై ఒకదానిమీదొకటెక్కి సవారీ చేస్తూ రవరవరట్టా సంగీతం మొదలు పెట్టుతుంది. ఇలాగే అడవులలో నుండే జింక, లేడి, కుందేలు మొదలయిన జంతువులన్నీ కూడా తొలకరించడంతోనే పచ్చిక బాగుగా మేసి కామక్రియా పరతంత్రము లవుతవి.

సింహం పోయి కన్య ప్రవేశించడంతోనే భారత దేశమంతటా హిందువులు జగద్ధాత్రియైన లంబోదర జననికి ఉత్సవాలు చేస్తారు, అందుకే కన్య అనగా దుర్గ. సింహ వాహనారూఢ అన్నారు. శైవులు శివ అని. వైష్ణవులు వైష్ణవి అని ఆమెను పూజిస్తారు. విద్యార్థులు సరస్వతి అని జయార్థులు దుర్గ అని, ధనార్థులు లక్ష్మి అని, కామార్థులు లలిత, పార్వతి అని ఆమెను పూజిస్తారు. ఇదే శరదృతువు. ఈ ఉత్సవాలకు శరన్నవరాత్రులు అనికూడా పేరు. కృష్ణుడు గోపికలతో రాస లీలోత్సవం జరిపింది ఈ రాత్రులలోనే. వర్షాకాలమంతా వెళ్ళిపోయి ఆకాశం నిర్మలంగా వుండి వెన్నెలలు మెండుగా కాసే రోజులవి. గాలిలో చల్లదనముంటుంది. ఎండలో చురుకూ ఉంటుంది. అందువల్ల ఈ రోజుల్లో కామసౌఖ్యం అనుభవించటానికి సహజంగానే ప్రేరేపణ జరుగుతుంది.

భారత దేశంలో మన్మథుడు విజృంభించే కాలం సంవత్సరంలో ఇంకొకటున్నది. సూర్యుడు ధనస్సును వదలి మకరంలో ప్రవేశించటంతోనే పుష్పధన్వి తన మకర ధ్వజాన్ని ఎత్తి విరహులపై దండెత్తురాడు.

పాలవెల్లిలో మకరరాశి
మన్మథ కేతనములో మకరం ఒకటే

○ మధ్య సూర్యుడు, ఇతడే మన్మథుడు.

○ క్రింది భూమి.

మన్మథుడు మకరధ్వజుడు-ఆ మన్మథుడు ఈ సూర్యుడే. నెల పొడుగునా ముస్తైదైన సాతానిజియ్యరు గూడా సంక్రాంతినాడు పూలరంగ

రౌతాదు. ముష్టే కులవృత్తిగా నుండిన పాములు, బుర బుక్కలం చెంచు, కోయ, భట్టు, మొదలైన వాళ్ళంతా క్రొత్తగా పండిన ధాన్యము లను ముష్టెత్తి సృష్టి తంత్రానికి సిద్ధమవుతారు. నిర్వికారులైన భగ వంతుడుగూడా కామవికారానికి లోబడి వివాహోన్ముఖుడౌతాడు. హంసల దీవి, మొవ్వ, గ్రామములలో వేణు గోపాలుడు; అంతర్వేది నృసింహ స్వామి; వేదాద్రీశ్వరుడు, మంగళగిరి పానకాలరాయడు, అడవిలో ఉండే చెంచిత మల్లయ్య. దండ కారణ్యస్వామి రాముడు, వీరందరికి గూడ శిశిర వసంతాలలోనే వివాహోత్సవాలు జరుగుతాయి. ప్రణయానికి ఎక్కువ అనుకూలమైనవి, కన్యామాసము, మకరమాసము, సింహము, కన్య, తులా మాసముల మొదటి భాగములోను, మకర, కుంభ, మీన మాసములు రెండవ భాగములోను, తెలుగు దేశములోని శీతోష్ణములకు ప్రణయాను కూల మాసములుగా పేర్కొనవచ్చును.

సిరి శాస్త్రం ముదిరిపోయి బౌద్ధమతము వచ్చి సన్యాసానికి పట్టా భిషేకం చేసేదాక యీ యుత్సవాలన్నీ మన్మథోత్సవాలుగానే యుంటూ యుండేవి లాగున్నది.

సీరియస్ నెస్ అంటే పెద్దమనిషి తరహా మనిషిలో బలసిన కొద్ది నరాలలో బిగువు ఎక్కువవుతూ ఉంటుంది. హాస్యము, వేడుక, ఉత్స వము నరాలలో నుండే బిగువును సడలిస్తాయి. దానితో నరాలలో వుండే వేడి తగ్గిపోతుంది. ఎవరి నరాలలో వేడి ఎక్కువగా వుంటుందో వారి జననేంద్రియాల్లో వేడి కూడా ఎక్కువగానే యుంటుంది. అందువల్ల వారి దేహాల్లో నుండే శక్తి మైథునక్రియకే వినియోగపడుతుంది. అందువల్లనే పెద్ద మనుష్యులవలె బిగదీసుకునియుండే వాళ్ళలో చాలమంది చాటుగా వ్యభిచారులుగానే యుంటారు. ఆడుతూ, పాడుతూ, నవ్వుతూ, తుళ్ళుతూ, ఉండే వాళ్ళ నరాలు సడలి యుంటవి గనుక యోగ్యమైన ప్రవర్తన కలిగి

యుంటాడు. శిశిర వసంతములయందు సూర్యుడు సన్నిహితుడై యుంటాడు. కనుక గాలిలో చల్లదనముంటుంది గనుక సూ మానవ దేహాల్లో నుంచి ఒక విధమయిన శక్తి (Spontanecus over flow of energy) పొంగి పొరలిపోతుంది. శ్రావణమాసం మహా నదుల వెల్లువవలే, పోతనగారి కవిత్వపు పొర్లువలే. ఈ శక్తి యొక్క యేటు గూడ చాలా యెక్కువగానే యుంటుంది. దీన్ని ఉత్సవాల్లోనూ వేడుకల్లోనూ వినియోగిస్తే, ఆ శక్తి దేహంలోనుండే ధాతువుల్లో నిక్షిప్తమవుతుంది. లేకపోతే జననేంద్రియాల్లో ప్రవేశించి మిథున క్రియకు ప్రేరేపించి దుర్వ్యయం అయిపోతుంది. అందుకనే ఆ రోజుల్లో మన పూర్వులు అన్ని యుత్సవాలు ఏర్పాటు చేసుకొన్నారు. హంసలదీవి సాగరసంగమానికో, అంతర్వేది సముద్ర స్నానానికో, గోదావరి సప్త సాగర యాత్రకో, శ్రీశైలం శివరాత్రి యాత్రకో, భద్రాది శ్రీరామనవమికో, పండినపంట యింట్లో పెట్టుకుని, పడుచు పెళ్ళామును వెంట బెట్టుకుని, ముసలి తలిదండ్రులను ముందుంచుకుని. చంటిపిల్లవానిని చంకనవేసుకుని, కాలి నడకన దేవతాదర్శనంచేసి జన్మ ధన్యమయిందను కునే వాళ్ళు. దేహంలో పుట్టిన ఉత్సాహపుపోటు దేహములో ఇముడ్చు కుని నిజంగానే జీవితాలు ధన్యమయ్యేవి. కార్తీక మాఘస్నానాలు గూడా ఆపనే చేసేవి. వంగదేశంలో మాఘోత్సవం, మహారాష్ట్ర దేశంలో కామ దహనం, గుజరాత్‌లో హోలిపండుగ, ఏది అన్నిందిలోనూ ఒక్కదే ప్రయోజనం, చరితార్థ మవుతుంది. పెళ్ళిళ్ళల్లో జరిగే దంపాడింపు, (గూలాం చల్లుకోటం) వసంతోత్సవం, బువ్వంబంతి, ఇవన్నీగూడా మనిషిలో నుండే 'సీరియస్‌నెస్'ను తగ్గించి, నరాల్లో చల్లదనాన్ని కలిగిస్తాయి. దాంతో మనిషిలోనుండే పెద్దతనంపోయి చిన్నతనం వస్తుంది. అందు వల్లనే అట్టి మనుష్యులకు ఎంత వయస్సు వచ్చినా వయస్సే వస్తుందిగాని ముదిమిరాదు. కనుక ఒక విధంగా ఈ ఉత్సవాలన్నీ గూడ ఇప్పుడెట్లా

యున్నా పూర్వకాలంలో చాలా మేలు చేస్తూనేయుండేవి. ఎంత నాడుల్లో బిగింపు (టెన్షన్) తగ్గించుకున్నా, ఈ రోజుల్లోనే మానవకాంత ఎక్కువగా గర్భధారణ చేస్తోంది. అందువల్లనే అత్యధిక జననాలు భాద్రపద, ఆశ్వయుజ, కార్తిక మాసాల్లో జరుగుతూ ఉంటాయి. ఈ సందర్భంలో శ్రవణానందములోని పద్యాలు ఇక్కడ చేరుస్తున్నాను. వాటిని చదువుట వలన నేను పైన చెప్పిన అభిప్రాయాలు క్రొత్తవి కావని, మన కవీశ్వరులు గుర్తించినవే ననీ మీకు తెలియగలదు.

సీ॥ బ్రహ్మదేవు మొగమ్ము పదరికిఁ బరకిల్లు
చేసి పెట్టిన యట్టి చేవఁగాడు
హరియురస్థ్సల మొక్కయంగనామణికి శ
య్యాతలమ్ముగఁ జేసినట్టి ఘనుఁడు
సాంబుశరీరంబు సంబుజాక్షికి ధార
వోయింపఁజేసిన మాయకాఁడు.
స్త్రీలఁ జూడ మటంచుఁ దెగసీల్గు పెద్దల
గర్వములను గంగ గలుపువాఁడు

తే. గీ. తక్కరస్వర్శ తన్మృదుతర వచశ్శ్మ
వణములను బీజమునఁర్భవము నొంది
యంతలో వృద్ధిఁ జెంది కొందంత యగుచు
నాతనికిఁ ద్రోవలోనఁ బ్రత్యక్షమయ్యె.

తే. గీ. అంత గొన్ని దినంబుల కఖిలజనుల
కనుపమామోద దాయకంబై తనర్చె
సంతతామోదభార విశాలనవర
సాంకిలిత మగుచు వసంతఋతువు.

సీ॥ అత్తతో పోరాటమంది పోయినయట్టి
జామాత తనుదాన సఖ్యపడియె
భార్యతోడ విరోధపడిపోయిన మగండు
మగుడ భార్యను బతిమాలుకొనియె
సన్యసించుటకు నిశ్చయమందిన విరాగి
రాగాంధుడై తన రమణి గవిసె
కార్యార్థమై దూరగతుఁడైన సంసారి
తత్తరమ్మున నూరి దాఁరిబట్టె

తే. గీ. బ్రహ్మచారులు పెండ్లికై పాట్లుపడిరి.
వేశ్యమాతలతోడను విగ్రహించి
నట్టి విటులెల్ల నద్దాని ననుసరించి
రహహ! యే మందు నవ్వసంతాగమమున.

సీ॥ చిన్నారి పొన్నారి చిరుత ప్రాయపు వధూ
వరుల వివాహముల్ నెరపువారు
వచ్చియురాని గుబ్బల కుల్కఁగల గబ్బె
తలకు శోభనములు సలుపువారు
ముడివేయుటకు దడాదడి నిగల్ గల కుఱ్ఱ
లకు నుపనయనముల్ జరుపువారు
క్రొత్తక్రొత్తగ గట్టుకొనిన లోగిండ్ల గృ
హప్రవేశములనందు వారు.

తే. గీ. స్వామి కళ్యాణ మహములు సలుపువారు
గ్రామదేవత జాతరల్ గడపువారు
లలి వసంతోత్సవమ్ముల నలరువారు
నైరి ప్రజలెల్ల నవ్వసంతాగమమున.

నరాలలో ఉండే టెన్షన్ తగ్గించుకు నేందుకు మనవారు వివిధ ములగు ప్రదర్శనములను ఏర్పాటు చేసికొన్నారు. శరత్ శిశిరములు నాలుగు నెలలూ ప్రతి గ్రామంలోనూ తోలుబొమ్మలో, వీధి నాటకాలో, జంగంకథో, గంగిరెద్దులాటో, దొమ్మరాటో, పంబలకథో జాతరో, యేదో ఒకటి చేస్తు ఆనందాన్ని పొందుతూ ఉంటారు, ప్రజలు. ఇవన్నీ గూడా ఒక విధంగా కామపురుషార్థము సక్రమంగా హితంగా చరితార్థ మయ్యేందుకే సాయపడతాయి.

——

9. ప్రణయ జనకములు

సూర్యుడు కన్యలో నున్నప్పుడు కామము రగుల్కొనునని క్రిందటి ప్రకరణములో వ్రాసియున్నాను. మకర, కుంభ, మీనమాసములు గూడా ప్రణయానికి ఉద్దీపన కల్గించేవిగానే యున్నవి. సూర్యుడే కాకుండా, చంద్రుడు గూడా ఒకానొక గతిలో ప్రణయానికి దోహదం కల్గించేవాడుగానేయున్నాడు. కవీశ్వరులు గూడా సూర్యచంద్రులను కలిపే కీర్తించారు.

శ్లో॥ యథా ప్రహ్లాదనా చ్చంద్రః ప్రతాపాత్తపనో యథా" కాళిదాసు.

"వేవెలుంగులదొరజోడు రేవెలుంగు" పెద్దనామాత్యుడు.

వేదమాత గూడా 'చంద్రమా మనసో జాతః చక్షోసూర్యఽజాయత' అని అన్నది. పురాణాలుగూడా "మనః కారకుడయిన చంద్రుడు, మనోజుడైన మన్మధునికి మేనమామ" అంటున్నాయి. ఈమాటలన్నీ సమన్వయ పరచుకుంటే హృదయకమల ప్రియుడైన సూర్యుడున్ను, నాడీమండలాధిపతియైన చంద్రుడున్నూ ప్రణయానికి రసికులుగా కనబడతారు. కనుక రక్తములో నుండె పాటవము, నరములలో నుండె చల్లదనము ఇవి రెండే ప్రణయజనకాలుగా కనబడతాయి. అందువలననే ఒక స్త్రీ గాని పురుషుడు గాని పొందే ప్రణయసుఖము వారి దేహాలలోని రక్త పాటవాన్ని బట్టి నరములలో నుండె చల్లదనాన్ని బట్టి యుంటుంది. రక్తము క్షీణించి నరములలో సత్తువ ఉడిగిపోయినట్టి, స్త్రీ పురుషులకు ఎంతటి సుందరాంగులు ప్రణయ సహకారులుగా నున్నా సుఖము మృగ్యంగానే ఉంటుంది. కనుక ప్రణయ జనకముల గూర్చి వ్రాయునప్పుడు

ప్రధానముగా రక్తము యొక్క పాటవము, మనస్సుయొక్క ప్రశాంతత, యివి ప్రాతిపదికలుగా ఉండే తీరాలి, అని జ్ఞాపక ముంచుకొనవలయును. అట్టివారినే కామసేనానులైన మాధవుడు, సమీరుడు, శశి, కోయిల, సౌరభము, గానము, మొదలైనవి కలత పెట్టును. శృంగారానికి వీరిని ఉపాంగాలుగా చెపడము సర్వసాధారణమైనది. అదే కావ్యాలలో విప్రలంభ శృంగారాలలో కాముడున్న, కామ సైనికులునూ అత్యంతము నిరసింపబడి శపింపబడుచున్నారు. కామ సైనికులలో ప్రప్రథమంగా పేర్కొనతగినవాడు శశి. శశి అనుగ్రహముండేనే తప్ప కామ పురుషార్థము చరితార్థము కాదు.

అందుకనే వైదికులంతా గూడ సోమయాగాన్ని చేస్తూ వచ్చారు. సోమపీథులైనారు. సోమయాజి కావడం చాల ఎక్కువగా గణించబడినది. ఓషధీశుడైన సోముడు నెల నెలా యిద్దలచేత యజింప బడ్డాడు. యజ్ఞము వలన యాజియే గాకుండా లోకాలన్ని సుఖపడతాయన్నారు. యజ్ఞము ద్విజులకు విధి యన్నారు. కనుక చంద్రుడు కామపురుషార్థము కొఱకు పూర్వము నుండియు పూజింపబడుతూనే యున్నారు. యజ్ఞమువలన స్వర్గాది భోగాలు కలుగుతాయన్నారు. పెద్దన్నగారి వరూధిని గూడ "మాకవు గిళ్ళ సుఖించుటే" కదా! అంటుంది.

ఉ. నావుడు విన్నబాటు వదనంబున నించుక దోఁక బల్కెనో
భావజరూప! యిట్టి యెలప్రాయము వైదికకర్మ నిష్ఠలం
బోవగ, నింక భోగములఁబొందుట యెన్నఁడు? యజ్ఞకోటులం
బావనలౌటకున్ ఫలము మాకవుగిళ్ళ సుఖించుటేగదా!

(మనుచరిత్రము)

కాళిదాసు "మేఘసందేశం" వ్రాస్తే మా అన్నగారు శశిదూతం వ్రాశారు. నిజానికి కామ దౌత్యానికి మేఘుడు చల్లనివాడేమైన శశియొక్క

శైత్యము ముందు మేఘుని శైత్య మేపాటిది? అదిగాక సహజంగానే దౌత్యం చేసే శశిని సత్యనారాయణగారు కామదౌత్యానికి ఏరుకోవడంలో అపారమైన వారి ప్రాగల్భ్యం గోచరిస్తోంది.

నీ పయి నాకు నమ్మకము నింగిని క్రొంజుఱకత్తి వెల్గులు
ద్దీపవిభావమైన తెలిదివ్వెవు, మవ్వపు నీదు వెల్గులో
కోపనయై పరాఙ్ముఖిత గొన్నది నా ప్రియురాలు, నీవుగా
పాపటతోలు మీ కఠినభావపు జిన్నిపొలాల లోనికిన్
ననవిలు కానికిన్ మొదలినాళ్ళ వసంతుడుగాని పాదు రా
లని తొలిపూవువై నెంనెలన్ జిగిపున్నమకట్టు లిట్టులన్
ననిచిన రేకలొప్ప హసణించిన నీ వొకరుండె మంత్రి పీ
వనిత పరాఙ్ముఖిత్వ మొక బ్రాతియటే నినుబోటి వారికిన్.

(శశిదూతము).

చెప్పవచ్చిందేమంటే కామజనకములైన వానిలో వెన్నెల, చంద్రుని యొక్క గతి, ప్రధానమైనవి. స్త్రీల ఋతుకాలము ప్రతి నెల చంద్రునిగతి ననుసరించియే సాధారణంగా జరుగుతూ ఉంటుంది. పురుషంలో గూడ కామేచ్ఛ చంద్రునిగతి ననుసరించే ఉచ్చనీచతలను పొందుతూ ఉంటుంది. స్త్రీ పురుషుల దేహంలో నుండే కళాస్థానములు చంద్రునిగతి ననుసరించియే వికసిస్తూ వుంటాయి. అదికాకుండా ప్రతి వారంలోనూ స్త్రీపురుషుల యందు కామేచ్ఛరగుల్కొంటూ వుంటుంది. ముసల్మానులు దీనిని శుక్రవారంగా గుర్తించినట్లు తెలుస్తుంది. హిందువులలో గూడ చాలమంది స్త్రీలు శుక్రవారాన్ని పవిత్రదినంగా తలుస్తారు. హిందువులు కొంతమంది శనివారాన్ని పవిత్ర దినంగాతలచుటకద్దు. క్రైస్తవులకు ఆదివారం పవిత్ర దినము. యూదులకు మాత్రము శనివారమే పవిత్రదినము. అందు వలన కామోద్ధతి చంద్రుని బట్టియే గాకుండా గ్రహాల్నిబట్టి కూడ ఆధారపడి

యుంటుందని మనము సామాన్యంగా నమ్మవచ్చును. దేశకాల పాత్రము లనుబట్టి అలవాట్లను బట్టి బలారోగ్యముల ననుసరించి కామోద్ధతి, కలుగుతూ వుంటుంది. భూమి మీదనుండే మనుష్యులు, భూమిచుట్టూ వుండే గ్రహం యొక్క ఆకర్షణకు లోబడి, కామపర తంత్రులైన యెడల అంత వైపరీత్యమేముంటుంది? ఐతే ఒక్కొక్క తత్వాన్ని బట్టి ఒక్కొక్కరికి ఒక్కొక్క కాలములో ఉద్ధతి కల్గుతుంది. ఐనప్పటికి అమావాస్య యందు సూర్యచంద్రు లొకేవైపునుండి. భూమినీ, భూమి మీదనుండే జీవరాసులను, ఆకర్షించుట వలనను; పూర్ణిమయందు సూర్య చంద్రులు చెరొక వైపున నుండి ఆకర్షించుట వలనను, ఆ దినములలో జరిపిన సంగమము వలన దేహశక్తి అత్యంతముగా వ్యయమగును. గాన వేదమాత అట్టి సంగమాన్ని నిషేధించినది. మరిన్ని అట్టి సంగమము చేసినవారిని "నికంద్రియ స్వ్యైల్" అని శపించినది.

—

10. ప్రణయము ఆయురారోగ్య వర్ధకము

ప్రణయము ఆయురారోగ్యవర్ధకమైనది. అందుకనియే "ఆయుష్యాభివృద్ధ్యర్థమ్ స్త్రియ ముద్వహే" అను సంకల్పము పుట్టినది. కన్యాదాతలు గూడా" మమ కుమార్యాః ఆయుష్యాభి వృద్ధ్యర్థం కన్యాదానం కరిష్యే" అనే సంకల్పం చేస్తారు.

ప్రణయమే యెరుగని పుట్టువిధవలును, వివాహమే కాని ఘోటకపు బ్రహ్మచారులను ప్రణయముయొక్క మంచి ఫలములను పొందజాలరు. అందుచేతటుగనో మాటుగనో స్త్రీపురుష సంపర్కము కలిగిన వారిని వదలివేసిన యెడల మిగిలిన వారందరును ఏదోవిధమైన నాడీవ్యాధుల వలనను, మనోరోగముల వలనను బాధపడుచున్న వారలుగ ఉన్నారు. ఈ జాబితాకు దుర్వైరాగసన్యాసులను గూడ జేర్చవచ్చును. వారికున్న కోపము, చికాకు, అనుమానరోగము, అమితము. ఎవరుతోను వారికి ఒద్దిక కుదురదు. ఎవరి మాటను వారు సహించలేరు. వారి దృష్టిని మార్చుకొనలేరు.

కర్మంచాలక ఇటువంటి వారు ఒక కుటుంబములో ఉన్నారా, ఆ కుటుంబం అంతయూ తగవులకూ, చిక్కులకూ, అశాంతికీ దుఃఖానికీ పీఠంగా ఉంటుంది.

దీని కంతకి ఒకటే కారణం ఉన్నది. ఎవరికన్నా ఆకలి అయింది అంటే అది అన్నంతోనే తీరుతుందని మనకందరికీ తెలుసు నిద్రవచ్చింది

అంటే, నిద్రపోతేనేగాని ఆ బాధ తీరదని తెలుస్తుంది. కాని అది అణచిపెడితే ఏమవుతుందో అనేక మందికి తెలియదు. వ్రతాలవల్లనో, ఆహార నియామాల వల్లనో, సంగమేచ్ఛ కలుగకుండా చేసుకోటానికి వీలవుతే ఏమవుతుందో చెప్పలేము గాని, లేక నిజంగా సంగమేచ్ఛ కలిగితే అది అనివార్యంగా తీర్చుకోవలసిందిగానే కనిపిస్తుంది. సంగమేచ్ఛగలిగినప్పుడూ, అదీ ప్రబలంగా ఉన్నప్పుడూ ఇందులో బడాయి ఏమీలేదు. పవిత్రత పేరుపెట్టి సంఘం యొక్క ఒత్తిడికి జడిసి లేని పవిత్రత నటించటం కోసమని ఇట్టి కోరికను అణచుకొనే వారు తాము ఆత్మవంచన చేసుకోవటమే కాకుండా సంఘానికికూడ ఎంతో అపకారం చేస్తూంటారు. అణచిపెట్టబడిన సంగమేచ్ఛ వలన సంగమేచ్ఛ వృద్ధినే పొందుతూ ఉంటుంది. మరిన్ని ఆ యిచ్ఛ నరాల్ని దహించివేస్తూ ఉంటుంది. అందువల్ల వారు ఒక అవ్యక్తమైన ఆంతరంగిక బాధతో క్రుంగిపోతూంటారు. ప్రపంచంలో బాధపడేవాళ్ళని చూచినపుడు వారికి దయకలగటానికి బదులుగా కాఠిన్యము వస్తుంది. మరిన్ని సుఖంగా ఉండే దంపతుల్ని చూస్తే ఈర్ష్య. అసూయ బయలుదేరుతుంది. వాళ్ళ సౌఖ్యం మంట కలిసేదాక వీళ్ళు ఊరుకోలేరు. బాలవితంతువుగా ఉండే ఆడబిడ్డ, చిన్నపుడే ముండమోసిన అత్తగారు, నవదంపతుల మధురమైన సుఖస్వప్నాల్ని నీటగలుపుతూ ఉంటారు. సకాలంలో పురుషుడు గ్రహించకపోతే ఆ సంసారం యొక్క సౌఖ్యం పైవారి అసూయాగ్నియందు ఇంధనమైనదన్నమాటే. నిజంగా ఇదంతా సంఘముస్వయంగా తెచ్చిపెట్టుకొన్న రొమ్ముల కుంపటియే అని అనేకమందికి తెలియదు. అందుకనే వాత్స్యాయనుడు "శరీర స్థితి హేతుత్వాదాహార సధర్మాణోహి కామాః" అన్నాడు. మానసిక వికాసంపొంది దేహేంద్రియాలను సౌమ్యంగా స్వాధీనపరచుకోగల కొందరు కామేచ్ఛను గూడ జయించి సంఘంలో ఉండగలుగుతున్నారు. శక్తిలేకపోయినా, మానసిక వికాసం కలుగకపోయినా వారిని

దృష్టిలో బెట్టుకొని మారుమనువు తప్పలేని కులాలవారు కూడా నైష్ఠిక బ్రహ్మచారులుగా నుండ ప్రయత్నించి, అడ్డమైన గడ్డితిని చెడిపోవుచుండుట మనము నిత్యమూ చూచుచునేయున్నాము. పూర్వము సంఘములో ఉండే అలవాట్లు తారుమారై పోయినాకూడా. నిర్బంధవైధవ్యము, నిర్బంధ బ్రహ్మచర్యము మెడకికట్టి వారు స్వాభావిక నియమాలకి లోబడి ప్రణయానికి ఆశిస్తే వాళ్ళే పతితులైనారని మనము ఖేదిస్తున్నాము.

దీనికొక్కటే ఉపాయముంది. ప్రతివారు స్త్రీలు, పురుషులు కూడ ఆహార విహారాలయందు జాగ్రత్త తీసికొని కించిత్తు కూడ లోపం లేకుండా వ్యాయామంచేస్తూ, మంచిఅభ్యాసాల్ని అలవాటు చేసికొని అకాలములో మృతినొందకుండా దీర్ఘ కాలం జీవించడం. దీనివల్ల వితంతువుల యొక్కయు విధురుల యొక్కయు సంఖ్య దగ్గిపోతుంది. మరిన్నీ ఐచ్ఛికంగా బ్రహ్మచర్యం అవలంబించినవారు కాక మిగిలిన వారికి ఇంకొక వివాహము చేసుకొన్నప్పటికి గౌరవం తగ్గిపోకుండా సంఘం అనుమతించవలసి ఉంటుంది. ఇలా జరిగినపుడు నిర్బంధముగా కామేచ్ఛను అణచుకొనుటవలన వారు పడేబాధ తగ్గుటయే గాక వారివలన తగులబడి పోవుచున్న అనేక సుఖమైన సంసారములు బాగుపడతాయి.

ఒక బ్రహ్మచారిణి యున్నది. ఆమె బాగా చదువుకొన్నది. ఆమె వద్ద ఒక పుట్టువిధవ నౌకరు. వారిద్దరు ప్రతి దినమూ తగవులాడుతారు. కారణం మాటబోతే బహు స్వల్పంగా ఉండేవి. దాంపత్యంఅవలంబిస్తున్న కుటుంబాలలో అట్టి కారణాలు తరచుగావస్తూ ఉండినా తగవులురావు. కాని ఆదేవారిద్దరికి ఒకటుపానంతరతగవుకి కారణంఅయ్యేది.చెప్పవచ్చింది. ఏమిటంటే పూర్వకాలం ప్రణయం ఇపుడున్నంత నికృష్టంగా భావింపబడేది కాదు. రామాయణంలో సీతకు గౌరవం ఉన్నది కాని, తార,మండోదరి, అహల్య మొదలగువారు కూడా గౌరవింప బడనే గౌరవింపబడ్డారు.

అన్నభార్యయగు తారను వివాహమాడిన సుగ్రీవుడు రామునకు ప్రాణమిత్రుడు. భారత భాగవతాలలో ఎన్నో కథలు ఈ అభిప్రాయాన్నే బలపరుస్తాయి. ఎటువచ్చి బౌద్ధమతము వచ్చిన తరువాత ప్రణయానికి అధోగతి ప్రాప్తించినది. దొంగతనంగా చేసే వ్యభిచారానికి సంఘంలో పలుకుబడి దొరికింది. ఈ కంతశోష అంతా దేనికొఱకంటే పురుషార్థాల్లో ఒకటైన కామం సంఘంలో పలుకుబడిని పోగొట్టుకొనుట వలన సుఖమయిన సంసారముల సంఖ్య తగ్గిపోయింది. దానివల్ల ఉత్తమ సంతానము లుప్తమయినది, జాతి నానాటికి స్వార్థపరులతోను పిరికిపందలతోను అసూయాద్వేష దంభాన్వితులతోను నిండిపోయినది. అదే కాలమున పరదేశపరజాతి ఆక్రమణవలన భారతదేశము అస్వతంత్రమైపోయినది.

"అన్యోన్యాఽవిరోధేన ధర్మార్థకామా స్సేవ్యాః" అనే ధర్మశాస్త్ర వాక్యము మూలబడి పోయినది. కామశాస్త్ర పఠనము దొంగతనమయి పోయినది. ప్రణయము ఒక ఏహ్యమైన కర్మగా భావింప బడినది. ఆ స్థితి పోయి తిరిగి కామ పురుషార్థానికి ధర్మార్థ మోక్షాలతో సమాన ప్రతిపత్తులు లభిస్తేనే గాని జాతికి మోక్షము లేదు.

ఒక ఫ్రెంచి డాక్టరు ప్రణయాన్ని గుఱించి ఇలా వ్రాస్తున్నారు. ప్రణయమువలన దేహమందలి గ్రంథులన్నీ ఉజ్జీవనం పొందుతాయి. మూత్ర పిండములపైన ఉండే గ్రంథి ఉద్దీపనం పొంది అందుండి "ఎడ్రినాలిన్" అనే ధాతువు రక్తములో కలియుట వలన రక్త ప్రసరణము అభివృద్ధి పొందును. వయోగ్రంథి (thyroid gland) ఉజ్జీవనము పొందును. అందువలన అందుండి అయోడిన్ మొదలగు ధాతువులు రక్తములో కలిసి రక్తమునందు కరకుదనమును, నవనవత్వమును కలిగించును. శిరస్సునందుండు పిట్యూటరీగ్రంథి, దేహమునందలి గ్రంథులన్నింటికినీ మూలమైయున్నది. అందుండి ఊరిన రసమువలన దేహమునందలి

గ్రంథులన్నియు బాగుగ వికసించి దేహమునందలి సర్వావయవ వికాసమునకును హేతువైనది. జననేంద్రియములందలి సృష్టికి సంబంధించిన గ్రంథులన్నియు ప్రణయముతో వికసించునని వేరే చెప్పనక్కరలేదు. సంగీతము, చిత్రలేఖనము, కవిత్వము మొదలగులలిత కళలన్నియు ప్రణయము వలన పరిపక్వమును బొందుచున్నవి."

పౌరుషము, ప్రతాపము, శౌర్యము మొదలగునవి గూడ ప్రణయమువల్లనే అభివృద్ధిపొందుచున్నట్లును, అత్యంతప్రతాపవంతమైన జయమును ప్రణయమువల్లనే లభించుచున్నట్లును మానవ చరిత్ర చదివిన వారందరికి తెలియుచునే యున్నది. ఇట్టివారిని సామాన్యవ్యాధులు బాధించవు. దాంపత్యములో సౌఖ్యములేక నిరుత్సాహముగాను, ఔదాసీన్యముగాను జీవిస్తూ జీవితం భారం అనుకొనే వారినే సామాన్య వ్యాధులు తరచుగా బాధిస్తూ ఉంటాయి

డాక్టర్ఐవర్ బిమాన్ అనే ఇంగ్లీషు డాక్టరుకూడ, పై ఫ్రెంచి డాక్టరుయొక్క అభిప్రాయాన్నే బలపస్తున్నారు. అతడిట్లు చెప్పుచున్నారు.

"ప్రణయము వలన భుజములు పొంగుతవి, భుజములు వెనక్కిపోతవి, రొమ్ము ముందుకి వస్తుంది. ప్రణయము గలవారు తలకాయ యెత్తి నడుస్తారు. ముఖమునందు క్రొత్త వికాసం ఏర్పడుతుంది. జీవితంలో మాధుర్యం ప్రవేశిస్తుంది. ఔదాసీన్యమూ, నిరుత్సాహమూ పారిపోతాయి. భవిష్యత్తునుగూర్చి శ్రద్ధ గలుగుతుంది. పురుషులకూ స్త్రీలకూ గూడ ప్రణయమువలన సౌందర్య వృద్ధి పొందుతుంది. ఇంతయేల ? జీవితమే క్రొత్తదై పోతుంది." ఇందుకనే ఒక డాక్టరు ప్రణయంతో రోగాలు పారిపోతాయి అన్నాడు, ప్రణయంవంటి వైద్యుడులేరు. ప్రణయంవలన ఆయువు వృద్ధిపొందుతుంది సంపూర్ణముగ ప్రణయసౌఖ్యం పొందే దంపతులకు పిచ్చిరోగంరాదు. ఆత్మహత్యకూడా, దంపతులుగ నున్న వారిలో

కంటె వివాహంలేని ఎందుకట్టెంలోనే ఎక్కువగానున్నట్టు కనబడుతుంది. మార్సెల్లి అనువారు 'వివాహం కానివారు' దాంపత్యంలో వియోగం కలిగిన వారు ఎక్కువ ఆత్మహత్యలకు గురి అవుతున్నా'రని చెప్పుచున్నారు. యూరపులో ఆత్మహత్య చేసుకొనేవారి సంఖ్యను అతడిట్లు చెప్పినాడు. సంవత్సరానికి ప్రతి లక్షలోనూ ఆత్మహత్యచేసికొనే సంఖ్యలను ఇక్కడ ఇచ్చుచున్నాను.

పెండ్లిఅయి పిల్లలు గలిగిన మొగవాళ్ళు	లక్షకు	205
పెండ్లిఅయి పిల్లలులేని మొగవాళ్ళు	,,	470
పెళ్ళాముపోయిన పిల్లలున్న మొగవారు	,,	526
పెళ్లాము పిల్లలులేని మొగవారు	,,	1004
ఇక స్త్రీలలో		
పెళ్ళిఅయిన పిల్లలుగల ఆడువారు	,,	45
పెళ్ళిఅయి పిల్లలేని ఆడువారు	,,	153
విధంతువులుగా ఉండి పిల్లలున్నవారు	,,	104
పిల్లలు లేక విధంతువులుగా ఉన్నవారు	,,	238

అనగా ఆత్మహత్య చేసుకొన్న వారిలో నూటికి 75 మంది ప్రణయాన్ని కోల్పోయినవారే, కనుక ప్రణయాన్ని అసహ్యంతో గాకుండా ఆవశ్యకత దృష్టితో అనుభవించినపుడే ప్రణయం వలన లభించవలసిన సంపూర్ణఫలం లభిస్తుంది. జాతి అభివృద్ధి పొందటానికి అంతకన్న మార్గం ఏమీ కనబడదు.

ప్రణయం వలన నాడీశక్తి వృద్ధిపొందుతుంది. రక్త ప్రసరణం బాగుపడుతుంది. జీర్ణక్రియ ఉజ్జీవనం పొందుతుంది, ధలోక్తి, చమత్కారము. అభివృద్ధి అవుతాయి. ఆయురారోగ్యములు వృద్ధిపొందుతవి. ప్రణయము వలన వృద్ధిపొందని దేమున్నది?

— —

11. కన్యా విస్రంభణము

నకులునకు, నలునకు, అశ్వహృదయము తెలియునని పురాణములు చెప్పుతవి. అందరూ నడిపినప్పుడు గంటకు 8 మైళ్ళు పోతే, అశ్వహృదయము తెలిసినవారు వానిని 10,15 మైళ్ళుగూడా నడుపగలరు. అశ్వమూ యిష్టముగా నడుస్తుంది-కష్టపడదు.

కన్యయొక్క యింగిత మెరిగి సంప్రయోగము (సంగమము) చేసినప్పుడామె పురుషున కొసంగు ఆనందము వర్ణనాతీతమైంది. అందువల్లనే వాత్స్యాయనుడు 'కన్యాసంప్రయుక్తాధికరణ' మని ఒక అధ్యాయము వ్రాసినాడు.

ఒకమోటారు ప్రమాద రహితంగా నడుపవలెనంటే ఆ సంబంధమైన ట్రెయినింగు ఉండాలి. చివరకు టైపురైటర్ మీద రెండు వ్రేళ్ళు పొరపాటున A.S.(ఎ ఎస్)అనే అక్షరాలు రెంటిమీద వేస్తే రెండు అక్షరాలూ అచ్చుపడకపోగా రెండు అక్షరాలూ లంకెపడతై, తెలివి తక్కువగా ఒత్తితే విరిగిపోతవి.

అనేకులు అనుకొను చున్నట్లు స్త్రీ, సంగమక్రియకు ఉపయోగించే "పనిముట్టు" కాదు. స్త్రీకి హృదయమున్నది-రాగాదులయొక్క రాకపోకలున్నవి-రాగాదులు లేనప్పుడు సంగమము చేసినా, రాగాదులున్నప్పుడు రంజింప జేయకున్నా కూడా ఆమెకు బాధే కలుగుతుంది. తెలివిన్నీ, నిగ్రహమున్నూ, తోడుచేసుకొని వారా బాధలు సహించినా, అవి నరాలను బాధిస్తవి అందువల్లనే స్త్రీ పురుషులనేక వ్యాధులచేత బాధపడుతూ

ఉంటారు. వైద్యుడు వానికి కారణము కనిపెట్టలేడు. మందులున్నూ పని చేయవు. ఈసంగతి తెలియక 'ఏమి రోగమో నాయనా కంచెడు అన్నము తింటుంది పనికి మిర్రుమిణకదు' అని అత్త చెప్పిపోస్తూ ఉంటుంది. అందువల్ల స్త్రీ కన్యగా నున్నప్పుడున్నూ పురుషు డా కన్యతో సంగమము తొలిసారి చేయకముందే కన్యావిస్రంభణ విధానము వారికి తల్లిదండ్రులు చెప్పగలిగే సాహస మలవర్చుకోవలె. లేకపోతే తనకన్నను తెలివితక్కువ వారి వద్దనైనను వారా శాస్త్రము నేర్చుకునేందుకు ప్రయత్నిస్తారు. ఆ విద్యసర్వదా వారికి కాఫీహోటలు భోజనమువలె అపకారమే చేస్తుంది. కనుక తల్లి తన కుమార్తెకును, తండ్రి తన కుమారునకును ఇందుకు సంబంధించిన విజ్ఞానము కలిగించే తీరాలి. అట్లు తయారైన దంపతులు సుఖానందములతో విరాజిల్లగలరు.

భార్యాభర్త లిద్దరునూ సంప్రయోగమునకుముందే ఒకరితో నొకరు మాట్లాడుటయు, కష్టసుఖములు చెప్పుకొనువారుగను ఉండుటయు మంచిది. అందువల్లనే అనేకులు వివాహము రజస్వలాపూర్వమే చేసి భార్యాభర్తలను తరచు కలిసిమాట్లాడుకొనుట కవకాశము కలిగింతురు. కాని యీ మధ్యకాలములో సంఘముచే 'విహ్యకర్మ'గా భావింప బడినప్పటినుండియు కామశాస్త్రముచదువుటగూడా దొంగతనముగానే చేయవలసిన స్థితియేర్పడిన తరువాత, ఏ యింట్లో నన్నా భార్యాభర్తలు ప్రథమ సంప్రయోగమునకు ముందు మాట్లాడుట తప్పయిపోయినది. 'అయిందోయి; భార్యాభర్తలు అప్పుడే మాట్లాడుతున్నారు' అని యింట్లో ఉండే వారందరును గేలిచేయుటలో ఆనందింపుచున్నారు. వారి ఉద్దేశ్యమేమిటో తెలియకుండా ఉన్నది.

పరిచయము లేని భార్యాభర్తలు శోభనపుగది ప్రవేశించి నంతనే సంగమక్రియకు పురుషుడు దొరకొనిన యెడల ఏమి జరుగుతుంది, అనే విషయములో వాత్స్యాయనుడు స్పష్టముగానే సూత్రించి యున్నాడు.

శ్లో॥ సహసా వా ప్యుపక్రాంతా కన్యాచిత్త మవిందతా
భయం విత్రాస ముద్వేగం సద్యో ద్వేషంచ గచ్ఛతి.

సాహసముచేత నెప్పుడైతే కన్యాచిత్తము తెలుసుకోకుండా సంగమ క్రియకు ఉపక్రమింపబడుతున్నదో, ఆమె భయము, క్రోధము, ఉద్వేగము, పురుషద్వేషము, సంగమక్రియమీద ద్వేషమున్నూ, పొందుతున్నదని దీని యర్థము. కాని మనయువకులలో నెందరో చేస్తున్న పని యిదేను. అనేకులు అదివరకు మాట్లాడకపోతే ఆ గర్భాదానపు గదిలోనైనా ఆమె చెయ్యి పుచ్చుకుని బుజ్జగించి ఆమె అర్ధాంగికారాన్నయినా స్వీకరింపకుండానే సంగమక్రియకు దొరకొంటారు. స్త్రీకి రసోదయము కానిదే సంగమక్రియకు దొరకొనినయెడల స్త్రీకి రసోదయము కలుగునప్పటికే పురుషునకు వీర్యపాతమగును. ఆమె రసోద్ధతి నొందునప్పటికి కామెను పురుషుడు వదలి వేయవలసి వస్తుంది. తొలి సంగమమునందే స్త్రీకిట్టి దురవస్థ కలిగినయెడల ఆమెకు శాశ్వతముగా రతియందు వైముఖ్యము గలుగును. ఆమె అనుకుంటుంది గదా 'రతి అంటే ఇంతే కాబోలును. ఇంత మాత్రానికే ఒక స్త్రీ ఒక పురుషునికి ఎందుకు శాశ్వతంగా లొంగి ఉండాలె' అని

వాత్స్యాయను డిలా అన్నాడు.

శ్లో॥ సా ప్రీతియోగ మప్రాప్తా తేనోద్వేగేన దూషితా,
పురుషద్వేషిణీ వా స్యాత్ విద్విషావా తతోన్యగా.

రసోదయము కానప్పుడే పురుషుని ఉద్వేగమునకు లోనైన స్త్రీ, పురుషుని ద్వేషించున దగును సంగమమంటే ఆమె మండిపోవును. లేదా వ్యభిచారి అన్నా కావచ్చు-అని తాత్పర్యము.

తొలి సంగమము ఇంత ఒడుదుడుకులతో కూడి యున్నది. కనుక ఏమో రోజులు వెంట ఆమె ఇష్టపడి భర్తను రమ్మని కోరితేకే సంగ

మము చేయవచ్చునని భర్త ఒకటిరెండు దినాలు ఊరుకుంటే బాగుంటుం దేమో అనే ఆశంక రాగా వాత్స్యాయను డిలా వారిస్తున్నాడు "స్వోనవి ప్రాయ వేత్తేతి పశువ త్పరి భూయతే" వీడికేం ఇంగితం లేదు. వీడు పశువురా, అనుకుంటుంది.

కనుక కన్య-అనగా సంగమ మెరుగని యువతితో తొలి సంగమ మునకు దొరకొనుటకు ముందామె చిత్తమును స్వాధీన పరచుకొనవలసి యున్నది. ఇందుకే కన్యా విస్రంభణ మని పేరు. ప్రథమ సంగమము నందు ఉద్వేగము పనికిరాదు. దానికొక కారణము కద్దు కన్యయొక్క యోనిలోపలి భాగమున ఒక పొర ఉంటుంది. అది సాధారణముగా తొలి సంగమ మందే చిట్లి పురుషాంగము సంపూర్ణముగా లోనికి ప్రవేశింప వీలేర్పడుతుంది. దానికి కన్నెపొర అని పేరు. ఈ కన్నెపొర వదలించు టకే 'కన్నెరిక'మని పేరు. ఇది తానే చేయవలెనని ప్రతి భర్తా కోరుటలో వైపరీత్య మేమున్నది?

ఉద్వేగముతో పురుషుడు సంప్రయోగమునకు ప్రారంభించిన యెడల స్త్రీకి వరాంగమున బాధ కలుగును. ఈ బాధవల్ల గూడా కొందరు స్త్రీలకు పురుషుని మీదను, సంగమ క్రియ మీదను, శాశ్వతమయిన విత్రా సము కలుగును. కనుక ప్రతి పురుషుడు, వివాహమైన నాటి నుండియు తన భార్యతో పరిచయము కలిగించుకొనవలయును.

భార్యాభర్తలు సుముఖులుగా నుండి అన్యోన్యాభిలాషతో సంగమ మునకు సమ్మతించు వరకునూ సాధ్యమయినంత వరకు వేచియుండ వలెను. స్త్రీ యెప్పుడును, లజ్జకు లోనై సంగమము నర్థింపదు. గాన పురు షుడామె ఇంగితమును కనిపెట్టి రసోదయము గలిగిన తరువాతనే సంగమ క్రియ నారంభింప వలెను. ఇంత కాలము వేచి యుండుటకు పురుషునకు పరిపూర్ణారోగ్యముండవలెను. ఉద్రేకములేని పదార్థములతో దేహము

పోషించుకొనువాడుగా నుండవలెను. మరియును బాల్యమంతయు ముష్టి మైధునాది దురభ్యాసములతో వీర్యమును వ్యయము చేసికొనని వాడుగా నుండవలెను.

ప్రతి యువకుడును, యువతియు తన బలారోగ్యమును పెంపు చేసుకొనుటయే గాక దురభ్యాసములను దరికి చేరకుండ తరిమివేయ వలెను. అట్టి వారికి నిగ్రహమును బ్రహ్మచర్యమును ఎవ్వరును నేర్ప నక్కరలేదు.

వ్యయము చేసికొని సుఖించుటకై ధనముగడించుట యెట్లవసరమో కామసుఖమును పొందగలుగుటకు స్త్రీ 15,16 సంవత్సరముల వరకును, పురుషుడు 20 సంవత్సరముల వరకును, బ్రహ్మచర్య మవలంబించుట అవసరమైయున్నది.

వాత్స్యాయనుడు ఇంకా ఇలా అన్నాడు.

1. కుసుమ సధర్మాణో హి యోషితః.	పుష్పములవలెనే యోషితలు కోమలులు.
2. సుకుమారో పక్రమా ః	సుకుమారముగా నుపక్రమింప బడ దగిన వారు.
3. తా స్త్వనధిగతవిశ్వాసై ః ప్రసభముపక్రమ్యమాణా సంప్రయోగద్వేషిణ్యో భవంతి.	విశ్వాసము పొందకయే వారు ర భసము గా నుపక్రమింప బడుదురేని సంగమమును ద్వేషించు వారగుదురు.
4. తస్మాత్సామ్నైవ ఉపచరేత్	కనుక సౌమ్యముగా నుపచరించ వలెను.

---

12. శ్రవణేంద్రియము

ప్రణయ తంత్రములో శ్రవణేంద్రియానికి మంచి స్థానమున్నది.

సీ॥ చిన్ని వెన్నెలకందు వెన్నుదన్ని సుధాబ్ధిఁ
బొడమిన చెలువ తోఁబుట్టు మాకు
రహిపుట్ట జంత్ర గాత్రములఁ ఱాల్గరగించు
విమల గాంధర్వంబు విద్య మాకు
హయమేధ రాజసూయము లనఁ బేర్వడ్డ
సవన తంత్రంబు లుంకువలు మాకు
ననవిల్తు శాస్త్రంపు మినుకు లావర్తించు
పని వెన్న తోడఁ బెట్టినది మాకు

గీ॥ కనక నగ సీమఁ గల్ప వృక్షముల నీడఁ
బచ్చరాచట్టుగమి రచ్చపట్టు మాకుఁ
బద్మ సంభవ వైకుంఠ భర్గ సభలు
సాము గరిడీలు మాకు గోత్రామరేంద్ర।

అన్నది వరూధిని. ప్రణయ పరాఙ్ముఖుడైన వానినైనను గాన విద్యచే స్వాధీనపరచుకోవచ్చునని ఆమె తలచినది. అందుకనియే ఆవిడ చివరకు ఏడ్చినప్పుడు కూడ కలస్వనంబుతో ఏడ్చినదని పెద్దనగారు వ్రాశారు.

ఉ॥ పాటున కింతులోనర్తురె? కృపారహితాత్మక। నీవు త్రోయ ని
చ్చోటభవ న్నఖాంకురము సోకె కనుంగొనుమంచు చూపి య

ప్పాటల గంధి వేదన నెపంబిడి ఏడ్చెఁ గలస్వనంబుతో
మీటిన విచ్చు గుబ్బచను మిట్టల నశ్రులు చిందువందగన్.

శ్రవణేంద్రియమని వ్రాసినప్పుడు వాగింద్రియము కూడా చెప్పినట్లే అయినది. మన కావ్యాల్లో నాయికను "కీరవాణి, కలవాణి, కోకిలవాణి, మంజుభాషిణి, మంజువాణి" అను పేర్లతో వర్ణించారు. రామచంద్రమూర్తి "స్మిత పూర్వ భాషిగా" పేర్కొనబడ్డారు. ప్రణయానికి అన్యోన్యంగా ఆకర్షణ వంతమయిన భాషణం ఉండాలి. అందుకనే చిన్నప్పటి నుండికూడా పిల్లలకు తోటివారితో ఎలా మాట్లాడాలో నేర్పాలి. ఒక మగవాడు, ఉద్యోగస్థుడు నెలకు రెండునూర్ల రూపాయలు సంపాదిస్తాడు వలె ఉంది. నవనాగరికుల ఇండ్లలో ఉండదగిన రేడియో మొదలయిన గాన పరికారాలన్నీ ఉన్నవి. ఆ దంపతులు ఎంతో సుఖంగా ఉంటారనుకున్నా. ఇలా అనుకుంటున్నారు.

భార్య : మీ అమ్మగారు మీకు బాగా చేశారు లెండి. నేను చేసేవి మీకేమి నచ్చవు. ఆవిడ చేసేవే మీకు నచ్చుతాయి ?

భర్త : చిన్నప్పటినుంచీ కష్టమో నిష్ఠూరమో పడి పెంచి నన్ను నీముఖాన పెట్టింది.

భార్య : నా ముఖాన కాకపోతే యింకెవరి ముఖాన్నయినా పెట్టలేకపోయిందీ ?

రేడియో మోతల్లో యితర సంభాషణ వినపడలా - కాని ఇది చాలదూ ?

ఎంతో మందికి మృదువుగా మాట్లాడటమే తెలియదు. మొగవాడికి అసలే తెలియదల్లె ఉంది. తాను యజమానినని. భార్యని దాసియని అనే కుల నమ్మకం అందువల్ల భార్య అదలించకపోతే తన పురుషార్థానికి ఎక్కడ తక్కువవుతుందోనని అనేకుల భయం.

ఒక యింటికి వెళ్లాను. భార్యను నా కాళ్ళకు నీళ్ళుతెమ్మని ఆ యజ మాని చెప్పాడు. ఆ కేక గగ్గయ్య రాక్షసుడి వేషములో పెట్టినకేక కంటే కరుకుగా ఉంది. భార్య అంత స్వాధీనంగాఉందని. నేనువిని సంతోషించా లని ఆ యజమాని ఉద్దేశ్యము. నేను సంతోషించలేదు. నాకు కడుపు మండి పోయింది. ఆ మగవాడు, భార్యతో ఏమన్నా చనువుగా మాట్లాడ గలుగుతాడా? అతనికి భార్యవల్ల ముష్టిమైథునఫలం కంటె ఎక్కువ ఫలం లభిస్తుందా? చాలా ఇళ్ళల్లో స్త్రీలు భర్తలతో ఎంతో నమ్రతగా మాట్లాడు తారు. ఆ వినయము కాగితంతోనూ, గుడ్డలతోనూ చేసిన వాసనలేని రంగు రంగు పువ్వుల వంటిది. అందులో హృదయ రంజకమైన దేమీ ఉండదు. డ్యూటీకోసము అలా మాట్లాడుతారు. మొగవాడు కొట్టిపోతాడనికూడా మాట్లాడొచ్చు లేకపోతే కూడూ, గుడ్డా యివ్వక పోతాడేమోనని మాట్లా డొచ్చు. వేశ్యలది చాలా నికృష్ట జీవనమంటాం. ఎందువల్లనంటే హృద యంలో అనురాగం లేక పోనా డబ్బు కోసం కక్కుర్తిపడి అనురాగం నటిస్తారు. గనుక కర్మనిష్ఠులైనమన భారతీయులలో ధర్మ పత్నులు కూడు గుడ్డం కొరకై భర్తను మోసం చేయవలసిన దుర్భోగం పట్టుతూఉన్నది.

అనురాగం గల భర్త, భార్యతో మృదువుగామాట్లాడటం నేర్చిన భర్త, లభించినప్పుడు భార్య ఎంత ఉల్లాసంగా మాట్లాడుతుందో జీవిత ములో ఒకసారి రుచి చూచిన భర్త ఎప్పుడూ కూడా తన భార్య తన దగ్గర, తోడేలు దగ్గర మేకపిల్ల లాగా ఉండటానికి ఇష్టపడడు. ఈ బాధ రెండు రకాల మనుష్యులతో సాధారణంగా తటస్థిస్తుంది. (1) తానుగొప్ప వాడననే గర్వం. (2) తాను కొద్ది వాడననే భయం. మధ్యరకం మను ష్యులు దానిని ఏదోవిధంగా లాక్కు వెళ్ళుతూ ఉంటారు.

ఒక కోర్టు మనసబు ఉన్నాడనుకోండి. పడక గది వదిలినది మొదలు మళ్ళీ పడుకునేదాకా ఆయనకు కనుపించే మనుష్యులంతా ఆయన

ఆజ్ఞ నెరవేర్చే వారుగానే ఉంటారు. కోర్టులో ప్లీడర్లు అంతే, ఇంట్లో నౌకర్లు అంతే కడుపున పుట్టినపిల్లలు కూడా 'ఏమండీ నాన్నగారూ' అంటారు. కోర్టుమునసబ్‌గారి భార్యకూడా యింతే. వంటలక్క మొదలు బిళ్ళ బంట్రోతు దాకా అమ్మగారిని చూస్తే గజగజలాడే వాళ్లే. వారిద్దరూ గది లోకి పోతే ఎలాఒద్దిక కుదుర్చుకుంటారో నాకు సంశయమే. రైలు ప్రయాణాలు చేసేటప్పుడైనా వాళ్ళు సామాన్యపు మనుష్యులతో కలిసి తిరిగితే సామాన్య జనముయొక్క జీవన మాధుర్యమయినా వారికి తెలుస్తుంది. దురదృష్టమేమంటే వారు మొదటి క్లాసులోతప్ప ప్రయాణం చెయ్యరు. ఇలాగే బోర్డుప్రెసిడెంట్లు, కలెక్టర్లు, బడాబడా సేట్లు మొదలయినవారు.

తాను కొద్ది వాడనే భయం (Inferiority Complex)గలవారి సంగతి ముచ్చటిస్తా. తాను ధనికుణ్ణి కాకపోబట్టి లోకం తనను గౌరవించుటలేదు తాను పుష్కలంగా సంపాదించక పోబట్టి తనకు గౌరవం లేదు. ఈ ఉద్దేశాలతో జీవితం ప్రారంభించిన పెద్దమనిషి తాను గౌరవము కొఱకై ఎంతో వెంపరలాడుతూ ఉంటాడు. అందువల్ల ఎవరెంత గౌరవాన్నిస్తున్నా అగౌరవమే స్ఫురిస్తూ ఉంటుంది.

అందువల్ల కొట్టో, తిట్టో, భయపెట్టో-చివరకు భార్యవల్లనన్నా గౌరవంపొందాలని కోరుతాడు. ఆమె ప్రవర్తనలో కూడా అతనికి అడుగడుగునా అవినయ భావాలే గోచరిస్తూ, ఉంటాయి. "చూడు నాయనా! నీ భార్య భాగ్యవంతులయింటి బిడ్డాయెను. నీవేమో దరిద్రుడవాయె, ఆ అన్నం నువ్వే పెట్టుకుతినూ" అంటుంది తల్లిగాని, తోబుట్టువుగాని. అప్పుడా మగవాడు అగ్గి అయిపోతాడు. నాలుగు బాదే వాళ్ళుకూడా ఉంటారు. ఒకవిధంగా బాదితేనే మంచిదేమో లేకపోతే ఆ మగవాడి గుండెలో ఒక వ్రణం పుడుతుంది. అది రాచపుండు (Cancer) కంటె కూడా అసాధ్యమయింది. ఏ మందులూ మాకులు కూడా దానిని మాన్ప

లేవు. జీవితాంతం దానికి దుఃఖమే ప్రతి ఫలము. సంస్కారము ఈ దుఃఖాన్ని యింకో జీవితానికి అందిస్తే అందిచ్చునూవచ్చు. తాను కురూపి ననే భయం కూడా యిలాంటిదే. ప్రణయంవల్ల సంపూర్ణ సౌఖ్యాన్ని పొందదలచిన వాళ్ళు. భార్యాభర్తలిద్దరూ సమానులేనని, వద్దిక వల్ల తప్ప సౌఖ్యం కలుగదనీ, తనకు రెండోవారు లోబడి ఉండుట వలన తన సౌఖ్యమే నాశనమౌతోందనీ, గుర్తు పెట్టుకోవాలి. తోడేలు మేకపోతు దాంపత్యంవల్ల కలిగే సంతానంకూడా పిరికిపందలుగానే ఉంటారు. అందువల్ల భార్యాభర్తలు ఒకరితో ఒకరు మృదుమధురంగా మాటాడటం. చిన్నప్పటి నుంచీ అలవాటు చేసుకోవాలి, శ్రావ్యంగా మాటాడని భార్యతోగాని, భర్తతోగాని ప్రణయం వృద్ధి పొందక క్షీణించి పోతుంది. దేహరసాలు వదలించుకోవటం తప్ప, ఆ దాంపత్యంవల్ల లభించేదేమీ ఉండదు. ఆ దాంపత్యంవల్ల కక్కుర్తిగా నాడులయొక్క వేడిమిని తగ్గించుకోవటమే తటస్థిస్తుంది. గానీ స్వర్గతుల్యమయిన ప్రణయ సౌఖ్యము లభించదు.

అయితే మనమేం చేయాలి? ఏం చేస్తే అలా మధురంగా మాటాడటం చేతనవుతుంది? అని ఎవరయినా సహజంగా అడగొచ్చు సుఖంగా దాంపత్యం చేస్తుండే దంపతుల్ని చూచి నేర్చుకోవాలి. కాని ఇప్పుడలాంటి వారు అరుదుగానే ఉంటున్నారు. నాడుల్లో ఉండే చికాకును ఆహార విహారాలవల్ల స్నాన పానాలవల్ల తగ్గించుకోవాలి. పాండువూ, కుష్ఠు, క్షయా, పక్షవాతం మొదలయిన రోగాలుంటే నయంచేసుకోవాలి. ఎందుకంటే కాస్త, కూస్తకి కోపం తెచ్చుకొనే ప్రకృతి, రోగాలతోనే తటస్థిస్తుంది. అందువల్ల యుక్తాహార విహారాల్లోనూ, స్నానపానాలతోనూ, విశ్రాంతి వ్యాయామాలతోనూ దేహమునుంచి రోగ పదార్థాన్ని వెలువరించి దేహాన్ని ఆరోగ్యవంతం చేసికోవలెను. అప్పుడు ఇంగితం, సహనం. ఒద్దిక మొదలయినవి కుదిరి ప్రణయం సంపూర్ణ ఫలదాయకం అవుతుంది.

13. త్వగింద్రియము

చంటిపిల్లను బుగ్గమీద వేలువేసి కదిపి చీ, చీ అందే నవ్వుతుంది ఇదే ప్రణయానికి ప్రాతిపదిక. త్వగింద్రియములో ఏమి మహత్తు ఉన్నదోగాని, ఎంత ఏడిచే పిల్లనయినా వ్రేలితో తాకి నవ్వించవచ్చును. ఇలాగు చేతితో 'అప్పచ్చి, అప్పచ్చి' అని చంకలో చెయ్యిపెట్టి పిల్లలను నవ్విస్తారు. ఈ చక్కిలిగింత చన్నులు ఉన్నచోట, బొడ్డు దగ్గర, తొడల దగ్గర చివరకు పాదాలలోను, చిన్ననాటి నుంచి నవ్వును కలిగిస్తాయి, ఈనవ్వు ప్రణయము వలన కలిగే ఆనందమునకు పూర్వరూపమే అయి ఉన్నది. వయస్సు రాను రాను ఎక్కువ జ్ఞానవంత ములై (Sansitive) స్పర్శ సుఖాన్ని అద్భుతముగా పొందుతవి, ఈ స్పర్శ సుఖము యొక్క ప్రశంస మనకు అన్ని కావ్యాలలోను కన్పి స్తుంది. వయస్సు పరిపక్వమయిన యువతీ యువకులందు అన్యోన్యము స్పృశింపవలయుననెడి కోరిక చాలా వృద్ధిపొందుతుంది. స్పర్శ, రాగో దయమునకు మూలముగా గూడా ఉంటుంది. అందుకనే 'ప్రాంచద్భూషణ బాహామూల రుచితో పాలిండ్లు పొంగార పై యంచుల్ మోవగ గాగిలించి నడ' వరూధిని.

"ప్రాంచద్భూషణ బాహామూల రుచితో పాలిండ్లు పొంగార పై
యంచుల్ మోవగ గాగిలించి యధరం బానింప హా శ్రీహరి
యంచుం బ్రాహ్మణుడోర మోమిడి తదీయాం సద్వయం బంటి పొ
మ్మంచున్ ద్రోచె, కలంచనే సతులమాయల్ ధీరచిత్తంబులన్"

ఆమె అనుకొనినది గదా కామ శాస్త్రములో జెప్పిన స్పర్శ వలన బ్రజరాఖ్యుడు ప్రలోభితుడవుతాడని. ఎంతో సంస్కారము గలిగిన వాడవడము చేత ప్రవరాఖ్యుడొక్కడే తప్పుకు పోగలిగినాడు. అల్ప సంస్కారులెంతటివారయినా ఆ దెబ్బకు లొంగిపోయెడి వారే. కనుకనే యువతీ యువకులు లింగాంతరుల యొక్క స్పర్శను అవశ్యము అభిల షిస్తారు.

ప్రణయపర్యవసానమైన రతియందు సహితము అంతరవయవముల లోని స్పర్శసుఖమే చరితార్థమౌతుంది. కనుక ప్రణయము వలన సంపూర్ణ సుఖమును కోరువారుతప్ప త్వగింద్రియమును నిర్మలముగా నుంచు కొనవలనియున్నది.

ఇందుకు పూర్వులవలంబించిన పద్ధతులలో అభ్యంగనము ప్రధాన మైనది. ఈ చిన్న వ్యాసములో అభ్యంగమును వివరించుట సాధ్యముగాదు నేను రచియించిన అభ్యంగనము అను గ్రంథమును చదువవచ్చును. ప్రతి దినము మానవ మాత్రు లందఱును రెండు మూడు మారులు స్నానము చేయవచ్చును. స్నాన కాలమున నవనాగరికులకు ఎక్కడలేని తొందరా సిద్ధమవుతుంది. రాతిమీద నీళ్ల పోసినట్లు దేహముమీద పైనుండి క్రిందకు నీళ్లపోస్తారు. దానితో స్నానమైనదని వారి తలంపు. చాలా మంది స్నాన కాలములో గూడా ధోవతులను అంగరఖాలను వదలరు. స్త్రీలు రవిక పదు నాలుగు మూర చీరల్లోనే స్నానము చేస్తారు. అప్పుడే ఎక్కడలేని సిగ్గూ దాపరిస్తుంది. ఇలా స్నానము చేసినప్పుడు చర్మము మీది మురికి ఎలా పోతుందో వారి మనస్సునకయినా తట్టదు. ప్రణయమునకు త్వగింద్రియ నైర్మల్యము ఎంతయేని అవసరమై ఉన్నది. స్పర్శ వలన యువతీ యువ కులు అన్యోన్యముగా మూర్ఛనుండి కూడా లేవవచ్చునని నమ్మబడుచుండె డివి. (ఉత్తర రామ చరిత్రము నందు ఇట్టి సంఘటనలు గలవు) త్వగిం

క్రియముయొక్క నైర్మల్యమే కాకుండా సున్నితత్వము గూడా ప్రణయానికి చాలా అవసరమై ఉన్నది. అందుకనే వాత్స్యాయన కామసూత్రముల నాగరికత వృత్తములో ఈ అభ్యంగముయొక్క సంపూర్ణ వివరములు చెప్పబడినవి. అందు మర్దనమును, తైలము రాయుటయు, నలుగు పెట్టుటయు, ఫేనకములతో, అనగా నురుగువచ్చు వానితో తోమి స్నానము చేయుటయు గలదు. కుంకుమాది లేపనము, చందనాది తైలము, కుంకుడు· సీకాయ పొడుము, మొదలగు వాని నురుగుతో అభ్యంగమును ముగించెడి వారు ఇట్టివి వారమునకు రెండు మూడు తూరులు నాగరులు చేయుచుండెడి వారు సామాన్యగృహస్థుల ఇండ్లలో నయినను స్త్రీ పురుషులు వారమున కొకతూరియయినను శుక్ర, శనివారముల యందు తైలాభ్యంగము జరుపు కొను చుండెడి వారు. కడిక పేదలు సంవత్సరాదికి, సంక్రాంతికి, విధిగా తలంట్లుపోసుకొనుటకు వసతులుండెడివి. ఉత్తరాయణ పుణ్యకాలము ప్రవేశించి పౌష్యధన్వి మకర కేతనుడయిననాడు భరతఖండములో హిందువులెల్లరును భోగి మంటలపై నీరు కాచి అభ్యంగము చేయుచుండిరి.

ఇప్పుడు ఇంగ్లీషు విద్య వలన నాగరికత పొందితిమనుకొని అనేకులు అభ్యంగమును ఏవగించుకొందురు. సంవత్సరమున కొకతూరి అయినను అభ్యంగము వారికి లభింపదు సరిగదా, ఆప్తులయినవారు పట్టుపట్టి తలంటిపోయ ప్రయత్నించినచో వారు పారిపోవుదురు. అభ్యంగమును గూర్చి ఇంత యేల వ్రాసితిననగా దానివలన చర్మముమీద చేరిన మాలిన్యములు పోవుటయే గాక, మర్ధనాదుల వలన రోమ కూపములు బాగా వికసించి చర్మము క్రింది చేరిన మాలిన్యములుగూడ వెడలిపోవును మరియును చర్మమున కంట వ్యాపించియున్న కోటానుకోట్లు అయిన జ్ఞాననాడులు చైతన్యవంతములై మనస్సునకు ఉల్లాసమును బుద్ధికి వికాసమును కలిగించును. రోమ కూపములు వికసించుటవలన రక్తమునందలి మాలిన్యము లన్నియు వెడలిపోవును. అందువలన రక్తాభిసరణము నిర్నిరోధ

ముగా జరిగిపోవును. దాని వలన దేహమునకు ఆరోగ్యము, పుష్టియు చేకూరును. ప్రణయమునకు బలారోగ్యములే గాక మానసికోల్లాసమును ప్రధానమై ఉన్నది. ఇన్ని పనులు అభ్యంగము వలన లభింపగా నాగరికులగువారు అభ్యంగమును ఏల ఏవగించుకొనుచున్నారో యూహింపజాలకున్నాను. అభ్యంగము వలన చర్మము సుస్నిగ్ధమగును. అందువలన అన్యోన్యస్పర్శలో కలుగవలసిన పరమ సౌఖ్యము చేకూరును. మొద్దు చర్మము కలవారికి స్పర్శవలన కలుగవలసిన సంపూర్ణ ఫలము చేకూరదు. అందువలన వారాసౌఖ్యము యొక్క పరిమితిని గూడా సంగమ క్రియ వలననే సంపాదింపగోరి ఆరోగ్యదాయకములును, ఆయుర్వర్ధములును అగు ప్రాణ రసములను సంగమ క్రియ యందు దుర్వినియోగపరచి తేజోవిహీనులగుచున్నారు ఆయురారోగ్యములనూ కోల్పోవుచున్నారు.

దేహములోని మాలిన్యములను వెలువరించుటకు మలకోశము మూత్రకోశము, శ్వాసనులు ఏర్పడి యున్నవి. అవి క్రమముగా ఘన, ద్రవ, వాయు రూపములగు మలినములను వెలువరించును.

చర్మము మాత్రము వాయు రూపములయినట్టియు, ద్రవరూపములయినట్టియు మలములనేగాక ఘనరూపములయిన మలములను గూడా కొంచెముగా వెలువరించును. అందువలన మలమూత్ర శ్వాసములు త్వరగా చెడిపోక మానవులు బలారోగ్యములతో ఎక్కువ కాలము జీవింప గలుగుచున్నారు. మలరహితమయిన దేహమునందు నాడీ శక్తి నిర్నిరోధకముగా వ్యాపించుట వలన దేహమునందు శక్తి ఎక్కువగానే ఉండును. ప్రణయము వలన గాదగిన ఆనందము గూడా వారికి ఎక్కువగానే లభించును.

త్వగింద్రియమును ఆరోగ్యవంతముగా నుంచుటకు ఇంకను కొన్ని పద్ధతులు అవలంబించవలసి యున్నది. స్త్రీ పురుషుల దేహము యొక్క రంగు తెలుపు కలిసిన పసుపు బాగుండునని అనేక కావ్యములందు వర్ణింప

బడి యున్నది. తెలుపు అనినపుడు అది పాండువు వలన పాలిపోయిన రంగు కాదు. పసుపు అనినపుడు అది కామెలారోగపు రంగును కాదు. అయినప్పటికి పురాణ దంపతులు ఏలనోగాని నలుపు తెలుపులు కలిసియే జత కట్టబడినారు. నల్లని పార్వతికి తెల్లని శివుడు భర్త. శృంగారపు ప్రోవు లక్ష్మికి భర్త నల్లనివాడు అనుకూల దాంపత్యానికి రంగుల వైష మ్యము అవసరము కాకపోయినా యీషద్భేదమయినా అవసరమేనని దీని వలన స్ఫురించక మానదు. ఎందుకు ఇదంతా వ్రాస్తున్నానంటే త్వగిం ద్రియ ఆరోగ్యమునకు సూర్యకాంతి ఎంతయొ అవసరమై యున్నది. సూర్యకాంతి వలన తమ చర్మము మాసిపోవునని భయపడువారు చర్మము యొక్క రంగు నిలువ గలిగినా, శరీరమునకుండవలసిన ఆరోగ్యాన్ని, చాక చక్యాన్ని కోలుపోతారు విధిలేక ఘోషా అవలంబించువారు త్వరలో తమ చర్మ సౌందర్యాన్ని కోలుపోవడమే కాకుండా దేహ ఆరోగ్యాన్ని ఆయుర్దాయాన్ని కోలుపోతారు, తురక ప్రభుత్వము వలన మనకు లభించిన కష్టములలో ప్రప్రథానమయినది ఘోషా. ఎండ, గాలి తమ దేహా లకు తేలికగా లభించుటకు వసతి గల వారి ఆయురారోగ్య ఆనందములు సులభ సాధ్యములై ఉన్నవి.

సౌందర్యము చర్మముకన్నా లోతైనది. బొమికెల ప్రోగుగా నుండి చర్మము తెల్లగా నుండినను ఆలింగనాదుల యందు కలుగవలసిన సౌఖ్యము కలుగదు. పైకుబికి వర్తులములయిన దేహభాగములు కౌగిలింత యందు పరమానంద దాయకములుగా నుండును. అందువలన ప్రణయము వలన సుఖమును పొందగోరు భార్యాభర్తలు విధిగా ప్రతి దినమును దేహ భాగములను తగు మాత్రపు వ్యాయామముతో కదలించి బలమును సంపాదింప వలయును. వ్యాయామము వలన కండరములు శక్తిని స్వీక రించి సంచితము చేసికొనును. అందువలన చిరకాలముకుగాని వారి దేహ భాగములు అరిగిపోక వానియందు యౌవనము నిలిచియుండును. వ్యాయా

మము వలన చెమట పోయును. దానివలన రక్తము నందును, నాడులు యందును ఉండు మాలిన్యములు వెడలిపోవుటయే గాక కంఠరము యందలి మాలిన్యములు పిండివేయబడును. అప్పుడు దేహ శక్తి సౌమ్య ముగా నడచును. ఎట్టి ఉద్రేకములును కలుగవు. రక్తాదులయందు మాలిన్యములు చేరియుండి దురుద్రేకములుకల వారి యందలి శక్తి సంగమ క్రియ యందే చరితార్థమై యువతీ యువకులు దుర్బలులగుచున్నారు. వారిలో యౌవనము కూడ అచిర కాలములోనే హరించి పోవుచున్నది. ఇట్టివారు ఇరువది ముప్పది ఏండ్లకే ముదుసలు లగుచున్నారు. తల నెరయుట, సౌష్ఠవముగా నుండవలసిన దేహ భాగములు జారిపోవుట, ముడుతలు పడుట, పండ్లు రాలిపోవుటయు జరుగుచున్నది. ఈ యొక్క కారణము వలననే భారతీయుల ఆయుః పరిమితియును నానాటికి క్షీణించు చున్నది. దుర్బల సంతానమునకుగూడా ఇదే కారణమగుచున్నది. భారత జాతి శైణ్యమునకు సన్యాస బౌద్ధమతము గొడ్డంది పెట్టయినది. ఎప్పటి కయినను కామపురుషార్థము ధర్మార్థములతో బాటు అనుభవింప భారత జాతి ప్రయత్నించినపుడే భారత జాతి పునర్జీవము పొందగలదు. అంత వరకును జాతిలో పలుకు నశించి శక్తి హీనము కాక తప్పదు.

త్వగింద్రియమును నిర్మలముగా నుంచుటకుగాను ఆహారము ఎంత యేని ప్రధానమై యున్నది. దుష్ట పదార్థము తినువారి దేహము మురికి వాసన కొట్టును. మాంసాహారమును తినుటవలన కలిగిన ఏదుకంపును అత్తరు పన్నీరులతో కప్పిపుచ్చ జూచెదరు. వెనువెంటనే ఆ సువాసన పోయి అత్తరు పన్నీరులు ఏదు వాసనతో నిండిపోవును. అజీర్ణరోగి నాలుక మీది పాచి ఎన్నిసారులు గీసినను తిరిగి పేరుకొనుచుండును. రసవంతములును, పేయములును, హృద్యములును, శ్రేయోదాయకము లును అగు ఆహారములు తినినపుడు అవి దేహమునకు మేలు చేయడమే

గాక చర్మమునందెట్టి దుర్వాసనయు నుండదు. దేహము లోపలి భాగము నందు ఎట్టి దురుద్రేకములును కలుగవు. రక్తాదులయందు మాలిన్యము లుండవు. ఆయురారోగ్యములును వృద్ధిపొందును. బలము, సౌందర్యము ఎట్టి ఆభరణముల వలననూ వారు సంపాదింపనక్కరలేదు. ప్రణయము వలన తాత్కాలిక ఉద్రేకములు తీరుట మాత్రమే గాక శాశ్వతములగు సుఖానందములు వారికి చేకూరును. ఇక త్వగింద్రియము నిర్మలముగా నుంచుకొన్న యెడల ఎంతటి సౌఖ్యము కలుగునో వివేకవంతులు సులభముగానే గ్రహింతురు. త్రాగుబోతులు, మురికి పదార్థమును తినువారు, అజీర్ణ రోగముచే బాధపడువారు, సవాయిరోగముచే చర్మమును పాడు చేసుకొనిన వారు, పొందువు మొదలగు వ్యాధులచే బాధపడువారు ప్రణయానికి పనికిరాని వారుగనే యున్నారు. వారు తమ ఆరోగ్యమును, తద్వారా త్వగింద్రియ నైశిత్యమును వృద్ధిబొందించుకొని, తరువాత సుఖింపగలరు. ఎవరు ఏవంగుణ విశిష్టమయిన త్వగింద్రియ ఆరోగ్యాన్ని సంపాదించుచున్నారో, తాము ప్రణయమువలన పొందవలసిన సంపూర్ణ సౌఖ్యాన్ని పొందుటయేగాక, జాత్యుద్ధారకులగు సుఖ సంతానమును బడసి తద్వారా దేశ సేవ చేసినవారగుదురు. ఉద్రేకకరములగు చుట్ట, బీడి, సిగరెట్లు, పొగాకు నలుముట, పొడుము పీల్చుట మొదలగు దురభ్యాసములచే ముఖము యొక్క సువాసనను పోగొట్టుకొనువారు ఎట్లు ప్రణయ భాగస్వాములయొక్క ఎదుట నిస్సంకోచముగా నిలువబడగలరో అది యూహింప అసాధ్యమై యున్నది.

——

14. నయనేంద్రియము

దశ విధ మన్మథావస్థలలోనూ చక్షుః ప్రీతి మొదటిది. "సర్వేంద్రియాణాం నయనమ్ ప్రధానం" అని యున్నది గదా! కన్ను సౌందర్యాన్ని కనిపెట్టే ఇంద్రియము. సౌందర్యానికి కంటి యొక్క అందము ప్రప్రధానమయినది. అందువలననే కన్ను కర్త, కర్మ కూడాను. ఎంత సౌందర్యమున్నా కన్ను అందముగా లేకపోతే మనము దానిని సౌందర్యమనము. కన్ను తిన్నగా లేకపోతే ఎంత సౌందర్యమున్నా కనిపెట్టలేము. చక్షుః ప్రీతి కలగాలంటే చూసే కన్ను చూడబడే కన్ను కూడా బాగుండాలి. అందుకనే వాత్స్యాయనుడు కన్యాసంప్రయుక్తాధికరణములో ఇలా అన్నాడు. "అవి నష్ట నఖ, దంతకర, కేశాక్షి స్తనీం. ఆరోగి ప్రకృతి శరీరాం, తథావిధయేవ శ్రుతువాన్ శీలయేత్." ఇంత మాత్రమే కాకుండా దేహములో అనురూప్యత (Symmetry) ఉండే గాని సౌందర్యము పూర్తిగాదు. 'పుంసాం మోహన రూపాయ' అని చెప్పబడిన రామచంద్రమూర్తి శ్రీమద్రామాయణములో 'సమ స్సమ విభక్తాంగః గూఢ జత్రు రరిందమః' అని వర్ణింపబడ్డాడు. ఈ ఒక్క శ్లోకార్థములో కూనేగారు చెప్పిన ముఖవైఖరీ శాస్త్రమంతా వచ్చేసింది.

రామః కమల పత్రాక్షః, సర్వసత్త్వమనోహరం
రూప దాక్షిణ్య సంపన్నః ప్రసూతో జనకాత్మజే 1

త్రిస్థిర స్త్రిప్రలంబశ్చ త్రిమ స్త్రిషు చోన్నతః
త్రితామ్ర స్త్రిషు చస్నిగ్ధో. గమ్భీర స్త్రిషు నిత్యశః 2

త్రివలీవాం స్త్ర్యవనత, శ్చతుర్వ్యఙ్గస్త్రి శీర్షవాన్
చతుష్కలశ్చతుర్లేఖ, శ్చతుష్కిష్కు శ్చతుస్సమః 3

చతుర్దశ సమద్వంద్వ, శ్చతుర్దంష్ట్ర శ్చతుర్గతః
మహౌష్ఠహనునాసశ్చ, పఞ్చస్నిగ్ధోఽష్టవంశవాన్ 4

దశ పద్మో దశ బృహ, స్త్రిభిర్వ్యాప్తో ద్విశుక్ల వాన్
షడున్నతో నవతను స్త్రిభిర్వ్యాప్నోతి రాఘవః 5

1. రాముడు కమల పత్రముల వంటి సుందరమయిన కన్నులు గలవాడు, ఎల్ల ప్రాణికోటి యొక్క మనస్సుల హరించువాడు, రూపము చేతను, దాక్షిణ్యము చేతను సంపన్నుడును అనగా మేలు బంతియైన వాడునని, హనుమంతుడు సీతకు చెప్పుచున్నాడు.

2. రామచంద్రుని రొమ్ము, పిడికిలి, మణికట్టు మూడును స్థిరములుగా నుండును. కనుబొమలును, బాహువులును, వృషణములును దీర్ఘములుగా నుండును. సమానముగా నుండునవి మూడు. (1) కురుల యొక్కచివరలు (2) వృషణములయొక్క దిగువభాగము (3) మోకాళ్ళు, సమాన మట్టములలో నుండును. పొడవుగానుండునవి మూడు (1) బొజ్జ, (2) బొడ్డు, (3) రొమ్ము, ఎర్రగా నుండునవి మూడు (1) కనుగొనలు, (2) గోళ్ళు (3) హస్తపాద తలములు, నునుపుగలిగియుండునవి మూడు (1) పాదము నందలి రేఖలు. (2) వెంట్రుకలు, (3) లింగము, గంభీరముగా నుండునవి మూడు. (1) కంఠ ధ్వని, (2) నడక, (3) నాభి.

3. కంఠమునందు మూడు రేఖలున్నవి. లోతయినవి మూడు (1) స్తనములు, (2) స్తనాగ్రములు, (3) పాదరేఖలు. పొట్టిగా నుండునవి నాలుగు. (1) కంఠము, (2) పిక్కలు, (3) పిరుదులు, (4) లింగము తల యందలి సుళ్ళు మూడు. అంగుష్ఠమూలమున రేఖలు నాలుగు.

నుదుటను అరకాళ్ళను, అర చేతులను నాలుగేసి రేఖలున్నవి. అతని పొడవు 96 అంగుళములు.

4. సమముగా నుండునవి పదునాలుగు, కూనేగారు చెప్పిన అనురూప్యత (Symmetry) అంతా ఈ శ్లోకములో చెప్పబడినది. ఇందులో పదునాల్గు జంటలు పేర్కొనబడినవి. ఆ పదునాల్గు జంటలును, సమానముగా నుండును. (1) కనుబొమలు, (2) కనులు, (3) ముక్కు పుటములు (4) పెదవులు. (5) చెవులు, (6) మోచేతులు, (7) మణికట్టులు, (8) చను మొనలు, (9) మోకాళ్ళు, (10) వృషణములు, (11) కటిస్థలములు, (12) పిరుదులు, (13) పాదములు, (14) హస్తములు, అతనికి దంష్ట్రికాలములగు దంతములు నాలుగున్నవి నాల్గు జంతువుల నడకను కలిగియున్నాడు. (1) సింహము, (2) పెద్దపులి, (3) ఏనుగ, (4) ఆంబోతు, ఉన్నతమయినవి మూడు (1) ముక్కు. (2) దవుడలు, (3) పెదవులు, స్నిగ్ధమయినవి ఐదు; (1) కనులు, (2) పలువరుస, (3) చర్మము. (4) పాదములు, (5) తల వెండ్రుకలు, దీర్ఘములుగా నుండునవి ఎనిమిది., (1) కన్నులు, (2) ముక్కు, (3) చెవులు, (4) చేతులు, (5) వ్రేళ్ల, (6) వెన్నుపాము, (7) దేహము, (8) మేఢ్రము. (అనగా సంయోగ కాలము నందలిది).

5. పద్మమువలె నుండునవి పది. (1) ముఖము, (2) కన్నులు, (3) నోరు, (4) నాలుక, (5) పెదవులు, (6) దవుడలు, (7) చనులు, (8) గోళ్ళు, (9) చేతులు, (10) కాళ్ళు. పెద్దవి పది. (1) శిరస్సు,(2) లలాటము, (3) చెవులు, (4) కంఠము, (5) వక్షస్థలము, (6) హృదయము, (7) ఉదరము, (8) చేతులు, (9) పాదములు, (10) పిరుదులు. వ్యాపించినవి మూడు. (1) తేజస్సు, (2) కీర్తి, (3) సంపద, తెల్లనివి రెండు. (1) పండ్లు, (2) కన్నులు. ఉన్నతమయినవి ఆరు. (1) కక్షలు

(అనగా చంకలు), (2) రొమ్ము, (3) కడుపు, (4) మూపు, (5) ముక్కు, (6) లలాటము, సూక్ష్మమయినవి తొమ్మిది. (1) వ్రేళ్ళ కణుపులు, (2) సన్నని వెంట్రుకలు, (3) పలుచని గోళ్ళు, (4) పలుచని చర్మము, (5) సున్నిత మయిన లింగము, (6) సన్నని తలవెంట్రుకలు, (7) మీసములు, (8) దృష్టి. (9) బుద్ధి మూడు కాలముల యందును వ్యాపకము కలవాడు-ఉదయము, సాయంకాలములయందును ధర్మార్థ కామములను అనుష్ఠించువాడు.

ఎందుక చెప్పవద్చానందే రాముడు సౌందర్యవంతుడు. సౌందర్యవంతుని లక్షణములనే ఆరోగ్యవంతుడనే పేరుతో కూనే వర్ణిస్తాడు-అనగా ఆరోగ్యవంతుడే సౌందర్యవంతుడు సౌందర్యవంతుడే ఆరోగ్యవంతుడు, సౌందర్యము గానీ ఆరోగ్యము గానీ చర్మము కంటె లోతైనవి. చర్మము యొక్క రంగే ఆరోగ్యమునకు చిహ్నముకాదు; సౌందర్యానికి చిహ్నము కాదు. పచ్చదనమే సౌందర్య మందామా, నల్లనివాడయిన శ్యామసుందరుడు హిమవద్రాజ పుత్రి సర్వ మంగళా గూడ సౌందర్యవంతుల జాబితాలోని వారే. కనుక పూర్వము నుండి గూడా రంగు కతీత మయిన ఒక అపూర్వమయిన సౌందర్యాన్నే మన పెద్దలంతా ఉపాసిస్తున్నట్లు కనబడుతుంది. ఆ సౌందర్యమేమిచేస్తే వస్తుంది? ఏమిచేస్తే నిలుస్తుంది, ఏమి చేయకపోతే పోతుంది? అనే సంగతులు మనకు తెలియాలి. భారత దేశములో ఒకసారి అదృష్టవశాత్తు భార్యా భర్తలుగా ఏర్పడిన యెడల జీవితాంతము వరకూ ఆ సంబంధము విడిపోదు. జీవితాంతమందు కూడా విడిపోదని చెప్పే శాస్త్రాలు కూడా ఉన్నవి. ఇతర దేశములలో అలా కాదు కొన్ని దేశములలో భార్య సౌందర్యము తగ్గిపోతే భర్త వదలి పెడతాడు. భర్తలో పాటవము తగ్గిపోతే భార్యవదలిపెడుతుంది. ఒకసారి విడాకులు ఇవ్వాలంటే అది ఎంతో నిందకూ అపహాస్యానికి హేతు వవు

తుంది. ఎంతో ధననష్టము కూడా. ఎన్నో సౌకర్యాలు పోతవి. తిరిగి నూతన వధూవరులను అన్వేషించుకొనుటలో క్రమముగా పురుషుడు, స్త్రీ కూడా చాలా శ్రమపడాల్సి వస్తుంది. అందువల్ల ఆ దేశాల్లో పురుషులు, స్త్రీలు కూడా బలమూ, సౌందర్యమూ, తగ్గిపోకుండా ఉండేటందుకు ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. అందువల్ల ఎంతోకాలం దాకా వారిలో యౌవనము తగ్గిపోదు. ముదిమికూడా చిరకాలము దాకా త్రొక్కుకురాదు. అందువల్ల ఎంత వయస్సు చెల్లిన దంపతులకు కలిగిన సంతానమయినా మనోబలము, దేహబలము కలిగి ఉంటారు. ఆ జాతులు అభివృద్ధులు పొందుతుంటాయి. మన దేశములోనో: భార్యగానీ, భర్తగానీ ఒక రిద్దరు పిల్లలు పుట్టడముతోడనే ముదుసలులయిపోతున్నారు. భర్త వదులుతాడని భార్యకూ భయములేదు. భార్య వదులుతుందని భర్తకూ భయములేదు. ధనానికీ ఆస్తికీ అధికారియై ఉంటాడు గనుక మగవాడి కసలే భయము లేదు. అందుచేత భార్య కొంతలో కొంతయైనా సాయంత్రానికి అలంకారము చేసుకొంటుంది పురుషుడు అడ్డమయిన గడ్డీ తింటాడు. త్రాగరాని పానాలు త్రాగుతాడు. పీల్చకూడని ధూమాలన్నీ పీలుస్తాడు. పోరాని చోట్లకల్లాపోయి, నడవరాని నడతంతా నడచి నవాయి, కొరుకు, వడిసె గడ్డలు, అడ్డగఱ్ఱలు మొదలయిన సుఖ సంకటాల్ని తగిలించుకొని భార్య దేహాన్ని చెడగొట్టి జాతికి భార భూతమయిన సంతానాన్ని కని పారవేస్తాడు. వంశ పరంపరగా మూర్ఛ, ఉన్మాదము, పక్షవాతము, క్షయ, కుష్ఠ మొదలగు దుర్భర వ్యాధుల కలుగజేస్తాడు. అందరూ ఇట్లా చేస్తారనికాదు. కాని మన దేశములో స్త్రీ ఏమన్నా దీనికి ప్రతీకారం చేయగల్గుతుందా? విడాకుల చట్టం మన దేశమునకు రావాలని కోరుటలేదు గాని స్త్రీలు, పురుషులు కూడా మరణాంతం వరకూ ఆరోగ్యాన్ని గూర్చి శ్రద్ధ తీసుకోవలెనని తేల్తోంది.

Acc No. 49120

ఆరోగ్యమే సౌందర్యము. సౌందర్యమే ఆరోగ్యమూ, అనుటచే ఆరోగ్య నియమముల అవలంబిస్తేగాని సౌందర్య ముండదని తెలుస్తోంది సంపూర్ణమయిన వ్యాయామము ఆరోగ్యమును వృద్ధిచేస్తుంది. వ్యాయామ మున్నప్పుడు దేహ అవయవములను కదిలించుటయేగాక మానసికమయిన శక్తులను గూడా ప్రేరేపించి కదలించటం జరుగుతుంది. కేవలము దేహాన్ని కదిలించి మనస్సును కదలించక వదలి పెడితే ఆ మనిషికి దున్నపోతు బలం వస్తుంది. కేవలము మానసిక శక్తులనే ప్రేరేపించి కదలిస్తే మనో బలమే కలుగుతుంది. గాని దేహము శోషించిపోతుంది. దేహము శోషించి పోతే యేపని చేయలేకపోతాడు. మాటలు కోటలు దాటితే అడుగులు గడపలు దాటవు అందువల్ల దేహము మనస్సు రెంటికి కూడా సరిపోయిన వ్యాయామమివ్వాలి కేవలము వ్యాయామమిచ్చి ఊరుకోకూడదు, విశ్రాంతి కూడ నివ్వాలి. విశ్రాంతిలేని వ్యాయామమువల్ల దేహము గిడసబారి పోతుంది. మనస్సుకూడా మొద్దుబారిపోతే పోవచ్చు పరిశుద్ధమైన గాలి పీల్చాలి. నిర్మలమయిన ఏటిలో స్నానము చేయాలి, దేహములో మలాన్ని నిలవచేయకుండా ఎప్పటికప్పుడు వెలువరింవ గలిగిన పండ్లు, కూరగాయలు కూడ తింటూ ఉండాలి. చర్మ సౌందర్యాన్ని పాడుచేసే టటువంటి ఉప్పుకారములను చాల తగ్గించి తినాలి. పప్పు, బెల్లం పంచదార మొదలగు పదార్థాలు తించే పళ్లు కదలి, జారిపోతున్నవి. తీక్ష్ణమైన పులుపైన పదార్థాలు తించే దంతాలు త్వరగా అరగి పోతవి. కారం, ఉప్పు ఎక్కువగా తించే కంటి సౌందర్యముపోతుంది. నిలవ పదార్థాలు తించే వెంట్రుకల సౌందర్యము చెడిపోతుంది. కాఫీ మొదలగుపానాలవల్ల చర్మము పెలుసు పారుతుంది చేపలు, గ్రుడ్లు చమురు పదార్ధములవల్ల దేహము జిడ్డుకారుతూ ఉంటుంది. మాంసము తినుటవల్ల, పప్పు పదార్థ ములు ఎక్కువగా తినుటవల్ల అంతరవయవాల్లో మురుగు పుట్టుటయే కాకుండా చర్మముమీద కాయలు కంతులు గ్రంథులు లేస్తవి. తవుదు

తినిన మరబియ్యము వాడుటవల్ల మలబద్ధకము ఏర్పడి, శిరోవ్యాధులేర్పడి కేశ సౌందర్యము చెడిపోతుంది. కనుక మనమెట్టి ఆహారమును తినుట వలన ఆరోగ్యము వృద్ధిపొందునని ఆహారశాస్త్రము చెప్పుతుందో అట్టి ఆహారమునే తిని ఆరోగ్యాన్ని వృద్ధిచేసుకోవాలి. ఎంతో మంది ధుమ ధుమలాడుతూ ఉంటారు. కొంత మందికి ఎక్కడలేని చికాకు. కొంత మంది చాలా సీరియస్ (Serious) గా ఉంటారు. వారి ముఖములో ప్రసన్నతయే ఉండదు. అట్లాంటివారు ఎంత ఆరోగ్యవంతులుగా ఉండినా వారి ముఖము దర్శనీయముగానే ఉండదు. రామచంద్రుడు స్మితపూర్వ భాషిగా రామాయణం చెప్పుతుంది. మెరుగులతోను, స్నోలతోను, పౌడర్ల తోను ముఖానికి ప్రసన్నత్వంరాదు. వాటివల్ల లభించేది తాత్కాలికమైన తెలుపు మాత్రమే. మెత్తదనముకూడా కొద్దిగా వస్తే రావచ్చు. ఆ మెత్త దనము వలన చర్మానికి ముడుతలకురావిచ్చే గుణమేర్పడుతుంది. కాన తృప్తి, ఉల్లాసము, ఆనందము, ప్రేమ, ఔదార్యము, వీని నలవాటు చేసు కుంటే కొంత ముఖ సౌందర్యము అభివృద్ధి పొందుతుంది. కోపము, ఈర్ష్య, అసూయ, అసహనము, ప్రతీకారబుద్ధి అలవాటు చేసుకుంటే ముఖ సౌందర్యము ఎంతో చెడిపోతుంది.

స్త్రీలు, పురుషులు గూడ ఉద్రేకానికి లోబడి ఎంతో మానసిక బాధను అనుభవిస్తున్నారు. ఆ బాధ వలన నరాలలో బిరుసుతనము (Tension) ఏర్పడుతుంది ఆ బిరుసుదనము విశ్రాంతి తీసుకొనుచున్నా నిద్రపోతున్నా తగ్గదు. చాలమందికి బిరుసుదనము నరాలలో ఉన్నప్పుడు ఎంతో నాడిశక్తి దుర్వ్యయమైపోతుంది. అందువలననే కొద్దివయస్సులోనే నాడీదౌర్బల్యము వస్తుంది. అనేక వాత వ్యాధులకు నాడులయందలి బిరుసుదనమే కారణముగా చెప్పవచ్చు, నాడుల యందలి ఈ బిరుసు దనము తగ్గించేటందుకే మన పెద్దలు తీర్థయాత్రలు, వనభోజనాలు,

బువ్వంపుబంతులు, రంగపంచమి, వసంతోత్సవాలు. దండాడింపు, ఎదురు
కోల, దేవుడిపెళ్ళి, పుట్టినరోజు పండుగ, దసరా, సంక్రాంతి, భోగిపళ్లు,
బొమ్మల పెళ్ళిళ్ళు మొదలగు అసంఖ్యాకములగు వేడుకల నేర్పాటు
చేశారు. ఒక్కసారి ఫక్కున నవ్వితే నాడులలోని బిరుసుదనమెంతో తగ్గి
పోతుంది. అందుకనే నాటకాలు, హరికథలు, గారడీలు, బొమ్మలాట,
జంగం కథ మొదలయినవి ఏర్పడినట్లున్నది. చివరకు బిచ్చగాండ్లు పాడే
గౌరమ్మ పాట కూడా మనసులోనుండే సీరియస్ నెస్‌నే తగ్గిస్తుంది.
ఇవన్నీగూడా సౌందర్యాన్ని వృద్ధిచేసేవే. గౌరవనీయులు, సిరిమంతు
లుగా కనపడే ఎంతోమంది ఈ సీరియస్‌నెస్‌తో బాధ పడేవారే. వారి
నరాలలో ఎంతో కాపట్యము మురిగి కుళ్లెత్తుతూ ఉంటుంది. వారి ముఖాలు
చూస్తేనే ఆ కాపట్యమంతా కనిపెట్టవచ్చు. అవి సుందరమయిన ముఖా
లుగా చెప్పటానికి వీలులేదు. హాస్యము నరాలలో ఉండే బిగివిని ఎంత
యినా సడలిస్తుంది. ఒకరిని నాల్గు అని పది హాస్యాలకు గురి యయ్యే
టటువంటి వాని నాడులలో ఎంతో మార్దవము ఉంటుంది. మార్దవము
ముఖము మీద తాండవ మాడుతుంది. చుట్ట త్రాగేవారి పెదవులు.
పొడుము పీల్చేవారి కండ్లు, కాఫీ త్రాగేవారి చర్మమూ, మాంసము తినే
వారి ముఖమూ, చేపలు తినేవారి ఆపాదమస్తకమూ సహజ సౌందర్యాన్ని
కోలుపోవడమే కాకుండా ఏవగింపును గూడా కలిగిస్తవి.

సౌందర్యము కావలసిన వారు ఇంద్రియ లౌల్యాన్ని మాని,
యుక్త కాలములయందు సహజ పరిమితిలో సంప్రయోగమును నెరవ
వలసియుంటుంది. అట్టివారి దేహమునందును కన్నులయందును ఎంతో
వయస్సు చెల్లిన దాకా గూడా యౌవనము తొణికిసలాడుతునే ఉంటుంది.
పదునాలుగో ఏడు వెళ్ళకమునుపే దేహములో దౌర్బల్యమేర్పడి కంటి
అద్దాలు వేసుకొంటే గాని కనపడని దురదృష్టము పై నియమములు
అవలంబించిన వారికి కలుగదు. అనురాగము కలిగిన మాతా పితలకు
జనించి చిన్నప్పటి నుండియు సౌందర్య నియమముల పాటించిన వారికి
ప్రణయము వలన లభించవలసిన సంపూర్ణ మాధుర్యము లభిస్తుంది.

15. రసనేంద్రియము

రసనేంద్రియ మనటంతోనే నాలుక సామాన్యంగా స్ఫురిస్తుంది. ఆరోగ్యం రసనేంద్రియముయొక్క ఆరోగ్యంమీద ఆధారపడి ఉంటుంది. జిహ్వా చాపల్యంగలవాడికి గుహ్య చాపల్యం గూడా ఉండితీరుతుంది. ఆరోగ్యవంతమయిన కోర్కెకు చాపల్యం అనము. సహజమయినమితివి మీరినపుడే అది చాపల్యమవుతుంది. దానివలన పతనమున్నూ సంభవిస్తుంది. అందువలననే ఇంద్రియజయాన్ని కోరే వారంతా గూడా జిహ్వను అదుపులో ఉంచుకుంటూ ఉండేవాళ్లు. ఇంద్రియ జయమంటే ఇంద్రియ శోషణం గాదు. ఒకడు తన గుఱ్ఱం తన అదుపులో ఉండవలెనని కోరేట్టయితే దాన్ని ఎండగట్టి శోషింప చేయగూడదు. మంచి మేత వేసి, సరియైన దాణాపెట్టి ఒళ్లు మాలీసు చేసి, యుక్త కాలములయందు సవారీ చేసి, విశ్రాంతి యిచ్చి లోబరచుకోవాలి. అట్లాగే మన దేహము యొక్క వాంఛను తీర్చాలి. కాని ఆ తీర్చుట మనేది మన స్వాధీనంలో ఉండాలి. అంతేగాని నిద్రాహారాదులు తగ్గించి దేహంలో సత్తువ పోగొట్టి అదేం పనిచేయకుండా ఉన్నప్పుడు నేను ఇంద్రియములను జయించా ననుకోటం నపుంసక బ్రహ్మచర్యము వంటిది.

కనుక నాలుక ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యవంతమయిన ఆహారాన్ని యుక్తకాలములయందు అన్యూనాధికంగా భుజించాలి. తక్కువ తింటే ఇంద్రియాలు శోషించి పనిచేయవు. ఎక్కువతింటే రోగములు వచ్చి చెడిపోతవి. యుక్తకాలమని ఎందుకన్నా నంటే జీర్ణాగ్ని జ్వలించినప్పుడు తినిన ఆహారమే సక్రమంగా జీర్ణమవుతుంది గాని, ఆకలికాని

వేళలందు తినిన పదార్థమున్నూ కాలాతీతమందు చేసిన భోజనమున్నూ దుష్టాహారమున్నూ తప్పకుండా అనారోగ్యాన్ని కలిగిస్తాయి. ఇంతే కాకుండా విగతరసములును అపక్వములును పర్యుషితములునునగు ఆహారములెల్ల రోగమునే కల్గిస్తవి. అందువల్ల జిహ్వా ఆరోగ్యవంతంగా ఉంచుకోదలచేవారు పై నియమాలను మరువక అనుష్ఠింపవలసి యున్నది. ఏ మాత్రం ఆహార విషయంలో అశ్రద్ధ చేసినా అది ప్రణయానికి గొడ్డలి దెబ్బ అవుతుంది ఒకదుత ప్ప త్రాగి ప్రణయానికి దొరకుందే దానివల్ల లభించేది వైరస్యమే. అలాగే ఒకదు అమితముగా భుజించి శయ్యాగృహము చేరి ఆపానవాయువులు వదులుతూ ఉండే దాని వలన అసహ్యం కలుగదని ఎవరు చెప్పగలరు? అలాగే నిరాహారియైన వానితో పొత్తు ఏ స్త్రీ అభిలషిస్తుంది. ఈ జాబితాను పెంచను.

కనుక ప్రణయం వల్ల సంపూర్ణ సౌఖ్యం పొందాలని కోరేవారు జిహ్వేంద్రియాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలి.

కాని ఇంతతో ఆగలేదు.

రసగ్రహణం చేసేది నాలుక ఒక్కటే గాదు. రసమంటే రుచి మాత్రమేగాదు. గాన రసముంది. కవిత్వ రసముంది: సౌందర్యం కూడా ఒక రసమే. సువాసన గూడా ఒక రసమే. ఇంత ఏల? శబ్దాది పంచ తన్మాత్రలు ఒకే రసమనే పదంతో వాడారు. సంప్రయోగ కాలమందు అనుభూత మయ్యేదికూడ జననేంద్రియముల యందలి రస గ్రహణా నందము వలన కలిగేది. అనగా జననేంద్రియాలు అన్యోన్య దేహముల నుంచి అనుకూల్య రస గ్రహణము చేసి తృప్తిని పొందుచున్నవి. "రసో వైసః" అన్నది. వీటిని గురించియే. రసికుడు, సరసుడు,, రసజ్ఞుడు అనే పదాలన్నీ గూడా పంచతన్మాత్రల యొక్క సంపూర్ణ అనుభూతి పొందగలవారికే చెందుతవి. కొందరనునట్లు "రసో వైసః" అన్నప్పుడు అందలి రసమునకు పాదరసము అర్థము గాదు. అన్ని వస్తువులు పరమార్థంగా బ్రహ్మ పదార్థమే అంటే ఇక పాదరసానికి ఏవార్థకం నిరర్థకం-

అయితే ఈ రసమేమిటి? రసజ్ఞు డెవరనే చర్చ వస్తుంది. ప్రాణ రస సారభూతమయిన వీర్యమునకు అత్యంతిత దశయగు ఓజస్సే ఇందు చెప్పబడిన రసమునకు అర్థము. "ఓజోసి" అని గాయత్రిని ఆహ్వానం చేస్తాము. "వీర్యవాన్" వీర్యవంతుడు అనే మాటగూడా "ఓజోవాన్" అనే మాటకు తక్కువది. వీర్యవంతుడు అన్నప్పుడు నిత్య వ్యయాలకు కావలసిన శక్తి గలవాడని అర్థము. ఓజస్సుగల వాడన్నప్పుడు జీవితాంతం వరకూ నిత్యవ్యయాలకు చాలడమే గాకుండా లోకశ్రేయమయిన ఎన్నెని పనులు చేయటానికి శక్తిగలిగి ఉంటాడు. శ్రీరాముడు లట్టివారు.

అయితే ఆ ఓజస్సు ఎట్లా లభిస్తుంది? బ్రహ్మచారి అనే మాటను మనం తరచుగా వింటూఉంటాం. బ్రహ్మ యెవనియందు చరించునో వాడు బ్రహ్మచారి. అయితే అందరియందు బ్రహ్మ చరింపదా? అని అడుగవచ్చును. కాని ఒక విశేషము ఉంది. పవరుహౌస్ నుంచి మన యింటికివచ్చే త్రోవలో ఉన్న విద్యుత్తంత్రి పొడుగునా విద్యుచ్ఛక్తి ఉండినా అది ఏ బల్బు ద్వారా కాంతి నిస్తోందో అక్కడ మాత్రమే విద్యుత్తుయొక్క చర్యను చూస్తున్నాము. అలాగే ఎవనియందు ఓజస్సు సంపూర్ణముగా ద్యోతక మవుతుందో వానిది మాత్రమే బ్రహ్మచర్యము.

ఈ బ్రహ్మచర్యము 3 రకములు. ఒకటి ఔపకారిణీబ్రహ్మచర్యము. రెండుగార్హస్థ్య బ్రహ్మచర్యము. మూడు నైష్ఠిక బ్రహ్మచర్యము. రఘు వంశపు రాజులను గురించి కాళిదాస మహాకవి యిలా అన్నారు.

శ్లో॥ శైశవేఽభ్యస్తవిద్యానాం, యౌవనే విషయైషిణాం
వార్ధకే మునివృత్తీనాం, యోగే నాంతే తనుత్యజాం.

శైశవంలో సంపాదించే దేహమనోబలాలు గార్హస్త్యాదులలో చాలా సహాయం చేస్తాయి. మన పెద్దలు విద్య అన్నప్పుడల్లా పుస్తకాలు

వల్లెవేయుటం. శబ్దాలు నేర్చుకోవటం, చదువుకొన్నది తిరిగి చెప్పటం, మాత్రమే ఉద్దేశించి ఉండలేదు. దేహబలం గూడ విద్యక్రిందనే పరిగణించారు విద్యాభ్యాసన కాలంలో అవలంబించే బ్రహ్మచర్యం జీవితానికంతకూ ఉపకరించేది. కనుక దానికి ఔపకారిణీ బ్రహ్మచర్య మని పేరు. ఈ వయస్సులో స్త్రీ పురుషుల సాన్నిహిత్యము సంపూర్ణంగా నిషేధించాదు. రెండవది గార్హస్థ్య బ్రహ్మచర్యం. ఇది వాడియైన కత్తిమీదచేసిన నాట్యమువంటిది. నాట్యమూ చేయవలెను. కాలూ తెగగూడదు. దేహావసరము సంపూర్ణముగా తీరనూ తీరాలె. లౌల్యానికి లోబడి పతవానికి దోవ తీయ గూడదు. అట్లా అని ప్రణయాన్ని శోషింప గూడదు. ప్రణయ వృక్షానికి మొదట్లో నీరూ పొయ్యాలి, చెట్లు మురిగిపోకుండా మాడనూ చూడాలి. అలాగే చెట్టును ఎండబెట్టాలి. దాహానికిలోను గానీయకూడదు. దాహానికిలోనై యున్నప్పుడు నీరు పోయాలె మురుగకుండా ఎండనూ బెట్టాలి. నా అభిప్రాయం ఇదీ—భార్యా భర్తలు రాగోదయ మైనప్పుడూ సంప్రయోగము చేయవలెను. అలవాటుకు లోబడీ, ఉద్రేకానికి లోబడీ, లౌల్యానికిలోబడి రాగోదయమయినా, గాకపోయినా, సంప్రయోగం వలన దేహానికి లభించవలసిన శక్తులు లభించకపోగా ప్రాణరససారభూతమయిన వీర్యం దుర్వ్యయమైపోవుటవలన తంద్ర, శోషణం, శ్రమము, నిస్సత్తువ, మొదలగునవి కలుగుచున్నవి. అందువల్లనే మనిషి యొక్క ఓజస్సు తగ్గిపోతుంది. భార్యా భర్తలు సమావేశమయినప్పుడల్లా, సందుచిక్కినప్పుడల్లా సంప్రయోగమును చేయుటకన్న బుద్ధిమాలినపని లేదు కన్నుల చూచుట, ఆప్యాయనముగా మాట్లాడుట, సంతోషముగా, సహకరించుట, స్పర్శాదుల వలన కలిగే ఆనందము, ఎంతోమందికి తెలియదు. నిజమేమందే తనయందు ఓజస్సు వృద్ధియయిన కొలదినీ చూచుట, మాటలాడుట, సమీపించుట, స్పర్శన, చుంబనాదులయందు మాధుర్యముగలుగునని అనేక మందికి తెలియదు

ఎంత మంది కన్నులతో చూచి అందలి మాధుర్యం తోడనే తృప్తిపడి సంప్రయోగము కోరకుండాఉంటారు? దేహంలో నిగ్రహంతో వీర్యాన్ని ధరించిన వారికి మాత్రం అట్టి చక్షుః ప్రీతి కలుగుతుంది.

ఎంతమంది భార్యాభర్తలు అన్యోన్యంగా ముఖాల్లో ఉండే అందాన్ని కన్నులార చూచి ఆనందపడ గలుగుతున్నారు? ఎంతమంది సహాసనులై మాట్లాడుట యందలి ఆనందాన్ని అనుభవించుచున్నారు? రాత్రులు స్పర్శ మాత్రానందంచేతనే తన్మయులు కాగలరు? ఇది వీర్య వంతులయందే సాధ్యమవుతుంది. దేహమునందలి వీర్యసంపత్తు వృద్ధియ యిన కొలదినీ, అన్యోన్యాకర్షణ వృద్ధిపొందుతుందని ఎంతమందికి తెలుసు? అందువల్ల ప్రణయ సౌఖ్యాన్ని సంపూర్ణంగా అనుభవింపదలచినవారు ప్రయత్నముతో వీర్యధారణము చేయవలసి యున్నది. అందువల్లనే దాంపత్యకాలమునందు సహితము సంగమము చేయుటకు కొన్ని దినములు నిషిద్ధములుగా పెద్దలు పేర్కొనియున్నారు. ఈశ్లోకము ధర్మశాస్త్రము లోనిది.

శ్లో॥ ఋతుకాలాభిగామీ స్యాత్, సర్వదానిరత స్సదా
సర్వవర్జ్యం వ్రజేచ్చైనాం, తద్వ్రతో రతికామ్యయా.

ఒక్క సాదృశ్యం చెప్పుతాను. (1) భార్యభర్తలున్నారు. ఒక వారంరోజులు ప్రతిరాత్రి తృప్తిగలిగే వరకూ సంప్రయోగంచేసి తరువాత అన్యోన్యాకర్షణ ఎలావుందో గుర్తు పెట్టుకోవలసింది. (2) ఒక వారం దినములు సంప్రయోగం తప్ప మిగతా స్పర్శన చుంబనాదులతో మాత్రమే కాలము గడపవలసినది. అప్పుడు అన్యోన్యా కర్షణ ఎట్లువుందో చూచు కోవలసింది. (3) ఒక వారం దినములు ఒకరి కొకరు కనబడుతూ సమభిభాషణము (హృదయము యొక్క లోతుకంటా మాట్లాడుట) చేయుచూ గడపవలసినది. అప్పుడు అన్యోన్యాకర్షణము ఎటులున్నదో

చూచుకొనవలసినది. (4) ఒక వారము దినములు అన్యగ్రామములో నివసించవలసినది. తరువాత అన్యోన్యాకర్షణ ఎట్లాఉందో చూచుకొనవలసినది. ఈ పరిశోధనమువలన పర్యవసానంగా తేలేదేమంటే సంప్రయోగ మెక్కువయినకొలదీ అన్యోన్యాకర్షణ తగ్గిపోతుందనీ సంప్రయోగము మితములో నుంచిన కొలదినీ కన్నులచూచుట, మాటలు వినుట, సమీపించుట స్పర్శచేయుట, చుంబనాదులయందలి మాధుర్యము వృద్ధి పొందుటయేగాక సంప్రయోగమునందు కూడా తన్మయత్వ మెక్కువగును. చిరుతిండ్లను తినకుండుట వలన జిహ్వేంద్రియము కరుకుగా నుండి ప్రధానాహారము నందలి వాంఛ ఎట్లువృద్ధిపొందునో తినునప్పుడది ఎంత రుచిగా నుండునో అనుభవైక వేద్యము. అందువలననే స్త్రీ పురుషులకు అన్యోన్యాకర్షణ తగ్గినప్పుడెల్ల స్త్రీకి పుట్టింటిమీద ప్రేమకలగేది. భర్తకు గూడా భార్యతో పొత్తు భారంగా ఉండేది. అందువల్ల ఆమెను పుట్టింటికి పంపేవారు ఆమెకోరియైనావెళ్ళేది తిరిగి అన్యోన్యంగా ప్రేమవృద్ధి పొందేది దాంపత్యం సుఖంగా జరిగేది. ఇల్లాంటి ప్రేమనువృద్ధి పరిచేది కనుకనే కవులందరూ కూడా విప్రలంభ శృంగారాన్ని తమ కావ్యాలద్వారా వర్ణించియున్నారు. ఇట్లు మిత్ర సంప్రయోగమువలన సంప్రయోగమునందలి సంపూర్ణ మాధుర్యము అనుభూత మవుతుంది. కనుకనే గార్హస్థ్య బ్రహ్మచర్యాన్ని చాలాస్తుతించియున్నారు. గార్హస్థ్య బ్రహ్మచర్యావలంబికి సంప్రయోగ్యమువలన కలుగవలసిన సంపూర్ణ సౌఖ్యము కలుగుటయే గాక శక్తి దాయకం కూడా అవుతుంది. మూడవది నైష్ఠిక బ్రహ్మచర్యము. కాళిదాస మహాకవి ఈదశనే "వార్ధక్యము వచ్చింతరువాత దేహరసాలు తగ్గియుంటవి. కనుక నైష్ఠిక బ్రహ్మచర్య మవలంబించకపోతే మనిషి అకాలమరణానికి పాల్పడుతాడు. ఏవంగుణ విశిష్టమయిన త్రివిధ బ్రహ్మచర్యము అవలంబించిన వారికి రసికత్వము స్వంతఆస్తి. వీరినే రసికులని రసజ్ఞులని కూడా చెప్పవచ్చు. వీరియందు మరణాంతము పంచేంద్రియములు సున్నితములుగా నుండి రసగ్రహణ సామర్థ్యము నిండుగా నెలకొనియుండును.

—o—

16. ఘ్రాణేంద్రియము

స్పర్శతో ప్రణయసౌఖ్యము ననుభవించునని ఆమోదా మొదలు మానవునివరకూ ఉండేజంతువులన్నీ గూడా, వెన్నుపాము గంపాము, తొండ, ఉడత, మొదలగు జంతువులకు ఘ్రాణేంద్రియముగూడ ప్రణ యమునందు సహాయపడుతుంది.

చుట్ట, బీడి, సిగరెట్టు, పొడుము, అభ్యాసము చేసుకొన్న వారును, కల్లు, సారాయి, బ్రాంది వైన్, విస్కీ మొదలగు పానములను త్రాగు వారును, చేపలు, మాంసము, మసాలాలు తినువారును పొగాకు నమలు వారును, ఘ్రాణేంద్రియమునందలి సున్నితత్వము గోల్పోదురు. ప్రణయ వివేచనయందు వారిగతి దుర్గతియే. ఈజాబితాకు, ఇంగువ, నీరుల్లి వెల్లుల్లి గూడా చేర్పవచ్చును. వారు మోటుగా జననేంద్రియ సమావేశము వలన తృప్తిపొందవలసినదే.

మానవ దేహములనుండి ఒక విధమైన సువాసన వచ్చునని అనేకు లెరుగనివారే. దుర్వాసన రావటము మాత్రం అనేకులకు తెలియును. అందువలననే దేహమునుండి మురికి వాసన రాకుండ చేసి కొనుటకును, దేహము సువాసనను గలిగి యుండుటకు, రసికులగు యువతీ యువ కులు చాల శ్రద్ధ తీసుకొనుచుందురు. వారు పుష్పాలంకరణము వలనను, కస్తూరితిలకము వలనను, కలపంబుల వలనను, తమ దేహములను సుంగ ధయుతములుగా నుంచుకొనుచున్నారు. ముసలి ఋషి పరాశరుడు గూడా తాను రమించదలచి నప్పుడు మత్స్యగంధిని యోజనగంధిని చేసినాడు। స్త్రీలు పద్మనయనలే గాకుండా పద్మగంధులుగూడ పద్మగంధి గనుకనే

పద్మినీజాతి స్త్రీ అన్నారు. గంధసింధురము యొక్క సుగంధము గలది కనక హస్తిని అన్నారు. పురుషులకన్న స్త్రీలు వాసన యెక్కువగా వివేచన చేయగలరు. ఏమంటే వారు పారిజాతములో ఉండే వాసనా, చంద్రకాంత ములో ఉండే వాసనా, చేమంతి మొదలగు వానియందలి సున్నితమగు వాసనే కాకుండా, పొగడ, సంపంగి, గులాబి, మొదలగు పూల యొక్క మధురగంధమును, మల్లె, మొల్ల, జాజి, మొదలగు తీవ్రగంధములను గురించిగూడా బాగుగ వివేచన చేసే సామర్థ్యమును చిన్నతనము నుంచియు నేర్చుకొనియుందురు. అందువలన పురుషులు స్త్రీని సమీపించి నపుడు చుట్టతాగేవాడూ, పొడుం పీల్చేవాడూ, క్రుళ్ళినచేపలు మొదలైనవి తినేవాడూ, ఉల్లికంపు, వెల్లికంపు, ఏదుకంపూ, కలవారైతే, వీడెక్కడో నిర్భాగ్యుడు దాపరించాడురా అని యేవగించుకొంటారు. అసహ్యించు కొంటారు. వారి వలన దేహాలలో కామరసద్రవాలు ఊరనే ఊరవు. సంగ మములో పుట్టవలసిన రాగము పుట్టకపోతే, ఆ రాగము సరాగముగాదు, విరాగాన్ని కలిగిస్తుంది. పురుషుడు ఎద్దు మొద్దు స్వరూపమైన ఆ సంప్ర యోగమునందు ముష్టి మైథునమునందు ఏలాభము కలుగుతుందో ఆ లాభాన్ని పొందుతాడు.

పురుషుడు రసికుడైతే చుట్టతాగే స్త్రీని, ఉప్పుచేపలు తినే స్త్రీని, పొడుము పీల్చేదాన్ని, దగ్గరికి చేరనిస్తాడా ? ఆమె వలన అతనికి రాగమే కలుగదు. అభ్యాసమువలన జననేంద్రియమునందు ఉత్థాపన కలిగినను అది యాంత్రికమేగాని సుఖదాయకముగా నుండదు.

ఎంతోమంది భాగ్యవంతులైన పురుషులు తమ భార్యలు పూల క్రింద ద్రవ్యము దుర్వ్యయము చేస్తున్నారని విచారపడతారు. పూలక్రింద వెచ్చించిన ద్రవ్యాన్ని పురుషుడు లెక్క కట్టినప్పుడల్లా స్త్రీ తప్పకుండా వీదరించుకుంటుంది. కుసుమములు స్త్రీకి తప్పకుండా సజాతీయములు.

అందుకనే వాత్స్యాయనుడు కూడా "కుసుమసధర్మాణోహి యోషితః" అన్నాడు.

కుసుమాఘ్రాణము వలన; తప్పకుండా జననేంద్రియములు జాగరిత మవుతవి. ఒక జననేంద్రియములే అననేల? దేహమునందలి సర్వధాతువులలోను ఒక విధమైన ఉజ్జీవనము కలుగుతుంది. ఎన్నడూ పూవు ముఖము ఎరుగనివారు తప్ప మిగతా వారందరికిని ఈ సంగతి బాగుగనే తెలుస్తుంది. ఎక్కడో సంపెంగపూవు వుంటే, ముక్కు పసిగట్టి ఆ వాసనను లోపలికంటా తీసుకొంటుంది. దానితో ఊపిరి తిత్తులయొక్క మధ్యభాగమే కాకుండా వానియొక్క అగ్రములు, పీఠములకంటు వాయువు పూరింపబడుతుంది. ఒక ఘడీ ప్రాణాయామము చేస్తే యెంతఫలం గలుగుతుందో, ఒక మంచి పువ్వు వాసన చూస్తే అంత ఫలితం కలుగుతుంది. ఒక మురికిగుంట దగ్గరగా మనము పోతూఉంటా మనుకోండి ఎంత తక్కువ గాలినే పీలుస్తాము. అందువల్ల మానసికోల్లాసమెంతో తగ్గిపోతుంది. నాడులలోను దేహములోనూ గూడా చాలా శక్తి తగ్గిపోతుంది. కనుకనే వనంలోనూ అరణ్యములోను తిరగటం భోగంకాదు. అవసరం అలాగే బస్తీలలో ఉండి జీవించేవాండ్లకు పుష్పాలంకరణము భోగము గాదు. అవసరము. పూర్వకాలములో యువకులుకూడా పుష్పాలు ధరించేవారు. రాముడు, కృష్ణుడు, నలుడు, మొదలైన వారంతా పుష్పాలు ధరించినట్లు మనపురాణాలన్నీ చెప్పతున్నాయి. మంచిగంధము రాచుకొనుట, మంచి సువాసన ద్రవ్యములు, తలకు చమురులు; యివి నిన్నటిని నేటివి గావు. భాగ్యవంతులు చందనాది తైలములు రాచుకొంటే యిప్పటికైనా పేదలు కమ్మూరాలు వేసి కాచిననూనె వాడుకుంటున్నారు. భాగ్యవంతులు కుంకుమాది లేపనమువాడుకుంటే; పేదవాండ్లు తుంగముస్తలు, బావంచాలు మొదలైనవి వాడుకోవచ్చు. భాగ్యవంతులు పునుగు జవ్వాదులు

వాడుకుందే; పేదవారు మంచిగంధము వాడుకోవచ్చు. ఏమైనగాని బౌద్ధ మతమునకు పూర్వము దేహమునకు అలంకారము చేసుకోవడం నేరముగా ఉండేదికాదు. విషయిక భోగములు, వనితాస్రక్చందనాదులు క్షణిక సుఖాలని మన నీతి వేత్తలంతా గర్హించారు.

అయితే దేహానికి గంధము బయటనుంచి రావలసినదేనా? అంతరంగా యేమైనా చేయవలసినది ఉన్నాదా యని ప్రశ్న వస్తుంది. చోలె దంత ఉన్నది.

ఒకమ్మాయికి జ్వరమువచ్చింది. ఇరువదిరోజులవఱకు నయము కాలేదు. అప్పుడు నన్ను పిలిపించారు. గొంగళిచుట్టు వేయించాను. గొంగళిచుట్ట విప్పిచూతునుగదా కుళ్ళిన మలము వాసన గొట్టినది. విచారింతును గదా! ఆ అమ్మాయి వారమునకు రెండుమూడు సారులకన్న విరేచనమునకు వెళ్ళేదిగాదు. కనుక మలబద్ధకము దేహ సౌగంధ్యాన్ని చెరకొట్టేవానిలో మొట్ట మొదటిదిగా చెప్పవచ్చును. ప్రతిదినము ఒకటి రెండు సార్లు విరేచనము అయ్యేవాళ్ళల్లోగూడా మలశేషము ఉంటుందనే సంగతి చాలమంది నమ్మరు. అటువంటివారు ఒకతూరి ఎనిమా చేసుకుంటే ఎంత మలము శేషించి ఉండేది తెలుస్తుంది. అయితే యిట్లా మలము శేషించకుండా ఉండటానికి ఏమి చేయాలి అంటే జిగురుగల పదార్థముల తినకూడదు. ఈ జాబితాలో హలవా, చలిమిడి, చోకలేటు. మొదనైనవి చేయతవి. నిలువ ఉంచిన పచ్చళ్లు, ఊరగాయలు అన్నిగూడా మలబద్ధకము కలిగిస్తవి. తవుడు తీసి వేసిన బియ్యముతో వండిన అన్నములో ఉండేదంతా జిగురేగదా. మైదాపిండి, సగ్గుబియ్యము, తెల్లపంచదార యీ జాబితాలో చేరేవి. కరకరలాడేట్లు నేతితోగాని, నూనెతోగాని, వేయించిన వడియాలు,అప్పడాలూ, దుంపకూరలు, బిళ్ళలూ, వఱువఱులూ, మొదలైనవే వేగాకుండా సున్ని, జంతికలూ, కారప్పూసా, పకోడీలు మొదలగనవన్నీ

గూడా ప్రత్యక్షముగా గాని, పరోక్షముగా గాని, మలబద్ధకాన్నే కలిగిస్తాయి.

దేహమునందు సుగంధము కలుగవలెనంటే దేహమునుండి చెమట ఎప్పటికప్పుడు వెడలిపోతూఉండాలి. దేహము మీద ఉండే మలినము ఎప్పకప్పుడు వెడలిపోతూ ఉండేలాగు రెండుమూడు తడవలు స్నానము చేయాలి. వ్యాయామము చేయాలి. తినే ఆహారపదార్థాలలో మలబద్ధకము కలిగించకుండునట్లు యుక్తకాలాలలో పండ్లు తినాలి. పండ్లు దేహములో మురుగును పుట్టనీయకుండా అవుతాయి. అందువల్ల దేహముమీద మురుగుడు వాసనరాకుండాకూడా అవుతాయి మంచి వాసనగల అరటిపండ్లు, మామిడిపండ్లు మొదలైనవన్నీ దేహ సౌగంధ్యాన్ని పెంచుతాయి. మితము తప్పి తినినపుడు ఇవైనా మురిగి దేహానికి వాసననిస్తాయి. అందువల్లపండ్లు కూడా మితముగానే తినాలి. మితముగా తినాలి అంటే తక్కువగా తిన మని కాదు. దురదృష్ట మేమంటే పండ్లు అనేకుల దృష్టిలో భోగవస్తువులు. నిజమునకు అవి దేహమునకు చాలా అవసరమైన వస్తువులు. అందువల్ల లభ్యపడినపుడల్లా యాచించియైనా రెండుపండ్లు తినాలి. పండ్లుసంపాదించలేని నిరుపేదలు కూరగాయలతోనే యిష్టార్థసిద్ధి పొందవచ్చును.

ఇంతవరకూ దేహము సుగంధయుతముగా ఉంచుకొనుటకు తీసికొనవలసిన శ్రద్ధనుగూర్చియే వ్రాశాము. ఘ్రాణేంద్రియము తిన్నగా లేకపోతే ఎంత సుగంధముంటే మాత్రమేమి లాభము? పొడుం పీల్చే మొగుడికి పెళ్ళాం పెట్టుకున్న పూలవాసన యేమి తెలుస్తుంది? అట్లాగే చేపల దుకాణంలో కూర్చొని వచ్చిన వాడికి కస్తూరితిలకం వాసనయేమి తెలుస్తుంది? ఉల్లిపాయ పకోడీలు వండివచ్చిన వాడికి, అగరనూనె వాసన యేమి తెలుస్తుంది?

అందువల్లనే ఘ్రాణేంద్రియమును నిర్మలముగా ఉంచుకోవాలంటే పట్టణాలలోని మురుగుకాలువల వాసన చూడకుండా ఉండాలి. ఘాటైనట్టి కృత్రిమమైనట్టి కోలారులో నుంచి తయారు చేసినట్టి సారాలు కలిసిన సెంటులను వాసనచూడకూడదు. మురికి వస్తువులను, క్రుళ్ళిన వస్తువులను పీల్చరాదు. ముక్కునుకూడా నోటివలెనే ప్రతిదినమూ శుద్ధిచేయవలెను. ఇంతదూరము వ్రాసినతరువాత తామర, చీడ, తీట, చుండు. కరపాణి, ఏనుగుగజ్జి, సవాయి కొరుకుడు వడిసెగడ్డలు అడ్డగర్రలు మొదలగునవి సంపాదించుకొన్న దురదృష్టవంతులు ప్రణయానికే పనికిరారని వేరేచెప్పాలసిన అవసరం లేదు. ఏమంటే వారి దేహాలలో నుండి అనుక్షణము బయటకు వస్తున్నది దుర్గంధమే గద! కనుక ప్రణయమువల్ల సంపూర్ణ సుఖము పొందగోరువారు దేహసౌగంధ్యాన్ని, ఘ్రాణేంద్రియ నైర్మల్యాన్ని కలిగి ఉండవలెను. హితమితాహార సేవనము వ్యాయామము నిర్మల వాయు సేవనము విహారము. సూర్యకాంతిలో తిరుగుట. తరచుగా స్నానము చేయుచుండుట. పుష్పాలంకారము, సుగంధలేపనము, సుగంధతైలములు మొదలగు వానిచే దేహముయొక్క సౌగంధ్యమును కాపాడుకొనుట మొదలగునవి అందుకు తోడ్పడుతవి.

స్వామి వివేకానందులకు గృహస్థుల వాసనకూడా పనికిరాదన్నారు వాసనంటే వాసన। పురుషుడు బాగా వీర్యవంతుడుగా నుండే యెడల వానిదేహము నుండి ఒక విధమైన సుగంధము వెలికి వచ్చుచుండును ఆగంధము కస్తూరి, పునుగు మొదలయిన సుగంధ ద్రవ్యములతో సజాతీయమగు గంధముగా నుండును. కస్తూరి మృగముయొక్క మదమే కస్తూరిగదా। అట్లే పునుగుపిల్ల యొక్క మదమే పునుగుగదా: అందువలననే మదించిన మగవాని పొత్తుతగిలిన యువతి అతని బారినుండి తప్పుకు పోవలసినదేగాని సాన్నిధ్యములో నుండి శీలమును కాపాడు

కొనుట దాలకష్టముగా నుండును. అందువలననే స్త్రీలు పురుషుని సాన్ని ధ్యమును ప్రయత్నముతో విసర్జింతురు. అట్టే పురుషుడుగూడా మదించిన స్త్రీల సాన్నిధ్యములో శీలమును కాపాడుకొనజాలడు. మదించిన స్త్రీల దేహము నుండి పచ్చకర్పూరము, జవ్వాది, ద్రవ్యములతో సజాతీయ మగు సుగంధము వెలువడుచుండును స్త్రీ తన దేహమునందలి సౌగంధ్య మును వృద్ధి పరచుకొనుటకు జవ్వాది. పచ్చకర్పూరము మొదలగునవి అలంకరణమున వాడుకొనుచుండును. పెద్దన్నగారి వరూధినిని గుర్తుపట్టే టందుకు ఈ పచ్చకర్పూరము తోడుపడినది.

క॥ మృగమద సౌరభ విభవ
ద్విగుణిత ఘనసార సాంద్ర వీటీగంధ
స్థగితేతర పరిమళమై
మగువ పొలుపు తెలుపు నొక్క మారుత మొలసెన్.

ఈ పద్యాన్ని బట్టి స్త్రీలు తాంబూల చర్వణము చేయు నప్పుడు అందుంచిన కస్తూరికి రెట్టింపు పచ్చకర్పూర ముంచినట్లు తెలియగలదు. అట్లే పురుషుడు తన తాంబూలమున పచ్చకర్పూరమునకు రెట్టింపు కస్తూరి చేర్చుకొన వలయుననియు తెలుచున్నది. పచ్చకర్పూరపు వాడుక స్త్రీత్వమును, కస్తూరి పుంస్త్వమును వృద్ధిచేయును. వరూధిని భోగమునకు కావలసిన సుగంధద్రవ్యములు తన సమీపమునందు గలవని ప్రవరాఖ్యుని లోభింపజేసే పద్యము చదువగోరెదను.

సీ॥ సద్యోవినిర్భిన్న సారంగనాభికా
హృతమైవిసాళించు మృగమదంబు
కసటువో విరెండగరగి కర్బూరంబడి
గమగమ వలచు చొక్కపు జవాజి

పొరలెత్తి ఘనసార తరువులఁ దనుదాన
తొరగిన వచ్చకప్పురపు రజము
గొజ్జంగిపూఁబొదల్ గురియంగఁ బడికంపు
దొనలనిండిన యట్టి తుహినజలము

గీ॥ వివిధ కుసుమకదంబంబు దివిజ తరుజ
మృదుల వసన ఫలాస వామేయరత్న
భూషణంబులు గల విందు భోగవరుడ
వైరమింపుము ననుఁగూడి యనుదినంబు.

హోమధూమము స్త్రీత్వమును, పుంస్త్వమును వృద్ధిచేయును. కనుకనే గృహస్థులకు యావజ్జీవము "హవనము" విధింపఁబడినది. వివాహ కాలమున "యావజ్జీవం హోష్యామి" అని ప్రమాణము చేయిస్తారు. సుగంధద్రవ్యాల వలన సత్తువలు వాడుక లోనికి వస్తవి. హవనము వలన సత్తువలు నిలుప చేయబడుతవి. కనుక ఘ్రాణేంద్రియము కామ పురుషార్థమునకు ఎంతో సహాయకారిగా నుండును.

ఘ్రాణేంద్రియము శుద్ధిగా నున్న కొలదిని కామపురుషార్థము యెక్కువగా చరితార్థమగును. ఇదివఱకు ముక్కుపొడుము మొదలగు దురభ్యాసములున్న ఆ దురభ్యాసములను ప్రయత్నముతో మానివేయవలెను. ప్రతిదినమును ముక్కుతో చన్నిటిని పీల్చివదలుచుండుట వలన పొడుము మొదలగు దురభ్యాసములయందు ఏవగింపు కలిగి వానిని త్వరగా మాని వేయుటలో తోడుపడును.

—

17. రంజనము

దేహములో శక్తియూ మనసులో ఉల్లాసమూ లేనివాడు ఫక్కున నవ్వగలడా? మంచువేసంగి దినాంతమున చల్లనిగాలికొట్టగనే కూనరాగము తనంతటానే బయలుదేరుతుంది. అనేక తూరులు కూనరాగాన్ని బట్టి గాలి చల్లబడిందని తెలుసుకొన్నాను. అలాగే దేహములో తగినంత శక్తి యున్నప్పుడే ఆరోగ్యవంతమైన ప్రణయ ప్రేరణ కలుగుతుంది.

అయితే ఆ ప్రణయ ప్రేరణ సతీపతులకు ఒకేతూరి కలుగుటయు, వేరు వేరు కాలములందు కలుగుటయు గూడ కలదు. ఒకేతూరి కలిగిన యెడల ప్రణయము చరితార్థ మవుతుంది. వేరు వేరు కాలములందు ప్రణయము కలిగిన యెడల ప్రణయము కలుగని వారియందు రంజనము గలిగించి తరువాత ప్రణయమును అనుభవింతురు. ఈ క్రియనే యీ ప్రకరణములో రంజనమని వాడితిని.

రెండవ వారియందు ప్రణయ ప్రేరణ కలుగకున్నా గూడా సంప్రయోగము నెరపుట పైశాచికము. ఇట్టి సంప్రయోగము వలన నీరసము తంద్ర, మొదలగునవి గలుగును. ఇట్టివి చూచియే గాబోలును సంప్రయోగము వలన నీరసము కలుగునని నమ్మిక చాలా మందిలో పాదుకొని యున్నది. నిజమేమన ఆహారము వలన శక్తియు, నిద్రవలన ఉత్సాహము ఎట్లులభించునో అటులనే సంగమము వలన శక్తి యుత్సాహములు రెండును లభించును. ఇది క్రమ సంప్రయోగమునందే గలుగును. అక్రమ సంప్రయోగము వలన, అక్రమ భోజనము, అనవసర నిద్రల వలన శక్తినశించుట సహజము. దీనినే యింకను కొంచెము విపుల పరిచె

దను. 1. ఆకలి కలిగినప్పుడు భుజింపక కాలాతీతమందు ఆహారము భుజించిన యెడల ఆరోజంతయు ఆయాసముగా నుండుటయే గాక నిస్సత్తువగా నుండును. 2. ఆకలి కలుగనిదే భుజించిన యెడల ఆదిన మంతయు ఉత్సాహము లేకుండుటయే గాక మత్తుగా గూడా నుండును. మితముతప్పి భుజించినప్పుడును, తినగూడని పదార్థములు తినినప్పుడును శక్తి ఉత్సాహములు కలుగకుండుటయేగాక ఉన్నశక్తియును హరించి పోవును. అటులనే సంప్రయోగము వలన నాడులలో నూతన శక్తియు గలుగని యెడల ఆ సంప్రయోగము తప్పకుండా సక్రమమైనది కాదని నిర్ధారణ చేయవచ్చును. సంప్రయోగము వలన నాడులలో శక్తియు దేహములో లాఘవమును గలుగుననే సంగతి కొద్ది మందికి మాత్రమే తెలియును. వాత్స్యాయనుడు గూడా "శరీర స్థితిహేతుత్వాత్ ఆహార సధర్మాణో హి కామః" అన్నాడు. ఆహారము వలెనే కామము శరీరస్థితికి హేతువుగూడనై యున్నదనియే సూత్రకారుని మతము. కనుక కామము వలన ఆహారమువలన వలెనే శక్తి కలుగుననియేగదా! అట్లే సంప్రయోగమువలన మన కందఱకును శక్తి కలుగని యెడల ఏమిచేస్తే ఆ శక్తి కలుగుతుందో ఆలోచించుకొనవలెను.

వెనకటి ప్రకరణములలో వ్రాసిన దానిని తిరిగి చదివిన యెడల మీ కీ క్రింది సంగతులు తెలియగలవు. స్త్రీ పురుషులు అన్యోన్యాను రాగము గలిగి చేసిన సంప్రయోగమునందు, స్త్రీకిని పురుషునకును ప్రణయ ప్రధానాంగములగు 1 రసోదయము, 2. రసోద్ధతి, 3. రస ప్రాప్తి, సమకాలములయందే జరిగి సంప్రయోగము ముగించునప్పటికి, ఇద్దరియందును కామతృష్ణ తీరియుండును. అనగా నిద్దరియందును ఊర వలసిన ప్రాణప్రదములగు కామరసములు ఊరి, వెడలియుండును. దేహమునుండి కామరసములు వెడలిపోవుటవలన, ఎవరి దేహమునందుండి

ఆ రసము ఊరినదో వారి దేహమునందలి గ్రంధులయందు శృష (Vacuum) యేర్పడును. ఆ శృష రెండవ వారి దేహములనుండి వెలువడిన కామరసముచే పూరింపబడి తీరిపోవును. ఇట్లు జరిగిన రససంయోజనములవలన పురుషుని నాడుల యందుండి వేదన గలిగించే కామరసము వెడలిపోవుట వలన కామ జ్వరము లేక తాపము తీరిపోవుటయే గాక స్త్రీ దేహమునుండి తన దేహములోనికి చొచ్చుకొనివచ్చిన కామరసమువలన పురుషుని దేహమునకు నూతనశక్తియు, ఉత్సాహమును, కాంతియు లభించును. ఇట్లే స్త్రీకి గూడ లభించును. చిరకాలము కామవ్యాపారము లేక నిలచియున్న స్త్రీ పురుషులను చూచినప్పుడు మనకు వారి దేహములందు బలము కాన్పించును. కాని వారేకొంతకాలము దాంపత్యము అనుభవించినప్పుడు వారి దేహములందు బలమునకు తోడు నూతన కాంతియును, చమత్కారమును, గూడ ప్రవేశించును. బ్రహ్మచర్యము నందు ఒకమనిషి ముద్ద బంగారమువలె నుండిన యెడల సక్రమమైన దాంపత్యమునందాతడు తీర్చిదిద్దిన బంగారునగవలె ప్రకాశించును. బ్రహ్మచర్యము ముడికొయ్యవంటిది. దాంపత్యము తీర్చి దిద్దిన దారు నిర్మిత సుందర విగ్రహము వంటిది. కొండరాయి వంటిది బ్రహ్మచర్యము. మనము పూజించు విగ్రహము వంటిది దాంపత్యము.

అయితే మనము చేయు సంప్రయోగములయందట్టి శక్త్యుత్సాహములు కలుగుచున్నవా? కలుగని యెడల మన మేమిచేయవలెను? అట్లు కలుగకుండుటకు గల కారణము కనిపెట్టి సరిదిద్దికోవలెను.

ప్రణయమునకు గల 3 దశలలోను, స్త్రీ పురుషు లిద్దరిలో నెవరును వెనుకబడి యుండరాదు అనగా రసోదయమై రసోద్ధతిగలిగి రసప్రాప్తి జరుగునప్పటికి ఇద్దరికిని కామబాధతీరిపోవలెను. అందులో స్త్రీ కామబాధ తీరిన తరువాత ఒకింత కాలము సంప్రయోగమును భరింప

గలదుగాని, పురుషుడు విస్సృష్టి జరిగిన తరువాత ధ్వజభంగము గలుగుటవలన సంప్రయోగమునందు పాల్గొనజాలడు. అందువలన నతడు స్త్రీ దేహమునుండి కామరసము 'విసృష్టి' యగువఱకును ఆగలేకపోవును. దాని వలన నతని దేహమునుండి వెడలిపోయిన కామరసమునకు బదులు రాదగిన కామరస మాతనికి లభింపదు. మరియు స్త్రీకి సయితము కామ బాధతీరదు. ఆమెనాడులను పీడించునట్టి కామరసము, నాడులలోనే నిలువ యుండి వేదనను గలిగించును. నాడులకును. ప్రాణరసములు ఊరునట్టి గ్రంథులకు ఆహారముగా నుండగల పురుష సంబంధమగు కామరస మామెకు చేకూరదు. ఎందువల్లననగా ఆమె దేహమునుండి వెలువడవలసిన కామరసము వెడలనందున ఆమె దేహమునందలి గ్రంథులు ఖాళీఅయి అందు తృష (Vacu m) యేర్పడలేదు. తృష యేర్పడినప్పుడు రెండవ వారి కామరసము పీల్చుకొనఁబడును. అట్లు పీల్చుకొనబడనందు నను, ఆమె దేహమునుండి వెలువడిపోవలసిన బాధకరములగు కామద్రవ ములు వెలువడనందునను ఆమెకు నిస్సత్తువ, కార్శ్యత, మాంద్యమేగాక; నాడులయందు పీడయు, తాపమును, చికాకును కలుగుచున్నవి.

కనుక స్త్రీకి రసోదయము కానిదే పురుషు డామెతో సంప్రయో గము నెఱపరాదు. స్త్రీకి రసోదయము అయిన యెడల యోని బాగుగా శ్లేష్మద్రవములచే నిండియుండును. రసోదయము కాని యప్పుడది మిక్కిలి పొడిగా నుండును. శ్లేష్మద్రవముతో నిండియుండును గాన సంప్రయోగమునందు వేడిగలుగక సుఖముగా నుండును.

రసోదయము కాని స్త్రీతోడి సంగమమున ఘర్షణ మెక్కువగా నుండుటవలన నాడులయందు వేడిపుట్టును. మరియును ఆమెకు రసో దయ మగునప్పటికి పురుషునకు రసోద్గతి కలుగును. ఆమెకు రసోద యము కాక మునుపే వీర్య విసృష్టి అయిపోవునట్టి పురుషులును ఉండ వచ్చును. అట్టి సంయోగమువలన స్త్రీ పురుషులిద్దరును బలహీనులగుదురు.

తేజోహీనులున్నూ కావచ్చును. అన్యోన్యము వైముఖ్యమును, వైమనస్య మున్నూ కలుగవచ్చును. అందువలన గూడా స్త్రీకి రసోదయము కానిదే పురుషు డామెను సంప్రయోగమునకు బలవంత పెట్టరాదు. అయితే యేమి చేయవలెను.

ఆమెకు సంపూర్ణమగు చనువిచ్చి ఆమె స్వయముగా సంప్రయోగ మునకు ప్రేరేపణ చేయువఱకును పురుషుడు వేచి యుండుట ఉత్త మోత్తమమగు పద్ధతి. సిగ్గువలన ఆమె మొదట కొంత కాలము వఱకును వాచ్యముగా సంప్రయోగమునకు ప్రేరేపణచేయదు. కాని కొన్ని సాత్విక భావమువలన ఆమె సంప్రయోగమునకు సిద్ధముగానున్నట్లు సూచన మాత్రము చేయును. అపేక్షగా చూచుట, సన్నిధికి చేరుట, కొసరి మాట లాడుట. పరిచర్యచేయుట, మొదలగు బహిరంగ లక్షణములవలననే గాక; రోమములు నిక్కపొడుచుట, గగుర్పాటు, స్తనములు పూర్ణమగుట, స్తనా గ్రములు మొలకలెత్తుట. కన్నులయందలి చాంచల్యము మొదలగు వాని వలన గూడా స్త్రీకి రాగోదయమైనట్లు ఇంగిత జ్ఞానముగల భర్త కనిపెట్ట గలడు. శాస్త్రము ఇట్టి రాగోదయమును 4 విధములుగా విభాగించినది.

శ్లో॥ విభావై రనుభావైశ్చ, భావ స్సంచారి సాత్వికైః
జనితో భోధిత స్స్పృతో, వృద్ధ శ్శృంగార ఇష్యతే.

భావోదయ లేక రాగోదయ లక్షణములకు నాలుగు దశలుగలవు. విభావము, అనుభావము. సంచారము, సాత్త్వికము. అని వానికి పేర్లు విభావమునకు రాగము జనించి అనుభావము నందు తెలియబడి సంచా రమునందు వ్యాపించి, సాత్వికమునందు వృద్ధి పొందును.

వాని లక్షణములు గూడా శాస్త్రమే చెప్పినది :

విభావమునందు.

ఋతుమా ల్యాలంకారైః
ప్రియజన గాంధర్వ సేవాభిః
శృంగారరస స్సముద్భవతి.

ఆ యా ఋతువులకు అనుకూలమైన మాలలు మొదలగు అలం కారము చేసికొనుట, ప్రియజనముతో సల్లాపములాడుట, సంగీతము పాడుట. కావ్యముల పఠించుటవలన విభావశృంగారమును గుర్తింపవచ్చును.

2. అనుభావమునందు.

"నయన వదన ప్రసాదై,
స్మితమధురవచో ధృతి ప్రమోదైశ్చ
మధుర స్స్వాంగవికారైః" అన్నారు.

కన్నులతో ప్రేమగా చూచుట, ముఖము వికసింపజేయుట మధు రముగా మాటలాడుట. ధైర్యముగా నుండుట, అనగా నా కేమిలోటు? అనునట్లుండుట, సంతోషముగా నుండుట, అవయవముల చలాకిగా కద లించుట. మొదలగు వాని వలన భావోదయము యొక్క రెండవదశ గుర్తింపవచ్చును.

3. సంచారి భావమునందు.

శ్లో॥ శంకాఽసూయా తథా గ్లానిః
వ్యాధి శ్చింతా స్మృతిర్ధృతిః
ఔత్సుక్యం విస్మయో హర్షో
వ్రీడోన్మాదం భయం తథా,
విషాదో ఉడతా నిద్రా
బహుధా చపలా మతిః
ఇతి భావాః ప్రయోక్తవ్యాః
శృంగారే వ్యభిచారిణః అన్నాడు భరతముని.

అనగా శంక అసూయ. గ్లాని రోగము దిగులు, ప్రియుని స్మరించుట, ధైర్యము తెచ్చుకొనుట, సతోషించుట సిగ్గుపడుట, పిచ్చిగా నుండుట, భయపడుట, దుఃఖించుట, మొద్దుబారుట, నిద్రపోవుట, చంచలత్వము. మొదలగు లక్షణములు సంచారి భావమున నుండును. దీనిని సంచారి భావమని కూడ పిలుతురు. సాత్త్విక భావమునందు.

శ్లో॥ స్తంభ స్వేదో౽థ రోమాంచః స్వరభంగో౽థ వేపథుః
వైవర్ణ్య మశ్రుప్రలయః ఇత్యష్టౌ సాత్త్వికా మతాః.

మ్రానిపాటు (ఇదివ్యభిచారి భావమునందును కద్దు). స్వేదము, గగుర్పాటు, గొంతుధ్వని మారుట, వివర్ణముగా నుండుట, కన్నీళ్లు లేకుండుట యివి సాత్త్విక భావములు. రసోదయమైనప్పుడు యోని బాగుగా ద్రవించియుండు నను సంగతి యిదివఱకే వ్రాసి యున్నాను. అప్పుడే పురుషుడామెతో ప్రణయక్రీడ ప్రారంభింప వచ్చును. అయితే మనము తినే వివిధములును, విరుద్ధములును, నగు నాహారముల వలనను విహారము యొక్క వైలక్షణ్యము వలనను, పురుషుడే కామ క్రీడకు ప్రేరేపకుడుగా ఉంటున్నాడు. అట్టియెడ తాను నిగ్రహముతో స్త్రీకి రసోదయము కలిగించి మాత్రమే సంప్రయోగము చేయవలెను లేని యెడల ఇద్దరికిని బలక్షయము కలుగునని యిదివఱకే గ్రహించియుందురు. రసోదయము కలిగించుటకే రంజనమని పేరు పెట్టియున్నాను. ఇది స్త్రీని గురించి పురుషుడు చేయవలసినదిగా నున్నది. అయితే పురుషుడు స్త్రీని రంజింప చేయవలెనంటె అతనికి భార్యమీద ఎంత గౌరవముండవలెను? చనువిస్తే నెత్తికెక్కి చీరెలా నగలూ, తెమ్మని యేడిపిస్తుందేమో అనే భయమున్న మగవాడు భార్యను రంజింప చేయటానికి భయపడుటలో విపరీతమేమున్నది? అందుకనే వాత్స్యాయను డన్నాడు, "యాం గృహీత్వా కృతిన మాత్మానం మన్యేత, "ఏ బాలను వరించుటచేత తన జన్మసార్థక్యము

పొందినదని భావించనో'. అని యర్థము. ధనమే వివాహానికి ప్రధానాంగమై, కులగోత్రాలు, వంశమర్యాదలు, రూపురేఖలూ. వివాహానికి అప్రధానము లైననాడే ప్రణయానికి గొడ్డంటి దెబ్బ తగిలినది. ఏ మామగారు ఎక్కువ డబ్బు ఇస్తారో ఆ మామగారి కూతురే తన జీవితానికి సార్థక్యము నిచ్చేదని తలంపబడుచున్నయీ పాడురోజులలో ఇంకా యెక్కడి 'కృతివ మాత్మానం అనేమాట సిద్ధిస్తుంది!

నేను కొందరు యువకుల నెఱుగుదును. భార్య నిద్రలేచు నప్పటికే సంగమము ముగించుకొనే వారుకూడా అందులో కొందరున్నారు. ఇట్టి వారికి నాడీ దౌర్బల్యము, క్షయాదులు కలిగినవంటే ఆశ్చర్య పడవలసిన దేమున్నది? 'దంపతులుగా ఉండేవారు గూడా మాకంటె కోపదారులుగా ఉండేవారున్నారు' అని ఒక పుట్టుబ్రహ్మచారి ప్రశ్నించెను. నేను అన్నాను గదా! 'దానికి గూడా ప్రణయ శోషణమే కారణము. వారు సంప్రయోగమువలన ఫలము పొందుట లేదు' అని. అయితే యేమి చేయవలెను, రజింపచేయుటకు? స్త్రీ పురుషులు తమ దేహములను యుక్తమైన బ్రహ్మచర్యముచే కళా పూర్ణములు చేసుకోవలెను. కళాహీనులై నట్టియు, పాండురోగము తోడను, క్షయదతోనూ బాధపడు రోగులను రంజింప బ్రయత్నించుట దుష్కరమైనది.

స్త్రీ దేహమున రంజనమున కుపయోగించు కొన్ని కేంద్రములున్నవి. వానిలో పెదవులు, స్తనాగ్రములు, ప్రధానములు. చెంపలు, పిరుదులు, తొడలు ఇవి కళాపూర్ణురాలైన స్త్రీ దేహమునం దెచ్చట పురుషుడు స్పర్శనాదులు చేసినను రసోదయమగును. అట్టి వానిలో కన్నులు, చుబుకము, భుజములు, చంకలు, పొక్కిలి, తొడలు, పిక్కలు పేర్కొనవచ్చును. అరకాలు ప్రణయోద్దీపన కుపయోగింపబడుచున్నది. అరకాలు గోకితే యెక్కడలేని నవ్వూ వస్తుంది. తొడలూ, పిక్కలూ, మర్దన

చేయుటవలన కూడా కామోదయ మౌతుంది. కాళిదాసు ఇలా అన్నాడు :—

సల్లలితారుణాబ్జసదృశం బగు, నీచరణద్వయంబు నో
పల్లవపాణి! నాతొడలపై నిడి హాయిగ(బట్టువాడనో!'';

రంజనమునకు స్పర్శనములు, మర్దన, చుంబనాదులు తగినవి. ఒక స్త్రీకి ముసలితనము వచ్చినది. మరణశయ్యమీద నుండగా భర్త అడిగినాడు-'' నీవల్ల సంపూర్ణ సౌఖ్యం పొందాను. నేను గూడా వక్రగతి లేక నిన్నే నాదైవముగా సేవించాను. నావల్ల నీకు తీరక శేషించిన కోరిక యేమయినాఉంటే చెప్పు. ఆ భార్య యిలా అన్నది- ''నేను చనిపోవుచున్నాను. నా స్తనములను నీవు ఎంత కాలమూ మర్దనే చేసినావుకాని, ఒక నాడైనా ముద్దిడుకోలేదు. ఆ కోరిక శేషించినది.''

చెప్పవచ్చేదేమంటే, భర్త భార్యకు ఎంతొ చనువిస్తేగాని ప్రణయము వలన సంపూర్ణ ఫలమును పొందులేరు.

స్పర్శనము, ఆలింగనము, చుంబనము మర్దనములవలన స్త్రీకి రాగోదయము అవుతుంది కాని మోటుగా ఆమె దేహములను అక్రమించి, మనస్సును వశపరచుకొనుటకు ప్రయత్నించని యెడల అప్పుడు గూడా ఆమెకు వైమనస్యమే కలుగుతుంది. అందువలన ఆమె మనస్సును కనిపెట్టి, ఇంగితజ్ఞులై ఆమె యెంతటి మృదువగు రంజన విధానమును కోరునో కనిపెట్టి రంజిపజేయవలని యున్నవి. ఒక్కొక్క స్త్రీ ఒక్కొక్క కాలమున మృదుస్పర్శను కోరుతుంది ఆమెయే యింకొక కాలమున గాఢాశ్లేషణము కోరుతుంది. ఇది ఒక విద్య. దీనిని అభ్యాసము వలన నేర్చుకోవలసినదే గాని కాగితాలమీద నల్లని అక్షరాలతో నేర్పేదికాదు. యువతీ యువకులు శిరకందులుగా ఉంటారు. గనుక మైలు రాళ్ళవలె ఉండే సామాన్య విధులు మాత్రమే యిచ్చట వ్రాయ వీలగును.

ఎన్ని చెప్పినను స్త్రీకి విరసనముగా మాత్రము పురుషుడు ప్రవర్తింప రాదు. వాత్స్యాయనుడు గూడా యిలా అన్నాడు.

"కుసుమ సధర్మాణో హి యోషితః"

సూర్యుడు తన లేత కిరణములచేత మాత్రమే ముకుళించిన కమలమును రంజింపజేసి తరువాత తన ప్రచండ కిరణములచేత నందలి సౌరభమును ఆఘ్రాణిస్తాడు. కలువకన్నెను. చంద్రమామయ్య గూడా తన శీతల కిరణముల చేతనే స్పృశించి చుంబిస్తాడు.

ఈ విషయాలన్నీ మనస్సులోనుంచుకొని ప్రవర్తింప నేర్చిన వారికిఁ ప్రణయ సౌఖ్యము కరతలామలకముగా ఉంటుంది.

——

18. వైముఖ్యము

శోభనము మూడు దినములూ సుఖముగానే గడుస్తాయి. యువతీ యువకులు ఇద్దరూ గూడా ప్రణయాతురులై ఉంటారు. గనుక స్త్రీ పురుషులు అన్యోన్యంగా స్పర్శ మాత్రంతోనే కరిగి పోతారు. ప్రథమ సంగమములో కాకపోయినా రెండవ సంగమములోనైనా, యువతికి విసృష్టిన్నీ జరుగుతుంది. తొలిసంగమములోనే విసృష్టి జరిగితే గూడా జరిగిపోవచ్చును. ఏమందే ఆమెకుగూడ స్పర్శ మాత్రంతో రసోదయం అవుతుంది. యువకునికి విసృష్టి జరుగునప్పటికి, ఆమెకు గూడా విసృష్టి జరుగుతుంది.

తొలి దినములలో కోరిక కొలందీ సంప్రయోగములు నెఱపుదురు. ఇద్దరికీ సుఖమున్నూ కలుగవచ్చును. ఇట్లు 7, 8 దినములు జరుగునప్పటికి మొదటి పొంగు చల్లారిపోతుంది. సామాన్యంగా ఒకరి కోరికను ఒకరు తీర్చుకుంటూ యింకా కొన్ని నెలలు, సంవత్సరములు జరిగిపోవచ్చును. అప్పుడు సంసారములో ఒక విధమైన కుంటి నడక యేర్పడుతుంది. పురుషుడు స్త్రీని కోరడమూ ఆమె విముఖురాలు కావడమూ జరుగుతుంది. లేదా శోభనపు మొదటిదినాలలో చూపిన ఉత్సాహము ఆమెలో లోపిస్తుంది.

భర్త, ధనానికి, భూమికి, అధికారి గనుక తనను భరించేవాడు గనుకా, ఆమె అతని యిష్టమును విధిలేక తీర్చినా అతనికి ఆమెవలన లభించుననుకునే ఆనందము లోపిస్తుంది. సామాన్య పురుషులు తమ పని నెరవేర్చుకొని, తృప్తిపడతారు. ఇంగితముగల పురుషుడు తన భార్య

వలన తనకు లభింపవలసిన సంపూర్ణ సౌఖ్యము లభింపలేదేమో అని ఆలోచింప నారంభిస్తాడు. వెనుకటి ప్రకరణములో చెప్పబడిన రంజక విధానము అవలంభిస్తాడు. ఆమెయొక్క వైముఖ్యము ఎక్కువ అవుతుంది. ఒక్కొక్కప్పుడు భార్య సుముఖురాలు కావడమున్నా జరుగుతుంది. ఒకప్పుడు ఉపయోగించిన రంజన విధానము ఇంకొకప్పుడు ఉపయోగింపక పోవడమూ, వేరొకప్పుడా రంజన విధానమే ఆమెకు పీడాకరముగా ఉండడమూ గమనించి యింగితజ్ఞుడైన భర్త, తన భార్యవైముఖ్యానికి కారణము తెలుసుకోటానికి ప్రయత్నిస్తాడు. ఎర్రయ్య కోకోకము, నెల్లూరి శివరామకవి కామకళానిధి, లభిస్తే వాత్స్యాయన కామసూత్రాలు, చదువుతాడు. ఈ పుస్తకాలు ఇప్పుడు ఎవరి దగ్గరినోగాని లభింపవు. ఈ పుస్తకాలు ఎక్కడ కొనటానికి దొరుకుతవో గూడ అనేకులకు తెలియదు.

తనకంటే గడితేరిన స్నేహితుల వలన తెలుసుకోటానికి ప్రయత్నిస్తాడు. కుక్కలను, ఆవులను చూచి దాంపత్య ధర్మాలు నేర్చుకున్నవారే వారుగూడా. వారికి తోచినవి చెప్పుతారు. అవి అవలంబిస్తాడు. అవీ పని చేయవు. అప్పుడనుకుంటాడు గదా :-

"నేనేమో వివేక హీనురాలిని పెండ్లాడినాను. పువ్వులు తెచ్చిపెట్టితిని. సబ్బు కొనిపెట్టితిని. తలనూనె కొనిపెట్టితిని. తల పిన్నులు కొనిపెట్టితిని. కామశాస్త్రములో చెప్పిన రంజన విధులన్నీ అవలంబిస్తిని. ఈమె సుముఖురాలు కాలేదు. ఒకవేళ సంగమానికి ఒడంబడినా, యేవో నిద్ర పోయేవాడి కాలికి త్రొక్కినట్లుంది. వెనుకటి ఉత్సాహము లేదు. ఈమెకు ఎవరన్నా నా మీద చాడీలు చెప్పిరా? లేదా ఈమె అన్యాసక్తా"? అని ఆమె యెవరితో స్నేహం చేస్తోందో యెవరితో నవ్వుతూ మాట్లాడుతోందో, చూడాలని ప్రయత్నము చేస్తాడు. అనుమానపు రోగమున్న మగవాడు!

భార్యను అనుమానించిన తరువాత ఆ దాంపత్యంలో హాలాహలం ప్రవేశిస్తుంది. ప్రతిమాట దగ్గిరా తగవు వస్తుంది. భార్యకు అర్థముకాదు, భర్త యొక్క వైఖరి. ఒకరిని ఒకరు అర్థము చేసుకోలేక తంటాలు పడుతూ ఉంటారు. ఆమె స్వాధీనములో లేని యేదో కారణము వలన ఆమె అతన్ని రంజింపలేక పోతుంది. ఆమె తా నాతని రంజింపలేక పోవటంవలన ఇలా అవుతోందని గ్రహింపజాలదు.

అతను, తన నరాలలో ఉండే తాపము తీరక చికాకు పడతాడు. ఆమె తా నాతనికోర్కె తీర్పక తప్పదు గనుక, ప్రయత్నించి వ్యర్థురాలై, శక్తిహీనురాలౌతుంది. ఆమ కండలలో కాంతి, కాలిలో లాఘవంగూడా యెక్కడికో వలసపోతై, అతనికి, ఆమెలో కన్పింపవలసిన ఆకర్షణ లేక పోవటంవలన దుర్వ్యాగ మేర్పడుతుంది. అప్పుడాతడు దిక్కుమాలిన నీతిశతకం చదువుతాడు:-

శ్లో॥ స్మరోపమ మపి ప్రాప్య వాఞ్ఛన్తి పురుషాన్తరమ్
నార్య స్స్వైరాః స్వభావేన నోచ్యన్తే హ్యమలాశయాః

శ్లో॥ వినాయన్త్రేణ మన్త్రేణ తన్త్రేణ వినయేనచ
వశ్యయన్తినరం నార్యః ప్రజ్ఞాధన మపిల క్షణాత్.

శ్లో॥ కులజాతి రిభ్రష్టం నికృష్టమ్ దుష్ట చేష్టితమ్
అస్పృశ్యమధమమ్ ప్రాయోమన్యే స్త్రీణాం ప్రియమ్ వరమ్.

శ్లో॥ గౌరవేషు ప్రతిష్ఠా సుగుణే ష్వైరాధ్యకోటిషు
ధృతా అపి నిమజ్జన్తి దోషపఙ్కే స్వయం స్త్రియః

శ్లో॥ ఏతా హసన్తి చ రుదన్తి చ కార్యహేతో
ర్విశ్వాసయన్తిచ నరం నతు విశ్వసన్తి
తస్మాన్న రేణ కులశీలవతా సదైవ
నార్యః శ్మశానసుమనా ఇవ వర్జనీయాః

శ్లో॥ నారీస్తనభరనాభీదేశం, దృష్ట్వామాగాః మోహావేశం
ఏత న్మాంసవసాదివికారం, మనసివిచిచింతయ వారం వారం

ఈ శ్లోకాలు వ్రాసిన వారు కూడా యిట్లా దుర్విరాగము గలిగిన వారే. ఎన్నో గ్రంథాలున్నాయి. వాటి అన్నింటిలోనూ విరాగమే బోధింప బడుతుంది బ్రహ్మచర్యమునుగూర్చియే బోలెడన్ని గ్రంథములున్నవి. 'మరణం బిందు పాతేన. జీవనం బిందుధారణాత్' అని చదువుకొని బ్రహ్మచర్య మవలంబిస్తాడు ఆమెకు ఈవైముఖ్యము అర్థము కాదు తన భర్త వ్యభిచారి అయినాడేమోనని భయము. ఆమెకు నరాలలో ఎక్కడలేని బాధ ఉంటుంది. ఎందుకుంటుందో ఆమెకే తెలియదు. తెలియకుండా బాధపడే వాళ్ళు ఉంటారు. ఆమెకు ఎక్కడలేని చికాకు పుట్టుతుంది: దుర్విరాగియైన భర్త వేదాంతాలు చెప్పుతాడు ఆమెకి ఇవన్నీ ఒళ్ళు మంటలు పుట్టిస్తాయి. ఇట్లా అనేక సంసారాలు ప్రణయ విజ్ఞానము తెలియక అంధకారములో బడి కృశించి పోతున్నాయి ప్రణయోద్వేగము కలిగినప్పుడు తీర్చబడక ప్రణయము లేనికాలములో నిర్బంధ ప్రయోగాల వల్ల భార్యాభర్తలిరువురుగూడా దుర్బలులై నిర్వీర్యులై నిస్తేజస్కులై పోతారు.

ఏమి చిరుతిండులు తిననివానికి వేళకు ఆకలి అవుతుంది అదపా, దదపా యేదో తింటూ ఉండేవాడు. ఆకలిబాధ, అన్నం తినటంవలన వచ్చే ఆనందము, జన్మలో తెలిసికొనలేడు నిత్య నిర్బంధ సంప్రయోగాలవల్ల కామతృష్ణ తెలియబడదు. ప్రణయము తీర్చుకొనుట వలన వచ్చే ఆనందమున్నూ వారికి తెలియదు.

అయితే యేమి చేయాలి? కేవలము బ్రహ్మచర్యము చేసి భార్య తననెప్పుడో పిలుస్తుందని కనిపెట్టుకు కూర్చున్నా లాభం లేదు. 'అతడు ఎద్దుమొద్దు స్వరూపము, అతనికి ఇంగితము లేదు' అని అనుకొని ద్వేషమున్నా పొందుతుంది, వ్యభిచారిణి అన్నా అవుతుంది.

స్త్రీకి సరిపోయినంత చనువిచ్చి ఆమెకు సమీపములోనే ఉండి ఉద్రేకాలు లేకుండా ఆమెను కనిపెట్టిచూస్తూ, ఆమెకు ప్రణయమెప్పుడు కలుగుతుందో సున్నితముగా కనిపెట్టుతూ ఉండాలి. ఆమెకు ప్రణయోద్వేగము కలిగినప్పుడు ముఖమునందు కలిగే కాంతివల్లనున్నూ, చెక్కిళ్ళయందు కలిగే ఎరుపువల్లనూ, కనుగొలకులలోని కాంతి, కన్నుయందలి చాంచల్యమూ పాదములయందలి లాఘవమూ, కొసరి మాటలాడుట, మగనిమాటలను వినగోరుట, సమీపింపగోరుట, సన్నిధి నెడబాయ లేకుండుట, స్పర్శలుకోరుట, యీ మొదలైన విభావాల వలన స్త్రీ ప్రణయానుకూలంగా ఉన్నదని గ్రహింప వలయును.

ఆయితే యిట్లాకనిపెట్టుకుని కూర్చొని సంగతులు గ్రహించేటందుకు ఎంతమందికి తీరిక ఉన్నది? ఇల్లు వదలకుండా యీ విధముగా కనిపెట్టుకు కూర్చొండే స్త్రీ పురుషుణ్ణి ఏమి మన్నిస్తుంది? జీవిత వేగములో పరుగెత్తలేని వానికి పొట్ట యెట్లా గడుస్తుంది? అనే ప్రశ్నలు సహజముగానే వస్తవి కానీ పొట్టతిప్పలకు కాకుండా యెంతమంది కాలాన్ని దుర్వినియోగము చేయుటలేదు. ఆ కాలాన్నంతా కూడతీసి కొండే ప్రణయ దోహదానికి ఎంతైనా కాలముంటుంది సముద్రానికి ఆటూ పోటూ ఉంటుంది. ఆది ఒకలయను అనుసరించి జరుగుతుంది. ఇప్పుడు పోటువస్తుందనుకోండి? ఆ నీటిమీద పడవలాడుతవి. పోటుతగ్గి ఆటు వచ్చేటప్పటికి ఇసుకతిన్నెలు బయట పడుతాయి, ఇసుకతిన్నెల మీద కూర్చోదలచినవాడు ఆటువచ్చినప్పుడే పోవాలి. నౌకావిహారము చేయదలచినవాడు పోటు వచ్చినప్పుడే వెళ్ళాలి. అంతేగాని ఇసుక తిన్నెలు బయటపడినప్పుడు వెళ్ళి నౌకా విహారము చేయాలని కోరితే యెంత హాస్యాస్పదంగా ఉంటుందో, యెంత అసాధ్యమో. ప్రణయములేని స్త్రీ తోడి సంప్రయోగము కూడా అట్లాగే ఉంటుంది.

శ్లో॥ "ఋతు కాలాభిగామీ స్యాత్, స్వదారనిరత స్సదా"

అని ధర్మశాస్త్రము చెప్పుతుంది. అందులో చెప్పిన ఋతుకాల మేదో యే యువకుడికి చెప్పేవారులేరు. ప్రతి స్త్రీ ప్రతి చాంద్రమాసములోనూ ఒకసారి ఋతుమతి అవుతుంది. గర్భధారణము చేసిన తరువాత సరిగా తొమ్మిది చాంద్రమాసాలు నిండిన తరువాత ప్రసవిస్తుంది. స్త్రీ ప్రణయ గమనానికి చంద్రగమనానికి సంబంధమున్నది. ప్రతి చాంద్రమాసములోనూ ఒక్కొక్క స్త్రీకి ఒక్కొక్క కాలము ప్రణయోద్వేగ కాలముగా ఉంటుంది. ఆ కాలాన్ని కనిపెట్టితే చిక్కుతీరి పోతుంది. దీన్ని కామశాస్త్ర గ్రంథాలన్నీ చెప్పినాయి గాని అవన్నీ సాంకేతికముగా చెప్పుటచేత సామాన్యులకు సులభముగా తెలియకుండా పోయింది. సంతానమును కోరేవారు భార్యతో ఎప్పుడు కలియాలో చెప్పేందుకు ఒక ప్రకరణ మున్నది. అందులో ఋతుమతియైన మొదటి మూడు దినాలు గట్టిగా నిషేధింపబడినాయి. 4 6 7,8,9, 10 రోజులు సత్సంతానము పుట్టు రోజులుగా చెప్పబడినాయి. 11,12,13,14,15,16,17 ఈ యేడు దినాలూ మంచి సంతానము పుట్టుతారని వ్రాయబడియున్నది. ఇందులో గూడా 15, 16 దినాలు చాలా ప్రశస్తముగా చెప్పబడ్డాయి. ఇంత సాంకేతికముగా ఉండుటచే దీని నెంతోమంది గ్రహించలేకుండా ఉన్నారు. ఇందు ప్రకరణ మున్నది. అందులో కళాస్థానాలను గూర్చి చెప్పబడి ఉన్నది. షోడశకళా పరిపూర్ణ దశ ఒకటి చెప్పబడియున్నది. అందులో కళలు క్రిందనుంచి మీదికి నిండుతూ వస్తవి. పదిహేను రోజులూ కావడముతోనే క్రిందకు దిగిపోతవి. పాదాది శిరస్సు పర్యంతం కళలు ఎక్కుతూపోయి, శిరస్సునుంచి తిరిగి పాదాల దగ్గరకు కళలు చేరుతాయని అందులో వ్రాయబడి ఉన్నది. ఆ పుస్తకాల్లోనే శుక్ల పాడ్యమినాడు కళపాదం దగ్గఱ ప్రారంభిస్తుందనీ పూర్ణిమ నాటికి శిరస్సు దగ్గరకు వస్తుందనీ, తిరిగి అమావాస్య నాటికి పాదం దగ్గరకే చేరుతుందనీ ఉన్నది. అయితే ఆ శాస్త్రాన్ని

దగ్గర పెట్టుకొని కళాస్థానాన్ని స్పర్శచేస్తే రాగోదయం కాదు సరిగదా, వైముఖ్యము కలిగే సమయాలు గూడా ఉండొచ్చు. ఎందువల్ల వంటే యీ వ్రాతలు కూడా సాంకేతికముగానే ఉన్నాయి. కళలూ ఒక విధముగా చంద్రునితో సంబంధించిలేవు. ఋతుమతి యగుట చాంద్రమాసాన్ని అనుసరించే జరుగుతుంది. అయితే అందరికి ఒకేకాలములో ఋతువు కాదు ఋతుమతి అయిన నాటినుంచీ కళలలో కదలిక యేర్పడుతుంది. అందువల్ల ఋతుమతి అయిన నాటినుండి కళాగమనాన్ని గుర్తుపెట్టుకోవలసినదే గాని చంద్రకళల ననుసరించి మానవ దేహమునందలి కళలను లెక్క పెట్టరాదు.

కోడిపందాలు వేసేవాళ్ళు, ఏ కోడి ఏఝాములో కూస్తుందో కనిపెట్టుతారు. ఒక ఝాములో కూసే కోడి మరొక ఝాములో కూయదు. కోడిపందాల వేసేటప్పుడుకూడా యే ఝాములో కూసేకోడి ఆ ఝాము పోట్లాడుతుందిగాని మరొక జాములో చురుకుగా పోట్లాడలేదు: అందువల్ల మొదటి జాములోనే పందెగాండ్రు కత్తికడతారు. అట్లాగే స్త్రీలలో ప్రధానముగా నాల్గు జాతులున్నాయి అందరిలోకి పద్మినిజాతి స్త్రీ లక్షణాలు చదివితే, ఆమె యెక్కువ సున్నితమైన స్వభావము గలదనీ, ఆరోగ్యవంతురాలనీ, సాత్వికురాలనీ, నాల్గవ జాములో ప్రణయాన్ని కోరుతుందనీ, వ్రాయబడియున్నది. ఇల్లాగే చిత్రిణీ, శంఖినీ హస్తినీ, పద్మినీజాతి స్త్రీలు వరుసగా ఒకటి, రెండు, మూడు, నాల్గు జాములలో ప్రణయాన్ని గోరుతారని కూడా ఆ గ్రంథాలలోనే ఉన్నది. ఈ విషయాలన్నీ పరిశోధన చేస్తే స్త్రీలు టైప్రైటరువలెనూ కెమెరావలెనూ, ప్రణయానికి ఉపయోగించే "వస్తువులు" కారని, వారికికూడా ఒక మనస్సుందని; వారి మనస్సుకు కూడా అతీతమైన ప్రణయపు ఆటు. పోటులు ఉన్నవనీ. వారివలన సౌఖ్యము పొందదలచినవారు, వారికి చనువిచ్చి వారి మనస్సును స్వాధీన

పరచుకోక తప్పదని తెలుస్తోంది. కామశాస్త్ర గ్రంథాల్లో సాంకేతికముగా చెప్పిన విషయాలను వేరొక ప్రకరణములో వివరించెదను. స్త్రీ వైముఖ్యము ఆగంతుకము కాదు స్త్రీకి గూడా వశముతప్పే వైముఖ్యము కలుగుతుంది. అని గమనించ వలెను.

---

19. ఋతుకాలము

ఒక గడియారము క్రమముగా నడుచుటకు ప్రతి 24 గంటలకును ఒక తూరి 'కీ' యిస్తాము. గోడగడియారములకు 7 దినముల కొకతూరి. ఇట్లే 14 దినముల కొకతూరి 'కీ' యివ్వదగిన గడియారములున్నవి 'కీ' యిచ్చిన తరువాత గడువుకాలమువఱకును నడుస్తుంది గడియారము. ఇంకా 4-5 గంటలవఱకు 'కీ' యివ్వక పోయినా నడిచి ఆగిపోతుంది. 'కీ' యిచ్చిన తరువాత నిర్ణీతకాలము వఱకును గడియారము నడుస్తూఉండటానికి, చుట్టబడిన లోపలి స్ప్రింగు సడలకుండా ఉండటానికి లోపల ఒక నిరోధకము (బ్రేక్సు) ఉంటుంది. ఆ బ్రేకు వదిలివేసిన యెడల 24 గంటలలో విడిపోవలసిన స్ప్రింగు ఒక సెకనులో విడిపోతుంది. ఒకసెకనులో విడిపోగలిగిన స్ప్రింగు 24 గంటలూ క్రమక్రమముగా విడుస్తూ ఉండగలుగుటకు బ్రేకుచాలా అవసరమై యున్నది.

అలాగే మానవదేహములోని జీవరసములు చిరకాలము నశించిపోకుండుటకు స్త్రీలయందు ఋతుకాలమును భగవంతుడు నిక్షిప్తముచేసినాడు. ఋతుకాలముల ననుసరించి ప్రణయలీలయందు రతులగువారు అవలీలగ చిరకాలము జీవింపగలరు.

ఎవరు ఋతుకాలమును గుర్తింపకయే కామమును దీర్చుకొన బ్రయత్నింతురో, వారే అకాలమున వార్ధక్యమునకును, మృతికిని గురియగువారు. గడియారమునకు 'కీ' యిచ్చి వెనువెంటనే బ్రేకును ఎత్తి స్ప్రింగును సడలింప నారంభించినచో కొలది తడవులలోనే స్ప్రింగులోని బిగివి సడలిపోవును. గడియారమున్నూ పాడవుతుంది. కనుక గడియారము చిర

కాలము పనిచేయగోరిన యెడలను, అది క్రమము తప్పక కాలమును చూప వలయునని కోరిన యెడలను బ్రేకు జోలికి పోకుండ యుండుటయేగాక గడియారమునకు సకాలములో 'కీ' యిచ్చి కాపాడుచుండవలయును. అటులనే స్త్రీ ప్రతి చాంద్రమాసమునను 29 దినముల కొకతూరి ఋతుమతి యగును. ప్రతి తూరియు 3,4 దినముల గర్భాండములనుండి గర్భాశయము లోనికి రక్తము స్రవించి యోనిముఖమున వెలువడును. ఇది 3,4 దినములు వెడలి తరువాత ఆగిపోవును. తరువాత 7దినములు అనగా 5,6, 7,8,9,10,11 వఱకును భార్యాభర్తలు సంగమము నెరపక ఒకరి కొకరి యందలి ప్రేమను వృద్ధిపొందుట కవకాశమొసంగవలయును. ఆ కాలమున వారిద్దరికిని ఆకర్షణయును ప్రబలమగును. తరువాత 12,13 14,15,16, 17,18 దినములు ఋతుదినములు. ఇందు 12,13,14,15 దినములు చిత్రిణీ జాతికి హితమగు దినములు. 13,14,15,16 దినములు శంఖినికి హితమగు దినములు. హస్తినికి 15,16,17, దినములు పద్మినికి 15,16,17,18 దినములు అనుకూలము ఈ దినములలో స్త్రీకి రాగోదయమగుట కనిపెట్టి పురుషుడామెతో రమించిన సుఖము చేకూరును. 19,20,21,22,23,24, 25 ఈ దినములు తిరిగి ప్రణయమునకు అనుకూలముగాని దినములు. 26, 27,28,29 తిరిగి రాగము గలుగును. తరువాత తిరిగి ఋతుదర్శనమగును. అయితే యీ అంకెలకు మూలమేమి? యని మీ రడుగవచ్చును.

సూర్యుని రథమునకు గుఱ్ఱములు ఏడు :
సప్తాశ్వాసన్ పరిధయః॥
అగ్నిహోత్రునకు జిహ్వలు ఏడు :
సప్తజిహ్వో ద్విశీర్షకః॥
సంగీతమునకు స్వరములు ఏడు :
సరిగమపధని.

కాంతియందలి రంగులు ఏడు :

ఊదా, నీలము, ఊషన్నీలము, ఆకుపసుపు, పసుపు, నారింజ పండు రంగు, ఎరుపు.

దేహమునందలి ధాతువులు ఏడు :

రసము, రక్తము, మాంసము, అస్థి, మజ్జ, మేధస్సు, శుక్రము. కులగిరులు ఏడు : సముద్రములు ఏడు : వారదినములు ఏడు : ఇలా ఎన్నైనా వ్రాయవచ్చును. కాని యిది చాలును. ఏడు అనే అంకెవలన ఈ జాతకమంతా గుణింపబడుచున్నది.

ఇందులో ఋతువు కాన్పింపకుండ ఆగిననాటినుండి 7 దినములు దేహమునందు కాంతి పూరింపబడుటకు తీసుకొనును. తరువాత 7 దినములను కళావతిగా నుండును. తరువాత 7 దినములు కామ విశ్రాంతి దినములు. తిరిగి రాగోదయమగును. ఇట్లు 4 దినములు జరిగిజరుగక మునుపే రజోదర్శనమగును. చివరి నాలుగు ప్రణయదినములలోనూ వరుసగా చిత్రిణీ, శంఖినీ, హస్తినీ, పద్మినీజాతి స్త్రీలకు అనుకూలదినములు. అయితే యిప్పుడు నాల్గుజాతుల స్త్రీలను విడదీసి గుర్తుపట్టుట చాల కష్టముగానున్నది ఎందువల్లనంటే యిప్పుడు ఏజాతి స్త్రీతో ఏజాతి పురుషునకు వివాహము చేయవలయునో యెవరునూ శ్రద్ధ తీసికొనుట లేదు. ధనము ఎప్పుడైతే వివాహమునకు కొలకర్ర అయినదో యీ అవస్థ తప్పదు. అందువల్ల ఏ జాతికి ఆజాతి స్త్రీలు నిర్దుష్టముగా లేరు. ఒక స్త్రీలోను రెండు మూడు జాతుల స్త్రీల లక్షణములు కనబడుచున్నవి. కామశాస్త్ర పఠనము విహ్యామైపోయిన తరువాత స్త్రీలను ఎట్లు గుర్తుపట్టాలో అనేకమందికి తెలియకుండా పోయినది. కనుక మనముకూడా ఫలాని రోజులే ఋతుదినము లని చెప్పుటకు కూడా లేకుండా పోయినది. అయినప్పటికీ స్థూలముగా చెప్పవచ్చును. 12 మొదలగు 13 వఱకూ

ఉండే యేడు దినాలలోను, యే స్త్రీ యే దినాలు కోరుతుందో చూచుకొనే టందుకు ఓపిక ఉండాలి. 26, 27, 28, 29 రోజులు కూడా అట్లాగే స్థూలముగా ఋతుదినములు. అయితే అత్యంతిక సౌఖ్యము కలుగవలె నంటే తన స్త్రీ యే రోజులలో సులభముగా కరగునో తెలిసికొనవలసినదే కాని పైనచెప్పిన 11 దినములలోనూ సామాన్యముగా స్త్రీలు చుంబనాది ప్రక్రియలచే రసోదయము కలవారై ప్రాప్యలుగా ఉంటారు. ఈ రోజు లలో చేసినసంగమమందు స్త్రీలు విముఖులుగానుండకుండుటయేగాక సుముఖలై కూడా ఉంటారు. అందువల్ల పురుషులు సామాన్యముగా స్త్రీని సమీపింపదగిన కాలమును మనము ఒక విధముగా తేల్చుకొన్నాము. మొదటియేడు రోజులలోనూ మధ్యభాగము నాల్గు అయిదు రోజులు ఏరుకుంటే సామాన్యముగా పొరపాటురాదు. అలాగే 27, 28, దినములు కూడా సుఖముగా ఏరుకోవచ్చు. ఇలాచేసినప్పుడు మొదటి ఏడు రోజులలో నాలుగు రోజులున్నా చివరి నాల్గురోజులలో రెండు రోజు లున్నా మొత్తము 6 రోజులు యౌవ్వనవతులగు స్త్రీలు కలియుటకు వీలైన రోజులు, ఈ నియమములు బలారోగ్యవంతులకే చెల్లును. రోగమూ, రొప్పూ లేని సామాన్య ఆరోగ్యవంతులు మొదటి యేడు రోజులలో రెండు రోజులున్నూ,చివరి నాల్గురోజులలో ఒక రోజున్నూ,నెలకు మూడు రోజులు సంప్రయోగము చేసికూడా ఆరోగ్యమును కాపాడుకోవచ్చును. ఎంతో బలవంతులైతే తప్ప నెలకు అయిదారు రోజులకన్న ఎక్కువకాలమును సంప్రయోగమును వినియోగింపరాదు. ఇట్లంటినని యువకు లెవ్వరునూ మాపై కినియకుందురుగాక! ఏమంటే, యౌవ్వనపుపొంగు ఉన్నంత వఱకూ నిత్యవిధిగా సంగమము చేసినా కూడా దౌర్బల్యము కలుగకుండు టను చూచి యిదే సహజమని, మితముకూడా యిదేనని యెవ్వరునూ భ్రాంతి పడరాదు. ఒక బ్యాంకిలో మనకు అకౌంటు ఉన్నదనుకోండి. ఆ డబ్బు ఉన్నంతవఱకూ యెన్నిసార్లు చెక్కు వ్రాసినా డబ్బు వస్తూ

ఉంటుంది అంతమాత్రముచేత బ్యాంకులోని తన డబ్బు ఖర్చుకాలేదని భ్రాంతిపడరా. దీని నేమరొకవిధమును చెవుతాను. ఒక ఆసామి ఒక బ్యాంకిలో రు. 20,000/- నిలువ చేసికొన్నాడు. ఆ మొత్తం మీద సంవత్సరమునకు నూటికి మూడురూపాయల వడ్డీవస్తుంది. అంటే ఆ ఆసామి నెలఒకటికి రు 50/-లు చొప్పున ఖర్చుపెట్టుకొంటే జీవితాంతము వరకూ యిరుపదివేలూ ఖర్చుకాకుండా ఉండుటయే కాకుండా, జీవితమంతా సుఖముగా నెలకు ఏబదిరూపాయల చొప్పున ఖర్చు పెట్టుకోగలిగిఉంటాడు. అతనే తనకు ఉన్నదిగదా అనీ, బ్యాంకి వారు చెక్కుమీద డబ్బుఇస్తారుగదా అనీ, నెలకు 400 ఖర్చుచేస్తే సంవత్సరం తిరుగకమునుపే తనమూలధనములో రు 4,800- తగ్గుటయేకాకుండా రెండవ సంవత్సరములో తనకు రాదగిన వడ్డీ నెలకు రు 40-లోకే దిగిపోతుంది. ఆ ఆసామీ క్రమముగా కుటుంబము వృద్ధిఅయ్యే వాడే అయితే పిల్లల చదుగులకనీ, పెళ్ళిళ్ళకని డబ్బు మిగులకపోవడమే కాకుండా వార్ధక్యము రాకమునుపే దరిద్రము అనుభవించవలసి ఉంటుంది. నాల్గు, అయిదు సంవత్సరములలోనే తనకున్న డబ్బంతా అయిపోతుంది.

మనకళ్ల యెదుటనే యంతోమంది యువతీయువకులుగా ఉండదగిన వయస్సులోనే బుగ్గలు సొట్టలుపడి, కన్నులులోతుకుపోయి, భుజాలు క్రుంగి రొమ్ములు ఎండిపోయి, వెన్ను వంగిపోయి, ఒళ్ళు ముడుతలుపడి తల నెరసి పోవడము మనము చూస్తూనే యున్నాము. దానికి కారణ మేమంటారు? ఎంతో మంది తల నెరసినా, మీసాలూ గడ్డలూనెరసినాకూడా, నవయువకులకన్న మిన్నగా గంతులువేస్తూ పనులుచేయకలిగియుండుటయు, మనముచూస్తూనే ఉన్నాము. దీనికి కారణ మేమంటారు? కర్మమనీ, ప్రారబ్ధమనీ చెప్పుటకు శాస్త్రము ఒప్పుకోదు. శాస్త్రము తెలిసియో తెలియకయో యెవరు ఋతుకాలమును గుర్తెరిగి మితముగా సంప్రయోగ

మును నెఱపుదురో వారే వృద్ధాప్యమునందునూ యువకులుగా ఉంటారు. ఎవ్వరు ఋతుకాలమును గమనింపలేరో, గమనింపగగిలియూ యెవరు మూర్ఖతకునూ, లోలతకునూలోనై మితిమీరిన సంప్రయోగములతో తమ దేహమునందలి జీవరసముల శోషింపజేయుదురో, వారే అకాలవార్ధక్యము నకు లోనగుచున్నారు. మరియును సవాయి; క్షయ; మూర్ఛ ఉన్మాదము; క్షతవాతము; మధుమేహము; బాహ్యాభ్యంతర వ్రణములు; పాండువు; నంజు మొదలగు దుర్భరవ్యాధులచే చిన్న వయస్సుననే ఆప్తులను, బంధువులను, సంపత్తులను వదలి పరలోకమున కేగుచున్నారు. అమిత సంప్రయోగములతో జీవరసములు శోషింపనివారు చిరకాలము నెట్టి వ్యాధులకు లోనుగాకుందురు. వారికి వచ్చిన వ్యాధులు కూడా మిక్కిలి సులభముగా నివారింపబడుచుండును. అందువలన అట్టి దంపతులు వృద్ధాప్యమునందు కూడా యౌవనపు కమ్మదనము (Fla vour) ను ఆస్వాదించుచుందురు. ఎవ్వరు మీ దెఱుంగక యథేచ్ఛా సుఖైకరతికి లోబడుదురో,వారిచే ప్రణయసుఖము చిన్న వయస్సుననే పోగొట్టకొనబడిన దగుచున్నది. ఒకముక్కతో నీ ప్రకరణమును ముగించుచున్నాను. అనేకమంది యువతీ యువకులకు ఈ సంగతి తెలియనే తెలియదు. స్త్రీ పురుషులకు అన్యోన్యాకర్షణ ఒక్క సంప్రయోగముకొఱకేకలుగుచున్నదని అనేక మంది భ్రాంతిపడెదరు. నిజమేమనగా కలిసిమాటలాడుట, సన్నిధినుండుట, స్పర్శచుంబనాలతోనే అనేకమందికి తృప్తికలుగును. అందుకొఱకే ఒకరినొకరు సమీపింతురు స్త్రీ అనుకొంటుంది గదా, నా పురుషునికి నాయందు అనురాగము కలిగినది. సంప్రయోగములో గాని అతనికి తృప్తితీరదు. నాకు ఇచ్ఛఉండినా లేకపోయినా అతనికి సొత్తైన యీ దేహాన్ని అతనికి సంప్రయోగమునకు సమర్పించి చరితార్థురాలనౌతానని. పురుషుడు అనుకుంటాడు గదా 'నా భార్యకు ఈ రోజున బాగుగా కోరిక కలిగినది. ఆమెకోర్కెతీర్చుటకంటె నాకు కావలసిన

దేమున్నది? వృద్ధాప్యము సంగతి దేవుడెరుంగు: ఇప్పుడీమెను సుఖపెట్టక పోతినా నేను అప్రయోజనకుండననుకొంటుంది; ఈ ఉద్ధతిమీద పదలితినా, ఈమె అనాసక్త అయినాకావచ్చు. కనుక సంప్రయోగము చేసేతీరా'లని. నిజమేమేనగా ఒకముద్దుతోనే ఆకోర్కె తీరుతుంది. ఒక్క గట్టి కౌగి లింతతో ఆ యిచ్ఛపూర్తి అగుతుంది. ఒకరి మనసులోని సంగతి మరొకరు తెలుసుకోక పోవుటవలన సూటిగా సంప్రయోగమునేనెఱపి దుర్బలులగు టయే అనేకులగు యువతీ యువకుల ప్రణయ రసవాహినిలోని తరం గాలు. అన్యోన్యముగా మనస్సు ఇచ్చి మాటాలాడుకొనుటయే నేర్పుకొ నేటట్లయితే స్త్రీ యిట్లా అంటుంది. "ప్రియుడా! నీతో ఏక శయ్యాయం దుండుటయే నాకీ రోజున కలిగిన యిచ్ఛ. సంప్రయోగమునకు దొరకొం దువేని నావలన నీకు సంపూర్ణ సౌఖ్యముచేకూరదు. వైముఖ్యమున్నూ కలుగవచ్చును. అది మన యిద్దరి ఆరోగ్యమునకునూ భంగకరము" ఒక ముద్దుపెట్టుకొని ఈ రాత్రిని ముగించును. పురుషు డిట్లు చెప్పును. 'ప్రేయసీ! వర్తులమైన నీదేహభాగమును నాదేహమునకు కౌగిలించికొనుట యందే నాకు కావలసింది రతి సంప్రయోగమునకు కావలసిన ఉత్సాహము నాకిప్పుడు లేదు. నేను నెపముపెట్టెదనని భయపడి నాకు వశ్యురాలవు కాకుము. దీనివలన నీకునూ, నాకునూ సుఖములేదు. మన ఆరోగ్యమునూ భంగపడును. మనము చిరకాలము సౌఖ్యము ననుభవింపదలచిన యెడల సంప్రయోగమును మితముగా మాత్రమే చేయవలెను.'

ఇట్లు బుజ్జగించి ఉద్ధతురాలైన భార్యనైననూ తనకుకోర్కె రగులు కొనునపుడు ఆపి కలిసి సుఖించవలెను. ఇన్ని విధముల నింగితమెరింగి ప్రవర్తింప కలుగుటకు భార్యాభర్తల కెంత అనుకూల్యము ఉండవలెనో యీ ప్రకరణములో వివరింపజాలము. కాపట్యమెరుగని అన్యోన్యాను రాగబద్ధులైన వారికి ప్రణయ మాధుర్యము కరతలామలకమై యుండును.

—+—

20. విధులు, నిషేధములు

ధరశాస్త్రములు చదివితే భార్య ఋతుమతియై భర్తను పుత్రార్థమై ఆర్థించినయెడల సంప్రయోగమును నెఱవియే తీరవలెనని వ్రాసియున్నది. అప్పుడు సంప్రయోగము చేయని యడల భ్రూణహత్యా మహాపాతకము చుట్టుకొంటుందని కూడా వ్రాసి యున్నది ధర్మశాస్త్రము పుణ్యము పాపము అను పేరుతో ఆరోగ్య వర్ధకములైన విధినిషేధములను చెప్పుతూ రావటము ధర్మశాస్త్రము జాగ్రత్తగా చదివే వారందఱకును సులభముగా బోధపడుతుంది. వ్యక్తియొక్కయు, సంఘము యొక్కయు సుఖస్థితికి హేతుభూతములైన నియమములనే ధర్మశాస్త్రము కూడా చెప్పిఉంటుంది.

దర్శ, పౌర్ణమావస్యలయందు భార్యాభర్తలు కలియరాదని వేదము కూడా నిషేధించినది. అది ఋతుకాలమైనా సరే, భార్య రాగోద్ధతిలో ఉన్నా సరే భార్యాభర్తలు కలియరాదు, ఆ రోజులలో భూమికి అత్యంత సమీపముగా నుండు చంద్రగ్రహమున్నూ, గ్రహరాజైన సూర్యుడున్నూ, భూమి యొక్క శక్తులను తమవైపులకు ఆకర్షించుకొందురు. అమావాస్యనాడు నూర్యచంద్రులు ఒకే వైపున ఉండిన్నీ. పూర్ణిమనాడు చెరొకవైపున ఉండిన్నీ, భూప్రజల శక్తులను ఆకర్షించు కొందురుగాన ఆ రోజులలో యువతీ యువకులు తమ దేహరసములను వ్యయముచేయక శక్తిని సమీకరించవలయును. చదువుకొనే విద్యార్థులు కూడా దర్శపౌర్ణమమావాస్యల యందు అనధ్యయనాన్నే పాటిస్తారు. మద్యాష్టములయందు కూడా స్త్రీపురుషులు కలియకుండుటయే మంచిది.

క్రిందటి ప్రకరణములో చెప్పినట్లు స్త్రీ పురుషులు కలియదగిన దినములు మొత్తము పదకొండని చెప్పియున్నాము. అందులో నీ నాలుగు రోజులు పోయినా కూడా తిరిగి యేడు రోజులే మిగులుచున్నవి.

అయితే ....

వీటికి కూడా మినహాయింపు లున్నవి. ఒక భార్యాభర్త రెండు మూడు మాసములు విడిగానుండి యొకరోజున కలిసిన యెడల ఆ రోజు ఋతుధర్మము చూడవలసిన పనిలేదు. ఎందువల్లనంటే వారిద్దరియందు కూడా దర్శనస్పర్శనలతోనే రాగోదయమగుచున్నది. అప్పుడు కూడా ఆకలనిసరోజుదర్శన,పౌర్ణమ్యమావస్యలలో పడిన యెడల వదలివేయుటయే మంచిది. స్త్రీ పురుషులు యువతీ యువకులుగా నున్న కాలమందు ప్రతిదినమును రాగాంధులయ్యే ఉంటున్నారని హావలక్ ఎల్లిస్ వ్రాసినాడు. ఇది కూడా ఒక విధముగా నిజమే. అట్టి స్త్రీలయందు ఋతుకాలములోనే రాగము కలుగుట. ఇతర కాలము రాగము లేకుండుట, ఋతుకాలమునందలి సంగమమునందు నెక్కువ సౌఖ్యము కలుగుటయునూ జరుగవు: దీనినే వేరొకవిధముగా చెప్పుతాను. ఒకడు రోజుకు రెండుసార్లు భోజనము చేయును; ఉదయము 11 గంటలకు, సాయంకాలము 8 గంటలకు కరకరా ఆకలియగును. ఆకలి బాధ కూడా తెలుసును. తిన్న పదార్థములోని రుచిన్నీ తెలుస్తుంది. ఇంకొకడు ఉదయము ఆరుగంటలకే యిడ్లీసాంబారు తింటాడు పదకొండు గంటలకు అన్నం తింటాడు సాయంకాలము 3 గంటలకు ఫలహారము చేస్తారు. రాత్రి ఎనిమిదింటికి మళ్ళీ భోజనము చేస్తాడు. అటువంటివానికి ఆకలియగుట; కాకపోవుట; గలుగదు. ఇంకో స్నేహితుడు 5 గంటలకు ఏవన్నా ఫలహారము పెడితే అదికూడా ఆరగిస్తాడు. అయితే యీ తిన్న దానిలో దేహమున కెంత ఉపయోగపడుతుంది? మరొకడున్నాడు, అతడు రోజుకు రెండు తడవలే తింటాడు. అత

నికి అతిమాత్రముంచును. తిన్నప్పుడల్లా మొదటి వానికి మూడు రెట్లు ఎక్కువ ఎక్కువ తింటారు వేళ గాకమునుపే ఆకలితో బాధపడుతారు. తిన్నది ఒంటికిపట్టక నిస్సత్తువతో బాధపడుతారు.

అలాగే ఋతుకాలము గుర్తించకుండా దర్శపౌర్ణమ్యమావస్యలను కూడా గుర్తుపెట్టుకోకుండా, ఒక రాత్రులే గాక పగలుకూడా సంగమానికి ఎవరు దొరకొంటారో అట్టివారికి రాగము కలుగుట, కలుగకపోవుట, యేమున్నది? లెక్కాడొక్కా చూచుకొనకుండా యెంత కావలిస్తే అంతకే బ్యాంకు మీద చెక్కు వ్రాసే నిర్భాగ్యపు డిపాజిటరువలె అతడు అచిరకాలమునే నపుంసకత్వమునకు లోను కావలసి వస్తుందని అప్పుడతని. కెవ్వరును చెప్పు వారుండరు, చెప్పినా వారు వినరు అయినప్పటికి ఆసన్నమైన నపుంసకత్వము ప్రాప్తించిన తోడనే గోడలమీద, పత్రికలలోను, ఉండే నిర్భాగ్య నిరర్థకమైన ప్రకటనలుచూచి మోసపోయి, తినరాని మందులన్ని తిని, తాత్కాలిక ఉద్రేకమునకు లోబడి, స్థిరాస్తిని పోగొట్టుకొన్న దరిద్రునివలె నిరర్థకు లగుచున్నారు. అయితే యేమి చేయాలి? ఎవ్వరికైతే నెంతు అయిదారు సార్లకన్న ఎక్కువతడవులు కామేచ్ఛ కలుగుతుందో వారికి రోగమున్నదని గ్రహించాలి. గొర్రెలమందలో ఆకాలమునే కొన్ని గొర్రెలు ఎదైనయెడల గొర్రెల కాపరి రోగము వచ్చిందని గుర్తుపట్టి వాతలు వేస్తారు ఒకగొత్తికట్టిన తరువాత మాయినంతక మళ్ళీ కట్టితే దానికిన్ని అట్లనే వాతపెడతారు. మానవులు కామోద్రేకరోగమునకు లోనైన యెడల వారి దేహములో మాలిన్యము చేరిందనీ, అది జననేంద్రియములో చేరినదనీ, అక్కడది మదుగెత్తి గుంపుట్టిస్తోందనీ తప్పకుండా గుర్తించాలి. వెంటనే ఉద్రేకము కలిగించే పదార్థాలు తినుట మానివేయ్యాలి. అదివరకే నిలవ ఉన్న మాలిన్యాలు వెళ్ళిపోగొట్టేందుకు కటిస్నానము నీటిసీసా నీటిని త్రాగుటయు. చేయవలెను. దానితో సంగమేచ్ఛ సహజస్థితికి వచ్చును.

ఇట్లు సంగమేచ్ఛను సౌమ్యపరచుకొని దాంపత్య రథమును ఈడ్చిన యెడల అది ఒడుదుడుకులకు లోనుగాక, ఆ కాలములో విచ్ఛిన్నముగాక, చిరకాలము దృఢముగా నుండును. అమిత సంగమమునకు వేరొక కారణ మున్నూ ఉన్నది. ఎవరు తిండిపోతులుగా నుండుటయేగాక, పనిపాటలు లేకుండా ఉంటారో, యెవరు వ్యాయామము చేయకుండా ఉందురో; అట్టి వారియందు కూడా కామేచ్ఛ యెక్కువగును. పిరికితనముచేత ఒకమనిషి యెట్లు తిండిపోతుగా మారునో పనిలేని మనుష్యులుకూడా అట్లనే సంగ మమునకు సిద్ధపడతారు. అందువల్ల కూడా దేహశక్తులు నశించిపోవును. కనుక ఎవరు అతిమాత్ర సంగమమునకు లోనై నశించిపోవుటకు ఇష్ట పడరో వారు ఉద్రేకకరములైన ఆవా; మూనె; మిరియపుకాయలు; తెల్లపంచ దార; కాఫీ; టీ; కోకో; సారాయి; కల్లు; మాంసము; గ్రుడ్లు; చేపలు; చిన్నఉల్లి; నీరుల్లి; పొగాకు; ఇంగువ మొదలగు పదార్థములను తినరాదు.

మనము తిన్న ఆహారములో దేహముయొక్క నడకకు అవసర మైన భాగములు స్వీకరించబడును. శేషించిన భాగము వీర్యముగా మారును. మనసుతోనూ, పరిశ్రమచేయువారి మెదడునందునూ, కండర ములయందునూ, ఆహార సారములు వినియోగించబడుచుండును. మరిన్ని కదలిక వలన దేహమునందలి మాలిన్యములు బాగుగా వెలికి వేయబడు చుండుటవలన, అవి నిర్మలముగానూ; శక్తివంతముగానూ, యుండుటయే గాక, సంగమక్రియమందు దుర్వ్యయమైపోయే ఎంతో వీర్యము వాని యందు శక్తిగా నిక్షిప్తమగును. దానినే ఓజస్సందుము. సోమరిపోతులు వీర్యవంతులుగా నుండజాలరు. అందువల్లనే యొకచోట పనిలేకకూర్చుండు వారు బ్రహ్మచర్యము చేయవలెననుకుండే దానివల్ల వీర్యహానమున్నూ; మూర్ఛ; ఉన్మాదము మొదలగు దుర్భర వ్యాధులు గలుగుతవి. అందుకని దేహము శక్తివంతగా ఉంచుకో దలచినాడు: దీర్ఘకాలం జీవించవలచిన

వారూ; సంగమము యొక్క సంపూర్ణ సౌఖ్యము పొందదలచినవారూ; భార్యాభర్తల పరోక్షమునందు పవిత్రముగా నుండదలచినవారూ; విధిగా దేహపరిశ్రమా; మనఃపరిశ్రమా; చేయవలెననే తెలుస్తోంది. ఈ రెంటి లోనూ గూడా దేహపరిశ్రమమునకే ఎక్కువ ప్రాముఖ్యము ఈయవలసి యున్నది.

బంధుమృతిలోనూ; ధనక్షయమందునూ; మన స్సాందోళనముగా నున్నపుడునూ; రోగకాలముల యందునూ; దేహమునందునూ కాలము నందునూ విపర్యము లున్నపుడునూ; భార్యాభర్తలు సంప్రయోగము నెరప రాదు. ఋతుకాలమునందయిననూ అట్టి దినములు వదలుటయే శ్రేయస్కరమైనది.

———

21. స్త్రీ దౌష్ట్యము

1. నిజంగా జరిగింది. ఒక పెళ్ళికి వెళ్లాను. వరుని తండ్రి పూల పల్లకి వద్దంటాడు. భార్య పెట్టితీరాలంటుంది. భర్త చెప్పిచూశాడు. ఆమె వినలేదు. నేను పెట్టనే పెట్టనన్నాడు. ఆమె తన పెద్దకొడుకును పంపించి పల్లకి తెప్పించింది. బ్యాండుమేళం తెప్పించింది. బాణాసంచా తెప్పించింది. చివరకి అన్ని బిల్లులూ ఆయనే చెల్లించాడు, ఇది స్త్రీ దౌష్ట్య మంటారా? కాదంటారా? నేను కాదంటా. ఆమె చిన్నతనంలో ఎంతచిన్న తప్పుచేసినా ఆమె భర్తకు కోపం వచ్చేది. తిట్టేవాడు. అతనిని చూచినప్పుడల్లా ఆమెకు భయంకలిగేది. భయంచేత తిన్నగా చేద్దామనుకుంటూ తప్పు చేసేది. అతని మెప్పును పొందుదామనుకునేది. శ్రద్ధగా చేసినా మెచ్చుకునే వాడు కాదు, మెప్పులేకపోవుటచేత పనియందు ఆమెకు ఔదాసీన్యం కలిగింది.

ఔదాసీన్యానికి దెబ్బలు, శిక్ష. మొండి కేసింది. దెబ్బలు పనిచేయక పోవటంచేత ఆయన ఉపవాసాలు మొదలు పెట్టాడు. ఆవిడ ఆయనతో కొంతకాలం ఉపవాసాలుచేసి చివరకు చెయ్యలేక ఆయనకంటే ముందుగా భోజనము చేసేది. తనకంటే ముందుగా భోజనం చేసిందని దెప్పిపోసే వాడు. ఈ శిక్షలు చాలక కొంతకాలం ఆమెతో మాట్లాడే వాడుకాడు. ఆ రోజుల్లో వ్యభిచారం కూడా ఉండేదాయనకి. ఆ రోజుల్లో ఆమె మనస్సు దేహం ఎంత క్షోభించేవో! ఎవరికి తెలియదు. అంతరాంతరమున ప్రతిహింస చేయవలెనని ఆమె నిశ్చయించుకొని యుంటుంది. అతడు శక్తిమంతుడుగా నున్నంత వఱకూ ఆయన్నేమీ చేయలేకపోయింది. తల్లి బాధలు పెద్దకొడుకు కూడా చూస్తూ ఉండేవాడు. అతనికి ప్రాయం

వచ్చింది. అదపా తదపా తండ్రి తరపున భూములమీద మక్తాలు వసూలు చేయడం కూడా ప్రారంభించాడు. దబ్బుకు ఇబ్బందిలేదు. తండ్రి చేసే ఖర్చులు కొన్ని వద్దనేవాడు. తండ్రికి ఇష్టం లేని ఖర్చులు కొన్ని చేసేవాడు. తల్లీ కొడుకు ఏకమైనారు! తండ్రి ఔనంటే, కొడుకు కాదంటాడు. కొడుకు పాటకు తల్లి పల్లవి అంటుంది. ఆ యింట్లో ఉండటమే దుర్భర మనిపించింది ఆయనకి, కొడుకు అప్పుడప్పుడూ కొట్టడానికి కూడా సిద్ధమయినాడు.

చేతిలో దబ్బున్నదిగదా యని, ఒంట్లో బలముందిగదా యని తన ఆప్తులంతా తనచుట్టూ యున్నారుగదా యని, తల్లినీ తోడునీ వదలి పెట్టి తననే సర్వస్వంగా భావించి తనయందు చేరి తనకంటే ఎన్నోఏళ్ళ చిన్నపిల్ల చేసిన ప్రతి స్వల్ప నేరానికి హింసించే ప్రతి మగవాడూ తన ఉత్తర వయస్సులో ప్రతిహింస పొందక తప్పదని జ్ఞాపకముంచుకో గోరెదను. 2. ఒకాయన 5 - సంవత్సరములు దుర్భరవ్యాధితో బాధపడుచుండెను. పండ్లు బాగుగా తినిన యెడల ఆరోగము నయమగునని వైద్యులు చెప్పిరి. కాని ఆమె పండ్లకు దబ్బీయలేదు. బంధువులు చందా వేసికొని అతనిచే పండ్లు తినిపించిరి. బంధువులు చందా వేసికొన వలసిన స్థితిగా దతనిది. అతడు భాగ్యవంతుడు. దీనికేమంటారు? ఇది 'స్త్రీ' దౌష్ట్యము కాదంటారా? ఇది దౌష్ట్యము కాదని ఎవరనగలరు? సుఖమైన పుట్టింటినుంచి అత్తింటికి వచ్చిన క్రొత్తలో ఆమె ప్రతి పైసాకూ యిబ్బంది పడేది. గృహయజమానీయుండిన్ని కృతకమైన ఒక గౌరవాన్ని మనస్సులో పెట్టుకొని గాజులకీ, రెవికలకీ కూడా ఆమెను ఇబ్బంది పెట్టేవాడు. తన తమ్ములు అన్యాయం చేసి దబ్బు నిలవచేసుకుంటుండే కనిపెట్టలేక భాగాలు పంచుకుంటున్నప్పుడు తక్కువ ఆస్తి పంచుకున్నాడు ఈ సంగతులన్నీ ఆవిడకు

మనస్సులోనున్నవి గాబోలు, డబ్బుకొరకై ఆమె ఈరోజున గూడా స్వసు ఖాలను త్యాగం చేయగలదు. డబ్బంటే దేవుడామెకు. భర్త చనిపోయి 10 సంవత్సరాలైనా ఇప్పటికీ అంతే ఆమె అదియొక మానసిక ప్రవృత్తే గాని అందులో దౌష్ట్యమేమీ లేదు. డబ్బుకోసం ఇబ్బందిపడే రోజులలో ఆమెమనస్సుయొక్క అంతరాంతరం (Sub-Concious mind) లో ధనము కొఱకై ఎన్ని త్యాగాలైనా చేయవచ్చునని ఆమె స్థిరపరచుకొని యుంటుంది. సౌఖ్యం కొఱకుగానీ ఔదార్యంవల్లగానీ ఎవరయినా డబ్బు ఖర్చు పెట్టుకుంటుంటే ఆమె జాలి పడుతుంది, చీదరించుకుంటుంది.

3. ఒకాయనిట్లా వ్రాశాడు, "నేను ఆమెకు కావలసిన అన్ని కోర్కెలూ తీరుస్తాను. మాబంధువులను పిలవవద్దంటే మానుకున్నాను. ఆమె బంధువులనుపిలిచి ఏ వేడుక చేయమంటే ఆ వేడుక చేస్తున్నాము అయినప్పటికి ఆమె ఏదో సందుచూచుకుని నన్ను ఈసడిస్తూనూ దెప్పు తూనూ యుంటుంది. నామీదప్రేమలేదా అనుకుంటే నాసౌఖ్యంన్నీ కోరు తున్నట్లే కనబడుతుంది. అన్యాసక్తచిత్తా అంటే అదీ కనబడదు. మీ వ్యా సాల్లో పురుషుడినే నిందిస్తూ యుంటారు, మరి ఈ స్త్రీతో నేనిట్లా బాధ పడుతూ యున్నాను. ఇట్లా ఎందుకు జరుగుతుందో చెప్పగలరా" ప్రతి పురుషుడూ తన కామవాంఛ సహజ పరిమితిలో ఉందనుకుంటాడు. తనకు తక్కువ వాంఛ యున్నప్పుడు అది తన దోషమనుట కంటె తన స్త్రీకి కామవాంఛ ఎక్కువగా నున్నదని అనుకొనుటయే అతనికి ఇష్టము. తన కామవాంఛ ఎక్కువయినప్పుడు తన స్త్రీ అసమర్థురాలనుకొంటాడు. ఈ మానసిక ప్రవృత్తితో ప్రారంభించిన మానవుడు తన భార్య తనకు సంపూర్ణ కామసౌఖ్యాన్ని ఈయవలయునని కోరి ఆమెకు రవికలిస్తాడు, చీరలిస్తాడు. నగలు చేయించిపెడతాడు, సబ్బులూ, పిన్నులూ, స్నోలూ, వీటికి లోటులేకుండా చేస్తాడు. ఆమెకు దేహఆయాసమున్నూ కలుగ

నీయదు. వీటి నన్నిటినీ ఆమె సంపూర్ణానందంతో స్వీకరిస్తుంది. ప్రత్యుపకారము చేస్తుంది. కాని అతడు సంప్రయోగమునకు సిద్ధమయ్యేటప్పటికి ఆమె ఆడువిల్లివలె ఎదురు తిరుగుతుంది. ఆమెకు తెలియని ఏదో బాధ ఆమెను సంప్రయోగానికి విముఖురాలను చేస్తుంది. ఆ కారణం ఆమెకూ తెలియదు. ప్రసభమున ఆమె సంప్రయోగింపబడినదా, అతని కామె సంపూర్ణ తృప్తి నీయలేకపోతుంది. అతడనుకుంటాడుగదా, "నేనిన్ని విధాల కష్టపడి ఇన్ని సర్వసౌఖ్యాలు చేకూరుస్తున్నాను గదా! యీమె యిట్లా ఎదురు తిరుగుతుందేమి?" అని. సంపూర్ణ తృప్తి కలుగకపోవుట చేత అతనికి నరాల్లో ఒక విధమైనబాధ నిలిచిపోతుంది. ఆమె నరాల్లో వేడి పుట్టుతుంది. అతను "నేను నీకు కోరిన చీరలిచ్చాను, రవికలిచ్చాను నీయిష్టమొచ్చినట్లు నడుచుకున్నాను" అంటాడు. "నిన్న వంట్లో బాగోకపోయినా తన పోయినా మధ్యాహ్నం ఫలహారం చేసి పెట్టాను. పగలంతా శ్రమించుకొని అలసిపోయున్నా రాత్రి మీకాళ్లు పిసిగాను, ప్రొద్దున్నే మీ [illegible]తో బాధపడు దేమోనని తెల్లవారకట్టేలేచి పనిచేశా" నంటుంది ఆమె. అ[illegible]మగునని కదా" నిన్న నేను పకోడీలు చేయమంటే బజ్జీలు చేశావ్ మొన్న వంకాయ కూర వండమంటే బీరకాయపచ్చడి చేసి దారుపెట్టావు సున్ని కలపమంటే కందిపచ్చడి నూరావు. నేనంటే నీకు లెక్కలేదు" అని. ఆమె "నేను నల్లంచుచీర తెమ్మంటే ఎర్రంచుచీరతెచ్చావు. ఇంగ్లీషు సబ్బులు తెమ్మంటే నాటు సబ్బులు తెచ్చావు" అని ఏదో చెప్పుతుంది. ఇలాంటి స్వల్ప విషయాల్లో తగూలాడుకుంటూ యుంటారు. మాటకు మాట అనేద్దామనే కాని యీ మాటఅనకపోతే నష్టమేమన్నా యుందా అని ఎవ్వరూ ఆలోచించరు. తమకు సహనం లేక పోవటానికి కారణం కూడా ఏమిటో వారికి తెలియదు.

4. ఒక పురుషుడున్నాడు. తన స్త్రీకి సర్వసౌఖ్యాలూ చేకూరుస్తాడు. ఆమెకోరిన కోరికలన్నీ తీరుస్తాడు. ఆమె అతన్ని చంటిపిల్లాడి

కంటె కనాకష్టంగా చిదరిస్తుంది. అతనెంతో బాధపడుతాడు, కాని ఓర్పుకుంటాడు. గాబట్టే ఆమె యితనిమీద సవారీ చేస్తుంది ఇది స్త్రీ దౌష్ట్యం కాదంటారా? వేసగియెండలో నడచిన వచ్చిన బాటసారికి పంచపాత్రెడు మంచినీళ్ళిస్తే చాలా సంతోషిస్తాడు ఆప్యాయంగా త్రాగుతాడు. ఇంకో పంచపాత్రెడు మంచినీళ్ళు ఏదోవిధంగా త్రాగుతాడు. మూడో పంచపాత్ర నీళ్ళు పారబోస్తాడు. లేకపోతే వదివేస్తాడు నూరు బస్తాల ధాన్యం కావలనినప్పుడు నూటపది కనక యుండే ప్రతి బస్తాకు వెల తగ్గుతుంది. నూరు బస్తాలు కావలసినప్పుడు 90 బస్తాలు ధాన్యమేయుండే ప్రతి బస్తాకు ధర పెరుగుతుంది. ఇదిఆర్థికసూత్రం. కామ శాస్త్రంలో కూడా? ఈ ఆర్థిక శాస్త్రం అన్వయిస్తుంది. తన భార్యకు సంపూర్ణ కామవాంఛ కలిగేవఱకూ ఆమె ఆగలేరో వారు తమ వాంఛను చులకన అనగా చౌక చేసుకుంటు అయినంత స్త్రీ యొక్క కామ వాంఛను ఘనం చేస్తున్నారు. అనగా తూనా యుంటే ఒక చౌకయిన వస్తువుకు ఒక ప్రియమయిన వస్తువు తున్నదే వచ్చేటప్పటికి స్త్రీ బెట్టు చేస్తుంది. చవకయిన వస్తువునకు ప్రియమయిన వస్తువును సంపాదించుటకై అతడు నానా గడ్డి కరుస్తాడు. ఇందులో విపరీత మేముంది? కామవాంఛ కలిగే వఱకూ ఆగిన మొకం అతనికీ వైద్యము తప్పిపోతుందిగదా! ఇలాగే ఎంతోమంది స్త్రీలు కూడా తమ కామాల్ని చులకనచేసికొని పురుషులకు బానిసలయి తిరుగుతున్నారు. వారి కడుపులో నుండే దుఃఖము ఇతరులతో చెప్పుకొని చెప్పుకోకుండా కూడా అనుభవిస్తున్నారు. పురుషుడికి స్త్రీ లొంగియుండకపోతే ఆమెను దుష్టురాలంటాము. స్త్రీకి పురుషుడు అనుకూలుడుగా నుండకపోతేను ప్రతికూలుడుగా యున్నాగూడా అది పురుషుడి దౌష్ట్యం అనం. అన్నాగాని అది అతను లెక్క చేయడు.

5. ఒక స్త్రీకి కామవాంఛ ఎక్కువయితే, అది పురుషుడు తీర్చలేకపోతే, అది వ్యభిచారం చేసినా తప్పే. పురుషునింకోసారి వాంఛించినా

తప్పే. హిస్టీరియా వచ్చి ఏదయినా రోగంవస్తే దానికి మదవిచ్చి ఎక్కిం దిరా అంటారు. కనుక స్త్రీకి కామవాంఛ ఎక్కువయినా తప్పే. రెండు విధాలకూడా ఆమె దుష్టురాలే అవుతుంది. ఈ బాధలన్నీ తీర్చుకునేం దుకు కామశాస్త్రం నిరపాయమైన యుపాయాలను బోధిస్తుంది. శ్రద్ధగలి గితే అవి నేర్చుకుని సుఖపడొచ్చు.

స్త్రీలయందు దుష్టత్వము లేదని నేను చెప్పదలచుకో లేదు. అది పురుషులయందెంత యున్నదో స్త్రీలయందునూ అంతేయున్నది. ఎక్కువా లేదు. తక్కువాలేదు. పురుషులయందలి దౌష్ట్యము. ఆతనిధనానికీ, అధికారా నికి. బలగానికీ, బలానికీ తోడుపడి స్త్రీని హింసిస్తుంది. అవి లేనందున స్త్రీ దౌష్ట్యం "దరిద్రుని మనోరథమువలె" నోరు మూసుకొంటుంది. వీలు చిక్కితే ప్రతి హింసారూపములో ప్రత్యక్షము అవుతుంది. ఎప్పుడెప్పు డిట్టి ప్రతిహింస స్త్రీ చేయునో అప్పుడల్లా అది దౌష్ట్యమంటాము. స్త్రీకి పురుషునితో సమానమగు ఆస్తి, అధికారము ఉండి కలిసి యుండవలసి నచో, అప్పుడు ఎవరుదుష్టులో లెక్కకట్టటానికి వీలుంటుంది. అంతవఱకూ స్త్రీ దుష్టత్వము ప్రతిహింసారూపంగానే ఉంటుంది. పురుషుడు ధనాన్నీ, అధికారాన్నీ, బలాన్నీ, బలగాన్నీ. కలిగియుండి కూడా స్త్రీని మన్నించి గౌరవించినచో స్త్రీ యెంతో అనురాగముతో పతిని సేవిస్తూ ఉంటుంది. అప్పుడు పాతివ్రత్యాన్ని, ఆమె కెవరూ బోధింపనక్కరలేదు. యమ లోక భయము లేకుండానే ఆమె పతివ్రతగా ఉంటుంది.

స్త్రీ గాని పురుషుడు గాని తాను పురుషునివల్ల గాని స్త్రీవల్ల గాని యెంత సౌఖ్యం గుంజుకోగలను అని చూడక తాను తోడివారికి ఎంత ఇవ్వగలను. అని ప్రశ్నించుకున్నప్పుడున్నూ, అది యిద్దరికీ ఉన్న ప్పుడున్నూ, యెవరియందు దౌష్ట్యమున్నా నశించి పోతుంది.

——

22. కళలు

రసోదయము కానిదే సంప్రయోగము ప్రారంభింపరాదు. అందువలన సంప్రయోగమునందు సహాయ కారికా ఉండే స్నేహద్రవము లూరవు. దానివలన ఘర్షణ యెక్కువై నాడులు వేడియెక్కును. మరియును పురుషునకు భావప్రాప్తి (విస్సృష్టి. Orgasm) కలుగునప్పటికి స్త్రీకి భావప్రాప్తి కలుగదు. స్త్రీ దేహమునుండి భావప్రాప్తితోగాని వెలికి రాని జీవద్రవములు స్త్రీ దేహమునందేనిలచి ఆమె నాడులయందు తపనను కలిగించును పురుషున కామె దేహమునుండి సంక్రమింపదగిన జీవి ద్రవము సంక్రమింపనందువ అతనికి నీరసము గలుగును ఆమెకు పురుష సంపర్కము వలన సంక్రమింపవలని జీవద్రవములను. ఆమె భావ ప్రాప్తి అనంతరమునగాని స్వీకరింప వీలులేదు. ఎందువల్లననగా భావ ప్రాప్తితోగాని ఆమె దేహమునుండి జీవద్రవములు వెడలవు. అవి వెడలిన గాని పురుష జీవద్రవమును స్వీకరించుటకు తృష్ణ (Vacuum) ఆమెకు ఏర్పడదు, అది లేనిదే పురుష జీవద్రవము ఆమె దేహము లోనికి పీల్చ బడదు అందువలన రసోదయము కాని స్త్రీతో పురుషుడు సంప్రయోగ మారంభింపరాదు. రసోదయ చిహ్నములను గురించి మీరు ఇదివరకే చదివి యున్నారు కనుక రసోదయము అయినదీ లేనిదీ మీరు సులభముగా గ్రహింపగలరు. రసోదయముకాని స్త్రీని కరగించి రసోదయము కలిగించు ఉపాయములలో కళాస్థానమును కరగించుట ముఖ్యముగా పేర్కొనబడి యున్నది. రసోదయానికే. భావోదయమనీ. రాగోదయమనీ, మన గ్రంథాలలో వాడుక కద్దు.

బజారులలో దొరకే ప్రతి చౌకరకపు కామశాస్త్ర గ్రంథము లోనూ యీ కళాస్థాన ప్రశంసలున్నవి కాని వాని సంకేతము తెలిసిననే గాని వానిని గుర్తింప వీలులేదు కనుక వానిని గురించి యిచట నొకింత ప్రస్తావించెదను.

హరిహరభట్ట ప్రణీతంబైన రతిరహస్యమునం దిట్లున్నది.

శ్లో॥ కలాస్థానాని వక్ష్యామి కలాలక్షణ సిద్ధయే
శుక్లేతు దక్షిణాంగుష్ఠ మారభ్యారోహ ఈరితః. 1
అంగుష్ఠే పద గుల్ఫ జాను జఘనే నాభౌచ వక్షస్థ్సలే
కక్షే కంఠ కపోల దంత వసనే నేత్రాళికే మూర్ధని
శుక్లాశుక్ల విభాగతో మృగదృశా మంగే ష్వనంగస్థితిః
ఊర్ధ్వాధో ముఖతః కలాః ప్రతిదినం స్థానేషుగచ్ఛంత్యలం. 2

(1) పెద్దవ్రేలు. (2) పాదము. (3) పిక్క. (4) మోకాలు. (5) పిఱుదు, (6) బొడ్డు, (7) రొమ్ము లు, (8) చంక, (9) కంఠము, (10) చెక్కిళ్ళు. (11) దంతములు, (12) ముఖము (13) నేత్రములు, (14) నొసలు, (15) శిరస్సు ఇవి కళాస్థానములు.

ఋతుమతి అయినది మొదలు పదునాల్గు దినములు వరుసగా పాదాది శిరస్సువఱకు కళలు పైకిఎక్కుచు పోవును. అయితే రజస్వల అయిన మొదటి దినమున పెద్దవ్రేలు స్పృశించుటచే కళ కరిగి రాగో దయము కలుగును. ఇట్లే రెండుమూడు నాల్గుదినములలో వరుసగా పాదము, పిక్కలు, మోకాలు, కళాస్థానములుగా నుండును. అయి నప్పటికినీ ఋతుమతియైన మొదటి నాల్గుదినములలోను ఈ స్థానములను స్పృశించి కళలను రేపుటకు ప్రయత్నము చేయరాదు. మరిన్ని యీ రోజులు సంప్రయోగమునకు పనికిరావు. స్త్రీకి కలిగే రాగమున్నూ అధమాధమముగా ఉండును. మొదటి 11 దినములు స్త్రీకి కళలు నిండు

టకే పట్టును. అప్పుడికి స్త్రీకి ఒకవిధముగా కళలునిండి ఉండును. పద్మినీ జాతి స్త్రీలు కాక మిగిలిన జాతుల స్త్రీలలో తీవ్రముగా భావోదయము న్నూ కలుగును అందువల్ల 12, 13, 14, 15, 16, 17, 18, ఈ యేడు రోజులలోను కళలు వరుసగా ముఖము, నేత్రములు, నుదురు, శిరస్సు. ముఖము (అర్థాత్ పెదవులు) వీనియందుండును. చుంబనాదులచే ఆ ప్రదేశమునందలి కళలను రేపి రాగోదయము కలిగించుట సులభసాధ్యమై యుండును. మిగతా దినములలోగూడ యౌవనవంతులైన వారు స్త్రీల యందలి కళలను రేపి భావోదయమైన స్త్రీలను అనుభవించుట కలరు. దానికే యీ కళాశాస్త్రము పుట్టినది.

కళలను గూర్చి చెప్పిన అన్ని గ్రంథాలలోను శుక్లపక్షము, కృష్ణపక్షము అను ప్రశంస ఉన్నది. శుక్ల పక్షములో కళలు క్రింద నుండి, మీదికిపోవునని, కృష్ణపక్షములో మీదినుండి క్రిందకు దిగునని, చెప్పబడి ఉన్నది. అయితే ఆ శుక్లపక్షము, కృష్ణపక్షము చంద్రునితో సంబంధించినవికావు. ఎందువల్ల ననగా ఒక స్త్రీ చంద్రపూర్ణిమనాడు ఋతుమతి అయిన యెడల ఆమె కళ శిరస్సునందు ఉండవలని వచ్చును. అయితే. ఋతువుతో కళలన్ని దిగిపోవును కళ శిరస్సు దగ్గఱకు వచ్చుటకు పదునాల్గు దినములు పట్టును. ఆ స్త్రీకి కళ శిరస్సుకు వచ్చేటప్పుడికి చాంద్ర అమావాస్య వచ్చును. కనుక చాంద్ర పక్షములతో కళలంగలిని ముడిపెట్టుట చాలా అసంగతముగా నుండును. 'రతిరహస్యము' కూడా యిలాగే చెప్పింది.

శ్లో॥ రజోదర్శన మారభ్య. ఆపంచదశ వాసరమ్
శుక్లపక్ష ఇతి ఖ్యాతః, కృష్ణపక్ష స్తథేతరః, అందే

తే.। కరకు జనెడి దినం బాదిగాఁ బదేను
దినములను శుక్లపక్షమం చనుచు దెలియ

వలయు నవ్వలి పదియేను వాసరములు
కృష్ణపక్ష దినంబులం జెలుగదగును.

కనుక కళలను గూర్చి చేసిన ప్రశంసలో వచ్చే పక్షాలు చంద్రుని గూర్చి వచ్చు పక్షములు కావనియు. ఋతుకాలమునుండి లెక్కింపవలసిన దినాలే నని స్పష్టముగా తెలియుచున్నది. కనుక చవుకరకపు బజారు పుస్తకములుకొని దానిలో చెప్పపడు కళాస్థానముల స్పృశించి ఫలము గానక కామశాస్త్రమును నిందించవద్దని మనవి.

ఇంతే కాకుండాకళలయొక్క మార్గాలకుకూడా స్పష్టముగా చెప్ప బడియున్నవి. పద్మినీజాతి స్త్రీకి, శంఖినీజాతి స్త్రీకి, కళలు వారియొక్క ఎడమవైపునుండి పైకి ఎక్కి, కుడివైపుగా క్రిందకు దిగును. మిగతా రెండు జాతుల (చిత్తిని, హస్తిని) స్త్రీలకు కళలు కుడివైపుగా ఎక్కి యెడమవైపుగా దిగును. ఇంత స్పష్టముగా చెప్పియుండుటచేత మనము కళలను సులభముగా కనిపెట్టగలిగి ఉందుమని యెవరును భ్రమపడరాదు. ఏమంటే యిక్కడ స్త్రీ జాతుల పరామర్శ ఉన్నది. ఆయా జాతుల స్త్రీలను కనిపెట్టుట చాలా కష్టముగానుండును. ఒకే స్త్రీయందు రెండు మూడు జాతుల స్త్రీ లక్షణములును ఉండును. అయినప్పటికి ఒక విధముగా ఈ లోటును భర్తీ చేయవచ్చును. స్వభార్యతో సుఖపడదలచే పురుషునికి ఇది మరీ సులభము. ఎందువల్లనంటే ధర్మము, అర్థము, కాలముకూడా అతనికి అనుకూలముగానే ఉండును. అందువలన కావలసినంత అవ కాశము తీసికొని ఎడమవైపునకేకాకుండా కుడివైపునకు కూడాను అతడామె కళలత్తై వెతుకవచ్చును. చెక్కిలే కాకుండా దానికి సమీపముగా నుండు రెండుమూడు స్థలముల కూడా అతడు తడుమవచ్చును ఈ విధముగా స్త్రీని అతడు అనుభవింపవచ్చును.

ఇందుకుకూడా యింగితము తోడుకావలెను. ఏమాత్రమైన సుముఖత చూపని స్త్రీని కళలద్వారా కరగించ ప్రయత్నించుట నిద్రపోవువారికి చక్కిలిగింత పెట్టినట్లుండును. విముఖత చూపిన స్త్రీని కళద్వారా కరగింప ప్రయత్నించుట యేద్పే వారిని నవ్వించుటకు పెట్టు చక్కిలిగింతవలె బాధాకరముగాను పీడాకరముగాను ఉండును. ఈ సంగతులన్నీ మనసులో పెట్టుకొని మాత్రమే కళలజోలికిపోవలెగాని యే స్త్రీని, యే స్థితిలోనున్నా, యెవరు పడితేవారు. ఎక్కడపడితే అక్కడ ఎప్పుడుపడితే అప్పుడు స్పృశించి భావోదయము కల్గించగలమని యెవరును భ్రాంతిపడరాదు, ఇది ప్రణయ తంత్రమునకు ఉపాంగమే కాని ప్రధానముకాదు. యథోచితముగా దీనిని వాడినపుడు స్త్రీ పురుషులకుండే సుఖాన్ని ప్రీతిని వృద్ధిచేస్తుంది.

23. కళలను గరగించుట

కళలను కరగించుటకు దశసంస్కారములు పంచతంత్రములుసు శాస్త్రీయ మగు గ్రంథములందు పేర్కొనబడుచున్నవి. అందులో చాలా విషయములు దంపతులుగా ఉండేవారికి అనుభవములో నున్నవే. కాని అదే శాస్త్రముగా వ్రాసేటప్పుడు తెలియని వారికొఱకై యిచ్చుట వానిని తెలుపవలని వచ్చినది.

1. తాడనం. పేషణం చైవ దంత క్షత నఖానిచ
   చుంబనం చూషణం చైవ చాలనంచ వటక్కృతిః
   పంచాంగుళ పీడనంచ సంస్కారాదశ భావితాః.

   తాడనం అంటే చంటిపిల్లల చెంపమీద చీచీ అంటూ వేసే చెంప కాయ వంటిది. ఇందులో అట్టే చురుకు తగులుదుగాని ఆ చోటనుండే కళ జాగరిత మవుతుంది.

   ఇట్లే పాదములతో నొప్పి తగలకుండా తన్నుటయును తాడనమే అనిపించుకుంటుంది.

2. చుంబనము (ముద్దు) గొనిన తరువాత కంఠమున ఒక విధమైన ధ్వని కలుగుతుంది. దానికి పేషణ మని పేరు.
3. మునిపంట నొక్కుటకు దంతక్షతమని పేరు.
4. గోరులతో నొక్కుటకు నఖక్షతమని పేరు.
5. తన రెండు పెదవులు ముందుకు పోనిచ్చి ముద్దుగొనుట చుంబన మనబడును.

6 చూ ఊ ఊ అనేది పలుకుటలో ఎట్లు గాలిని బలముగా వదులుదుమో దానికి చూషణ మని పేరు.

7. శిరసుమీద వెంట్రుకలను కొనగోళ్ళ నిమురుట, దాంన మనబడును.

8. నాలకతో పుణుకుటకు వషట్కారమని పేరు.

9. ఐదు వ్రేళ్ళతో నిమురుట పంచాంగుళ మందురు.

10 పిసుకుటకు మర్దనమని పేరు.

పేడితం, కుట్టితం, క్లితం, నామితం, ఘట్టితం అనేవి అయిదున్నూ పంచతంత్రములు.

1 చక్కిలిగింత పెట్టినట్లు నాభివద్ద వ్రేళ్ళతో గిలిగింత పెట్టుటకు పేడితమని పేరు.

2. మధ్యవ్రేలు అనగా పెద్దవ్రేలు అనామికలతో మన్మథ మందిరమును త్రిప్పుట కుట్టిత మనబడును.

3 పాదములను గోళ్ళతో గోకుటకు క్లితమందురు.

4. తలవెంట్రుకలను పట్టి లాగుటకు నామిత మందురు.

5. గడ్డమును బతిమాలు వానివలె పట్టుకొనుటకు ఘట్టితమందురు: ఈ 15 పద్ధతులలోనూ, యేది యెచ్చట చేయదగునో దానిని గూడా శాస్త్రమే యిలా చెప్పింది.

ఊరువులు, హృదయము, పృష్టము, ఇవి తాడనస్థానములు, చెవులు, కంఠము ఇవి పేటన స్థానములు. కక్ష, ఉదరము, స్తనయుగము. కపోలములు, కంఠము, దంతక్షత స్థానములు. ఊరువులు-పిరుదులు-వక్షోరుహములు-కక్ష-కంఠము-భుజమూలము-గుల్భము-కపోలములు ఇవి

నఖక్షతస్థానములు. ఫాలతలము—అధరము - కపోలములు - కన్నులు- కంఠము - కుచయుగాగ్రము - భుజమూలము మొదలగు మృదువగు భాగములు చుంబన మాచరింపదగు స్థానములు. ముఖమునందు చూషణ మును పాదములను కేశములను చాలనమును చేయనగును. కంఠము, కుచా గ్రములు, కన్నులు, ముఖము, శీర్షము, ఇవి, వషట్కార స్థానములు. ఫాలము, శిరస్సు, భుజములు, కుచములమధ్యను, మోకాళ్ళు, పాదములు, పృష్ఠనితంబములు, పంచాంగుళ స్థానములు. కరము: పిక్కలు; ఊరువులు; పిరుదులు; కుచములు ఇవి పీడన స్థానములు. తెలిసినవారికి ఇవి సామాన్య విషయములేగాని ఎంతమందికి ఇవి శాస్త్రీయముగా తెలియును ? తెలియక పోబట్టే యెంతోమంది దంపతులలో వైముఖ్యము చెలరేగుచున్నది. సమరతి వలన లభింపవలసిన శారీరక బలమును: మనోల్లాసమును దంపతులకు లభించుటలేదు. ఎంతోమందికి రతివలన నిస్సత్తువ కలుగుతుందనే భ్రాంతికి ఇదేమూలముగా ఉంటున్నది. అన్నము తినుటవలన ఎట్లు బలము చేకూరుచున్నదో నిద్రవలన నెట్లు బడలిక తీరి దేహశక్తి మనోల్లాసము గలుగుచున్నదో, యుక్తముగా చేయబడిన సంప్రయోగమువలన ఆ విధ ముగానే బలమును. ఉల్లాసమును కలుగును. ఎవరికి సంప్రయోగము వలన బలమును, ఉల్లాసమును గలుగదో వారు సంప్రయోగమును మిత ముగా చేయలేదనిగాని, యుక్తముగా చేయలేదనిగాని, యర్థము. వాత్స్యా యనుడు ఇలా చెప్పియున్నాడు.

"ఆహార సధర్మాణోహి కామః" అని

అందువల్లనే ఆహారము తినునప్పుడు ఎట్లు ప్రీత్యానందములు కలుగుచున్నవో అట్లే రతివలనగూడ గలుగవలయును. అట్లు సమరతిలోనే కలుగును. దీనిని భావప్రాప్తి అని కూడా అంటారు. భావప్రాప్తి కలుగని స్త్రీ దేహమునుండి వెడలవలసిన ద్రవములు వెడలనందున ఆమె బాధ

పడుతూ ఉంటుంది. దీనిని సంధుక్ష్యతావస్థ యందురు. ఏమో మునిగి పోయి నట్లామె చేతులను విదల్చును. సంప్రయోగమునుండి విరమింప దలంచిన భర్తను విరమింపకుండ చేష్టలచేతను, వాక్కుచేతను నివారిస్తుంది. పిదప విరమించిన భర్తను అసహ్యించుకుంటుంది. పీడ పొందుతుంది. మరియును ఆమె దేహమునుండి తనకు లభింపవలసిన సారభూతమగు జీవద్రవము తనకు లభింపకుందునను, తన దేహసారభూతమగు ద్రవము వెడలిపోవుటవలనను అతనికి నిస్సత్తువ, కాళ్లతీత, కండ్లమంటలు, తల తిరుగుట మొదలగునవి లభించును. ఆమె దేహములో నుండక విడిపడిన ద్రవము దేహానికి పనికిరాదు దేహములోనుండి వెడలనందున నాడులను ఉడికెత్తిస్తూ ఉంటుంది. ఎక్కడలేని చికాకు కాళ్లతీత, నిస్సత్తువ కండ్ల మంటలు, వెన్నులోపోట్లు, శ్వేతకుసుమాది వ్యాధులు కలుగుతవి. అందు వలన స్త్రీని రంజింపజేసే విధానములు ఇంత స్పష్టముగాను వివరంగాను వ్రాయవలసివచ్చింది.

---

24. రతిభేదములు

పూర్వ గ్రంథములయందు రతియొక్క భేదములు మూడు విధములుగా వర్గీకరించియున్నారు. మొదటి వర్గీకరణములో స్త్రీ పురుషుల యొక్క జననేంద్రియముల పరిమాణము ప్రధానముగా తీసికొనబడినది. పురుషావయవము యొక్క పొడవునుబట్టి పురుషులు పేర్కొనబడిరి. అతి దీర్ఘమైన పురుషావయవముగల పురుషులను అశ్వజాతి పురుషులుగాను, మిక్కిలి చిన్న పురుషావయవము గలవారిని శశజాతి పురుషులుగాను, మధ్యమ పరిమాణముగల అవయవముగల వారిని వృషజాతి పురుషులుగాను పేర్కొన్నారు, వాత్స్యాయన సూత్రముగూడా 'శశోవృషోఽశ్వ ఇతిలింగతో నాయకవిశేషాః'. అని చెప్పుచున్నది. ఇట్లే యోనియొక్క లోతునుబట్టి స్త్రీలు కూడా మృగీ, బడబా, హస్తినీ, అనే పేర్లతో పిలువబడుచున్నారు. మృగజాతి స్త్రీకి అందరికన్నను లోతుతక్కువ అవయవముండును. బడబా జాతి స్త్రీకి మధ్యమపరిమితిగల అవయవముండును. హస్తినీజాతి స్త్రీకి మిక్కిలి లోతైన జననేంద్రియ ముండును. వీనియొక్క పరిమితులనుగూడ ప్రాచీనులు చెప్పినారు. శశ, వృష, అశ్వజాతి పురుషులకు (లేపనము కలిగినపుడు) క్రమముగా ఆరు, తొమ్మిది, పండ్రెండు అంగుళముల పరిమితికల పురుషావయవముండును. అట్లే స్త్రీలలో మృగీ, బడబా, హస్తినీజాతి స్త్రీలకు వరుసగా ఆరు, తొమ్మిది, పండ్రెండు అంగుళముల లోతుగల జననేంద్రియముండును. అగుటవలన.

శశజాతి పురుషునకును మృగీజాతి స్త్రీకిని, వృషజాతి పురుషునకును బడబాజాతి స్త్రీకిని, అట్లే అశ్వజాతి పురుషునకును హస్తినీజాతి స్త్రీకిని జతకలసినపుడు సమరతి కలుగును.

వృషజాతి పురుషునకును మృగజాతి స్త్రీకిని, అశ్వజాతి పురుషునకును బడబాజాతి స్త్రీకిని, జంట కలిసినయెడల అవి ఉన్నత రతములగును. అట్లే, శశజాతి పురుషునకును బడబాజాతి స్త్రీకిని, వృషజాతి పురుషునకును హస్తినీజాతి స్త్రీకిని జత కలిసినయెడల నీచరతములగును మిక్కిలి విరుద్ధ పరిమాణములు గల అశ్వజాతి పురుషునకు మృగీజాతి స్త్రీతో జత కలిసినపుడు ఉన్నతతరరత మగును శశజాతి పురుషునకును హస్తినీజాతి స్త్రీకిని జత కలిసినపుడు నీచతరరత మగును. ఇందులో మొదట పేర్కొనిన మూడు రకముల సమరతులు అత్యంత సుఖప్రదములు. తరువాత పేర్కొనిన రెండు ఉన్నత రతములును, రెండు నీచ రతములును ఇవి మధ్యమ తరగతికి చెందును. అనగా ప్రయత్నముచేత సర్దుబాటు చేసికొని సుఖమును అనుభవింప వీలగును. అందునను ఉన్నత రతములు రెంటను ఉత్ఫుల్లకము, మర్కటకము, ధేనుకాదులగు బంధములతో స్త్రీ పురుషులు సుఖమును పొందవచ్చును. నీచరతములందు సంవృతొరువు మొదలగు బంధముల ద్వారా యోనిని ఎంత సంకోచపరచినను సమరతముతోడి సమానమైన సుఖము ఇందు కలుగదు. అందువలన ఉన్నతరతమునందు స్త్రీకి అత్యంత పీడనము కలిగిసౌఖ్యము మృగ్యమగుటయే గాక పురుషావయవము, గర్భాశయమునకు అందియుండు అంత్రవేష్టనమును చీల్చివేయుటచే ప్రాణాపాయముగూడా సంభవింపవచ్చును. కనుక ఇది చాలా నికృష్టమైన రతిభేదము.

ప్రాణాపాయము సంభవించదుగాని నీచతరరతము స్త్రీ పురుషులలో నెవ్వరికిని సుఖమివ్వదు. కోరిక తీరదు.

ఇక రెండవవిధమైన వర్గీకరణమునకు వత్తము. స్త్రీ పురుషులిద్దఱును సంప్రయోగ కాలమునందు పొందే ప్రీతినిబట్టి మందవేగులని, మధ్యమవేగులని, చండవేగులని మూడు విధములుగా నుందురు. మంద

వేగుల లక్షణములు ఇట్లు పేర్కొనబడినవి. సంప్రయోగకాలమునందు ఎవరికి ఇచ్ఛ స్వల్పముగా నుండునో, వీర్యముకూడా స్వల్పముగానే ఉండునో, సంభోగ వ్యాపారముకూడా మందముగానే ఉండునో, వారు మందవేగు లనబడుదురు. సంప్రయోగకాలమున ప్రీతి మధ్యముగా ఎవరికుండునో, వీర్యముకూడా మధ్యముగానే ఉండి సంప్రయోగమును అన్యూనాధికముగా చేయగలిగిన యెడల వారు మధ్యమవేగు అనబడుదురు. ఇట్లే అత్యధికమైన రతియందలి ప్రీతియు, అమితమైన వీర్యమును, అమితమగు సంప్రయోగ శక్తియు గలవారు చండవేగులగుదురు. వెనుకటి వలెనే యిందుగూడా ఒకటి స్త్రీపురుషు లిద్దఱును మందవేగులైనపుడు- రెండు-ఇద్దఱు మధ్యవేగులైనపుడును, మూడు-ఇట్లే యిద్దఱును చండవేగు లైనపుడును చేయు రతము సమతర మనబడును. వెనుక చెప్పినట్లు మందవేగ పురుషునకును మధ్యమవేగ స్త్రీకిని; మధ్యమవేగ పురుషునకును, చండవేగ స్త్రీకిని, జతలు కలసినపుడు ఉచ్ఛరతము అనిపించుకొనును. అట్లే మధ్యమ వేగముగల పురుషునకును, మందవేగముగల స్త్రీకిని; చండవేగముగల పురుషునకును, మందవేగముగల స్త్రీకిని జత కలసినపుడు నీచతర మనిపించుకొనును.

అత్యంతవిరుద్ధ స్వభావముగల మందవేగ స్త్రీకి చండవేగము గల పురుషునితో జతకలసినపుడు అది నీచతరరత మనిపించుకొనును. ఇట్లే మందవేగముగల పురుషునకును, చండవేగముగల స్త్రీకిని జత కలసినపుడు అది ఉచ్ఛతరరత మనిపించుకొనును. ఇందులో ఉచ్ఛతరరతమునందు స్త్రీకి భావప్రాప్తి కలిగిన తరువాత పురుషుడు కొంత కాలము మృదువుగా సంప్రయోగమును నెరపి, తానుకూడా భావప్రాప్తిని పొందవచ్చును. నీచతర రతమునందు పురుషునకు విసృష్టి త్వరగా అగునుగాన స్త్రీకి ఆ రతివలన ఎట్టి సౌఖ్యమును కలుగదు.

స్త్రీ పురుషులు సంప్రయోగము చేయునపుడు ఆరంభమునుండి భావప్రాప్తి వఱకును, అనగా విసృష్టివఱకు పట్టే కాలమునుబట్టి స్త్రీ పురుషులు మూడు తెరలుగా విభజింపబడ్డారు. వారెవరనగా :—

(1) శీఘ్రకాల స్త్రీ (2) శీఘ్రకాల పురుషుడు	1	సమరతములు
(1) మధ్యకాల స్త్రీ (2) మధ్యకాల పురుషుడు	2	
(1) చిరకాల స్త్రీ (2) చిరకాల పురుషుడు	3	
(1) శీఘ్రకాల స్త్రీ (2) మధ్యకాల పురుషుడు	1	ఉన్నత రతములు
(1) మధ్యకాల స్త్రీ (2) చిరకాల పురుషుడు	2	
(1) శీఘ్రకాల పురుషుడు (2) మధ్యకాల స్త్రీ	1	నీచరతములు
(1) మధ్యకాల పురుషుడు (2) చిరకాల స్త్రీ	2	
(1) శీఘ్రకాల స్త్రీ (2) చిరకాల పురుషుడు	ఉన్నతతరరతము	
(1) శీఘ్రకాల పురుషుడు (2) చిరకాల స్త్రీ	నీచతరరతము	

ఈ విధముగా తొమ్మిది రకముల స్త్రీలు, తొమ్మిది రకముల పురుషులు, కలరు. వీరిలో అన్యోన్యముగా జరిగే సంప్రయోగమందు సమాన సుఖము కల్గుటకు అవలంభింపవలసిన విధులకు రతి సామరస్య విధానము లని పేరు. వాత్స్యాయనుడు తన కామ సూత్రములో రెండవది అగు సాంప్రయోగి కాధికరణమునందు దీనిని గూర్చియే వ్రాసెను. —

25. యంత్ర సామరస్యము

వెనుక ప్రకరణము చదివినవారికి స్త్రీ పురుషులు సంప్రయోగకాలమునకు మూడు విధములైన ఒద్దికలు కుదుర్చుకొనవలెనని తెలుచున్నది.

1. యంత్రసంబంధమైన ఒద్దిక - అనగా స్త్రీ అవయవములో పురుషావయవము ప్రవేశించినపుడు, అది యోనియొక్క అన్ని వైపులను సమముగా అనునట్లు శయనించుట.

2. వేగసంబంధమైన ఒద్దిక - అనగా స్త్రీ పురుషావయవములు కలుప వలయు నను ఇచ్ఛ (రాగము కలుగుటకు ఉండే ఆతురత, దీనిని సామరస్యమునకు తెచ్చుటకు వేగసంబంధమైన ఒద్దిక యందురు.)

3. కాలసంబంధమైన ఒద్దిక-అనగా భావప్రాప్తికి పట్టే కాలమునకు సంబంధించిన ఒద్దిక. ఈ ప్రకరణమున యంత్ర సంబంధమైన ఒద్దికను గూర్చియే చెపుతాను. ఏ స్త్రీ యోని లోతు ఉండునో, అదివెడల్పుగా కూడా ఉంటుందని శాస్త్రముయొక్క నమ్మకము. అలాగే పొడవుగా నుండే పురుషావయవము లావుగా ఉంటునని ఆ శాస్త్రమే చెప్పును అందువల్ల సమరతములు మూటియందు స్త్రీ పురుషులు అన్యోన్యముగా ఏమియు ప్రయత్నము చేయకుండానే ఒద్దిక కుదురును.

ఉన్నతరతములు రెంటియందును స్త్రీయొక్క జననేంద్రియము ఇరుకుగానుండును. కనుక స్త్రీ మోకాళ్ళను దూరముగా నుంచి పరుండిన యెడల వీలుగ నుండును. దీనికి సంవిశమని పేరు. ఇట్లే బోర్లపడుకొని మోకాళ్ళను రెంటిని దగ్గరకు చేర్చి పాదములు దూరముగా నుండిన స్త్రీ

జననేంద్రియము సంకోచము పొందును. దీనికి అవహ్రాసమని పేరు. మృగ జాతి స్త్రీ వృషజాతి పురుషునితో గాని, అశ్వజాతి పురుషునితోగాని, కలియునపుడు సంవిశము నవలంబింపవలెను. అట్లే బడబాజాతి స్త్రీ, అశ్వ జాతి పురుషునితో కలియునపుడు అవలంబింపవలెను. బడబాజాతి స్త్రీ శశ జాతి పురుషునితోను, హస్తినీ శశజాతి పురుషునితోగాని, వృషజాతి పురుషునితోగాని. కలియునపుడు అవహ్రాసము నవలంబింపవలెను. దీనినే బంధవిశేషముచేత కూడా చేయవచ్చును. మృగజాతి స్త్రీ, వృషజాతి పురుషునితోగాని, అశ్వజాతి పురుషునితోగాని' కలియవలసినపుడు (1) ఉత్ఫుల్లకము (2) విజృంభితకము (3) ఇంద్రాణికము అనే మూడు బంధములు చెప్పబడినవి. దీనివలన స్త్రీ యొక్క యోని వ్యాకోచము పొందును గాన పీడన నొందక పురుషాంగమునకు అన్ని వైపులను సమానముగా సరిపోయిన ఒత్తిడికలిగి సౌఖ్యముకలుగును.

(1) ఉత్ఫుల్లకమి ఇట్లు వర్ణింపబడినది:- 'శిరో వినాత్యోర్ధ్వ జఘన ముత్ఫుల్లకమ్' మంచముమీద వెల్లకిల పరున్న స్త్రీ తల పల్లమున నుంచి పిరుదల క్రింద దిండును ఉంచుకొని మోకాళ్ళను దూరము చేసి పరున్న యెడల ఉత్ఫుల్లక మగును. స్త్రీ యోనియందు ప్రవేశించిన పురుషావయవమునకు ఒత్తిడి యెక్కువైన యెడల పురుషుడు గాని స్త్రీ గాని వేరు వేరు ప్రక్కలను ఒత్తుకొనవలయును. స్త్రీయోని బాగుగా ద్రవించు వరకే అవసరమగును. తరువాత అవసరము ఉండదు.

(2) విజృంభితకము:- ఇట్లు వర్ణింపబడినది.

పై వలెనే వెల్లకిలా మంచము మీద పరున్న స్త్రీ తన రెండు పాదములను చేర్చి మోకాళ్ళను బాగుగా దూరముగా నుంచును.

(8) ఇంద్రాణికము:- ఇది ప్రారంభకులు చేయతగినదికాదు. అభ్యాస పాటవము వలననే యిది సాధ్యమగును కనుక వదలి వేయ

బడినది. కావలసినవారు మూలగ్రంథము చూచుకొనవలెను. అయితే ఉన్నతతర రతమునందు సహితము ఈ బంధము లుపయోగించును గాన శాస్త్రమునందు దీనికి ఎక్కువ ప్రఖ్యాతి గలదు. ఇది ఇంద్రుని రాణియైన శచీదేవి కనిపెట్టినది. గాన ఇంద్రాణిక మను పేరం బరగుచున్నది.

శశజాతి పురుషునితో కలయదలచినప్పుడు బడబాజాతి స్త్రీయును హస్తినీజాతి స్త్రీయును, వృషజాతి పురుషునితో కలియదలచిన హస్తినీ జాతి స్త్రీయును అవలంబింపవలసినవి. (1) సంపుటకము (2) పీడితకము (3) వేష్టితకము, (4) బాడబకమనే నాలుగు బంధములు పేర్కొనబడినవి. ఈ బంధముల వలన యోని అత్యంత సంకోచము నొందును.

1. సంపుటక బంధ మిట్లు వర్ణింపబడినది :-

స్త్రీ పురుషులిద్దరును ఒకరి కొకరు అభిముఖముగా శిరస్సు శిరస్సు, రొమ్ము రొమ్ము, తొడలు తొడలు, పాదములు పాదములు వంపు లేకుండా సరళముగా ఆనించి చేయు రతికి సంపుటమని పేరు. (1) ఇది ఒకరు వెల్లకిల పరుండగా రెండవవారు మీదుగా నుండి చేయవచ్చును. (2) ఇట్లే ప్రక్కలకు తిరిగి యున్నప్పుడును చేయవచ్చును. ఇందు మొదటిదే ఉత్తానసంపుటక మనియు, రెండవది పార్శ్వ సంపుటకమనియు, గ్రంథములో గలదు.

2. పీడితక మిట్లు వర్ణింపబడినది :-

సంపుటక బంధమందున్న స్త్రీ తన రెండు తొడలను ఒక దానిపై నొకటి చేర్చిన యెడల పురుషావయవమునకు ఇంకను ఎక్కువ పీడన గలుగును. గాన దీనికి పీడితక మనే పేరు గలిగినది.

3. వేష్టితకము :-

సంపుటక బంధకములో స్త్రీ తొడలు కలిసియుండును. ఆ బంధనమునే యింకను కొంచెము ప్రస్తరించిన పీడితకమైనది. ఇప్పుడు పీడితకమును ఇంకను ప్రస్తరించుచున్నారు. పీడితకమునందు కుడి తొడమీద ఎడమ తొడగాని, ఎడమ తొడమీద కుడితొడగాని ఆనింపబడినవి ఇప్పుడు ఎడమ తొడమీదుగా కుడికాలును ఎడమవైపునకు ఇంకను పోదగినదూరము పోనిచ్చినయెడల యోని ఇంకను సంకోచము నొందును. ఇట్లే కుడితొడ మీదుగా ఎడమ కాలును కుడివైపునకు పోనిచ్చిన యెడలను వేష్టితకమనే బంధమగును. ఇది హస్తినీజాతి స్త్రీ, శశజాతి పురుషునితో కలియుటకుకూడ బాగుగా నుపయోగించును. ఇందు యోని అత్యంతము అవహ్రాసము (చిన్నది నగును) నొందును గాన పురుషావయవమునకు అన్ని వైపులను సరిపోయినంత బిత్తిడి కలిగి స్త్రీ పురుషుల కిద్దరకును సంపూర్ణ సౌఖ్యము నీయ గలిగియుండును.

4. బాడబకము :-

మలమోచన కాలమున ఆసనమునందలి మూలాధార కండరములు మన యిష్టానుసారము వ్యాకోచము నొంది, అక్కరలేనప్పుడు సంకోచము నొందును. అట్లే యోని ముఖమున సంకోచనియనే పేరు గలనాడి గలదు. దీనిని స్పిన్‌చ్‌టర్ వేజినీ (Spinchter Vaginee) అనెదరు. ఇదియును అభ్యాసవశమున స్త్రీ స్వాధీనము చేసుకొనవచ్చును. ఆసనము ఎట్లు వ్యాకోచము నొందవలసినప్పుడు క్రింద ఒత్తుదుమో, సంకోచము నొందవలసినప్పుడు పైకి లాగుకొందుమో అలాగే స్త్రీ తన యోనిని, తన నాభి వంకకు ఆకర్షించుకొనినయెడల యోని సంకోచము నొందును. ఇది చేత అయిన స్త్రీ ఉత్తానముగా గాని, పార్శ్వముగా గాని యీ విధమైన సంప్రయోగముచేత అశ్వజాతి పురుషునైనను సుఖపెట్ట గలిగియుండును. ఇది-

ప్రాయికముగా ఆంధ్ర స్త్రీలయందుగలదని బాభ్రవీయులు వ్రాసియున్నారు. ఇప్పుడిది తెలుగు దేశములో నిజముగా ఎందరికి తెలియునో అని ఆది నారాయణశాస్త్రిగారు సంశయించినారు. కాని యిప్పటికీ యీ విద్య ఆంధ్ర స్త్రీలలో స్వాభావికముగానే కలదని మనవి.

ఇంతవఱకు చెప్పబడిన 1. ఉత్ఫుల్లకము, 2. విజృంభితకము, 3. ఇంద్రాణికము, 4. సంపుటకము, 5. పీడితకము, 6. వేష్టితకము, 7. బాడబకము అనే ఏడు బంధనములు బాభ్రవీయులచే చెప్పబడినవి.

ఇవేకాక సువర్ణనాభుడను ఇంకొక యాచార్యుఁడు 1. భుగ్నకము, 2. జృంభితకము, 3. ఉత్పీడితకము, 4. అర్థపీడితకము, 5. వేణుదారితకము, 6. శూలాచితకము, 7. కార్కటికము, 8. పీడితకము, 9. పద్మాసనకము అనే తొమ్మిది బంధములను చెప్పియున్నాడు. అవి యన్నియు దాదాపు ఎక్కువ శ్రమకరములును, అభ్యాస సాధ్యములును అయి యున్నవి. అయినను పాఠకులకు తెలియుటకు వాని వర్ణన క్రింద వ్రాయబడుచున్నవి ప్రారంభకులు వీనికొఱకై సాహసము చేయవద్దనియే మా సలహా. దంపతులు అన్యోన్యము మనస్సు కలుపుకొని అభ్యాసము చేసికొనవలసినవి. ఒకసారితో బట్టుబడవు. కనుక మెలకువతో మెలగ వలయునని మనవి.

1. భుగ్నకము:- హస్తినీజాతి స్త్రీయును. బడబాజాతి స్త్రీయును యోని సంకోచనమునకు దీని నవలంబింతురు. స్త్రీ వెల్లకిల పరుండును. రెండు తొడలనుచేర్చి మోకాళ్ళను పైకెత్తును. పాదములు ఆమె పిరుదల కాని యుండును. పురుషు డామె తొడల పిక్కలమధ్య చేతులను పోనిచ్చి ఆమె మోకాళ్ళు తన రొమ్ముల కానునట్లు కౌగలించుకొని చేయురతికి భుగ్నకమని పేరు. చిన్న పిల్లలను ఆడించుటకు పెద్దవాండ్రు 'ఉయ్యాలోయి జంపాలా' అని పిల్లను కాళ్ళమీద నుంచుకొని ఆడింతురు పెద్దవారి

వలె స్త్రీ యుండగా పురుషుడు శిశువుండేచోట ఉండి చేసే సంప్రయోగము భుగ్నక మందురు.

2. జృంభితకము :- ఇందుగూడ అవహ్రాసమే ప్రయోజనము. బడబా, హస్తినిజాతి స్త్రీలు తక్కువ తరగతి అనగా శశ, వృషజాతి పురుషులను తృప్తిపరచుటకు ఇది యుపయోగించును. ఇందు స్త్రీ వెల్లకిల వెనకటివలెను మోకాళ్లు పైకిలేపి పరుండును పురుషుడామె మోకాళ్ళను తన రెండు భుజములమీద ఉంచుకొని కూర్చుండి రతి సలుపును. దీనికి విజృంభితకమని పేరు. దీనికే పీడితమనియు, ఉరస్పురణమనియు పేర్లు గలవు.

3. ఉత్పీడితకము:-ఇదియును యోని సంకోచముకొఱకే. మిగిలిన వివరములు జృంభితకమునకు వలెనే కాని యిందు పురుషుడు కూర్చుండగా స్త్రీ పైకి వ్రాలును. ఇందువలన స్త్రీ పురుషుల దేహము బాగుగా పీడింపబడును. అందువలన దీనికి ఉత్పీడితకమని పేరు. దీనివలన రెండవదగు జృంభితకమునకన్న బాధ యెక్కువయే గాని ప్రయోజన మెక్కువలేదు.

4. అర్ధపీడితకము:- ఇదియును అవహ్రాస ప్రక్రియయే. ఇందు స్త్రీ ఒక కాలిని చాపి యుంచును. ఒక మోకాలును మాత్రమే పైకిలేపును. మిగతా వివరములు ఉత్పీడితకమునకు వలెనే. ఇది శ్రమకరమైనది. అధికమైన ప్రయోజనమేమిన్ని లేదు.

5. వేణుదారితకము:-అవహ్రాసమే ప్రయోజనము అర్ధపీడితకము సంగమాంతము వఱకు ఉండే బంధనము వేణు దారితకమునందు ప్రతి నిమేషమునను చాపిన కాలు లేపుటయు లేపినకాలు చాపుటయును జరుగును. మరియును ఆదివఱకు చాపిన కాలు పురుషుని స్కంధము మీద నుంచుటయు, ఆదివఱకు నాయకుని భుజస్కంధము మీద నుంచి కాలు తిరిగి

[illegible]

౬. [illegible]

౭. [illegible]

౮. [illegible] (Pressure [illegible]

౯. [illegible]

ముడిచి దాచి యుండును. దీనికి పద్మాసనకమని పేరు. ఇదియును సంవిశము చేయవలసిన సంప్రయోగములందు సుఖముగా నుండును.

ఇంకను అనేకమైన చిత్రవిచిత్రములగు బంధములు గ్రంథములలో కలవుగాని వాని ప్రయోజనము చమత్కార మాత్రమే. సువర్ణనాభుడు చెప్పిన 9 బంధకములలో గూడ భుగ్నకము, పద్మాసనకము మాత్రమే సుఖప్రదముగా అవలంబింపదగినవి.

—+—

26. వేగసామరస్యము

చిన్నతనముననే ధాతునష్టముచే బాధపడని యువకునకు సాధారణముగా విశేష ప్రయత్నము లేకయే రాగోదయ మగును. స్త్రీ కట్లుకాదు. ఋతుధర్మము ఆమెకుతోడు కావలయును. లేదా కామదోహదము వలననైన కావలెను. వెనుకటి ప్రకరణములలో దశ సంస్కారములను, పంచ తంత్రములను గురించి వివరించి యున్నాను. మరియు ప్రేమపూరితమైన ఆలింగనమువలన సయితము రసోదయమగును.

ఈ ఆలింగనములు పన్నెండు విధములు. అదవఅకు బాగుగా పరిచయములేని భార్యాభర్తలు మొదటిసారి కలిసినప్పుడు చేయు ఆలింగనములు 4. బాగుగా పరిచయము కలిగిన తరువాత చేయునవి 4. గాఢాలింగనములు 4. క్రొత్తవారిచే నాచరింపబడు నాలుగు ఆలింగనములు ఇవి;

1. స్పృష్టకము:- ఇందు భార్యాభర్తలు నూతనులు. అందువలన ఏదో యధాలాభముగా కలిగినట్లు నటించుచు, ఒకరినొకరు అభిముఖముగా పోవునప్పుడు స్పృశించుటకు స్పృష్టకము అని పేరు.

2. కూర్చున్నట్టిగాని, నిలిచియున్నట్టిగాని స్త్రీని పురుషుడుగాని, పురుషుని స్త్రీగాని, యేకాంతమున స్తనముతో గట్టిగా తాకినచో దానికి విరుద్ధమని పేరు. అప్పుడప్పుడే కొద్దిగా కొద్దిగా పరిచయ మేర్పడుచున్న వారి కివి పనికివచ్చును. మూలగ్రంథమున 'అనతి ప్రవృత్తసంభాషణయోః' అన్నారు.

3. చీకటిలోగాని యేకాంతమునగాని ఒకరి నొక రెక్కువ కాలము రుద్దుకొనుటకు ఉద్ఘర్షణాలింగన మని పేరు.

4. ఒక గోడకో స్తంభానికో ఆనించి తమ దేహముతో ఒత్తుటకు పీడితకాలింగనము అని పేరు. ఇవి బాగుగా పరిచయము గలవారు చేసికొనదగిన ఆలింగనములు.

ఆసగత పరస్పరాకారులైనవారు. ఒకరినొకరు బాగుగా అర్థము చేసికొని, కావలెనని చేయు ఆలింగనములు నాలుగు. ఇవి రాగోదయమైన వారియందు చేయునవి. ఇందు రెండు స్త్రీ చేయునవి. రెండు పురుషుడు చేయునవి. అనగా ఇష్టముపీద.

1. తీగె యెలా చెట్టునకు ప్రాకునో స్త్రీ ఆ విధముగా పురుషుని చుట్టుకొని కౌగలించుకొనుటకు లతావేష్టిత కాలింగనమని పేరు.

2. చెట్టు ఎక్కబోవు దానివలె స్త్రీ పురుషుని కెదురుగా నిలుచుండి, ఒక పాదము పురుషుని పాదముల మధ్యనుంచి, రెండవపాదము నిలుచున్న పురుషుని తొడపైనుంచి, తన చేతులతో పురుషుని మెడకు లంకె వేసి అతనిపై కెక్కునట్లు ఆలింగనము చేయుటకు వృక్షాధిరూఢ కాలింగనమని పేరు. ఇందు స్త్రీ స్తనములు పురుషుని వక్షస్థలమును తాకుచుండుట వలన అత్యంత ప్రీతిదాయకముగా నుండును. ఈ ఆలింగనమును వృద్ధులకు గాక యువతీయువకులకే తగును.

3. పురుషుడు స్త్రీని ఆక్రమించి నువ్వులు, బియ్యము, కలియబోసిన నెట్లుండునో అట్లు సర్వావయవముల చేతను ఆలింగనము చేసిన, దానికి తిలతండు కాలింగనమని పేరు. ఇది శయ్యమీద నున్న దంపతులు అన్యోన్య స్పర్థతోవలె ఆలింగనము చేయుటచేత గలుగును.

4. రాగకాలమున ఒడలు తెలియక ఒకరి నొకరు అత్యంత గాఢముగా ఆలింగనము చేసికొనిన, దానికి క్షీరజలికాలింగనమని పేరు "భావాసక్తాః కాముకాః కామినీనాం, ఇచ్ఛన్త్యంగే ష్వంభసీన ప్రవేష్టుం" అన్నారు ఇంతవరకును బాభ్రవీయులు చెప్పిన ఆలింగనములు. ఇకముందు చెప్పబోవు నాలుగు రకములైన ఆలింగనములు సువర్ణనాభాదార్యులవారు చెప్పినవి.

1. ఊరూప గూహనాలింగనము :- ఈ ఆలింగనమును స్త్రీ పురుషులు అన్యోన్యము తొడలను పీడించుకొనుటయందు గలుగును.

2. ఇట్లే జఘనములను పీడించుకొనుట జఘనోపగూహన మగును.

3. స్త్రీ తన స్తనములను పురుషుని వక్షస్థలముమీద ఆనించి పీడించుటకు స్తనాలింగమని పేరు.

4. నుదురు నుదురున కానించి వెనకకు తీయుచు చూపుతో కన్నులను, పెదవులతో పెదవులను, ఆనించుటకు లలాటికాలింగన మని పేరు.

పై చెప్పిన 12 విధములయిన ఆలింగనములవలనను రాగోదయము కాని వారికైనను రాగోదయమగును. ఈ యాలింగనముల వర్ణనతోడనే అనేకులు రాగరంజితులు అగుటయు కద్దు. అట్టి వానిని స్వయముగా అనుభవించునప్పుడు రాగము కలుగకుండు టెట్లు?

ఒక్క సంగతి జ్ఞాపక ముంచుకొనక తప్పదు. అన్నవ్వుడెల్ల ఒకరిపై ఒకరు పడి దొర్లింతలు పెట్టు దంపతులకు ఆలింగనము తగినంత రాగదీపనము చేయజాలదు. అందువలన ఆలింగనమువలన రాగము కలిగించుకొనదలచిన దంపతులు తగినంత దూరముగా నుండుటయే మంచిది. డాక్టరు బ్యాబిట్టు గూడా "దంపతులు ఏక శయ్యమీద పరుండక, 6 అడుగుల దూరముగా నుండే వేరువేరు శయ్యలమీద పరుండుటయే మంచిది" అని అన్నాడు.

స్త్రీ పురుషులు అన్యోన్యముగా ముద్దు పెట్టుకొనుటకు చుంబనమని పేరు. ఇట్టి దశ సంస్కారముల చేతను. పంచతంత్రముల చేతను స్త్రీకి అనురాగము కలిగించిన తరువాతనే పురుషుడు ఆమెతో రమింపవలసి యున్నది.

పురుషునికి ధాతుపతనము అగునప్పటికి స్త్రీకిగూడ భావ ప్రాప్తి కావలెను. లేనియెడల స్త్రీ సందుఃఖ్య భావావస్థలో నిలిచి పోవును. ఆమె దేహమునందలి ధాతువు స్థానచ్యుతిని మాత్రము పొంది సాంతముగా వెడలిపోక యుండును. అందువలన నది యామె నాడులను పీడించి వేదనను గలిగించును. ఇట్లు ఎట్లో ఒకతూరి జరిగిన స్త్రీ సర్దుకొనగలదు కాని ప్రతి దినము నిట్టి దురవస్థయే పట్టునెడల ఆమె హిస్టీరియా మొదలగు అనేక వాత వ్యాధులకు గురి యగును.

స్త్రీ యొక్క భగము పైభాగము కమల దళముతో సమానమైన మృదుత్వము గలిగి యుండును. యోని లోపలిభాగము గోజిహ్వవలె కర్కశముగా నుండును. అనగా ఆవు నాలిక అంత బిరుసుగా నుండును రాగోదయముతో యోనిలోపలనుండు నాలుగు గ్రంథులనుండి శ్లేష్మద్రవ్య మూర నారంభించును, మరియును రాగోదయమైనప్పుడు దేహమునందలి రక్తము ఆమె జననేంద్రియముల వంకకు ప్రవహించి వానిని నిండించును. అందువలన ఆమె జననేంద్రియములు బాగుగా బిగువు కలిగియుండుటయే గాక తగినంత సుఖోష్ణముగా నుండుటవలన పురుషాంగమునకు అన్ని వైపులను క్రమ్ముకొనియుండి అత్యంత సుఖావహముగా నుండును. బాగుగా నూరిన శ్లేష్మ ద్రవ్యమువలన పురుషాంగము బాగుగాను సులభముగాను కదలింపదగిన జారుడు గలిగి యుండును. స్త్రీ భగముయొక్క పై భాగమునందుండు భగలింగము బాగుగా ఉబికి యందుండి ఒక విధమైన చిత్రమైన వాసనగల ద్రవము వెలువడును. ఆ వాసనయును పురుషుని

యందు రాగోదయము గలిగింపగలిగి యుండును. మందవేగ పురుష స్త్రీ ద్రవమును ఆఘ్రాణించు నెడల వానియందు వేగము అధికమగును. బాగా ఉబికి భగలింగమునకు సంగమ కాలమున పురుషావయవముచే ఒరిపిడి కలుగును.

లింగము అనేక నాడులకు గూటమిగా నున్నది. ఇది పురుషునకు శిశ్నము వలెనే స్త్రీకి సుఖవర్ధకమై యున్నది. రాగోదయానికి పూర్వ మామె భగలింగము బాగుగా ఉబికి యుండక పోవుటవన ఆమెకు తగినంత ఘర్షణయును సుఖమును కలుగదు. రాగోదయముకాని స్త్రీయందు చేసిన సంగమమునందు ఘర్షణ యెక్కువగా నుండుట వలనను జారుదల లేకుండుట వలనను అన్యోన్యముగా బాధ కలుగును. ఒరిపిడివలన పురుషుని ధాతువు తర్వాలోనే స్రవించిపోవును. స్త్రీ దేహమునుండి అతనికి సంక్రమింపవలసిన జీవద్రవములు అతనికి లభింపక పోవుటవలనను తనవైన జీవద్రవములు అనగా ధాతువు క్షీణించిపోవుట వలనను అతనియందు తంద్ర శ్రమము, నీరసము కలుగును. మరియు రాగోదయము కాని స్త్రీతో సంభోగించుటయం దామె జననేంద్రియములును బాగుగా రెచ్చగొట్టబడి జాగరితము లగును. అప్పటికి పురుషునకు రాగోద్ధతియో, భావ ప్రాప్తియో, కలిగియుండును. ఆమె జననేంద్రియములందు ఉద్రేకము కలిగియుండును. పురుష దామెను శాంతి పరుపజాలక యుండును ఆమె దేహమునుండి బయటికి రా ప్రారంభించిన ధాతువు సాంతముగా రాక యుండును. ధాతువు రక్తములోనుండి విడగొట్ట బడిన మన దేహమునకు ఉపయోగించదు. సాంతముగా వెడలిపోలేదు. గాన, నాడులయందలి ఉద్రేకముతో ఆమె జననేంద్రియములు చిరకాలము బాధ నొందుచుండును. కనుక ఆమె తన చిహ్నములచేతను. మాటలచేతను, క్రియలచేతను తన ప్రాప్త భావావస్థ అనగా సంధుక్ష్య భావావస్థను అతనికి యెఱుక పఱచును. ఆమెకు తృప్తి కలుగకయే అట్లు బాధపడుచున్నదని మోట

మొద్దులు తెలుసుకొనలేరు. ఇంగితజ్ఞులై తెలుసుకొనినవారు మాత్రము ఏమి చేయగలరు? అందువలననే రాగోదయము కాని స్త్రీతోడి సంగమము సుతరామూ పరికిరారు. ఇట్టి సంగమమువలన పురుషుని ధాతువు స్త్రీకి సంక్రమింపక గుడ్డలు కంటిపోవును. సక్రమ సంగమమునందు అదే ధాతువు స్త్రీ దేహమునందలి గ్రంధులయందు చేరిపోయి ఆమెకు ఉల్లాసమును, చలాకిని, చమత్కారమును, బలమును, లాఘవమును గలిగించును. అక్రమసంగమమువలన ఆమెయందు నిస్సత్తువయును, నీరసమును, తంద్రయును, ఔదాసీన్యమును కలుగును. ఆమెను ఏ పని చేయమన్నా నీరు కారుతూ ఉసూరుమంటూ ఉంటుంది. మిగిలినవారి కామె బాధ తెలియక "ఆమె యెప్పుడూ ఇంతే! ఏ పని చెప్పినా ఉత్సాహ్నష్ట పడుతుం" దంటూ ఉంటారు. పురుషునకుగూడ సంక్రమ సంగమమువలన బలము, తేజము ఉత్సాహము ఉల్లాసము, చమత్కారము వృద్ధిపొందును. అనేకులనుకొనునట్లు పురుషునకు సంగమమువలన నిస్సత్తువ, నిస్తేజము రావు. రాగోదయము కాని స్త్రీని వ్యభిచరించి నప్పుడు మాత్రమే అతనికి నిస్సత్తువ. తేజోహీనతయును కలుగుచున్నది. కనుకనే ముందుగా పని పెట్టుకొని అతడు ఆమెను ఆలింగనములచేతను చుంబనాది దశవిధ సంస్కారములచేతను, వేదితము మొదలగు పంచతంత్రముల చేతను కరగించిన తరువాతనే సంగమమునకు దొరకవలెను.

'రోగము నయము చేయుటకన్న రాకుండా చేయుటమంచిది' అని ఇంగ్లీషులో సామెత కలదు, దాని యర్థమిది వచ్చిన తరువాత చికిత్స చేయుటకన్న రోగము రాకుండ జాగ్రత్త పడుట మేలు అని, అందువలన ఆలింగనాదుల చేతను దశవిధ సంస్కారములచేతను పంచతంత్రముల చేతను ఆమెకు రాగోదయము కానియెడల పురుషు డామెను వ్యభిచరింపకుండుటయే మంచిది. సుఖ సంకటములలో కొన్ని యిలాగేవస్తవి మనము అనుకుంటాముగదా, "అతను చాలా పెద్దమనిషి. పరకాంతలను

తల్లులవలె చూస్తారు. ఇతని కి మేహవ్యాధి (మేహము అనగా లింగము ద్వారా సంక్రమించిన వ్యాధి) యెలా సంక్రమించిం దబ్బా?" అని ఒక పురుషుని బుద్ధితక్కువ తనముచేత స్త్రీ పురుషు లిద్దరూ యిట్టి వ్యాధులచే బాధపడుచుందురనే సంగతి యెంతో మందికి తెలియదు. భార్యాభర్త లిద్దరూ యిట్టి నీరస రోగములతో బాధ పడుచుండగా వైద్యుడు వారి నీసంగతి ప్రశ్నింపక సూటిగా మందుల దబ్బీమీద దెబ్బ కొట్టుతాడు. తాము ఏ పొరపాటుచేత నీ రోగాలను గడించుకొన్నారో ఆ భార్యాభర్తలకు ఎవరూ చెప్పేవారు లేరు. అసలు వైద్యులకే యీ సంగతు లింత వివరముగా తెలియవు. నాటోదివారెవరన్నా యే సభలోనన్నా ఇట్టివి చెప్పదలిస్తే నీతిమంతులైన యీ వైద్య శ్రేష్ఠులు ఇది "బూతు" అనే పేరుతో నిరోధించి నవ్వుబాటు పాలగుచుందురు.

అందు వలన చండవేగ పురుషు డెప్పుడును రాగోదయముకాని స్త్రీని కదలింపకుండుట మంచిది. అక్రమ సంగమము వలన పురుషునికి ధాతుస్రావము గలుగును. దానితో ఆతని నాడులలోని పీడ వదలును, స్త్రీ కట్లు కాదు. ఆమెకు అక్రమ సంగమము వలన నిస్సత్తువకుతోడు నాడులయందు చిమచిమ మనుమంట లుండును. పురుషునకు నిస్సత్తువ మాత్రమే యుండును. చివరి ఉపాయముగా కామశాస్త్ర గ్రంథములందు పురుషోప సృప్తకము వర్ణింపబడినది. స్త్రీ వరాంగమునందలి పై పెదవులు మాత్రము మృదువుగా నుండును. లోపలి పెదవులు, లింగము, యోనిలోపలి భాగములందు చలనము కలిగించిన, రాగోదయ మగును. పురుషుడు తన యెడమచేతిని ఏనుగు తొండమువలె చేసి ఆ యా భాగములను కలపవలయును. అంగుష్ఠమును, తర్జనిని, అనామికలను కలిపి చాచి యుంచిన నది యెనుగు తొండము వంటి యాకారము గల దగును. నీమోమోక్షణము, గజహస్తాదుల వలనను, మంథనాదులగు 9 విధములగు

పురుషోపసృప్తకముల వలనను. స్త్రీకి రాగోదయము కానియెడల అప్పటి కామె కరుగదని తెలిసికొని విడిగా నుండుట ఆవసరమనే సంగతి అప్పటి కైనను యువకుడు గ్రహింపవలెను, ఎద్దు మొద్దు స్వరూపముగా ఆమెను వ్యభిచరించిన యెడల అతనికి సంప్రయోగమువలన ముష్టిమైథున తుల్య మగు తృప్తి కలిగినను. ఆమెయును, తానునుగూడా నెంతో ప్రబలమగు బాధకు లోను గావలసివచ్చును. మందవేగ స్త్రీని కనిపెట్టి, ఆమె యింగి తమును, ఋతుకాలమును గమనించి మాత్రమే ఆమెతో నతడు సాంప్ర యోగమును నెరపవలసి యున్నది.

మంథనాదులగు 9 ఉపసృప్తకముల వివరములు వాత్స్యాయన కామ సూత్రమందలి ద్వితీయాధికరణమగు సాంప్రయోగికాధికరణమున ఎనిమిదవ దగు పురుషోపసృప్తక మను అధ్యాయమున చూడగోరెదను.

రాగోదయము కాని స్త్రీతో సాంప్రయోగిక మారంభింప గూడ దనుటలో నింకొక కారణము కూడ కద్దు.



1. రాగోదయమైన నూతన దంపతులు

సన్న గీత స్త్రీ యొక్క కామగతిని దెలుపును.

—— లావుగీత పురుషుని కామగతిని దెలుపును.

1. సంప్రయోగారంభము.
2. పురుషుని వీర్య సృష్టి ఆరంభము.
3. పురుషభావ ప్రాప్తి.

పై పటము అన్యోన్యానురాగము గల దంపతులు, సదృశమైన రాగోదయము గలవారు చేసిన సంప్రయోగము యొక్క వివిధ దశలను తెలుపు చున్నది. 1. అనేచోట అన్యోన్యరహస్య అవయవముల యొక్క యోగము అనగా కలయిక కలిగినది. 2. అనేచోట స్త్రీ పురుషులకు భావోద్ధతి కలిగినది. అప్పుడే పురుషునికి వీర్యసృష్టి కలిగినది. అప్పుడే సంప్రయోగముతో ఆరంభింపబడిన ధాతువిసృష్టి ఉద్ధతిని పొందినది. 3. అనేచోట పురుషునికి ధాతువు సాంతముగా వెడలిపోయి రాగశమనము గలిగినది. అప్పటికే స్త్రీ సంబంధమగు ధాతువుగూడా సాంతముగా వెడలి పోయి భావప్రాప్తి కలినది. దీని తరువాత స్త్రీ పురుషుల దేహములందు గగ్గోలు పెట్టే ప్రణయతాపము తీరిపోయినది. స్త్రీ పురుషులకు సదృశమైన ప్రీతియు సుఖమును కలిగినవి. ఇద్దరికిని పరిపూర్ణ సుఖదాయమైన గాఢ నిద్ర కలుగుతుంది. దానితో వారి నరాలు బాగుగా తేజోవంతముగా పని చేయ కలుగుతవి. ఇట్టిఅదృష్టవంతులు నూటికెంత యెక్కువగా ఉండే అంతగాజాతి వీర్యవంతముగా ఉంటుంది.



2

2. రాగోదయము కాని భార్యతో సంగమము

—స్త్రీ కామగతిని దెలపును.

—పురుషుని కామగతిని దెలుపును.

1. సంప్రయోగారంభము.
2. పురుషుని వీర్య విసృష్టి ఆరంభము.

3. పురుష భావప్రాప్తి

ఈ పటములోని దంపతులు నూతన దంపతులు కారు. కొంత కాలము గడచిన వారు పురుషుడు భార్యయొక్క యింగితమును తెలిసికొనకయే సంప్రయోగము నారంభించెను. ఆమె తనకు అతనికి ఉన్న సంబంధము వలన అభ్యాసక ప్రీతి నవలంభించిన రాగము కలిగించుకొనినది. అభ్యాసక ప్రీతి యననేమి ? యని ప్రశ్నకద్దు. తనకును అతనికి ఇదివఱకు జరిగిన సంప్రయోగములందు చుంబన, ఆలింగన, నఖదంత క్షతాదులు, భావప్రాప్తి వీని అభ్యాసము జ్ఞప్తికి తెచ్చుకొని. ప్రీతిని అనగా రాగమును ఉద్ధతికి తెచ్చుకొనినది. అందు వలన ఆమెకు 1 అనేచోట రాగమే లేకున్నను. 2 అనేచోటకు వచ్చునప్పటికి ఆమెకుగూడ సదృశ్యమగు రాగోద్ధతి గలిగినది. 8 అనేచోట నిద్రకి తుల్యమగు సుఖానందములు గలిగినవి. ఇట్టి చురుకుగల స్త్రీలుకూడా జాతియొక్క అభ్యుదయానికి హేతువులై యున్నారు. మోటు స్త్రీలు అట్లనేఉండి పురుషునికి భావప్రాప్తి కలుగు వఱకూ నిద్రపోతూనే ఉండి సందుష్ట భావావస్థను పొందుచున్నారు



3

3. ఆదర్శమైన సంప్రయోగము

—స్త్రీయొక్క కామగతిని దెలుపును.

—పురుషుని కామగతిని దెలుపును.

1. సంప్రయోగారంభము.

2. పురుషుని వీర్య విసృష్టి ఆరంభము.

3. భావప్రాప్తి.

కామశాస్త్రవేత్తలైన అనురాగము గల పురుషుడు. తన భార్యను తనకు రాణిగా గౌరవించే పురుషుడు, ఆమెకు అనురాగము కలిగించుటకై చుంబనాలింగాదులను జేసి ఆమె స్వయముగా దేహము తనకు అనుభవింప అప్పగింత పెట్టేవఱకు వేచియుండి 1 అనేచోట సంప్రయోగమును ఆరంభించును. ఆ సంప్రయోగమున నిద్దరును అత్యంతానందమును పొందుటయేగాక ఇద్దరికిని సంపూర్ణ భావప్రాప్తి కలుగుతుంది. సుఖానందములు తుల్యముగా ఉంటవి. సంపూర్ణ భావప్రాప్తి కలుగుట వలన సంప్రయోగానంతరమున ఇద్దరి నాడులును బాగుగా చల్లబడి తృప్తి తీరునట్టి సుఖనిద్ర కలుగుతుంది. ఏ స్త్రీ కిట్టి భావప్రాప్తి కలుగదో ఆమె నరాలలోని తాపము తీరక తెల్లవారులు నిద్రలేక బాధపడుటయేగాక తన పురుషునిగూడ నిద్ర పోనీయక సంప్రయోగమునకు తొందర పెట్టుతూనే ఉంటుంది.



4

4. దుఃఖమయ సంప్రయోగము

—స్త్రీ కామగతి.

— పురుషుని కామగతి.

1. సంప్రయోగారంభము.

2. పురుషుని వీర్య విసృష్టి ఆరంభము.

3. విసృష్టి అంతము.

ఇందు పురుషుడు ఒక మొద్దు. భార్య కామేచ్ఛతోగాని, రాగోదయముతోగాని అతనికి సంబంధములేదు. ఇట్టివారు రెండు రకాల వారిలో ఉంటారు. చదువు, సంధ్య, లోకజ్ఞానము లేని మోటమొద్దు ఒకరు అన్నీ చదువుకొని, మోక్షానికి కామము ప్రతిబంధక మని నమ్ముతూ, వీర్యము యొక్క వేగము త్వర పెట్టేవఱకూ, ప్రాణాలు బిగపట్టుకొని, ఆపుకోలేక భార్యమీద విధా, కర్మమా అని కలియబడే దుర్వివాదియైన పండితుడు రెండవవాడు. అతనికి భార్య తన వీర్యవిసృష్టికి నేర్పడిన ఒక పాకీదొడ్డి, భార్యమోక్షాన్ని హరించటానికి నేర్పడిన ఒక సైతానుదూత. అందువలన అతడామెను ప్రేమతో చూడజాలడు, మలమోచనమునకై బస్తీ వాండ్లు పాకీదొడ్డిలోకి పోయినట్లు, శయన మందిరము ప్రవేశించి. తన వీర్యాన్ని "ఉమ్మిని పీకుదానాలో వేసినట్లు" "రోగి మలాన్ని కమ్మోడులో వదలినట్లు" వదలివస్తాడు. అప్పుడేమి జరుగుతుందంటే :- పురుషునకు నరాలను పీడించే వీర్యము పడిపోయి స్వప్న స్ఖలనము. ముష్టిమైథునముల వలన గలిగిన సుఖమువంటి ఒక విధమైన సుఖమైతే కలుగుతుంది. నరాలలోని పీడనగూడా వదలి పోతుంది. కాని స్త్రీ దేహమునుండి తన దేహానికి సంక్రమింపవలసిన జీవద్రవ్యములు చేరకపోవుట వలన జననేంద్రియ మండలి పాటవము తగ్గి నపుంసకత్వము, క్షయ, పాండువు, గుండెదడ, నిద్రలేమి మొదలైన దుర్భర వ్యాధులు కలుతవి. ఇంక ఆమె యందలి నిద్రాణముగా నున్న కామేచ్ఛ పురుషావయవ ఘర్షణవలన జాగరితమై ఉద్రిక్తమవుతుంది. అప్పటికేఅతనికి రసోద్గతి గలిగి వీర్యము వెడలిపోయి కామదండము వాలిపోతుంది. అప్పుడామె జననేంద్రియమునందు కామేచ్ఛ మండి పోతూ ఉంటుంది. అది స్థితినే సంధుక్ష్య (రెచ్చగొట్టబడిన) భావావస్థ అని పిలుతుము. ఈ స్థితిలో ఆమె అతనికి సూచించినా. వాచ్యముగా ప్రార్థించినా గూడా అతడు సంగమము నుండి విరమింపవలసిన వాడే-గదా ! అట్టి సంధుక్ష్య భావావస్థలో ఆమె అనేక గంటల కాలము బాధ

పడుతూ ఉంటుంది. అదే యీ పటములో కామగతి వాలిపోక బాగుగా నడచినట్లు చూపినాను. వెనుకటి 1, 2, 3, పటములలో నది ఆరంభించిన మట్టమునకు వాలిపోయినది, స్త్రీయొక్క వయస్సునుబట్టి కాలాన్ని బట్టి, ఆమె కామగతి యింకను పైమట్టమునకు పోయి ఆ మట్టములోనే చాలాకాలము నిలిచి యుంటుంది. ఆమెకు పురుషునివలన లభింపవలసిన జీవద్రవ్యమున్నూ లభింపదు అనేక గంటలకాలము జననేంద్రియములందు కామాగ్ని రగులుకొను చుండుటవలన ఆమె నరములు దాలి(Furnace)లో మాడిపోతూ ఉంటవి. అందువలన ఆమెకు నిస్సత్తువ, నిద్రలేమి, తొందర, తెలివి తక్కువ తనము, మతిమరపు, భ్రమ, నేత్రవ్యాధులు కలుగుతవి. ఇట్లు చిరకాలము జరుగుచుండునేని హిస్టీరియా, మూర్ఛ ఉన్మాదము, కాకిచమ్ములు మొదలగు వ్యాధులు కలుగుతవి. చేసుకొన్న మగడే దీనికంతకూ కారణమని తెలియక యెక్కడి దయ్యమో పట్టిందని చీపురుదెబ్బలు చెప్పుదెబ్బలు స్త్రీని కొట్టెదరు. సంగతి యిలా ఉన్నదని చెప్పి పురుషుని కొట్టినా బాగుండును. దిగతుడుపులు, జపాలు, అభిషేకాలు, ప్రదక్షిణాలు చేయించి ఫలము కానక దుఃఖపడతారు. దేశములో ఉండే బ్రోమిన్ అంతా తినిపించి ఫలము గానక ఇంగ్లీషు వైద్యులూ: వాత విధ్వంసి, వాత రాక్షసము, సరస్వతీ లేహ్యము మొదలయిన మందులు తినిపించి తెలుగు వైద్యులూ; కటిస్నానమూ, లింగస్నానమూ, ఆవిరీ, పథ్యము, అపక్వాహారమూ పెట్టి ఫలము గానక ప్రకృతి వైద్యులు; గుడ్లు వెళ్ళబెట్టుతారు. ఆమె ఆ కామాగ్నికి ఆగలేక యే పడుచువాడినో మరిగితే ధర్మశాస్త్రము, సంఘ శాస్త్రము ఆమెను గర్హిస్తవి. ఈ బాధలన్నీ పోవలెనంటే పురుషు డీ సుఖసంసారమును జాగ్రత్తగా చదివి, యిందలి విధులను అవలంబించవలెను. సంసారమును సుఖవంతముగా మార్చుకొని అతను బాగుపడిన యెడల అతడు తన సంఘాన్ని. తన జాతిని తన దేశాన్ని బాగు చేసిన వాడగుచున్నాడు.

27. కాలసామరస్యము

సాంప్రయోగిక విషయములం దెల్ల ఈ విషయము అత్యంత ప్రధానమైనది. ఈ విషయములోనే పండితులకు కూడా తెలియని పాషాణ సదృశ్యమైన అజ్ఞాన మున్నది. స్త్రీ పురుషావయవములు కలిసిన తరువాత భావప్రాప్తి కలుగుటకు పద్దేకాలమునకు 'కాలము' అను పారిభాషిక పదము ఏర్పరచడమైనది కాలమునుబట్టి స్త్రీ పురుషులలో ఒక్కొక్కరు మూడు తెరగులుగా విభజింపబడినట్లు వెనుకటి ప్రకరణములలో మీరు చదివి యున్నారు. శీఘ్రకాలం, మధ్యకాలం, చిరకాల స్త్రీలునూ, శీఘ్రకాలం, మధ్యకాలం, చిరకాల పురుషులునూ, అన్యోన్యముగా ఈ క్రింది పద్ధతిని కలిసినప్పుడు సమరతము అగును.

1. శీఘ్రకాల స్త్రీ శీఘ్రకాల పురుషుడు. 2. మధ్యకాల స్త్రీ మధ్యకాల పురుషుడు. 3. చిరకాల స్త్రీ చిరకాల పురుషుడు. వీరియందు సామరస్య మిదివఱకే కుదిరియుండుట వలన చేయదగినది ఏమిన్నీ లేదు. వారికి సుఖము ప్రయాసతో నిమిత్తం లేకుండానే కలుగుతుంది. మధ్యమకాల స్త్రీ శీఘ్రకాల పురుషునితోనూ, కలియవలని నప్పుడే చిరకాల స్త్రీ మధ్యమకాల పురుషునితోనూ చిక్కు చటస్థించునది. ఏమనగా పురుషునకు విసృష్టి యగునప్పటికి ఆమె సంధుక్ష్య (రెచ్చగొట్టబడిన) భావావస్థలో ఉండిపోతుంది. ఆమెకు కలిగే బాధను గుఱించి క్రిందటి ప్రకరణములోనే వ్రాయబడినది. ఇట్టి రతికి నీచరతియని పేరు. ఇట్లే కేవలము విరుద్ధ స్వభావములు గల చిరకాల స్త్రీకి శీఘ్రకాల పురుషునితోడి దగు రతియందు ఏర్పడే సంధుక్ష్య భావావస్థ దుర్భరమైనది. ఉన్నతరతములందు స్త్రీ-

ఒకింత ఓర్చుకొనగలదు కాన ఇద్దరికినీ భావప్రాప్తి అగును. కొంచెము వెనుక ముందుగా నైనప్పటికి ప్రణయ సౌఖ్యము పొందబడినదగును. ఉన్నతరతరరతమునందు స్త్రీ ఎక్కువబాధ పడునుగాని అది దైహికమే గాని నరములలో బాధ మిగిలిపోదు. కాని ఇట్టి రతియందు సైతము పురుషుడు మెలకువగా ప్రవర్తించని యెడల ఆమెకు విత్రాసము ఏర్పడక తప్పదు. కనుక కాలజములగు వైషమ్యములను సరిదిద్దుకొని సంప్రయోగము చేయవలసి ఉండును. ఈ దిద్దుబాటునకే కాలసామరస్యమని పేరు. ఇందు స్త్రీ కన్న పురుషుడు ఎక్కువ శ్రద్ధను తీసికోవలసినట్లు కనుపించు చున్నది. ఏమనగా ఒక ఉన్నతతర రతమునందు తప్ప మిగిలిన సమర తులు మూటియందునూ, నీచతరములు రెంటి యందునూ, నీచతరరతము నందునూ ఆమె ఎట్టి ప్రయత్నమునూ చేయకయే పురుషుని కామతృష్ణను తీర్పగలిగి యున్నది. ఉన్నతరతరరతముల రెంటియందు మాత్రము ఆమె కొంచెము, అదీ చాలా కొద్దిగా ఓర్చుకొనవలసి యున్నది. పురుషునకట్లు గాదు. ఒక్క సమరతములు మూటియందూ తప్పితే మిగతా ఆరు తరములు రెంటియందునూ ఉన్నతతరరతముల యందునూ అతడు ప్రసరమును మాసివేసి ఆమెతో సౌఖ్యముగా సంప్రయోగమును చేసి ఒద్దిక కుదుర్చుకొనవలెను. అంతేగాని ఆమెను బాధింపరాదు. నీచరతములు రెంటి యందునూ నీచతరరతము నందునూ అతడు చాలా వెనుకబడి పోవును. గనుక తన యింద్రియమునందలి ఉడుకుతనమును తగ్గించు కొనవలసి నది. ఇందుకు చిరకాలముగా అవలంబింపబడుతూ వచ్చిన విధానములనూ వానియందలి లోటుబాటులను చర్చించి సక్రమ విధానమును సూచించు టయే ఈ ప్రకరణము యొక్క ఉద్దేశ్యము.

చిరకాలముగా అవలంబింపబడుచున్న విధానములలో ఈ క్రింది వానిని పేర్కొనవచ్చును.

1. వాజీకరణము

వాజీ కరణముల బండారము ఈ క్రింది కథ వలన మీకు తెలుప దలచినాను. 33 సంవత్సరముల పెద్దమనిషికి భార్యావియోగము గలిగినది. ఎత్తే ఈడూ కాదు. దింపే ఈడుకాదు. ఇతడు తిరిగి వివాహం చేసుకున్నాడు. అతనికి 38 వ ఏట రెండవభార్య కాపురమునకు వచ్చినది. 5, 6 సంవత్సరములు ఇద్దరూ సుఖముగానే గడిపినారు. తరువాత అతడామెను తృప్తిపరచలేకపోయెను. వైద్యులను సంప్రదించి పూర్ణ చంద్రోదయము సేవించినాడు. అతనికి పుంస్త్వము వృద్ధిపొందినది అతనికి 50వ ఏడు వచ్చునప్పటికి తిరిగి నపుంస కత్వము సంప్రాప్తమైనది, దానికి తోడుగా దేహములో దౌర్బల్యం, నిస్సత్తువ ఏర్పడింది, తిరిగి పూర్ణ చంద్రోదయము సేవించినాడు. అదేమి పని చేయలేకపోయినది తరువాత పంజాబునుంచి ఏదోమందు తెప్పించి తిన్నానని చెప్పినాడు. 4,5 మాసాలు తినేటప్పటికి ఎక్కువలేని సత్తువా వచ్చింది. ఇట్లు రెండు సంవత్సరములు గడిచే టప్పటికి అతని తిరిగి నపుంసకత్వము ప్రారంభించినది. ఈ తడవ పంజాబు మందు కూడా పనిచేయలేదు. సరిగదా మధుమేహము గలిగినది. తరువాత జరిగిన దుఃఖకరమైన చరిత్ర నేను చెప్పదలచుకొనలేదు. మనకు ఇంతవఱకూ చాలును. ప్రపంచకములోని మందు లేవీగూడా వీర్యాన్ని గలిగించలేవు. వీర్యవర్ధకములని చెప్పబడే మందులన్నీ చేసే పని ఏమి ఒండే రక్తంలో ఉన్న వెన్నపూసను కవ్వంతో చిలికి వెలికితీయుట వంటిది ఈ క్రియవలన పాలలోకి సత్తువచేరలేదు సరికదా, ఉన్న సత్తువ విడదీయబడినది. అట్టే వాజీ కరణములగు మందులు వాడినప్పుడెల్ల రక్తములోని పాటవము తగ్గిపోయి క్షారసంపద హరించుకుపోవును. తాత్కాలికమైన ఒక ఉద్రేకము వలన దేహానికి బలంచేకూరి నట్లు తోస్తుంది. వాజీ కరణౌషధము చల్లకవ్వమువలెనే రక్తములోని పాటవాన్ని పోగొట్టేందుకే

సహాయపడుతుంది. తనకువచ్చే వడ్డీకంటే ఎక్కువ మొత్తానికి బ్యాంకు మీద చెక్కువ్రాసే నిర్భాగ్యపు డిపాజిటరువలెనే వాజీకర ఔషధమును సేవించే రసికుడున్నూ, తన దేహపాటవాన్ని చెడ గొట్టుకొనేవాడే అగు చున్నాడు. దీనిని గురించి ఎవరు ఇంతకన్న చెప్పినా అందులో మోసం గానీ, అజ్ఞానంగానీ ఉండని గట్టిగా నమ్మండి.

2. బ్రహ్మచర్యము

బ్రహచర్యమనే పదానికి సహజంగా ఏ అర్థమున్నా భార్యాభర్తలు సంప్రయోగము లేకుండా విడిగా నుండుటకీ పదాన్ని ఇచ్చట ప్రయోగించు చున్నారు. ఇట్లాకొంత కాలము బ్రహ్మచర్యము చేసిన ఇంద్రియపాటవము కలిగి, సంప్రయోగమునందు సమర్థులుగా నుందురను నమ్మకము కొంద రికి గలదు. ఈ నమ్మికతో కొన్ని మాసాలు బ్రహ్మచర్యముచేసి సంప్ర యోగము చేసినయెడల ఏమి సంభవిస్తున్నది?

అంతకు పూర్వము చేసిన సంప్రయోగములందున్న ఈ సంప్ర యోగమునందు పురుషుని యింద్రియము త్వరగా కరిగి వెడలి పోవును అతడు చిరకాలపురుషుడైన యెడల కాల పురుషునకువలె మధ్యమ కాలము లోనే భావప్రాప్తిని పొందును. శీఘ్రకాల పురుషునకువలెనే అతిత్వరగా భావప్రాప్తి బొందును. అయితే యిందువలన కాలసంబంధమైన తీవ్రతల యందుండే తేడాలు సర్దుబాటు కాలేదు. అందువలన సామరస్యము కుద రదు. కనుక కాలసంబంధమైన సామరస్యమునకు బ్రహ్మచర్య మేవిధం గానూ తోడుపడదు.

3. అమనస్సంప్రయోగము

సంప్రయోగమున మనస్సు నెక్కడో ఉంచి చేసే సంప్రయోగము నకు అమనస్సంప్రయోగమని పేరు పెట్టియున్నాను అభ్యాస పాటవమును

పురుషుడు తన దేహేంద్రియములనుండి మనస్సును, ఏ దేవుని నామరూపములనో, ఏ క్షేత్రమునో, యేశాస్త్రమునో, మనస్సున నుంచుకొని సంప్రయోగము చేయును. అందువలన ఇంద్రియము త్వరగా చలింపక చిర కాలము నిలచియుండును. ఇట్టి సంప్రయోగమను స్త్రీలు ప్రేమింపరు. ఏమనగా ఆకాలము వారికి నిద్రపోవుచున్న వానితోను, మత్తునితోను రమించుచున్నట్లు తోచును మరియు కర్మము దాటక అట్టికాలమున గర్భ ధారణము అయినయెడల అందుండి కలిగే శిశువునకు కరచరణాదులు కలుగ కుండుటగాని, కలిగినను పుట్టినప్పటినుండి అతడు మత్తుడు, జ్ఞాన హీనుడు మూగ, చెవిటి, మొదలైన లక్షణములతో గూడిన వాడైనను గావచ్చును. కనుక నీ విధానము రతిసమయము పెంచ గలిగినను. వాంఛ నీయము గానట్లే తోచుచున్నది. కాక ఈ సంప్రయోగమువలన పురుషుడు మాత్రము పొందే సౌఖ్య మేమున్నది? ఇట్టి సంప్రయోగము వలన జ్ఞానవంతులు, భక్తులు పుట్టవచ్చునని కొందరు భ్రమపడ వచ్చును. అది జరగదు.

4. ఆవేగ సంప్రయోగము

వేగము లేకుండా సంప్రయోగము చేయుట, అనగా స్త్రీ పురుషా వయవమును కదలించుటకి పేరు వాడినాను. అయితే రాగోదయమై ఉజ్వల అయిన స్త్రీ, యిట్టి సంప్రయోగమును సుతరామూ హర్షింపదు. అందువలన ఆమె యెదరొత్తుల చేతనైనా వేగాన్ని వృద్ధిచేస్తుంది. అతడు వేగాన్ని తగ్గించినందువలన ఆమెకుగూడ భావప్రాప్తి తొందరగా జరుగదు. దాని వలన పురుషుడీ విధానమువలన గూడా కాలసంబంధమగు సామరస్య మును కుదుర్చుకొనజాలడు. ఎంతో రాగరహిత అయితే తప్ప నిట్టి సంప్ర యోగమునకు స్త్రీ ఒప్పుకొనదు. కనుక నీ విధానముగూడా ఉపయోగించ నట్లే తేలుచున్నది.

5. అచల సంప్రయోగము

అనగా పురుషాంగమును స్త్రీ పరాంగమున నుంచి ఊరకుండుట. ఇందువలన గూడ పురుషునకు మాత్రము భావప్రాప్తి అవుతుంది అచట నుండే తడితో గూడిన వేడిమివలన ఇంద్రియము చలించి వెదలిపోతుంది ఆమెకు సందుష్ట్యభావావస్థే గతి. అంతకన్న ఆమెకు లాభ ముండదు. ఇట్టి సంప్రయోగమును స్త్రీ, అందును. ఉజ్జ్వల అయిన స్త్రీ, అసలే ఒప్పుకొనదు. అందువలన నీ ప్రక్రియగూడా కాలసామరస్యాన్ని కలిగింప జాలదు. మరి యిట్టి ప్రక్రియలను బేర్కొని నిరాకరింప నేలనని మీ రడుగ వచ్చును. నిజమేగాని యిట్టివేగద! శాస్త్రమర్యాద నెరుగనివారు శంకి తులకు బోధింతురు! అందుకొఱకై యిట్లు చేయక తప్పలేదు.

6. అవిసృష్టి సంప్రయోగము

పురుషుడు తన వీర్యపాతకాలము గుర్తించుకొని వీర్యముయోని యందు పడకుండా వెలుపలికి లాగి వదలివేయుట. ఇది ప్రాయికముగా సంతానమునం దిచ్ఛలేనివారు చేయుదురు. కాలసంబంధమగు సామరస్యము దీనివలన కుదురదు సరిగదా! ఆమె యెన్నో గంటలకాలము అత్యధిక మగు సంతుష్ట్యభావావస్థలో ఉండిపోతుంది. ఆమెకిట్టి సంప్రయోగమ నందు విచిత్రానమున్నూ కలుగును. ద్వేషమున్నూ పొందవచ్చును. ఇట్టి సంప్రయోగము లామెను వ్యభిచారిణినైనను చేయును. ఇట్టి పిచ్చి పనులుచేయు భర్త తన భార్యకు వ్యభిచారము నేర్పినాదని చెప్పవచ్చున. నిజానికి కిది సంప్రయోగమను పేరునకేతగదు ముష్టిమైథునమే దీనికన్న మేలైనది, ఏమంటే అందు బాగోటగో ఒక పురుషునితోనే అంతరించును. ఇట్టి సంప్రయోగమువలన చెడునట్టివారు ఒకరికి బదులిద్దఱగుదురు.

7. అశితము

లింగాగ్రచర్మమును తీసివేయుటకు సున్నిత అని పేరు. ఇది చిన్నతనముననే జాగ్రత్తగా కత్తిరించివేయు మతము లున్నవి. ఇట్లు చేసినప్పుడు లింగాగ్రమునందలి తడి యారిపోవుట వలన లింగాగ్రము మొద్దుబారి పోవును అనగా సున్నితత్వము కోలుపోవును. కనుక యోని యందు ప్రవేశపెట్టినప్పుడు పురుషుని లింగాగ్రము నందలి జ్ఞాననాడులు వెంటనే మేలుకొనవు. అందువలన అతనికి భావప్రాప్తి కలుగుట కెక్కువ కాలముపట్టును. అందువలన స్త్రీకిట్టి పురుషునివలన భావప్రాప్తి తప్పక కలుగును. అయితే ఇట్టి సంప్రయోగములందు పురుషునికి కలిగే సౌఖ్యాన్ని. చర్మము కలవారికి సంప్రయోగములందు కలిగే సౌఖ్యముతో పోల్చినప్పుడు, చర్మముగల వారికే యెక్కువ సుఖ ముంటుందని సామాన్యముగా చెప్పుటకు వీలున్నది. అయినప్పటికి తన భార్యగూడా భావప్రాప్తిని పొందుచున్నది గదా! అనే తృప్తియును; తన భార్యను ఎక్కువకాలము సంప్రయోగమునందుంచితిని గదా! అనే సంతోష మున్నూ, అతని పక్షమునను న్నది. ఏమైనను అశిత సంప్రయోగము స్త్రీకి నిష్కర్షగా ప్రీతిదాయకమైనది. తప్పక దీనిని కాలసామరస్య విధాన ములతో నొకటిగా పేర్కొనవచ్చును. సున్నితి చేసినప్పుడు కలిగేబాధ సంప్రయోగకాలమున నుండే మొద్దుతనము, మనస్సులో నుంచుకొన్న యెడల నిది నిర్దుష్టమైనది మాత్రముకాదని సులభముగనే గ్రహింప వచ్చును

8. క్షాళనము

ఇది చాలా సులభమైనది. తప్పక ఉపయోగించునది. మనవారు అవలంబించినది. మనము మానినదియును. మూత్రము వదలినప్పుడెల్ల పురుషుడు తన శిశ్నమును చన్నీటితో కడుగవలెను. ఇట్లు చేసినప్పుడెల్ల

లింగమునందలి రక్తము లోనికిపోయి, క్షాళనము ఆపినతోడనే తిరిగి ప్రచండ వేగముతో లింగమును పూరించును. ఈ ప్రక్రియవలన లింగమునందలి ఉష్ణమును భరించు శక్తి వృద్ధిపొందును. సుప్తితత్వమున్నూ నశించిపోదు. లింగమునందలి జిగివి వృద్ధిపొందును. ప్రతిమగవాడును, మూత్రము వదలినప్పుడెల్ల చన్నీటితో క్షాళనము చేసికొనవచ్చును. ఇందువలన కట్టుకొన్న పంచెలకు మూత్రబిందువులు అంటకుండుటయే గాక సంప్రయోగ కాలమున పొందవలసిన సంపూర్ణ సౌఖ్యము పొందబడినదగును. ఇట్లు చేసిన పురుషుడు తానేగాక తన భార్యనుగూడ సుఖపెట్టినవాడగును. ఈ ప్రక్రియను అవలంబించిన వారందరును కాలసామరస్యము సాధించినవారగుదురు. శీఘ్రకాల, మధ్యకాల స్త్రీలుకూడ, మధ్యకాల చిరకాల పురుషులను, సుఖపెట్టవలసినప్పుడీ పద్ధతిని అవలంబింపవచ్చును. పెద్ద చెంబుతో నీరు తీసికొనిపోయి మలవిమోచనానంతరముగూడ తీరికగా పనిపెట్టుకొని లింగాగ్ర చర్మమును చన్నీటితో లోపలను వెలుపలను కడుటవలనగూడ కాలసామరస్యము సిద్ధింపగలదు. ఇంత యేహ్యమైన దానిని నేను శ్రద్ధగా వర్ణించితినని నాపై నెవరునూ నసహ్యించుకొన నక్కరలేదు. జాగ్రత్తగా క్షాళన అవలంబించిన వారికీ పంక్తులు అక్కరలేదు. దురదృష్ట మేమనగా నూటికి పది మందియైన నిట్టి శౌచకర్మను ఆచరించుటలేదు, వారికొఱకే, నేనిచ్చట పనిపెట్టుకొని వ్రాయవలసి వచ్చినది. శీఘ్రకాల పురుషులు అవలంబించవలసిన పద్ధతి యింకొకటున్నది. వారు ఉదరమునందలి వేడిమి తగ్గుటకు ప్రతిదినమునూ ఉదయమునందును సాయంకాలమునందును కూనే విధానమునందలి కటి, లింగ స్నానములను, వరుసగా 10 నిమిషముల పరిమితిగల వానిని ఆచరించవలెను.

9. హవనము

రక్తమునందు క్రొవ్వు చేరియున్నప్పుడది శుక్లముగా మారునప్పుడు
కొవ్వుగూడానందు చేరును. అట్టి శుక్లము సంప్రయోగకాలమున వెడలుట
కెక్కువకాలము పట్టును. అయితే క్రొవ్వు సామాన్యముగా రక్తములో
చేరక దేహమున వేరే పొరగా పేరుకొనును. బాగుగా కష్టపడి పనిచేయు
వారియందిది రక్తములో కలిసి, దానివెంట అభిసరించుచుండును. సోమరుల
యందది రక్తముతో కలియక మేదముగా నేర్పడును. క్రొవ్వుగల రక్తము
శుక్లముగా మారినప్పుడు శుక్లమునకు ఘనీభవించే గుణాన్ని గూడా
యిస్తుంది అందువలన అట్టివారికి సంప్రయోగ కాలమున భావప్రాప్తి
ఆలస్యముగా నగును. అందువలననే కృషికులయందును జానపదులందును
స్త్రీ పురుష లన్యోన్యము ప్రేమికులుగా నుందురు. వైదికులైన కర్మకుల
యందును స్త్రీ పురుషులు అన్యోన్యము అత్యంతము ప్రేమించుకొను
చుండుటకద్దు హవనకర్మయందు వేల్చబడే అణుస్వరూపమగు (ionised
ghee) ఘృతాదులు రక్తములోనికిని నాడులలోనికిని సూటిగా వ్యాపించి
వానియందు ఘనీభవించి శుక్లమునకు పాటవమును కలిగించుచున్నవి.
వైదికులుగాని యితరులుగాని హోమద్రవ్యములగు ఘృతాదులను ప్రతి
దినమును హవనము చేయుటవలనగూడ రతి సామరస్యము కలిగి
సుఖింతురు. ఈ సంగతి తెలిసియే కృషికులుగా నున్నవారిని వదలి
మిగిలిన మూడు వర్ణముల వారికి నిత్యోపాసనమును వేదము విధించి
యున్నది. కృషికులకు హవనముతో నిమిత్తము లేదు. ఏమనగా వారికి
సూర్యకాంతియే ప్రత్యక్షముగా హవనఫలము నొసంగుచున్నది. ఈ
సంగతి తెలిసియే ఆర్యసమాజమువారు ప్రతి సామాజికునకు నిత్యవిధిగా
హవనమును విధించియున్నారు. దివ్యజ్ఞాన సామాజికులు గూడ
తమ భారత సమాజ పూజా విధానమున హవనమునుగూడా చేయు

చన్నారు. కాలసామరస్యమునకు హవనముగూడా ఒక నిశ్చయమైన విధానమని మనకు తెలియుచున్నది.

కాల సామరస్యమునకు కొన్ని తాంత్రిక విధానములున్నూ కలవు. ఒక స్త్రీయును ఒక పురుషుడున్నూ చిరకాలము విడిచియుండి బ్రహ్మచర్యము నవలంబించయున్న యెడల తరువాత కలియునప్పుడు మొదటి రాత్రి స్త్రీ పురుషుని కన్న ఆలస్యముగా భావప్రాప్తిని పొందును. రెండవ రాత్రియందు పురుషునితోపాటే భావప్రాప్తిని పొందును. ఇట్లే మూడవ రాత్రియందు పురుషునికి ముందే ఆమె భావప్రాప్తిని పొందును. అందువలన స్త్రీ పురుషులు కొంతకాలము విడిగానుండి అనగా బ్రహ్మచర్య మవలంబించి కలియనారంభించిన తరువాత వరుసగా 8, 4 రాత్రులు సంప్రయోగము నెఱపినయెడల ఇద్దరికి కామతృష్ణ తీరును. తిరిగి కొంతకాలము బ్రహ్మచర్య మవలంబింపవలెను. అవలంబించుట కిద్దఱునూ నిశ్చయము చేసుకొనవలెను.

ఇట్లే చిరకాల స్త్రీతో మధ్యమకాల పురుషుడు, మధ్యమకాల స్త్రీతో శీఘ్రకాల పురుషుడుఁగాని రమించుటలో మొదటిరాత్రి మొదటి సంప్రయోగములం దామెకు భావప్రాప్తి కలుగకున్నను 2, 3 సంప్రయోగములం దామెకు తప్పక భావప్రాప్తి కలుగును. చిరకాలము బ్రహ్మచర్య మవలంబించిన భార్యాభర్తలు తొలిసారి కలిసినప్పుడు 1. 2 తూరులు సంప్రయోగము చేయకున్న ఆమెకు భావప్రాప్తి కలుగక సందుష్టభావావస్థలో నుండి పోవును. కాన చిరకాల వియోగము తరువాత కలిసిన మొదటి రెండు రాత్రులయందు 2, 3 తూరులు సంప్రయోగములు చేసియైనను ఆమె భావప్రాప్తి పొందునట్లు చూడవలెను. అందుకనే గద, చేమకూరకవి,

చ. చనుగవసాముకందెవుఁ బిపాళి యురంబున సారెగాననే
మరనునుపున్ మధారసము మాటికి గ్రోలనె చూచుఁ జొక్కుచు

న్గొను సరసోక్తుం న్వినే కోరు సదా యిటులాది సంగమం
బునవె విభుండు మూడు వలపుల్ వలచెన్ ఫణిరాజకన్యకన్.

అన్నాడు. శాస్త్రము చదివినా చదువుతున్నా గూడా కొందఱు సహజ పరిజ్ఞానము వలన 10 దినములు బ్రహ్మచర్య మవలంబించి 3, 4 దినములు దాంపత్య సుఖము అనుభవించి తిరిగి 10 దినములు బ్రహ్మచర్యమును తిరిగి 4 దినములు దాంపత్య సుఖము అనుభవించుటకు ఏర్పరచుకొనువారు మనకు అచటచ్చట తటస్థపడుచుందురు. వారి దాంపత్యమునందు వడిదుడుకులు లేకుండుటచే వారు అన్యోన్యము మిక్కిలిప్రీతి గలవారుగా ఉంటున్నారు. వారియందే చిరకాలము వయసుదనము, చలాకియు, బలారోగ్య, సౌందర్యాదులు నిలిచియున్నవి వారే దీర్ఘాయుష్మంతులుగాను ఉంటున్నారు. ఇంత దూరము చెప్పిన తరువాత ఎవరు ఏయే విధులచే దంపతులిద్దఱును సంపూర్ణ దాంపత్య సుఖమును పొందగలరో ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. కొన్ని విధులచేతను అంత ఫలమునూ పొందవచ్చును. ఏ విధులు ఎవరికి వసతిగను తేలికగను కాన్పించునో వానినే అవలంబించి చరితార్థులు గావచ్చును. వాత్స్యాయను డిలా అన్నాడు.

“ప్రథమరతే చండవేగతా, శీఘ్రకాలతాచ పురుషస్య, తద్విపరీత ముత్తరేషు యోషితః పున రేత దేవ విపరీత మాధాతు క్షయాత్'' అనగా మొదటి రతియందు పురుషునకు మిక్కిలి త్వరగా భావప్రాప్తి యగును. తరువాతచేసే సంప్రయోగములందు అతడు మందవేగుడు మధ్యకాలుడు అగుచున్నాడు. అనగా ఇంకా ఆలస్యముగా భావప్రాప్తి అగుచున్నది. స్త్రీ కన్ననో యిందుకు విపరీతముగా మొదటి రతియందు ఆలస్యముగా భావప్రాప్తి కలుగును. ఉత్తరోత్తర రతులయందు ఆమెకు భావప్రాప్తి మిక్కిలి తొందర తొందరగా గలుగుచున్నది. అందువలన తన భార్యకు మొదటిరతి యందు భావప్రాప్తి కాలేదని గ్రహించిన పురుషుడామెతో రెండవ తూరిగూడ సంప్రయోగము చేసి భావప్రాప్తిని కలిగించవలెను.

——

28. కొన్ని సామాన్య విషయములు

వెనకటి ప్రకరణములలో ఏది యెట్లు చెప్పబడి యుండినను సామాన్యముగా స్త్రీ పురుషులలో ఎవరో ఒక్కరైనను మధ్యరకపు యంత్రవేగ, కాల స్వభావములు గలవారున్న యెడల ఆ రతిని సుఖప్రదంగా చేసుకునేందుకు అవసరమైనన్ని యెక్కువ యుక్తులు చెప్పబడినవి. యంత్రము మాత్రము మార్చ వీలులేనిది. వేగ, కాలములు మార్చుకొనుట ఇంగితజ్ఞులు- రసజ్ఞులునగు శాస్త్రజ్ఞులకు సాధ్యమైనది

వృషజాతి పురుషుడు. మృగీ, బడబా, హస్తినీజాతి స్త్రీలను యుక్తితో రంజింపగలడు. అశ్వజాతి పురుషుడును అట్లే బడబా, హస్తినీజాతి స్త్రీలను విశేషము నేర్పులేకుండా కొద్ది యింగితముతోనే రంజింపగలడు. మృగీజాతి స్త్రీని బాధపెట్టకుండా రంజించుటకు ఇంగితము, యుక్తి, శాస్త్రము కావలెను. శశజాతి పురుషుడు మృగీజాతి పురుషుడు మృగీజాతి స్త్రీని సులభముగను బడబాజాతి స్త్రీని ప్రయత్నముతోను హస్తినీజాతి స్త్రీని రంజించుట మిక్కిలి దుర్ఘటము. శాస్త్రము ఇంగితము, యుక్తి, యిన్ని తోడు చేసుకున్నా కూడా అతడామెను రంజింపలేకనూ పోవచ్చును.

ఇక మృగీజాతి స్త్రీ తప్పితే బడబా, హస్తినీజాతి స్త్రీలు. ఏ జాతి పురుషునైనను యుక్తితోను, ఇంగితముతోను రంజింపగలరు. వారికి శాస్త్రము తెలిసియుంటే మంచిదేగాని తెలియకున్నా గూడ వారు కనిపెట్టి పురుషుని సుఖపెట్టుదురు. మృగీజాతి స్త్రీ మాత్రము ఎట్లో శశ వృషజాతి

పురుషునితోడి సంప్రయోగమునందు ప్రాణమోసము లేకుండా తప్పించు కొనుటకు ఆమె శాస్త్రమును ఎరిగి యుండవలెను ఇట్లే వేరకాలములలో గూడ స్త్రీ పురుషులలో ఒకరైనను మందవేగ మధ్యకాలముల వారైన యెడల రతి సమరస పరచుకొనవచ్చును. దీనికిగూడా శాస్త్రీజ్ఞాన నము అవసరమే అగుచున్నది. అయితే శాస్త్రము చదువుకోని కుటుంబ ములలో గూడా సుఖ ముంటున్నదే అనే ఆశంక రావచ్చును.

అదృష్టవశాత్తు స్త్రీ పురుషులు సమ, యంత్ర, వేగ, కాలముల వారు కావచ్చును. అందులో ఒక్కరైనను వృష, బడబా, మందవేగ, మధ్య కాలమువారు కావచ్చును. అతమాత్రముచేత శాస్త్రము అనవసరము కాదు.

మొత్తము దాంపత్యములలోను నూటికి 20 భాగములు దంపతు లలో ఒకరైనను మధ్యమ పరిమాణముల యంత్రము గలవారు తటస్థ పడుదురు. మిగిలిన 20 భాగాలలో గూడా 5 భాగములు అశ్వజాతి పురు షునకును మృగిజాతి స్త్రీకిని దాంపత్యము కుదురును, వారిలోగూడ యెంతో మంది యుక్తిని, ఇంగితమును తోడు చేసికొని దాంపత్యమును ఎలాగో యీడ్చివేయగలరు. నేర్పు లేని పురుషునితో పొత్తునందుకొందరు మరణింతురు. మిగిలిన స్త్రీలు పురుష ద్వేషిణులు అగుదురు. కొందరు యమయాతన ననుభవించుచు జీవింతురు.

శశజాతి పురుషునకు హస్తినీజాతి స్త్రీకి పొత్తు కుదిరినయెడల సాధారణముగా ఆ స్త్రీ వ్యభిచారముతోనే జీవించును. మగవాడు ఇంగిత జ్ఞుడై, స్త్రీ సౌఖ్యముగల కుటుంబములోనిదైన యెడల హిస్టీరియా మొద లగు వ్యాధులచే బాధపడుచూ జీవించును. శేషించిన కొద్దిమంది శాస్త్రాన్ని, ఇంగితాన్ని, యుక్తినీ తోడు చేసికొని కూడా తాము స్వల్ప సౌఖ్యమునే పురుషుని నుండి రాబట్టుకొందురు.

ఇట్లు వేగమును గుఱించి చెప్పవచ్చును. కాని శాస్త్ర మెరిగిన వారు దీనిని నేర్పుగా మార్చుకొన వీలైనది. యంత్రమువలె మార్ప వీలు లేనిది కాదు. ఇంగితము, శాస్త్రము తోడులేని యెడల నూటికి నూరు దాంపత్యములు దుఃఖప్రదంగా చేసుకున్నా, వీలున్నది. సమ యంత్రము తోడువడినా గూడా వేగకాల సామరస్యములు అవలంభింపని ప్రతి దాంపత్యమూ దుఃఖప్రదమే అవుతుంది. శశ, హస్తినీ దాంపత్యమునందు తప్పితే మిగతా రతము అన్నిటినీ శాస్త్రమూ, ఇంగితము తోడుండే సుఖప్రదము చేసికోవచ్చును. స్త్రీలను దాంపత్యమునకు ఏరుకొనుటలో మేదో వృద్ధిగల వారికన్న కందరములు గలవారు ప్రణయానికి అనుకూలముగా నుందురు. ఎముకల ప్రోగులకన్న గూడా కందరపుష్టి గలవారే ప్రణయానికి అనుకూలముగా నుందురు. పురుషులకుగూడా ఈ నియమమే వర్తిస్తుంది. సంప్రయోగమునందు లాఘవము బలముగలవారు హృదయరంజనము చేయగలిగి యుందురు. పురుషులలో ఉన్నత దేహము గలవారును స్త్రీలలో పొట్టి దేహము గలవారున్నూ పొట్టి పురుషులకన్ననూ, ఉన్నతమైన స్త్రీలకన్ననూ, ఎక్కువ సుఖప్రదులుగా నుందురు. పొట్టి స్త్రీలు సంప్రయోగ సౌఖ్యము నొసంగుట యందేగాక శిశుభరణము నందును, శిశుపాలనము నందును, గృహపాలనము నందును, ఒద్దికయందును ఉన్నత స్త్రీలకన్న ఎక్కువ సామర్థ్యము గలిగి యుందురు కనుక పురుషులను ఉన్నత దేహము గలవారిని, స్త్రీలను సామాన్యమైన యెత్తు గలవారిని ఎన్నుకొనుట మంచిది. మరుగుజ్జులు పనికిరారు.

ఇదివఱకు యంత్ర సామరస్యానికి బంధనములే గాకుండా సామాన్యముగా సమయంత్రము గలవారునూ, సమీప స్వభావముగల యంత్రములు గలవారునూ, చమత్కారమునకు అవలంబించే కొన్ని సామాన్య బంధనములు ఈ ప్రకరణములో వివరింతును, జయమంగళుడు.

గూడా వ్యాఖ్యానము వ్రాస్తూ "ఆలింగనా ద్యుపచారా జ్ఞాతరాగయో, సంవేశన యోగ్యత్వాత్" 'అన్నారు అనగా 10 రకములైన ఆలింగనములు, ఎనిమిది విధములైన దోహద విశేషములచే రాగము కలిగిన వారికి సంవేశనాధికారము కలుగుటచే' అని యర్థము. రాగము లేనివారికి సంవేశనాధికారము లేదని స్పష్టమేగదా.

ఇక చమత్కారము కొఱకు అనగా ఒకేరకము బంధనము విసుగు కలిగింపకుండుటకు ఈ క్రింది రకముల బంధనము లవలంబింప బడుచున్నవి. వానిని ఇంగితజ్ఞుల కొఱకు సంగ్రహముగనే వివరింతును.

1. ఉత్తారకకరణంబులు : 1 ప్రక్కపై వెల్లకిల దాచుకొని పరున్న స్త్రీ తొడలపై, పురుషుడు పిరుదుల నానించియు; 2. ప్రక్కపై వెల్లకిల దాచుకొని పరున్న స్త్రీ పిరుదులను, పురుషుడు తన తొడలపై నుంచుకొనియు రతిసలిపిన నవి రెండును ఉత్తాన కరణంబు లగును.

2. స్థితకరణంబులు : 1. స్త్రీ కూర్చునప్పుడు ఆమె పిరుదులను పురుషుడు తన తొడలపైనుంచియు, 2. కూర్చున్న స్త్రీ తొడలపై పురుషుడు తన పిరుదులను నానించి కూర్చుండియే రతి సలిపిన నవి స్థిత (అనగా కూర్చుండి) కరణములు (చేయునవి) అగును.

3. తిర్యక్కరణంబులు : 1. ప్రక్కపై పురుషుడు ఎడమచేతిమీదను, స్త్రీ కుడి చేతిమీదను అభిముఖముగా పరుండియు, ఇట్లే స్త్రీ యెడమ చేతి మీదను పురుషుడు కుడిచేతి మీదను పరుండియు చేయు రతులు తిర్యక్కరణంబులు.

4. ఉత్థితకరణంబులు : 1 స్త్రీ స్తంభమునకుగాని కుడ్యమునకుగాని ఆని నిలుచున్నప్పుడు పురుష డామెకు అభిముఖముగ నిలిచి చేయు రతికి ఉత్థితకరణమని పేరు.

5. వ్యానకరణంబులు : 1, స్త్రీ గోవువలె వంగి యున్నప్పుడు, పురుషుడు ఆమె వెనుకనుండి చేయురతికిని; 2. స్త్రీ మొగ్గ వ్రాలియున్న ప్పుడు, ఆమెకు అభిముఖముగా నుండి చేయు రతికిని వ్యానకరణంబు అని పేరు.

ఈ పైన పేర్కొనిన 9 విధములగు బంధములేగాక పురుషుడు రతి శ్రాంతుడైనప్పుడు అలపు తీర్చుకొనుటకుగాని, పురుషుని విసృష్టిని ఆలస్యము చేయుటకుగాని మంచముపై వెల్లకిల పరున్న పురుషుని పైనుండి స్త్రీ చేయు రతికి ఉత్తానమనిపేరు. ఇట్లే స్థిత కరణంబులు రెండును, ఉత్థిత కరణము ఒకటియు, వెరసి నాలుగు—స్త్రీ చేయు విపరీతకరణంబులు. ఇవిగాక తిర్యక్కరణంబులు రెంటియందును ప్రత్యేక సంవేశనము (బంధనము) నిమిత్తము లేకయే స్త్రీ విపరీతకరణి నవలంబింపవచ్చును. ఇవి మొత్తము పదిహేను విధములు. మనసు కలసిన స్త్రీ పురుషులు వీని నవలంబించుచునే యున్నారు. ఇందు స్త్రీ చేయునట్టి విపరీతకరణంబు లారును, పురుషుడు చేయు వ్యానకరణంబులు రెండును వెరసి యెనిమిది విధములగు బంధములును గర్భిణీ స్త్రీలకును, గర్భాశయ చ్యుతి, యోని భంగము గల స్త్రీలకు పనికిరావు. రజస్వల, గర్భిణి, బాలెంత, స్థూల దేహాలు పురుషాయితమునకు పనికిరారు. దీనినే

శ్లో॥ సత్వే వర్తాన ప్రసూతాం, న మృగీం న చ గర్భిణీం,
నాయతా వ్యాయాతాం నారీం యోజయేత్ పురుషాయి తే॥

అన్నారు.

వ్యాస కరణంబులలో మొదటిదానియందు విపరీతధ్వని కలుగుట వలనను, రెండవది మిక్కిలి శ్రమ సాధ్యమైన దగుట వలనను మానుటయే మంచిది.

తిర్యక్కరణములందు పురుషుడు స్త్రీకి అభిముఖముగా నుండక ఆమె యే చేతిమీద పరున్నదో, తానును ఆ చేతిమీదనే పరుండి ఆమె వెనుకనుంచి చేయు రతి సుఖప్రదముగా నుండును. ఇట్టివి వృషజాతి పురుషుడు మృంగిజాతి స్త్రీతోను, అశ్వజాతి పురుషుడు బడబా, మృగీజాతి స్త్రీలతోను చేయ ననుకూలముగా నుండును. సంతానము అక్కఱలేదనుకొనువారు ఇట్టి బంధనము లవలంబింప వచ్చును. ఇట్టి రతియందు వీర్యము గర్భాశయ ముఖము వఱకు చేరక యోనియందే పడి గర్భధారణకు అనుకూలము గాక యుండును.

విపరీతమగు ఉత్తానకరణంబులు రెండియందుగూడ గర్భధారణ కాదగిన అనుకూల్యము తక్కువగనే యున్నది. స్థితకరణంబులు రెండియందును, విపరీత స్థితకరణంబులు రెండియందునుగూడ గర్భధారణకు అనుకూల్యము తక్కువగనే యున్నది. ఉత్థితకరణంబులందు గర్భధారణ కావచ్చును. కాకనూ పోవచ్చును.

రతి ప్రవృత్తము కాగా ఈ విషయముల నన్నియు ఎవరు మనస్సులో నుంచుకొందురు? అయినను శాస్త్రీయమైన విషయ మగుట వలన ఇంత మాత్రము వ్రాయబడినది.

సుఖసమాప్తి నొందిన, అనగా భార్యాభర్తల కిద్దఱకును భావప్రాప్తి గలిగిన సంప్రయోగము తరువాత చేయవలసిన దేమైనను గలదా? యను ఆశంక సహజముగనే గలుగును. లాలన చుంబనాదులతో గాక సంప్రయోగముతోనే మిథునకాండ ఆరంభించువాడెట్టి మూర్ఖుడో, సంప్రయోగానంతరము మాటా పలుకూ లేకుండాయెడ ముఖముగా పరుండు మూర్ఖుడునూ అట్టివాడే అయి యున్నాడు.

పురుషునకు అందఱు అనుకొనుచున్నట్లు విసృష్టి అయినంతనే ధ్వజ భంగము కాదు. ఇంకను కొంతకాలము బిగుసుదనము నిలిచి యుం-

డును. అప్పటికి స్త్రీకి భావప్రాప్తి కలిగినప్పటికిని ఇంకను కొంతకాలము యంత్ర యోగమును కోరుచునే యుండును. అదిగాక విసృష్టి అయినప్పటికి, పురుషావయవము స్త్రీ వరాంగమున కొన్ని నిమిషములు ఉంచుట వలన ఇంకొక ప్రయోజనమున్నూ కలదు. స్త్రీ వరాంగమున ఊరిన జీవ ద్రవములను పురుషావయవము మూత్ర రంధ్రము ద్వారానేగాక పోక యొక్క త్వచనుండిగూడ లోనికి పీల్చుకొనును. ఇందు వలన గూడ పురుషునకు బలము కలుగును. ఒక విధముగా స్త్రీ దేహము నుండి ఊరిన జీవ ద్రవములు పురుషునకు వాజీకరణ ద్రవ్యముగా పనిచేయును. అందు వలన చిరకాలము వఱకును ముదిమి రాకుంట నుండుటయే గాక జననేంద్రియములందు జిగియును పాటవమును నిలిచియుండును. తర్వాత సుఖోష్ణముగల నీటితోగాని ఎవరి జననేంద్రియము వారు వేరువేరు ప్రదేశములందు క్షాళనము చేసుకొనవలెను. ఇందువలన శుచిగానుండుటయు, వస్త్రములు చెడకుండుటయునే గాక చన్నీటివలన జననేంద్రియములు(Tone) బలపడును. వేరువేరు చోటులందు అనుట వలన జుగుప్స కలుగకుండుటకు అని అర్థము చేసుకొనవలెను. తరువాత చన్నీటితో ముఖప్రక్షాళనము గండూషము (పుక్కిలించి ఉమియుట)చేయవలెను. ఇందువలన ముఖము మీద చెమట పోవుటయే గాక సంప్రయోగ కాలమునందు నోటివెంట వెడలిన శ్వాసవలన కలిగిన దుర్గంధమున్నూ హరించును. దాహముగానున్నచో కొంచెము మంచినీటిని గాని, ఫలరసముగాని త్రాగుట మంచిది. మంచి తేనెనైనను చప్పరింపవచ్చును. ఇందువలన కూడ ధాతువులయందు శక్తి ఆలస్యము లేకుండ చేరుకొనును. తరువాత భార్యాభర్తలు మృదు భాషణములచేతను, లాలన ఆలింగన చుంబనాదుల చేతను తమకు కలిగిన ఆనందము వెల్లడించు కొనుటకు వినియోగించ వచ్చును. ఏమనగా సంప్రయోగము "బిజినస్" అనగా ఏదో వర్తక వ్యాపారములవలె ముగింపబడినదికాదు. అది మరియొక సంప్రయోగమునకు నాందిగా నేర్పడ

వలెను, చల్లగాలిలో విశ్రమించుటయు, వెన్నెల రాత్రులయందు వెన్నెల లోనికి పోవుటయు వాత్స్యాయనుడు పేర్కొనుచున్నాడు. మంచి కథలు చెప్పుకొనుటకు, హాస్యోక్తులు, నర్మోక్తులు మొదలగు వానికే కాలము వినియోగింపవలెను.

ఈ సందర్భమున పూర్వకవుల గ్రంథములనుండి యీ క్రింది పద్యములను చేర్చుచున్నాను.

సీ॥ ప్రాణేశ నాసరి లాక్షాంకంబు వొడగాంచి
ముసి ముసి నగవుతో మోము మలఁచు
నేం నవ్వితివి చెప్పు మిప్పుడం చడిగిన
సధిపు చేలిక మించుటద్ద మిచ్చు
మఱుపెట్టి చనుదోయి మదనాంకములు సూచు
చునునవ్వు విభు చూపులన యదల్చు
రాజుచేఁ జికుర భారము సెజ్జమోవంగ
మ్రొక్కించుకొనుఁ బాదములకు నలిగి

గీ॥ రుద్రమూర్తి జిగీషాను రూపకలన
అతను దేకాదశాకృతియైన భంగిఁ
జరణ నఖ దర్పణములందు ధరణివిభుఁడు
లీలఁ బ్రతిబింబితుండుగా లోలనయన.

సీ॥ దంత క్షత వ్యథాదాయి కాస్యమునకు
దంత క్షత వ్యథ దండువయ్యెఁ
గుచకుంభమర్దన క్రూర కర్మంబైన
కరము పాదము లొత్తి కరుణ వరసె

దీప మార్చినయప్డు దీప్తి నూవినకల్లి
మౌని రత్నము మ్రొక్కి మాన్చికొనియె
నొత్తిన తప్పువో నుదిపెఁ గ్రీడాక్రాంతి
నమృతంబు గురిసి దివ్యాభరణము

తే॥ మోసగాకుండ నపరాధములకు దగిన
శాస్త్రి యన్నింటి కిబ్బంగి సంభవించె
సతికి పతికిని నివ్వేళ సంఘటిల్లు
శంబరారాతి ధర్మయుద్ధంబునందు

—శ్రీనాథ మహాకవి శృంగార నైషధము

సీ॥ వలుద గుబ్బల గోరువంక లేదవి? రాధ!
యవి నీ వెరుంగుదు వంబుజాక్ష!
చక్కెర కెమ్మోవి నొక్కు లేదవి? రాధ!
యవి నీవెఱుంగుదు వమరవంద్య!
మినిమి తెప్పలఁ దమ్మరసము లేదవి? రాధ
యవి నీవెఱుంగుదు వాదిదేవ.
తగువెన్ను సరి పెను దండ లేదవి? రాధ!
యవి నీ వెఱుంగుదు వతనుజనక!

తే॥ యనుచు నిరువురు గడితేరి హవుసుమీఱి
యాని సరిపోవు కెమ్మోవు లానఁజేరి
తమిఁజెంగ జీరి యల గేరజములదారి
కోరి మరువారి నలసిరి కొమలుమీఱి.

—ముద్దుపళని రాధికాసాంత్వము-

శ్లో॥ రపయ కుచయోః పత్రం చిత్రం కురుష్వ కపోలయోః
ఘటయ జఘనే కాంచీ మంచ స్రజం కబరీభరే
కలయ వలయశ్రేణీం పాణౌ పదే కురు నూపురౌ
ఇది నిగదితః ప్రీతః పీతాంబరోపి తథాకరోత్..

తా॥ "నా కుచముల మకరికా పత్రముల వ్రాయుము. నా కపోలములపై చిత్రరేఖల దీర్పుము, మొలకు ఒడ్డాణము నమర్పుము. కొప్పుపై పువ్వుల ముడువుము. చేతి గాజులను తిరిగి తొడుగుము. కాళ్ళకు అందెలను బెట్టుము" అని రాధ కోరగా పీతాంబరధరు డట్లనే యమర్చెను.

ఈ శ్లోకము నవనాగరికులుగాని, నీతిమంతులైన పండితులు గాని చదివి యేమనుకొందురు? కాని కామపురుషార్థ మెఱిగినవారు దీనిని నెంత మెచ్చుకొందురో నేను చెప్పజాలను. అది ఆడ మళయాళ రాజ్యమను కొందరు కాబోలును! అట్టివారి తెలివి యేపాటిది?

ఒక్కవిషయంతో ఈ అధ్యాయమును ముగింతును.

స్త్రీ యే బాధకన్నా సహిస్తుందిగాని యేకాంగిగా ఉంచటాన్ని సహింపదు. వ్యాపారముతోనూ వర్తకముతోనూ, వ్యభిచారముతోనూ భర్త తిరుగుచూ ఇంటివద్దనున్న భార్యను తిరిగి చూడనియెడల ఆమె కంత కన్న నరకము వేరులేదు. పురుషుని సన్నిధిలభించిన స్త్రీకి చేతగాని పని యేమున్నది? దయగలిగిన భర్త, యింగితము గల భర్త, తాను చేయు పని యందు భార్యనుగూడ ప్రవేశ పెట్టిన యెడల ఆమె కంతకన్న స్వర్గములేదు. ఆమె చేయు పనిని అతడు మెచ్చుకొనుచు అందతడుగూడ నిమగ్నుడైన యెడల ఆమె కదియే మోదదాయకమై యుండును. ఏ యరణ్యమునగాని యామె దానినే మహాసౌధము చేయగలదు. కాని భర్తృ సాన్నిధ్య విరహితమైన యెడల సౌధముగూడ నామెకు అరణ్యములకన్న. బీద, దెబ్బలు కొట్టినా ఆమె ఓర్చుకుంటుంది. లోకమున్నా ఆమెయందు

సానుభూతి చూపిస్తుంది. పరుల నిందలకు జడిసియైన దెబ్బలబాధ క్రమంగా తప్పి పోతుందిగాని యీ నిర్బంధ ఏకాంతముయొక్క బాధ పరులకు తెలియదు. ఇతరులలో చెప్పుకొనుటకు వీలున్నూ లేదు. అందువలన ఇతరుల సానుభూతిన్నీ లభింపదు. ఇది వ్రణముకంటె క్షయకంటె గూడా ప్రమాదకరమైన బాధ, అందువలన మగవాడు తన భార్య యింటివద్ద సుఖంగానే ఉంటుందిలే అని యే పని మీద గూడా ఎక్కువ కాలము ఇంటిని వదలి తిరుగరాదు.

---

29. శౌచము

స్త్రీలు అవలంబింపవలసిన శౌచవిధానము ఈ ప్రకరణములో చెప్పదలచితిని. అందుకు ప్రాతిపదికగా భగముయొక్క వెలుపటి రూపమును, లోపలి నిర్మాణమును వివరించి శౌచ విధానమును వివరించెదను. ఇందుతో కనుపరచిన పటము భగముయొక్క వెలుపటి రూపము 1 అనే అంకెతో చూపబడినది కటిరేఖ 2 వది అనామకాస్థి 3 అంకెతో చూపిన రేఖ తొడ, ఇట్టిదే రెండవ వైపున గానబడుచున్నవి. ఈ పటములో చూపబడినట్లు భగము కనపడదు. నిలువుగా ఒక గీత గీచినట్లు మాత్రమే కనబడును పైనఉండే పెద్ద పెదవులను పైకి ఒత్తిగించినప్పుడు మాత్రమే ఈ పటములో నున్నట్లు కనుపడును. 16 అనే అంకెచేత చూపినది లోపలి పెదవి. భగలింగము పెద్దపెదవులను ఒత్తిగించినప్పుడు కనపడును. దీనిని సామాన్య భాషలో 'గొల్లి' అనెదరు. పురుషునకు పురుషావయవ మెట్లో స్త్రీకిని ఈ భగలింగము కామోద్ధతి కాలమున అట్లు నిక్కపొడుచుకొనును. భగలింగముయొక్క పీఠము 4 అనే అంకెతో చూపబడినది. 5. అనే అంకెతో నిక్కపొడుచుకొనే భాగము చూపబడినది. "యోనిర్ద్రవతి నారీణాం" అనేమాట ఈ భగలింగములోనుండి ఊరే రసమును గురించేను. ఇందులో ఊరిన రసము నిలువ యుండిన యెడల ఏదువాసన కొట్టును. అనగా మదించిన జంతువుల యొక్క వాసన కొట్టును. భర్తతోడ సంగమము లేని స్త్రీలయం దిది యెక్కువగా ఉండును. సన్యాసులకు సంసారులయొక్క వాసనగూడా పనికి రాదని యిందు వలననే స్వామి వివేకానందుడు చెప్పి యుండెను.

ఎందువల్ల నలగా స్త్రీ యొక్క భగలింగము నుండి ఊరిన ద్రవము యొక్క వాసన పురుషునికి కామోద్రేకమును గలిగించును. భగలింగము నుండి ఊరిన ద్రవము యొక్క వాసన పచ్చ కప్పురపు వాసనకు దగ్గరగా నుండునని గ్రంథములందు చెప్పబడినది. మను చరిత్రములో సహితము "మగువ పొలుపు దెలుపు నొక్క మారుత మొలసెన్'' అనే పద్యంలో స్త్రీ తన తాంబూలంలో 2 భాగముల పచ్చ కప్పురము 1 భాగమే కస్తూరి వేసుకుందని వ్రాశాడు. అనగా స్త్రీలు తమ యందుండే ఆకర్షణను వృద్ధి చేసుకునేటందుకు పచ్చకప్పురము వాడుకునేవారు అట్లాగే స్త్రీని ఆకర్షించేది పురుషుని దేహములోంచి వెలువడే వాసన. దానిని కస్తూరితో పోల్చి యున్నారు. అనగా స్త్రీని కస్తూరి వాసనా, పురుషుని పచ్చకర్పూరపు వాసనా ఆకర్షించునని గ్రంథములందు కలదు. అనగా ఈ వాసన ఆయా ధాతువుల నుండే గాకుండా మానవ దేహాలనుండి పుట్టుతుందని తెలుస్తుంది. అయితే ఆ వాసనే నిలువయుండే మురిగి యేదు వాసనకొట్టుతుంది. 7. అనే అంకెతో చూపబడిన రంధ్రము మూత్రావయవమై యున్నది. ఈ మూత్రికావయవము చిన్న పెదవులు కూడా ఒలిగిస్తే గాని కనపడదు. ఆరోగ్యవంతుల దేహమునుండి గూడా వెలువడేవి దుర్గవణములే గదా. కాలీ, ఈ దుర్గవణములూ వీరికి తోడు భగలింగము నుండి ఊరిన ద్రవమూ కలసి పులిసి మురిగి పోవును. ఇది యెప్పటికప్పుడు చన్నీటితోనూ మెత్తని గుడ్డతోను శుభ్రపరచవలయును. లేనియెడల చుట్టుపట్ల నుండే అవయవాలలో గుల, మంట, కలుగుటయేగాక; పానిపోవుటయు. పుంకపకుటయు కలుగును. కనుక మూత్రమునకు పోయినపుడల్లా ప్రతి స్త్రీ తన జననేంద్రియములను పరిశుభ్రముగా కడుక్కొనవలయును. ఇంతేగాకుండా స్త్రీ భగానికి సమీపములో ఆసవమున్నది. ఇది 15 వ అంకెతో చూపబడినది. మలమోచన కాలంలో ఈ భాగాన్ని ఎంతో శుభ్రంగా కడుగుకుందే తప్ప ఆ మాలిన్యాలతో కలిసి

ఇంకా ఎక్కువ బాధను కలిగిస్తవి. అందు వలన మలమోచనానంతరము ఆసనమును ఎక్కువ పరిశుభ్రముగా కడుగుటయేగాక సందర్భపడిన యెడల మంచిమట్టితో శుభ్రముగా రాచి కడుగుకొనుట మరింత మేలు. ఇప్పుడే మిగిలిన యోనిభాగములను గూడ శుభ్రముగా కడుగుకొనవలెను. అనగా మూత్రమూ మలమూ వదలిపెట్టిన ప్రతి కాలమునందునూ యోని భాగములను కడుగుచునే ఉండవలెను. ఇదిగాక ఇంకొక్క సంగతి కూడ చెప్పవలసియే యున్నది. అది యేమనగా మూత్రికకు దిగువగా రెండు చిన్న గ్రంధు లున్నవి అవి 7 అనే అంకెతో జూపబడినవి. అవి గూడ చిన్న పెదవులను తొలగించినప్పుడే కాన్పించును. కామ వాంఛ గలిగి నప్పు డెల్ల భగలింగమునుండియే గాక వీనినుండి గూడ శ్లేష్మద్రవము లూరుచుండును. రాగోదయమైన స్త్రీ యందు ఈ రసము లూరుట వలన పురుషావయవము సుఖముగా ప్రవేశించుటకు వీలుపడును. అందు కొఱకే ఈ ద్రవములు తోడుపడును. భగ లింగములోని ద్రవమున కిది తోడు పడి మురిగినప్పుడు యింకా యింకా ఎక్కువబాధ కలుగుతుంది. 11 వ అంకెతో చూపబడినది యోని వివరము. ఇందుండియే పురుషావయవము లోనికి ప్రవేశించును. ఈ యోని వివరమునందే అంచువెంట రెండు గ్రంధు లున్నవి. 12 అనే అంకెతో ఒకటి చూపబడినది. అంకె వేయకుండా ఇంకొక గ్రంధి ఆవల కన్పించుచున్నది, సంప్రయోగకాలమున చిల్లికుండలో నుండి నీరు వెలిసినట్లు ఈ గ్రంథుల నుండి కామద్రవములు స్రవించును. అవి కూడ సంప్రయోగానంతరము శుభ్రముగా కడుగని యెడల వెనుక చెప్పిన ద్రవముల వలెనే బాధను కలిగించును. కనుక ఇంగితజ్ఞులైన స్త్రీలు సంప్రయోగానంతరం శౌచక్రియను శ్రద్ధగా అవలంబించుచునే యుందురు.

స్త్రీ జననేంద్రియముల లోపలి భాగము

1. వీపు చర్మము. 2. పొట్ట చర్మము. 3. పొట్ట చర్మమునకు లోప లను మిగతా అవయవములకు ముందుగాను ఉండేపొర, 4. అంత్రవేషనము

అనగా ప్రేగులను ధరించే ఆవరణ. 5. ఆంత్రవేష్టనములోని భాగము 6. వెన్ను యెముకలోని దిగువభాగము (ముడ్డి యెముకలు). 7. ముడ్డినరము లుండు భాగము. 8. గర్భాండముల (Ovaries) ను ధరించే స్నాయువులు 9. గర్భాండము (ఇవి రెండు అయితే యీ పటములో ఒక్కటే చూపబడు చున్నది). 10. గర్భనాళములు (Oviducts or fallopian tubes) 11. కూపకము. 12 గర్భాశయము. 13. మలకోశానికి గర్భాశయానికి మధ్యనూ, మూత్రకోశానికి గార్భాశయానికి మధ్యనూ ఉండే ఉదరము యొక్క దిగువ భాగములు. 14. గర్భాశయము యొక్క దిగువ భాగము నందుండే కంఠము 15. యోనియొక్క గర్భాశయము వైపున ఉండే చివర 16. గర్భాశయ ద్వారము. 12. 14. 16. అంకెలతో చూపిన గర్భాశయము. 17. యోని (సంప్రయోగ కాలమున పురుషావయవము ప్రవేశించు కోశ మిదియే). 18. మలకోశము, 19. యోని. (17 19 అంకెలతో యోని చూపబడినది). 20. మలకోశపు దిగువభాగము ఇక్కడనే మూలాధార కండరములు గూడ చూపబడినవి. 21 ఆసనము. 22. యోని యొక్క ముఖద్వారము, ఇక్కడనే సంకోచని అనే కండరము లున్నవి. 23. కన్నెపొర. 24. యోని లోపల నుండే లోపలి పెదవి అనగా కుడి వైపు చిన్న పెదవి. 25. యోని లోపల ఉండే పై పెదవి అనగా కుడి పెద్ద పెదవి. 26. మూత్ర కోశము ఉండే ఆవరణ పొర. 27. మూత్రకోశము. 28. కూపకపు టెముక 29. మూత్రిక. 30. భగలింగము. 31. మూత్ర ద్వారము. 32. యోనిని పట్టియుంచే కండములు.

N. B.-గర్భాశయమును దిగువకును వెనుకకును పడిపోకుండా పట్టి యుంచే కండర సమూహమును పటములో చూడగలరు.

ఈ పటములో స్త్రీ జననేంద్రియాలయొక్క లోపలి భాగములు చూపబడినవి. మరిన్ని దానికి ప్రక్కగానున్న యితర అవయవాలున్నూ చూపబడినవి. మిగత వివరాలు వేరే ప్రకరణాలలో వ్రాస్తాను. ఈ ప్రకరణములో శౌచానికి సంబంధించిన వివరం మాత్రమే వ్రాస్తాను. 30 అనే అంకె వేసినది భగలింగము. 31 అని అంకె ఉన్నది, మూత్రికావయవము. 21 అని అంకె ఉన్నది, మూత్రకోశము. 16, 17, 18, 23 అంకెలతో చూపబడినది యోనిద్వారము. సంప్రయోగకాలమున ఈ వివరమునందే క్రియ జరుగుచున్నది. 16 అని అంకె ఉన్నచోట గర్భాశయము యొక్క ముఖద్వార మున్నది. 12, 13, 14 అనే అంకెలతో గర్భాశయముయొక్క ఒకవైపు ఆవరణగోడ చూపబడినది. రెండవవైపు గూడ నిట్టి ఆవరణపు గోడయే కాన్పించుచున్నది. ఈ ఆవరణ గోడలమధ్యను ఉన్నదే గర్భాశయము. ఇక్కడే పిండము వృద్ధిపొంది శిశువగును. ఈ గర్భాశయములోనికి గర్భాండము నుండి నెలకొకతూరి గర్భహేతువైన బీజము క్రిందికి దిగును. గర్భాండము 9 అనే అంకెతో చూపబడినది. గర్భాశయము లోనికి వచ్చే గర్భనాళము 10 అనే అంకెతో చూపబడినది. గర్భాండమును గర్భాశయముతో కలుపునది ఈ నాళమేను. 13 అనే అంకెలతో చూపబడినది ప్రేవులయొక్క ఆవరణగోడ. దీనికి ఆంత్ర వేష్టనమనిగూడ పేరున్నది. ఇట్టిదే అవలివైపున గూడ చూడవచ్చును. అనగ గర్భాశయమునకు పైభాగమున ఆంత్రవేష్టన మున్నది. అందువలన ప్రేవులలో మురుగునట్టి మాలిన్యములు లేకుండ చూచుకొనుటయు శౌచవిధియే అయి యున్నది.

21 వ అంకెతో చూపబడినది ఆసనము. దీనికి పైన మలాశయమున్నది. దానికి పైన చూపబడినది అధోముఖాంత్రము. మిగత వివరములను వదలివేసి ఒక్కసారి పటము వంక చూచిన యెడల మనకు కనుపించునది ఏమనగా-సంప్రయోగానికి ఉపయోగించే యోని వివరానికి ఒక వైపున మలకోశమున్నూ వేరొ వైపున మూత్రకోశమున్నూ యున్నవని తెలియును. గర్భాశయానికి ఒక వైపున మూత్రకోశము వేరొక వైపున మలకోశమున్నూ పైభాగమున ప్రేవులున్నూ గలవు. గనక మలమూత్రకోశములే కాకుండా ప్రేవులుగూడ సంపూర్ణారోగ్యముతో ఉంటేతప్ప జననేంద్రియాలు ఆరోగ్యవంతముగా ఉండవనీ, జననేంద్రియాలు సంపూర్ణారోగ్యంగా ఉంటేనేగాని సాంప్రయోగికమైన సౌఖ్యము సొంతంగా చేకూరదనీ తెలుస్తోంది.

ఇట్టి సౌఖ్యం చేకూరాలంటే మలకోశాన్ని నిర్మలంగా ఉంచుకోవాలి. మలమోచనవాంఛ గలిగినతోడనే దానిని వెలువరించి వేస్తూ ఉండవలెను మూత్రమోచన వాంఛ గలిగినతోడనే దానిని గూడ వెలువరించి వేయవలెను. ఈ ప్రకరణములో వివరించటానికి వీలుగాని అనేక కారణాలవల్ల మలమూత్రాలు సకాలంలో వెలువడక నిలిచి యున్నయెడల ఆ దోషమువల్ల గర్భవివరమునందునూ గర్భాశయమునందునూ మంటలూ, ఉద్రేకమూ మొదలయిన బాధలు కలుగును. నోటిలో పూతగాని, నంజు పొక్కులుగాని, అటువంటివ్యాధులుగాని ఉన్నయెడల ప్రేవులలో మలము నిలిచి మురుగుచున్నదని యర్థము. మురిగిన మలముయొక్క ఒత్తిడివలన గర్భాశయమునకు పీడన కలిగి స్థానభ్రంశముగానీ, చ్యుతిగానీ, కలుగవచ్చును. అట్లే మలకోశము నుండి ఒత్తిడి ఎక్కువైన యెడల గర్భాశయము మూత్రాశయము వంకకు ఒరుగును అట్లే మూత్రకోశములో ఒత్తిడి అయిన యెడల గర్భాశయము మలకోశము వంకకు ఒరుగును. అందువలన ఒక



స్త్రీ జననేంద్రియముల లోపలి భాగము

కోశంలో ఒత్తిడి ఎక్కువైతే మిగతా కోశములయొక్క కార్యక్రమం కూడా చెడిపోతుంది. మూత్రకోశములో వత్తిడి ఎక్కువగుట చెమట సరిగా పోయకుండుటయు కారణమైయున్నది. ఈ విధంగా మల, మూత్ర, స్వేద, శ్వాసలలోని లోపములు జననేంద్రియాలలో ప్రత్యక్షమవుతవి. ఈ విధంగా చూచిన గూడ ప్రణయ సౌఖ్యాన్ని సంపూర్ణంగా కోరేవారందరూ దేహాన్ని సంపూర్ణారోగ్యంగా ఉంచుకోటం అవసరమని తెలుతోంది. ఇది వఱకు చెప్పిన మాటలే యిక్కడ గూడా ఇంకొకసారి చెప్పక తప్పక వచ్చింది. మలము ప్రేగులలో నిలవ ఉండకుండా ఉండాలంటే కూర తినాలి. పండ్లు తినాలి. జిగురు కలిగిన పదార్థాలు వదలివేయాలి. మూత్రానికి అడ్డు కలిగించేటటువంటి లవణాన్ని చాలా తగ్గించి వేయాలి. చెమట బాగుగా పోసేందుకు పరిశ్రమ చేయాలి. స్త్రీలకు పరిశ్రమ ఏమిటని కొంతమంది భాగ్యవంతు లడగవచ్చును. కాని సాంప్రయోగిక సౌఖ్యాలను పొందవలెనంటే రోజూ చెమటపడుతూనే ఉండాలి. భాగ్యవంతులైతే చెమట పట్టేందుకు పరిశ్రమన్నా చేయాలి తప్పితే వ్యాయామమన్నా చేయాలి. మూత్రం తెంపుగా, జారీగా కావాలంటే పొత్తికడుపు నీళ్ళతో తడపాలి కటిస్నానం చేయవచ్చు. జలధాతువు ఎక్కువగా ఉండే కూరలూ, పండ్లు తినాలి. ప్రేవుల్లో ఒత్తిడి లేకుండా ఉండాలంటే ఆయా కాలాలలో చిన్న ఉపవాసాలు చేస్తూ ఉండాలి. ఇదంతా శౌచవిధానం క్రిందనే వస్తుంది. చిట్టచివర విధానాన్ని వివరించి ఈ ప్రకరణాన్ని ముగిస్తున్నాను అది ఏదనగా ఎనిమా చేయుట ప్రేవులలో మలము నించియున్నప్పుడు అసంఖ్యాకములగు జననేంద్రియ వ్యాధులే గాకుండా పైత్య వ్యాధులు, అనగా రక్తముతో సంబంధించినవీ, వాతవ్యాధులనగా మనస్సుకూ మెదడికీ, నాడులకూ సంబంధించిన వ్యాధులూ గలుగుతవి. అందువలన మలము ప్రేవులలో చిక్కుకొని యున్నదని తోచినపుడల్లా చన్నీటితోనో, నులి వెచ్చని నీటితోనో, ఎనిమా చేసుకొంటూ ఉండాలి. స్త్రీల విష

యంలో పురుషుడు అవలంబింపవలసిన శౌచవిధి యింకొక్కటి ఉన్నది. స్త్రీని రంజించుటకు చెప్పబడిన ప్రక్రియల్లో యోని యొక్క లోపలి భాగమును భగలింగమునూ స్పృశించుట చెప్పబడియున్నది. మురికితో కూడిన చేతులతో స్పృశింపకూడదనియే తెలుసుకొనవలని ఉన్నది. సంప్రయోగానికి ముందు స్త్రీ పురుషు లిద్దరిలో జననేంద్రియాలను శుద్ధి పరచుకొనవలసినదని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ సంగతి గర్భాదానము పురోహితుడయితే చెప్పరాదు. అంతె అంతటితో చెల్లు. మరునాటి నుండి ఆ సంగతి జ్ఞాపకముంచుకోరు. ఈ విషయాన్ని యింతగా విడదీసి వ్రాయవలసిన అగత్యము లేకుండే సంతోషించేవాడను. కాని అన్ని చోటులా శౌచహీనతయు దాని వలన వచ్చే బాధలునూ ప్రత్యక్ష మగుచుండుటచే సిగ్గువిడిచి, లోకనింద, భయమును, ఆవల నెట్టి ఈ ప్రకరణము వ్రాశాను.

పురుషులు అవలంబింపవలసిన శౌచవిధిని ఇచ్చట పేర్కొనుచున్నాను. మూత్రమునకు పోయినప్పుడల్లా చన్నీటితో లింగాగ్రమును కడుగుచుండవలెను. లింగాగ్రమునందలి పోకమీద పట్టిన పాచిని, ఆ పోకను కప్పియున్న చర్మమునకు లోపలగా నున్న పాచిని దినమునకు రెండు మూడు సార్లు శుభ్రముగా కడిగివేయవలెను. అందుకు మెత్తని తడిగుడ్డ వాడవచ్చును. లేదా చేతితోనైనా కడగవచ్చును. ప్రతి సంగమమునకు పూర్వముకూడా ఈ పాచిని కడుగుకొనుట మంచిది. సంగమానంతరము విధిగా పై చెప్పిన భాగములను శుభ్రముగా కడుగవలెను.

పై పటములో శుక్లాశయము మలకోశమునకును, మూత్రకోశమునకును మధ్యగా నున్నది. అందువలన మూత్రములను ఇచ్చ కలిగినంతనే వెలువరించుచుండవలెను. తిన్న ఆహార పదార్థములయందలి లోపముల వలనను, ఆ యా అవయముల యందలి పాటవము తగ్గిపోవుట వలనను, మలమూత్రములు నిలువఉన్నయెడల శుక్లాశయమునకు ఒత్తిడితగిలి అందు

సహజమగుట ఉద్రేకము కల్గును గాన చన్నీటితో ఒకటి రెండు తూరులు యెనిమాచేసి మలమును వెలువరించి వేయవలెను. మరియును ముందు ముందు ప్రేగులలో మలము నిలిచియుండి మురుగకుండుటకు క్రమమైన ఆహారమును తినికొనవలెను. సక్రమముగా వ్యాయామము చేయుటవలనను సాధ్యమైనంత యెక్కువకాలము గాలిలోను, ఎండలోను తిరుగుటవలనను, మల సాధిక యేర్పడును. తిరుగులేని పదార్థములు తినుటవలనను పండ్లను, కూరగాయలను ఎక్కువగా వాడుటవలనను మలసాధిక కల్గుటయేగాక మూత్రము పల్చబడి బాగుగా వెదలిపోవును. మిగిలిన నియమములు స్త్రీలకు చెప్పిన వాని నన్నిటిని పురుషులు అవలంబించవలెను.

(ప్రక్క పేజీలోని పటము చూడుడు)

1. ఆంత్రవేష్టనము (Peritoneum). 2. మూత్రాశయము (Bladder). 3. జననేంద్రియ సంధి యెముకల సంధి (Pubic junction of bones). 4. ఉద్దీపకగ్రంథి (Prostate). 5. శుక్లాశయము (Seminal Vescicles). 6. మలాశయము (Rectum). 7. లింగము (Penis). 8. లింగాతర్భాగము (Cavernous body of Penis). 9. మూత్రిక (Urethra). 10–11 ఉత్థాపక కండరములు (Ejector muscles of Penis). 12. కౌపరు గ్రంథి(Cowper's gland). 13. శుక్ల ధమని (Spermatic artery). 14. శుక్ల సిర(Spermatic vein). 15. శుక్లనాళము (Spermatic duct). 16. మూత్రనాళము (Ureter). 17. శుక్లస్కంధము (Spermatic cord). 18. సంధి యెముక (Cross bone). 19. అండములు(Testicles). 20. శుక్లనాళపు మొదలు (Epidedymis). 21. శుక్లధమని (Spermatic artery). 22 శుక్లసిర (Spermaticvein).


7
17
3
12
6
16
14
13
20
22
21



పురుషావయము

1. ఉదరమునకు వెలుపటి చర్మము, 2. అంత్రవేష్టనము యొక్క లోపలి పొర, 3. మూత్రకోశముయొక్క ఆవరణ, 4. మూత్రకోశము, 5. కూపకపు ఎముక, 6. శుక్లనాళము, 7. మూత్రకోశముయొక్క కంఠము 8. శుక్లము నిలువ యుండే శుక్లాశయము, 9 ఉత్థాపక గ్రంథి (Prostate gland), 10. వీర్యపాత గ్రంథి (Ejaculatory duct), 11. మూత్రిక యొక్క మొదలు, 12. కూపకు

గ్రంథి, 13. లింగముయొక్క కంఠభాగము. 16. వృషణము, 17. శిశ్నము మీది పొర, 18. వృషణములో వీర్యము వడియకట్టుభాగము. 19. శిశ్నము వందలి కంఠ భాగము, 20 మూత్రిక. 21. శుక్లాశయము యొక్క మొదలు. 22. వృషణము ఉండే తిత్తి 23. శిశ్నముయొక్క చివరలో వెనుక భాగము. 24. మూత్ర రంధ్రము. 25. శిశ్నముమీఁది పోక, 26. పోకయొక్క ముందుభాగము. 27. పోకపైచర్మము.

AC No. 49120